సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 308
గురువారం 29-1-2026
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'

హైకోర్టు న్యాయమూర్తిగా బాలాజీ మేడమల్లి

హైకోర్టు న్యాయమూర్తి పదవికి న్యాయవాది బాలాజీ మేడమల్లి పేరును ప్రతిపాదిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంపిన తీర్మానానికి సుప్రీంకోర్టు కొలీజియం బుధవారం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం తీర్మానం చేసింది.

2లో

అంతా బాబు దుష్ప్రచారమే.. రాజకీయ రాద్ధాంతమే

కొవ్వు కలవలేదు

తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదు

పంది, చేప కొవ్వు లేనే లేవు.. సీబీఐ దర్యాప్తులో సంచలన నిజాలు వెల్లడి

నాలుగు రకాల నెయ్యి శాంపిల్స్ పరీక్షించి నిర్ధారణ

- ఐసీఏఆర్, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లలో పరీక్షలు
- శాస్త్రీయంగా శోధించి... సాధికారికంగా సీబీఐ నిర్ధారణ
- బెడిసికొట్టిన చంద్రబాబు కుతంత్రం
- బాబు కుట్రలకు పవన్ కళ్యాణ్ వత్తాసు
- ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు రాజకీయ హైడ్రామా
- నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ నేతృత్వంలో స్వతంత్ర సిట్ దర్యాప్తులో నిర్ధారణ

2లో

కూటమి పాలనలో ఆటవిక రాజ్యం..

బాబు జంగిల్ రాజ్!

కూటమి నేతల అవినీతి, విచ్చలవిడితనం, బరితెగింపుపై మాజీ సీఎం వైఎస్ జగన్ నిప్పులు

- రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు మనిషేనా?
- ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి లైంగికంగా వేధిస్తే ఎలాంటి చర్యల్లేవ్
- రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దారుణంగా నిర్వీర్యం
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పతనం
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో అడ్డగోలుగా అక్రమ కేసులు, అరెస్టుల పర్వం
- రెండేళ్లలో ఏ ఒక్క వర్గానికైనా కనీసం ఒక్కటైనా మంచి జరిగిందా?
- భీమవరం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశం

3లో

విమాన ప్రమాదంలో

అజిత్ పవార్ దుర్మరణం

బారామతి విమానాశ్రయం వద్ద ఘటన

రన్‌వే దగ్గర్లోనే కుప్పకూలిన విమానం

6లో

- మంటలు చెలరేగి పేలిపోయిన వైనం
- అజిత్‌తో పాటు మరో నలుగురి మృతి
- నేడు బారామతిలో అంత్యక్రియలు

మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. పుణె జిల్లాలోని పవార్ స్వస్థలమైన బారామతిలో బుధవారం ఉదయం విమానాశ్రయంలో దిగేందుకు కొద్ది క్షణాల ముందు రన్‌వేకు 100 అడుగుల దూరంలో ఈ దారుణం జరిగింది. రన్‌వే కన్పించకపోవడంతో మరో రౌండ్ చుట్టి తిరిగి వచ్చే క్రమంలో విమానం అదుపు తప్పి కింద పడిపోయింది. దీంతో పవార్‌తో పాటు విమానంలోని మరో నలుగురు కూడా అక్కడికక్కడే మరణించారు. మృతుల్లో పైలట్ కెప్టెన్ సుమిత్ కపూర్, కో పైలట్ కెప్టెన్ శాంభవీ పాఠక్, పవార్ వ్యక్తిగత భద్రతాధికారి విదీప్ జాదవ్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీ ఉన్నారు.



మద్యం రాబడితో మరో రూ.11,850 కోట్ల అప్పు

- సెబీ నిబంధనలకు అనుగుణంగా బాండ్లు జారీకి అనుమతి
- ఇప్పటికే బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రూ.5,750 కోట్ల రుణం

సాక్షి, అమరావతి: కేవలం 20 నెలల వ్యవధిలోనే రాష్ట్రాన్ని రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టేసిన చంద్రబాబు సర్కారు.. ఇప్పుడు తాజాగా మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి కొత్తగా మరో రూ.11,850 కోట్ల బాండ్లు జారీ ద్వారా అప్పుచేయాలని నిర్ణయించింది. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా ఈ సర్కారు

మిగతా 5వ పేజీలో ▶

తక్కువ డౌన్ పేమెంట్ ₹7 777*
గవర్నమెంట్/ కార్పొరేట్ ఆఫర్స్ ₹3 200*
ఎక్స్-షోరూం ధర ₹78 141*
INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply
Hero GoodLife 24 క్యారట్ గోల్డ్ కాయిన్ గెలిచే అవకాశం మరియు ఎన్నో గ్యారంటీ బెనిఫిట్స్ పొందండి#

Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. $As per internal benchmarking of 125 cc scooters in India under standard conditions and may vary as per road & riding conditions.. Highest sales for any 2 Wheeler Corporate Entity in the world for Calendar Year 2025 Data source: DNA Consult & Advisory's report Assessment of Global Two Wheelers Market(CY25). ##As per internal benchmarking of 125cc scooters in India under standard conditions. Actual mileage may vary based on road and riding conditions. #Benefits include Gold Coin/Silver Coin/ OTT Membership. Limited period offer. *Ex-showroom prices are applicable in AP. *T&C apply.

TOLL FREE 1800 266 0018

Authorised Dealers: Guntur: Associated Hero, 9289922516, Annapurna Motors, 9289233814, Narasaraopet: Lotus Motor World, 9289233907, Associate Dealer: Tenali: 07949293344, Bapatla: 7273836666, Ponnur: 07949294496, Sattenapalli: 07949294498, Cherukupalli: 07949293345, Also Available At: Vinukonda: 07949294509, Mangalagiri: 07949294513, Piduguralla: 9885988625, Repalle: 9515320031, Dachepalli: 9666406417, Santhamaguluru: 9573115012, Karempudi: 9440103681, Phirangipuram: 9705070555, Krosur: 8985621002, Thullur: 9666245777, Epuru: 9133834060.

RS/Hero/01/26

క్లుప్తంగా...

అజిత్ పవార్ మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సాక్షి,అమరావతి: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు ప్రాణాలు కోల్పోయిన నలుగురు వ్యక్తుల కుటుంబాలకు కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు వైఎస్ జగన్ పేర్కొన్నారు.

తిరుమల క్షేత్రంతో బాబు రాజకీయం: సీపీఐ

సాక్షి, అమరావతి: పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని రాజకీయ అవసరాలకు చంద్రబాబు ప్రభుత్వం వాడుకోవడం దారుణంఅని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మండిపడ్డారు. 'తిరుమల లడ్డూ కల్తీ జరిగిందా? లేదా? అనేది ప్రాథమికంగా నిర్ధారణ కాకుండానే ఈ అంశాన్ని ప్రత్యర్థి పార్టీని దెబ్బతియడానికి ఆయుధంగా వాడుకోవాలని చూశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తీశారు. కేవలం ప్రభుత్వం వైఫల్యాల నుంచి బయటపడటానికి లడ్డూ కల్తీ అంటూ రాజకీయం చేసినట్లు అర్థం అవుతోంది. ఈ తరహా రాజకీయాలు చేసేవాళ్లు ప్రజా నాయకులు కాలేరని పేర్కొన్నారు.

నోటిపై జబ్బుల జాబితాలోకి కుష్టు వ్యాధి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కుష్టు వ్యాధి కేసులు ఏటా పెరుగుతున్నాయి. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. ఆ జిల్లాల్లో ప్రతి 10 వేల మంది జనాభాలో ఒకరి కంటే ఎక్కువ మందికి ఈ వ్యాధి ప్రబలుతోంది. ఈ నేపథ్యంలో కుష్టు వ్యాధిని నోటిపై జబ్బుల జాబితాలోకి చేరుస్తూ రాష్ట్ర వైద్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.

ఉత్పత్తి ఆధారిత వేతనాల ఉత్తర్వులు అమలు చేయొద్దు

స్టీల్‌ప్లాంట్ రీజినల్ లేబర్ కమిషనర్

ఉక్కునగరం: కార్మికులకు ఉత్పత్తి ఆధారిత వేతనాల ఉత్తర్వులు అమలు చేయవద్దని రీజినల్ లేబర్ కమిషనర్(ఆర్‌ఎల్‌సీ) ప్రాచీ గౌతమ్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి ఆధారంగా వేతనాలు చెల్లిస్తామని యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమంటూ స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాలు రీజినల్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాయి. కార్మిక చట్టాలకు విరుద్ధంగా ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆర్‌ఎల్‌సీ స్పందిస్తూ ఆ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, 2నెలలుగా కోత విధించిన జీతాలను వెంటనే చెల్లించాలని ఆదేశించారు.

డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సహాయ నిరాకరణ

రెవెన్యూ మంత్రి అనగానికి గ్రామ సర్వేయర్ల స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: తమ ప్రధాన డిమాండ్లు పరిష్కారమయ్యేవరకు సహాయ నిరాకరణ కొనసాగిస్తామని గ్రామ సర్వేయర్ల సంఘం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్పష్టం చేసింది. బుధవారం వెలగపూడి సచివాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, ఇతర నాయకులు మంత్రిని కలిసి మరోమారు తమ సమస్యలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా రీసర్వేకు సహకరించని విషయాన్ని మంత్రికి వివరించారు. అనంతరం సంఘ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటి వారంలో అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ప్రమోషన్ల అంశాన్నీ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నట్లు చెప్పారు. ఈ నెల 30న నిర్వహించే సమావేశంలో వచ్చే స్పందన ఆధారంగా, సంఘ నాయకుల నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.



లిక్కర్ షాపులు, ఇసుక క్వారీలు
ఖనిజ గనులు, ఖాళీ భూములు
వాళ్లకు పవిత్ర ఆలయాలు

హైకోర్టు న్యాయమూర్తిగా బాలాజీ మేడమల్లి

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు | హైకోర్టు ప్రతిపాదనకు ఆమోదం

సాక్షి, అమరావతి: హైకోర్టు న్యాయమూర్తి పదవికి న్యాయవాది బాలాజీ మేడమల్లి పేరును ప్రతిపాదిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంపిన తీర్మానానికి సుప్రీంకోర్టు కొలీజియం బుధవారం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం తీర్మానం చేసింది. బాలాజీ నియామకానికి కేంద్రం ఆమోదముద్ర వేసిన తరువాత అది ప్రధానమంత్రి కార్యాలయం ద్వారా రాష్ట్రపతి కార్యాలయానికి చేరుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేశాక ఆయన నియామకాన్ని కేంద్ర న్యాయశాఖ నోటిఫై చేస్తుంది. ఆ తరువాత ఆయన ప్రమాణ స్వీకారం ఉంటుంది.

వైఎస్సార్ కడప జిల్లా నుంచి..

బాలాజీ మేడమల్లి స్వగ్రామం వైఎస్సార్ కడప జిల్లా, శేషన్నగారిపల్లె. లక్ష్మీనరసమ్మ, సుబ్బయ్యనాయుడు దంపతులకు 1972 మే 29న ఆయన జన్మించారు. వారిది వ్యవసాయ కుటుంబం. వీరి కుటుంబంలో బాలాజీయే మొదటితరం న్యాయవాది. రాజంపేటలో ప్రాథమిక విద్యను, తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. హైదరాబాద్ పడాల రామిరెడ్డి లా కాలేజీలో న్యాయ విద్యను అభ్యసించారు. 1998లో హైకోర్టు న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. గతంలో ఆయన ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా వ్యవహరించారు. 2018–19 మధ్య కాలంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉన్నారు. పలు సంస్థలకు, బ్యాంకులకు స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరిస్తున్నారు. బాలాజీకి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

● అంతా బాబు దుష్ప్రచారమే.. రాజకీయ రాద్ధాంతమే

కొవ్వు కలవలేదు

తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదు

- పంది, చేప కొవ్వు లేనే లేవు..
- సీబీఐ దర్యాప్తులో వెల్లడి
- నాలుగు రకాల నెయ్యి శాంపిల్స్ పరీక్షించి నిర్ధారణ
- ఐసీఏఆర్, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లలో పరీక్షలు
- శాస్త్రీయంగా శోధించి... సాధికారికంగా సీబీఐ నిర్ధారణ
- బెడిసికొట్టిన చంద్రబాబు కుతంత్రం
- బాబు కుట్రలకు పవన్ కళ్యాణ్ వత్తాసు
- ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు రాజకీయ హైడ్రామా
- విజయవాడ వరద సహాయ చర్యల్లో సర్కారు దారుణ వైఫల్యం
- దీంతో డైవర్షన్ డ్రామాతో లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు రాద్ధాంతం
- కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే పన్నాగం
- టీడీపీ వీర విధేయ అధికారులతో సిట్
- కూటమి ప్రభుత్వ కుట్రలకు సుప్రీంకోర్టు చెక్
- సీబీఐ నేతృత్వంలో స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఆదేశం
- నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని దర్యాప్తులో నిర్ధారణ

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుష్ప్రచార కుట్ర బెడిసికొట్టింది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన టీడీపీ కూటమి కుతంత్రం విఫలమైంది. 'తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదు..' అని సీబీఐ స్పష్టం చేసింది. 'పంది, చేప తదితర జీవుల కొవ్వు ఆ నెయ్యిలో కలవనే లేదు..' అని తేల్చి చెప్పింది. హర్యానాలోని 'ఐసీఏఆర్– నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్', గుజరాత్‌లోని 'నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ) ఆ నెయ్యి శాంపిల్స్‌ను పరీక్షించి ఆ వాస్తవాన్ని నిర్ధారించాయని పేర్కొంది. టీటీడీ లడ్డూ ప్రసాదం కోసం ఉపయోగించిన నెయ్యి లో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై విచారించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించిన విషయం తెలిసిందే. ఈ కేసును అన్ని కోణాల్లో విచారించిన సీబీఐ దర్యాప్తు పూర్తి చేసింది. అనంతరం చార్జ్‌షీట్‌ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో ఇటీవల సమర్పించింది. మరోవైపు సీబీఐ నివేదిక పేరుతో టీడీపీ కూటమి ప్రభుత్వ పెద్దలు తమ అనుకూల ఎల్లో మీడియాకు లీకులు ఇచ్చి దుష్ప్రచారానికి యత్నిస్తున్నారు. కాగా అసలు సీబీఐ దర్యాప్తులో ఏం వెల్లడైందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తిరుమల శ్రీవారి భక్తులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సీబీఐ దర్యాప్తులో వెల్లడైన వాస్తవాలు తాజాగా బహిర్గతమయ్యాయి. లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని దర్యాప్తులో నిగ్గు తేలింది. సీబీఐ శాస్త్రీయంగా విశ్లేషించి సాధికారికంగా వెల్లడించిన వాస్తవాలు ఇలా ఉన్నాయి..

నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదు

వైఎస్సార్ సీపీ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ దర్యాప్తు నిర్ధారించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నాలుగు వేర్వేరు ట్యాంకర్ల నుంచి తీసిన నెయ్యి శాంపిల్స్‌ను హర్యానాలోని 'ఐసీఏఆర్– నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'కు పంపించి పరీక్షలు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. టీటీడీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని వెల్లడైందని ఆ ల్యాబరేటరీలు గత ఏడాది మార్చి 27న నివేదించాయని సీబీఐ నివేదిక పేర్కొంది. నాలుగు నెయ్యి నమూనాలను 'ట్రైగ్లిసరైడ్ ప్రొఫైల్'' పరీక్షించి మరీ నిర్ధారించాయని తెలిపింది. నెయ్యి నాణ్యతను విశ్లేషించి నివేదికను ఇంగ్లిష్ అక్షర క్రమంలో పాయింట్ల వారీగా వివరించింది. అందులో ఏడో పాయింట్ (జి) లో సీబీఐ పేర్కొన్న విషయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. టీటీడీకి సరఫరా చేసిన నెయ్యిలో కొలెస్ట్రాల్ లేదని పరీక్షల్లో వెల్లడైందని తెలిపింది. జంతువుల కొవ్వులోనే కొలెస్ట్రాల్ ఉంటుంది. మరి కొలెస్ట్రాల్ లేదని అంటే... జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టం చేసినట్లేనని ఆహార నిపుణులు తేల్చి చెబుతున్నారు. తాము పరీక్షించిన నాలుగు నమూనాల్లోనూ పంది, చేప వంటి జీవుల కొవ్వు లేనే లేదని సీబీఐ నివేదిక స్పష్టం చేసింది.

వరద సహాయక చర్యల్లో వైఫల్యం...

డైవర్షన్ కుట్రతోనే లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం

విజయవాడ వరద సహాయక చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే చంద్రబాబు ఈ డైవర్షన్ కుట్రకు పాల్పడ్డారు. 2024 సెప్టెంబరులో విజయవాడను బుడమేరు వరద ముంచెత్తింది. వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా టీడీపీ కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడ లేదు. కనీసం లోతట్టు ప్రాంతాలవారిని అప్రమత్తం చేయలేదు. సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు. దాంతో జల ప్రళయం విజయవాడను ముంచెత్తింది. కేవలం చంద్రబాబు సర్కారు వైఫల్యంతో 50మందికి పైగా దుర్మరణం చెందారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. దాంతో ప్రభుత్వంపై ప్రజాగ్రహం పెల్లుబికింది. తమ వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు తనకు అలవాటైన రీతిలో డైవర్షన్ కుట్రకు తెరతీశారు. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారంటూ దుష్ప్రచారానికి తెగబడ్డారు. తద్వారా ప్రజల దృష్టి విజయవాడ వరదల నుంచి మళ్లించేందుకు యత్నించారు.

లడ్డూ ప్రసాదంపై బాబు దుష్ప్రచారం

రాజకీయ కుట్రల కోసం ఎంతకైనా దిగజారుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి నిస్సిగ్గుగా నిరూపించుకున్నారు. 1994–1995లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఆయన భార్య లక్ష్మీ పార్వతిల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ దుష్ప్రచారం చేశారు. వైస్రాయ్ హోటల్ కుట్రతో ఆయనకు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అడ్డదారిలో సీఎం అయ్యారు. కాగా ఈసారి ఏకంగా తిరుమల శ్రీవారి పవిత్రమైన లడ్డూ ప్రసాదానికి కళంకం తెచ్చేలా చంద్రబాబు దుష్ప్రచార కుట్రలకు తెగబడటం విస్మయపరుస్తోంది. 2024 సెప్టెంబరు 18న చంద్రబాబు ఈ కుట్రకు తెరతీశారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారని ముఖ్యమంత్రి హోదాలో ఆయన నిరాధార ఆరోపణలు చేసి రాజకీయ కుట్రకు తెగబడ్డారు. అంతేకాదు ఆ మర్నాడు అంటే సెప్టెంబరు 19న 'నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ) నివేదికను వక్రీకరిస్తూ టీడీపీ ప్రధాన కార్యాలయంలో దాన్ని విడుదల చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు యత్నించారు. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఆయన ఇటువంటి దుష్ప్రచారం చేయడం విభ్రాంతి కలిగించింది. ఎందుకంటే.. అధికార యంత్రాంగం అంతా ఆయన చేతిలోనే ఉంది. నిజంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారో లేదోఅని తెలుసుకునే అవకాశం ఆయనకు ఉంది. అయినా సరే కేవలం వైఎస్సార్‌సీపీపై దుష్ప్రచారం చేయడం... ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా చంద్రబాబు లడ్డూ ప్రసాదం ప్రాశస్త్యానికి కళంకం తీసుకువచ్చేందుకు కూడా వెనుకాడలేదు. కాగా భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ కుట్రను అప్పటి టీటీడీ ఈవో శ్యామలరావు అప్పుడే తిప్పికొట్టారు. గత ఏడాది సెప్టెంబరు 20న ఆయన తిరుపతిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ లడ్డూ ప్రసాదం కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలను పరోక్షంగా ఖండించారు. కల్తీ నెయ్యిని లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించలేదని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి ట్యాంకర్లను తిరుపతిలోనే పరీక్షించి... నాణ్యత ఉన్నవాటినే తిరుమలకు పంపిస్తామని... తగిన నాణ్యతతో లేని వాటిని వెనక్కి పంపుతామన్నారు. అది దశాబ్దాలుగా టీటీడీ కచ్చితంగా పాటిస్తున్న విధానమేనని చెప్పారు. అదే విధంగా తగిన నాణ్యతతో లేని నాలుగు ట్యాంకర్ల నెయ్యిని తిరుపతిలోని అలిపిరి నుంచే వెనక్కి పంపామన్నారు. ఆ నెయ్యిని లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించనే లేదని... అసలు కల్తీ నెయ్యి ట్యాంకర్లను తిరుమల ఘాట్ రోడ్డులోకి కూడా ప్రవేశించనివ్వలేదన్నారు. దాంతో శ్యామలరావుపై ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ను హుటాహుటిన అమరావతికి పిలిపించడం గమనార్హం. రాజకీయ కుట్రతో తాము చేసిన నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ఆయన్ను మందలించినట్లు తెలుస్తోంది. అనంతరం కొంత కాలానికే టీటీడీ ఈవోగా ఉన్న శ్యామలరావును ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం.

బాబు కుట్రకు పవన్ వత్తాసు

శ్రీవారి లడ్డూ ప్రసాదం ప్రాశస్త్యానికి కళంకం కలిగించేందుకు చంద్రబాబు పన్నిన కుట్రకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వత్తాసు పలికారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన హైడ్రామాకు తెరతీశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి మెట్లను కడిగి చంద్రబాబు కుట్ర డ్రామాను మరింత రక్తి కట్టించేందుకు యత్నించారు. ఇక టీడీపీ, జనసేన సోషల్ మీడియా విభాగాలు లడ్డూ ప్రసాదంపై తీవ్రస్థాయిలో దుష్ప్రచారానికి తెగబడ్డాయి. రాజకీయ ప్రయోజనాల కోసం కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు యత్నించాయి.

తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణల వీడియో కోసం ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగలరు

దేవుణ్ని అయినా రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీంకోర్టు

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరాధార ఆరోపణలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కనీసం దేవుణ్ణి అయినా రాజకీయాలకు దూరంగా ఉంచాలని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తద్వారా టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయటాన్ని మందలించినట్లేనని న్యాయ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

కుట్రతోనే 'పచ్చ' సిట్... అడ్డుకున్న సుప్రీంకోర్టు

తమ రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం సిట్‌ను నియమించింది. టీడీపీ వీరవిధేయుడిగా ముద్రపడిన వివాదాస్పద అధికారి గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను నియమించింది. మరో టీడీపీ వీరవిధేయ అధికారి, విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జెట్టిని అందులో సభ్యుడిగా నియమించింది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుత రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య అల్లుడే గోపీనాథ్ జెట్టి. లడ్డూ ప్రసాదం కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న తమ దుష్ప్రచారానికి రాజముద్ర వేయాలనే ఆ ఎత్తుగడ వేసింది. కాగా ఈ యత్నాన్ని సుప్రీంకోర్టు అడ్డుకుంది. ఆ సిట్ ఏర్పాటు చెల్లదని చెప్పింది. ఆ స్థానంలో సీబీఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఈ కేసును అన్ని కోణాల్లో విచారించిన సీబీఐ దర్యాప్తు పూర్తి చేసి కోర్టుకు చార్జ్‌షీట్‌ను సమర్పించింది.

లడ్డూ కల్తీ అయిందనే చెప్పండి

- జంతువుల కొవ్వు కలిసిందనే దానిపై మాట్లాడొద్దు
- సిట్ నివేదికపై దుష్ప్రచారం చేస్తున్నారనండి
- మంత్రులకు చంద్రబాబు సూచనలు
- కొందరు మంత్రులు రాజకీయ విమర్శలను తిప్పికొట్టలేకపోతున్నారని వ్యాఖ్య

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తాము చేసిన ప్రచారం తప్పని తేలిన నేపథ్యంలో బుధవారం కేబినెట్ భేటీలో చంద్రబాబు దానిపై మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. సిట్ నివేదిక తమకు వ్యతిరేకంగా ఉందనే విషయాన్ని పలువురు మంత్రులు ప్రస్తావించినట్లు తెలిసింది. సచివాలయంలో బుధవారం మంత్రివర్గ సమావేశం ముగిశాక చంద్రబాబు మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమై రాజకీయ అంశాలపై మాట్లాడారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై గతంలో తాము చేసిన ఆరోపణలను ఎలా సమర్థించుకోవాలనే దానిపైనే ఎక్కువసేపు చర్చించినట్లు సమాచారం. సిట్ ఇచ్చిన నివేదికలో లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవలేదని పేర్కొన్నారని, ఇది వైఎస్సార్‌సీపీకి ఆయుధంగా మారిందని పలువురు మంత్రులు ప్రస్తావించినట్లు తెలిసింది. దీనిపై బాబు స్పందిస్తూ.. సిట్ నివేదికపై వైఎస్సార్‌సీపీ దుష్ప్రచారం చేస్తోందని ప్రచారం చేయాలని, అసలు ఇంకా నివేదిక బయటకు రాలేదని చెప్పాలని సూచించినట్లు సమాచారం. గతంలో తాను చెప్పినట్లు జంతువుల కొవ్వు కలిసిందనే అంశాన్ని వదిలేసి కల్తీ జరిగిందనే విషయాన్ని మాత్రమే బయటకు చెప్పాలని.. అలాగే, పాలులేకుండా నెయ్యి తయారైందని ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మరోవైపు.. సిట్ నివేదికను అధికారికంగా తెప్పించాలని, దానిపై ఇంకా ఎలా మాట్లాడాలో చూద్దామని అన్నట్లు సమాచారం. అయితే, ఇద్దరు మంత్రులు మాట్లాడుతూ.. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ స్పీడుగా ఉందని చంద్రబాబు, టీడీపీ చెప్పినవన్నీ అబద్ధాలేననే విషయాన్ని జనంలోకి తీసుకెళ్లారని అన్నట్లు తెలిసింది. అయినా పర్వాలేదని, సిట్ నివేదిక ఎలా ఉన్నా వెనక్కి తగ్గకుండా కల్తీ జరిగిందనే విషయాన్ని ప్రచారం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సిట్ నివేదిక వైఎస్సార్‌సీపీకే వ్యతిరేకంగా ఉన్నట్లు చెబుదామని, టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి పీఏ అకౌంట్‌లో డబ్బులు జమ అయిన విషయాన్ని ఎక్కువగా మీడియాలో చెప్పాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

మంత్రుల పనితీరుపై అసంతృప్తి..

చంద్రబాబు యథావిధిగా ఈ సమావేశంలోనూ మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కొందరికి తమ శాఖలపై ఏమాత్రం పట్టులేదని, తమకు సంబంధించిన సబ్జెక్టులపై కూడా మాట్లాడలేకపోతున్నారని, రాజకీయ విమర్శలను వెంటనే తిప్పికొట్టలేకపోతున్నారని చెప్పినట్లు సమాచారం. లడ్డూ విషయంలో సిట్ నివేదికపై వైఎస్సార్‌సీపీ దూకుడుగా వెళ్తున్నా తమ వాళ్లు ధీటుగా జవాబు ఇవ్వలేకపోయారని అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది.

లూథ్రాకు డబ్బే డబ్బు!

అలా వచ్చి ఇలా వెళ్లినందుకు రూ.కోట్లు దోచిపెడుతున్న బాబు సర్కారు

- కోర్టుకు హాజరైతే చాలు కనకవర్షం
- తాజాగా ఆయనకు రూ.1.92 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం
- ఇప్పటివరకు మొత్తం రూ.10.54 కోట్లు చెల్లింపు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ రూ.50 వేల బిల్లు కూడా చెల్లించకుండా గుత్తేదారులను ముప్పుతిప్పలు పెడుతూ వారిని హైకోర్టు కొచ్చేలా చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం.. సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రాకు మాత్రం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఫీజుల రూపంలో దోచిపెడుతోంది. ఆన్‌లైన్ లేదా భౌతికంగా కోర్టుకు అలా వచ్చి ఇలా వెళ్తే చాలు లూథ్రాకు కోట్లకు కోట్లు ఫీజుగా చెల్లిస్తోంది. వాదనలతో సంబంధంలేకుండా కోర్టుకు హాజరైతే చాలు కోట్లకొద్ది ప్రజాధనం ఆయన ఖాతాలో ఫీజుల రూపంలో జమ అవుతోంది. ఇలా ఇప్పటికే లూథ్రాకు రూ.8.62 కోట్లు చెల్లించిన చంద్రబాబు ప్రభుత్వం.. తాజాగా ఆయనకు మరో రూ.1.92 కోట్లు చెల్లించింది. తద్వారా ఆయనకు ఇప్పటివరకు రూ.10.54 కోట్లు చెల్లించినట్లయింది. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా పెట్టిన కేసులకు చంద్రబాబు ప్రభుత్వం ఇలా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తుండటంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఎన్ని విమర్శలు వచ్చినా కూడా చంద్రబాబు తన ఆస్థాన న్యాయవాది లూథ్రాకు ఫీజుల చెల్లింపుల్లో మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గడంలేదు.

ఒక్కరోజు వాదనలకు రూ.10 లక్షలు..

ఇక మద్యం అక్రమ కేసుల్లో సీఐడీ సిట్ తరఫున సిద్దార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపిస్తున్నారు. మద్యం కేసులో ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 11425/2025)లో గత ఏడాది నవంబరు 25న ఒక్కరోజు వాదనలు వినిపించినందుకు లూథ్రాకు రూ.10 లక్షలను చంద్రబాబు ప్రభుత్వం ఫీజుగా చెల్లించింది. అలాగే, రిట్ పిటిషన్ నెంబర్ 32915/2025లో నవంబర్ 26, 27 తేదీల్లో వాదనలు వినిపించినందుకు రోజుకు రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షలు చెల్లించింది.

సంబంధంలేని కేసులో రూ.20 లక్షలు చెల్లింపు..

రిట్ పిటిషన్ నెంబర్ 12190/2025లో నవంబరు 28న వాదనలు వినిపించినందుకు రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షలు చెల్లించింది. వాస్తవానికి.. ఈ పిటిషన్ మద్యం కేసుకు సంబంధించింది కాదు. ఇది ఓ ఉద్యోగి పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించినకేసు. ఈ కేసుతో సీఐడీకి ఎలాంటి సంబంధంలేదు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్దార్థ లూథ్రాకు రూ.20 లక్షలు చెల్లించడం విశేషం. మద్యం కేసులో నిందితుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 10012/2025)లో సీఐడీ తరఫున వాదనలు డిసెంబరు 2న హాజరైనందుకు రూ.20 లక్షలు చెల్లించింది. ఇలా మొత్తం ఆయనకు రూ.70 లక్షలు చెల్లించింది. ఈ రూ.70 లక్షలకు 10 శాతం క్లర్కేజీ అంటే రూ.7 లక్షలు కలిపి మొత్తంగా రూ.77 లక్షలను లూథ్రాకు ధారబోసింది. ఆ మేరకు ప్రభుత్వం జీఓ ఆర్‌టీ–102 జారీచేసింది.

ఐదు కేసులకు రూ.1.10 కోట్లు చెల్లింపు..

మద్యం కేసులో నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 6892/2025)లో సెప్టెంబరు 19న సీఐడీ తరఫున హాజరైనందుకు బాబు సర్కారు లూథ్రాకు రూ.10 లక్షలు చెల్లించింది. ఇదే కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డికి ఏసీబీ కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 9365/2025)లో సెప్టెంబరు 23న హాజరైనందుకు రూ.10 లక్షలు.. ముప్పిడి అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 10012/2025)లో సెప్టెంబరు 24న హాజరైనందుకు రూ.50 లక్షలు.. చాణక్య దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ (సీఆర్‌ఎల్‌పీ 9369/2025)లో సెప్టెంబరు 26న హాజరైనందుకు రూ.20 లక్షలు.. బాపనపాడు మైనింగ్ కేసులో పోలీసుల తరఫున సెప్టెంబరు 22న వాదనలు వినిపించినందుకు రూ.10 లక్షలు చెల్లించింది. ఇలా లూథ్రాకు రూ.కోటి చెల్లించింది. దీనికి 10 శాతం క్లర్కేజీ కలిపి రూ.1.10 కోట్లు చెల్లించింది. ఆ మేర జీఓ–104 జారీచేసింది. అదే రీతిలో కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌లో సీఐడీ తరఫున నవంబరు 18న వాదనలు వినిపించినందుకు రూ.5 లక్షలు చెల్లించింది. ఆ మొత్తానికి 10 శాతం క్లర్కేజీ రూ.50 వేలు కలిపి మొత్తంగా రూ.5.50 లక్షలు చెల్లిస్తూ జీఓ–103 జారీచేసింది.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Home (Courts.A) Department - Payment of Professional fee for an amount of Rs.1,10,00,000/- (Rupees One Crore Ten Lakhs only) to Sri Sidharth Luthra, Learned Senior Advocate for his appearance on behalf of the State of Andhra Pradesh in the Hon'ble High Court in Cr.No.21/2024 –Orders – Issued.

HOME (COURTS.A) DEPARTMENT

G.O.RT.No. 104 **Dated: 28-01-2026**

Read the following:-

ORDER:

In the circumstances reported by the Public Prosecutor, High Court of Andhra Pradesh in the reference 5th read above, Government hereby accord sanction for payment of professional fee for an amount of Rs.1,10,00,000/- (Rupees One Crore Ten Lakhs only) to Sri Sidharth Luthra, Learned Senior Advocate towards his appearance on behalf of the State of Andhra Pradesh in the Hon'ble High Court in Cr.No.21/2024, in relaxation of para 5 (d) of G.O.Rt.No.214, Law(G) Department, dated:11.08.2022 and para 4 of G.O.Rt.No.288, Law (G) Department, dated:31.08.2023, as detailed below:-

Sl. No.	Crime No.	CRLP/CRLA No	Appearance Date	Amount (Rs.)	Total Amount (Rs.)
1.	21/2024	6892/2025, 256/2025, 9365/2025, 10012/2025 & 9369/2025	19.09.2025 22.09.2025 23.09.2025 24.09.2025 & 26.09.2025	[10,00,000 – 10,00,000 – 10,00,000 – 10,00,000 – 40,00,000 – 10,00,000 – 10,00,000] 1,00,00,000.00	1,00,00,000.00
Total					1,00,00,000.00
(–) Clerkage @ 10% (1,00,00,000@ 10%)				10,00,000.00	10,00,000.00
Grand Total					1,10,00,000.00

ఐదు కేసులకు గాను రాష్ట్ర ఖజానా నుంచి లూథ్రాకు రూ.1.10 కోట్లు చెల్లించినట్లు జారీ చేసిన జీవో

కూటమి పాలనలో ఆటవిక రాజ్యం..

బాబు జంగిల్ రాజ్!

కూటమి నేతల అవినీతి, విచ్చలవిడితనం, బరితెగింపుపై మాజీ సీఎం వైఎస్ జగన్ నిప్పులు

- రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు మనిషేనా?
- ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి లైంగికంగా వేధిస్తే ఎలాంటి చర్యల్లేవ్
- రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దారుణంగా నిర్వీర్యం
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పతనం
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో అడ్డగోలుగా అక్రమ కేసులు, అరెస్టుల పర్వం
- రెండేళ్లలో ఏ ఒక్క వర్గానికైనా కనీసం ఒక్కటైనా మంచి జరిగిందా?
- 20 నెలల్లోనే రూ.3 లక్షల కోట్లకుపైగా అప్పులు
- అంతా దోచుకో.. తినుకో.. పంచుకో!
- చంద్రబాబు అన్యాయమైన పాలనపై ప్రతి ఇంటా చర్చ జరగాలి
- ఆ దిశగా మన కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం
- భీమవరం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశం

భీమవరం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

> చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి వెళ్లారంటే.. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు అతడు మనిషేనా? ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి దారుణంగా లైంగికంగా వేధిస్తే.. ఆ అమ్మాయి అన్ని సాక్ష్యాధారాలతో సహా స్వయంగా బయట పెడితే, ఏ చర్యా లేదు. రాష్ట్రం ఆటవిక రాజ్యంలా మారింది. విచ్చలవిడితనం కనిపిస్తోంది. ఆ స్థాయికి ప్రభుత్వం దిగజారిపోయింది. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే జైల్లో పెట్టాల్సింది పోయి సాక్షాత్తూ చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు, ఆయన ప్రభుత్వం వీటిని ప్రోత్సహిస్తోంది. ఇలాంటి పాలనలో మనం ఉన్నాం. జంగిల్ రాజ్యం అంటే ఇదే. – వైఎస్ జగన్ మండిపాటు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కూటమి నేతల అవినీతి, విచ్చలవిడితనం, బరి తెగింపు చూస్తుంటే అసలు మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా? అన్న సందేహం కలుగుతోందని.. ఇలాంటి ఆటవిక రాజ్యాన్ని ఎప్పుడూ చూసి ఉండమంటూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు మనిషేనా? ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి దారుణంగా లైంగికంగా వేధిస్తే ఎలాంటి చర్యలూ లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి సమయంలో సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు చూస్తుంటే విస్మయం కలుగుతోందన్నారు. 'మొబైల్ రికార్డింగ్ డ్యాన్సలు.. కొత్తపేటలో వ్యాన్లపై రికార్డింగ్ డ్యాన్సలు నిర్వహించారు. మొబైల్ వ్యాన్లలో మద్యం అమ్మారు. వాటి కోసం ప్రతి నియోజకవర్గంలో వేలం పాటలు పాడారు. మా పులివెందులలో కూడా గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి వేలం పాట నిర్వహించారు. రూ.3 కోట్లకు అమ్ముకున్నారు. ఎక్కడి నుంచో వచ్చి 8, 9 సెంటర్లు పెట్టి నిర్వహించుకున్నారు. ప్రభుత్వమే దగ్గరుండి ఇదంతా చేయిస్తోంది..' అని మండిపడ్డారు. 'భీమవరం డీఎస్పీ మాటలు వింటే ఆశ్చర్యం వేసింది. ఆయన యూనిఫామ్‌లో ఉండి.. 'ఊపేయ్.. కుదిపేయ్!' అంటున్నాడు. అసలు మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదు. ఏం జరుగుతోంది? ఇది ఆటవిక రాజ్యం కాక మరేమిటి?' అంటూ ధ్వజమెత్తారు. 'ఇది జంగిల్ రాజ్యం. దోచుకున్న సొత్తు.. పైనుంచి కింది వరకు, చంద్రబాబు, లోకేశ్ మొదలు కిందిస్థాయి నాయకుడి వరకు.. చివరకు పోలీసులు కూడా మీకింత, నాకింత అని పంచుకున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. తొలుత ఏలూరు నియోజకవర్గంతో ఈ సమావేశాలు మొదలు కాగా రెండో సమావేశం భీమవరం కార్యకర్తలతో నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు.. చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై శ్రేణులకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. భీమవరం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ చినమిల్లి వెంకటరాయుడుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే..

కూటమి ప్రజా ప్రతినిధుల బరితెగింపు..

కూటమి నేతలు, ప్రజా ప్రతినిధుల బరి తెగింపునకు అడ్డు లేకుండా పోయింది. అవినీతి, విచ్చలవిడితనం ఊహించని స్థాయికి వెళ్లిపోయింది. చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి వెళ్లారంటే.. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అసలు అతడు మనిషేనా? ఒక ప్రభుత్వ ఉద్యోగినిని బెదిరించి, భయపెట్టి దారుణంగా లైంగికంగా వేధిస్తే.. ఆ అమ్మాయి అన్నీ సాక్ష్యాధారాలతో సహా స్వయంగా బయటపెడితే, ఏ చర్యా లేదు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వేధింపులు భరించలేక ఒక గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్యాయత్నం చేసింది. అయినా కూడా ఏ చర్యా లేదు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళను బలాత్కారం చేసి, చివరకు అధికార దుర్వినియోగంతో కేసును క్లోజ్ చేయించుకున్నాడు. ఎంత దారుణం? మంత్రి సంధ్యారాణి పీఏ తనను లైంగికంగా వేధిస్తున్నాడని ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళ ఫిర్యాదు చేస్తే.. అతడిని అరెస్టు చేయాల్సింది పోయి, ఫిర్యాదు చేసిన బాధిత మహిళను జైలుకు పంపారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ఫోన్‌లో ఒక మహిళతో మాట్లాడుతూ, అశ్లీలంగా ప్రవర్తించాడు. ఒక మంత్రి వాసంశెట్టి సుభాష్ అశ్లీల రికార్డింగ్ డ్యాన్సులు వేశాడు. స్టేజీపై డ్యాన్సర్లతో కలిసి చిందులు వేశాడు. రాష్ట్రం ఆటవిక రాజ్యంలా మారింది. విచ్చలవిడితనం కనిపిస్తోంది. ఆ స్థాయికి ప్రభుత్వం దిగజారిపోయింది. ఎక్కడైనా ఇలాంటివి జరిగితే జైల్లో పెట్టాల్సింది పోయి సాక్షాత్తూ చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు, ఆయన ప్రభుత్వం వీటిని ప్రోత్సహిస్తోంది. ఇలాంటి పాలనలో మనం ఉన్నాం. జంగిల్ రాజ్యం అంటే ఇదే. ఎమ్మెల్యేలు, మంత్రుల దగ్గర నుంచి అంతా విచ్చలవిడితనం, దోపిడీ కనిపిస్తోంది.

పథకాలు రద్దు.. హామీలిచ్చి మోసాలు

చంద్రబాబు వచ్చిన తరువాత జరిగింది ఏమిటంటే.. మన పథకాలన్నీ ఒకవైపు రద్దయ్యాయి. మరోవైపు ప్రజలను మభ్య పెడుతూ, మోసగిస్తూ ఆయన చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అబద్ధాలుగా తేలిపోయాయి. ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చారు. విపరీతంగా ప్రచారం చేశారు. ప్రకటనలు ఇచ్చారు. చివరకు ఇంటింటికీ బాండ్లు కూడా పంపారు. దానిపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సంతకాలు కూడా చేశారు. పథకాల ద్వారా ఆ ఇంట్లో ఉన్న వారందరికీ ఎంతెంత వస్తుందనేది చెప్పారు. కానీ ఏదీ నిలబెట్టుకోలేదు. ఒక మనిషి ఈ స్థాయిలో అబద్ధాలు చెబుతారా? మోసాలు చేస్తారా? అనేది ఊహకు కూడా అందదు. ఎవరైనా ఇలాంటి అబద్ధాలు చెప్పి మోసం చేస్తే 420 అని కేసు పెట్టి జైల్లో వేస్తారు. కానీ ఒక్క చంద్రబాబు, ఆయన కూటమిలో మాత్రమే కేసులు లేకుండా బయట ఉన్నారు.

అన్ని వర్గాలకు బాబు మోసాలు..

ఆరోజు ఇంటింటికీ వెళ్లి ఏం చెప్పారు? ఏమన్నారు..? ఆ ఇంట్లో ఎవరైనా పిల్లాడు కనబడితే నీకు రూ.15 వేలు అని, ఆ పిల్లల తల్లులు కనబడితే నీకు రూ.18 వేలు అని, ఎవరైనా ఒక యువకుడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, కండువా కప్పుకుని రైతు కనిపిస్తే నీకు రూ.26 వేలు అని, ఇంకా పెద్దవాళ్లు కనిపిస్తే నీకు రూ.48 వేలు ఇస్తాం అని చెప్పారు. ఆ తర్వాత పచ్చి మోసం చేశారు. చివరకు గ్యాస్ సిలిండర్లలో కూడా మోసం చేశారు. ఏటా మూడు సిలిండర్ల చొప్పున రెండేళ్లకు కలిపి మొత్తం ఆరు సిలిండర్లు ఇవ్వాలి. కానీ, ఇచ్చింది ఒకటి రెండు మాత్రమే. అది కూడా అందరికీ ఇవ్వలేదు. చివరకు అక్కడా, అలా పచ్చి మోసం చేశారు.

ఆ డబ్బంతా ఏమైంది?.. అంతా డీపీటీ!

మన హయాంలో ఐదేళ్లలో.. రెండేళ్లు కోవిడ్ లాంటి సంక్షోభం ఉన్నా మనం చేసిన అప్పు రూ.3.32 లక్షల కోట్లు మాత్రమే. ఆ అప్పులో వివిధ పథకాల కింద ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్ నొక్కి నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాం. ఆ డబ్బు ఎవరికి పోయింది అనే వివరాలు, వారి బ్యాంక్ అక్కౌంట్ల నెంబర్లు, వారి ఆధార్‌తో సహా ఇవ్వగలిగే విధంగా మన పాలన సాగింది. చంద్రబాబు ఇప్పటికే 20 నెలల్లోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు. అంటే మన హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులో 95 శాతం ఇప్పటికే దాటాడు. మరి ఆ డబ్బంతా ఏమైంది? ఎవరికి పోయింది? అన్న దానికి సమాధానం లేదు. అంతా దోచుకో.. తినుకో.. పంచుకో! అదే డీపీటీ! అది మన కళ్ల ఎదుట కనిపిస్తున్న వాస్తవం.

రెడ్‌బుక్ రాజ్యాంగం..

మరోవైపు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. తప్పు చేయకపోయినా.. తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు సాక్ష్యాలు క్రియేట్ చేస్తున్నారు. అసలు తప్పు చేసిన వారిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. పైగా ప్రోత్సహిస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు అదే పని చేస్తున్నారు. అంతా విచ్చలవిడి దోపిడీ, రెడ్‌బుక్ రాజ్యాంగం. పోలీసులు ఇష్టానుసారంగా కేసులు పెడుతున్నారు. వ్యవస్థలన్నీ పతనమయ్యాయి. మరోవైపు సంక్షేమ పథకాలన్నీ ఆగిపోయాయి. హామీలు ఏవీ అమలు కాలేదు. అన్నీ మోసాలే.

పథకాలు పోయాయ్..

పథకాల అమలు లేదు. విద్యాదీవెన 8 త్రైమాసికాలు బాకీ. మన ప్రభుత్వంలో ప్రతి క్వార్టర్‌కు పిల్లల తల్లుల ఖాతాలో జమ చేశాం. 2024 జనవరి–మార్చి త్రైమాసికం మొదలు.. గత డిసెంబరు వరకు 8 త్రైమాసికాలకు సంబంధించి రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.5,600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చింది కేవలం రూ.700 కోట్లు. రూ.4,900 కోట్లు బాకీ. ఇక వసతి దీవెన ఏటా రూ.1100 కోట్లు. మొత్తం రూ.2200 కోట్లు బాకీ పెట్టారు. నాడు–నేడు పనులు లేవు. గోరుముద్ద నాణ్యత పడిపోయింది. పిల్లలు చనిపోతున్నారు. టోఫెల్ శిక్షణ, ఇంగ్లిష్ మీడియం, ట్యాబ్‌లు ఆగిపోయాయి. మన హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు ఆ సంఖ్య 33 లక్షలే. అంటే 10 లక్షల మంది పిల్లలు తగ్గారు. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు ఇవ్వాలి. రూ.6 వేల కోట్లకుగానూ రూ.2 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. రూ.4 వేల కోట్లు బాకీ పెట్టారు. దీంతో ఆస్పత్రులు వైద్యం అందించడం లేదు. వైద్యం పడకేసింది. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అమ్మకం దారుణం. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. చివరకు యూరియా కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. రైతు భరోసా కింద రూ.40 వేలకు బదులు రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు. మా హయాంలో ఆక్వా విద్యుత్ సబ్సిడీ రూ.3,620 కోట్లు ఇచ్చాం. ఈరోజు పైసా ఇవ్వడం లేదు. మేం యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చాం. ఇవాళ విద్య, వ్యవసాయం, వైద్య రంగాలు నిర్వీర్యం అయ్యాయి.

ఏ ఒక్క వర్గానికైనా ఒక్కటైనా మంచి జరిగిందా?

చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు రెండేళ్లు. ఫిబ్రవరి 11న మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. ఈ ప్రభుత్వానికి మరో మూడేళ్లు మాత్రమే మిగిలింది. మరి ఈ రెండేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికైనా కనీసం ఒక్కటైనా మంచి జరిగిందా? చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగింది ఏమిటంటే.. గత ప్రభుత్వంలో ఉన్న పథకాలన్నీ రద్దయ్యాయి. మనం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవాళ్లం. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ మాదిరిగా భావించే వాళ్లం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తపన పడేవాళ్లం. కోవిడ్ సంక్షోభం లాంటి సమస్యలు ఎన్ని ఎదురైనా కూడా ఏ రోజూ, ఏ హామీని ఎగ్గొట్టాలని అనుకోలేదు. ప్రభుత్వానికి ఎన్ని సమస్యలు ఉన్నా, వాటి కంటే ప్రజల సమస్యలే ఎక్కువని భావించి చిరునవ్వుతో స్వీకరించాం. అన్ని హామీలూ అమలు చేశాం. ప్రజలకు ఏ ఇబ్బందీ లేకుండా చూశాం.

ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ..

ఇలాంటి దుర్మార్గమైన పాలన మధ్య వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోంది. పార్టీ కార్యకర్తలు గొప్ప యజ్ఞం చేస్తున్నారు. ప్రతి కష్టంలోనూ ప్రజలకు తోడుగా ఉండాల్సిన ధర్మం మనపై ఉంది. మనం ప్రజలకు ఎన్నో చేశాం. మరి ఏమీ చేయని చంద్రబాబుకు ఈసారి ప్రజలు కచ్చితంగా తగిన బుద్ధి చెబుతారు. మనం ప్రజల పక్షాన ఇలాగే నిలబడాలి. చూస్తుండగానే రెండేళ్లు అయిపోయాయి. ఇంకా మూడేళ్లు మాత్రమే మిగిలి ఉంది. అందులో మరో ఏడాదిన్నర గడిస్తే.. నా పాదయాత్ర మొదలవుతుంది. దాదాపు 150 నియోజకవర్గాల్లో నేను పర్యటిస్తా. అలా ఏడాదిన్నర పాటు పూర్తిగా ప్రజల్లోనే ఉంటా. ఆ యాత్రలో ప్రతి మూడో రోజు బహిరంగ సభ నిర్వహిస్తాం. ప్రజా ఉప్పెనను చూపుతూ, ప్రజా సమస్యలు ప్రస్తావిస్తూ, చంద్రబాబు తప్పుడు పాలనను ప్రజలకు వివరిస్తాం. వాటిని ఎండగడతాం.

ప్రతి ఇంటా చర్చ జరగాలి... మీరు చొరవ చూపాలి

ఇప్పుడు మీరంతా కలిసికట్టుగా నిలిచి పోరాడాలి. చంద్రబాబు దారుణ పాలనపై ప్రతి ఇంట్లో చర్చ జరిగేలా చొరవ చూపాలి. మన పాలన, ఈ పాలన మధ్య తేడాను స్పష్టంగా ప్రజలకు వివరించాలి. వాటిపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. ఆ దిశగా మీరంతా కలసికట్టుగా కృషి చేయాలి. పార్టీ అనుబంధ విభాగాలన్నీ స్ట్రీమ్ లైన్ చేయాలి. అన్నీ వ్యవస్థీకృతం కావాలి. చంద్రబాబు అన్యాయ పాలనను ప్రజల్లో బలంగా ఎండగట్టాలి. ఆ దిశగా మీరు చొరవ చూపాలి. అందరూ కలిసి పని చేయాలి.

అంతా కలసి పంచుకుంటున్నారు..

ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా దోపిడీ, అవినీతి. అది ఏ స్థాయిలో ఉందంటే.. అసలు పాలకులు ఉన్నారా? అనిపించే పరిస్థితి. ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రావడం లేదు. అదంతా తగ్గుతోంది. మరి, అదంతా ఎక్కడికి పోతోంది అంటే.. చంద్రబాబు మొదలు కింది స్థాయి వరకు ఇంత అని పంచుకుంటున్నారు. మద్యం మాఫియా. ప్రైవేటు షాపులన్నీ లాటరీలో వాళ్ల మనుషులకే ఇచ్చుకున్నారు. గ్రామ స్థాయిలో బెల్టు షాప్‌లు వేలం పాట పాడి ఇచ్చారు. ఎందుకంటే అక్కడ కార్యకర్తలు కొట్టుకోకూడదు కాబట్టి! అక్కడ పోలీసుల సహకారంతో మద్యం అమ్ముతున్నారు. మద్యం షాప్ పక్కనే పర్మిట్ రూమ్‌లు, అక్కడ పెగ్గుల్లో అమ్మకం. అక్కడా దోపిడీ. వైన్ షాప్‌ల్లో కూడా ఎక్కువ ధరకు అమ్మకాలు. ఎక్కడా ఎమ్మార్పీకి మద్యం అమ్మడం లేదు. ఎమ్మార్పీపై రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇక ప్రతి నాలుగైదు బాటిళ్లకు ఒకటి నకిలీ. అలా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదోవ పడుతోంది. ఈరోజు ఇసుక ఫ్రీ అంటున్నా ఎక్కడా ఫ్రీగా లేదు. ఎక్కడ చూసినా లారీలు, మిషన్లతో దోచేసుకుంటున్నారు. ధర చూస్తే గతంలో కంటే డబుల్ రేటుకు అమ్ముతున్నారు. మన హయాంలో ఇసుక ద్వారా ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చేది. ఐదేళ్లకు కలిపి దాదాపు రూ.3,500 కోట్ల ఆదాయం వచ్చింది. ఈరోజు ఆ ఆదాయం రావడం లేదు. ఎక్కడ పడితే అక్కడ తవ్వేస్తున్నారు. ఇసుక తరలిస్తున్నారు. ఏ ఒక్క గని వదలడం లేదు. సిలికా, మైకా, లేటరైట్, క్వార్ట్జ.. ఏదీ వదలకుండా అన్నీ దోచుకుంటున్నారు.

జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం..

జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. అదీ నా హామీ. క్రితంసారి కోవిడ్ వల్ల పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి వచ్చింది. జగన్ 2.0 లో కార్యకర్తలకు టాప్ ప్రయారిటీ. వారి ద్వారానే మన పాలన, చంద్రబాబు పాలన మధ్య తేడా కూడా చూపించడం జరుగుతుంది. ఇప్పుడు కూడా మీ ద్వారానే చంద్రబాబు అన్యాయ, దారుణ పాలన ప్రజల్లో ఎండగడతాం. చిత్తశుద్ధితో కూడిన మంచి పాలన అంటే ఎలా ఉంటుంది? అనేది మనం చూపిస్తే.. మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం ఎలా అన్నదానికి చంద్రబాబు పాలనే ఉదాహరణ.

క్లుప్తంగా...

కూన రవికుమార్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

సచివాలయాల ఉద్యోగుల మనోభావాల్ని గాయపరిచారు

సాక్షి, అమరావతి : గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ, ఉద్యోగులపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కూన రవికుమార్ చేసిన వ్యాఖ్యలపై గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ జానిపాషా, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు బుధవారం మండిపడ్డారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కూన రవికుమార్ సచివాలయాలను దరిద్రాలయాలు అంటూ ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతీశారంటూ దుయ్యబట్టారు. 'గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ప్రభుత్వ విధానాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే మూలస్తంభాలు. సంక్షేమ పథకాల అములులో ముందు వరుస యోధులు. గ్రామీణ – పట్టణ ప్రజలకు నిరంతర సేవలు అందించే నిబద్ధత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు. అలాంటి ఉద్యోగులపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా చేసిన వ్యాఖ్యలు సచివాలయాల వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, ఉద్యోగుల మనోభావాలను గాయపరుస్తున్నాయి. ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలి' అని పేర్కొన్నారు. కూన రవికుమార్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని సచివాలయాల ఉద్యోగుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు ఎంతమాత్రం సమంజసం కాదని, ఉద్యోగుల గౌరవం కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

పోలీసులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు

హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం

సాక్షి, అమరావతి : పలు కేసుల్లో అరెస్ట్ చేసిన నిందితులను పోలీసులు రోడ్లపై పరేడ్ చేయిస్తూ, ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియా ముందు ప్రవేశ పెడుతున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రైట్స్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పరసా సురేష్‌కుమార్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. నిందితులను ఇలా పరేడ్ చేయించి మీడియా ముందు ప్రవేశపెట్టడం సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడమే అవుతుందన్నారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. నిందితులను రోడ్లపై పరేడ్ చేయించడం ఓ రకంగా నేరం చేశారని తీర్పునిచ్చేయడమేనన్నారు. వాస్తవానికి నేరం చేశారా.. లేదా.. అన్నది తేల్చాల్సింది న్యాయవ్యవస్థ మాత్రమేనని తెలిపారు. అయితే రాష్ట్రంలో పోలీసులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నేరం చేశారన్న ఆరోపణపై నిందితులను రోడ్లపై పరేడ్ చేయించడం వారి హక్కులను హరించడమే అవుతుందన్నారు. అందువల్ల ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని తగిన ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోర్టును కోరారు.

దేశంలో జైళ్ల అభివృద్ధికి రూ.950 కోట్లు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

ఆరిలోవ: దేశంలో జైళ్ల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం రూ.950 కోట్లు కేటాయించిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. విశాఖలోని రుషికొండ సమీపంలో బుధవారం కేంద్ర హోంశాఖకు చెందిన పోలీస్ పరిశోధన, అభివృద్ధి బ్యూరో(బీపీఆర్ అండ్ డీ) ఆధ్వర్యంలో జైళ్ల శాఖ తొమ్మిదో జాతీయ సదస్సు ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కారాగారాల పర్యవేక్షణాధికారులు, డీఐజీలు, ఐజీలు, డీజీలు హాజరై జైళ్ల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సహాయ మంత్రి సంజయ్ మాట్లాడుతూ.. ఖైదీల సంరక్షణ, సంక్షేమం కోసం కేంద్రం రూ.161 కోట్లు, యుద్ధ ఖైదీల సంక్షేమం పేరిట ఏడాదికి మరో రూ.20 కోట్లు కేటాయించిందన్నారు. ఖైదీలు చేసిన పొరపాట్లు సరిదిద్దుకుని మంచి పరివర్తనతో బయటకు వెళ్లాలని ఆకాంక్షించారు. మహిళా ఖైదీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. బీపీఆర్‌డీ డైరెక్టర్ జనరల్ అలోక్ రంజన్, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజనీ కుమార్, ఐజీ ఇండ్ల శ్రీనివాసరావు, పలు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

జోయాలుక్కాస్‌లో 'జ్యువెల్లరీ సేల్'

సాక్షి, హైదరాబాద్: ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెల్లరీ జోయాలుక్కాస్ ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 'అతిపెద్ద జ్యువెల్లరీ సేల్'ను ప్రకటించింది. ఈనెల 23న మొదలైన ఈ ఆఫర్ ఫిబ్రవరి 22 వరకు ఉంటుందని తెలిపింది. ఇందులో భాగంగా బంగారం, కట్, అన్‌కట్ డైమండ్స్, విలువైన రాళ్లు, ప్లాటినం, వెండి ఆభరణాలతో సహా బ్రాండ్ విస్తృత శ్రేణి ఆభరణాల విభాగాల్లో తయారీ చార్జీలపై ఫ్లాట్ 40 శాతం తగ్గింపును పొందవచ్చని వెల్లడించింది. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ.. 'జోయాలుక్కాస్‌లో ప్రతి కస్టమర్ ఆనందకరమైన షాపింగ్ అనుభవాన్ని పొందేలా చూడటమే మా తత్వం. సంవత్సరంలోనే అతిపెద్ద జ్యువెల్లరీ ఫెస్టివల్ ద్వారా మా వినియోగదారులకు అత్యుత్తమమైన, విస్తృతమైన ఆభరణాల ఎంపికతో పాటు అసాధారణమైన విలువను అందించడానికి మేం సంతోషిస్తున్నాం' అని తెలిపారు.

విధుల్లోకి 730 మంది ఎంపీహెచ్ఏలు

సాక్షి, అమరావతి : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 730 మంది మేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్ఏ)లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఎం చంద్రబాబు వైద్యశాఖ అధికారులకు సూచించారు. వైద్యశాఖపై బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2024లో రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఎంపీహెచ్ఏలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిజానికి.. ఉమ్మడి రాష్ట్రంలో ఎంపీహెచ్ఏల నియామకంలో నెలకొన్న వివాదంపై తెలంగాణ హైకోర్టు 2024 ఆఖరులో ఇచ్చిన మార్గదర్శకాల ఆధారంగా చంద్రబాబు ప్రభుత్వం ఉన్నపళంగా ఎంపీహెచ్ఏలను తొలగించింది. దీంతో.. ప్రభుత్వం తమను రోడ్డున పడేయటంపై.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో.. తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. బాబు సర్కారు తీసుకున్న నిర్ణయంతో సుమారు ఏడాదికి పైగా బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మనోవేదనతో పలువురు మృత్యువాతపడ్డారు. మరోవైపు.. ఈ సమీక్ష సందర్భంగా సంజీవని ప్రాజెక్టును త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

నకిలీ మద్యం కేసులో ఐదుగురికి బెయిల్

విజయవాడ లీగల్: నకిలీ మద్యం కేసులో రిమాండ్‌లో ఉన్న సయ్యద్ హాజి, కట్టా రాజు, మిథున్‌దాస్, అంతాదాస్, షేక్ అల్లాభక్షు బెయిల్ పిటిషన్లపై బుధవారం ఎక్సైజ్ కోర్టులో విచారణ జరిగింది. న్యాయమూర్తి లెనిన్‌బాబు ఈ ఐదుగురికి బెయిల్ మంజూరు చేశారు. ఒక్కొక్కరు రూ.20వేలు చొప్పున ఇద్దరు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. అలాగే, మద్యం అక్రమ కేసులో రిమాండ్‌లో ఉన్న అనిల్ చోఖ్రా, రోణక్‌కుమార్ పాల్గాట్ బెయిల్ పిటీషన్లపై ఏసీబీ న్యాయస్థానంలో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో న్యాయమూర్తి భాస్కరరావు తీర్పును ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేశారు.

వక్ఫ్ ఆస్తులను వైఎస్సార్‌సీపీ పరిరక్షిస్తుంది

ముస్లిం, మైనారిటీ వర్గాలకు వైఎస్ జగన్ భరోసా

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వైఎస్సార్‌సీపీ కట్టుబడి ఉందని, ముస్లిం, మైనారిటీ వర్గాలకు తమ పార్టీ అండగా ఉంటుందని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం చినకాకాని ప్రాంతంలో అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన సుమారు 71.57 ఎకరాల వక్ఫ్ భూమిని చంద్రబాబు ప్రభుత్వం ఐటీ పార్క్ నిర్మాణం పేరుతో డీనోటిఫై చేసిందని, దీనిని రద్దుచేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ముస్లిం సమైక్య వేదిక ప్రతినిధులు బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో గుంటూరు తూర్పు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ షేక్ నూరి ఫాతిమా, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్, జనరల్ సెక్రటరీ సర్దార్ ఖాన్, ట్రెజరర్ అబ్దుల్ కలాం తదితరులున్నారు.

“ వ్యక్తిగత హక్కులు, విధులు ప్రజాస్వామ్యానికి పునాది. వాటిలో మొత్తం మానవాళి శాంతియుత పురోగతి ఉంది.
– జోగేంద్ర నాథ్ మండల్

సాక్షి
గురువారం, 29 జనవరి 2026

వివక్ష వద్దంటే ఆందోళనా!

ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్ష అంతం కావటానికీ, సమానత్వం సిద్ధించటానికీ అనుసరించాల్సిన విధానాలను సూచిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విడుదల చేసిన మార్గదర్శకాలను నిరసిస్తూ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీల్లో విద్యార్థుల ఆందోళనలు సాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో బరేలీ మేజిస్ట్రేట్ అలంకార్ అగ్నిహోత్రి కొలువుకు రాజీనామా చేయగా, దాన్ని నిరాకరించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. బీజేపీ నాయకులు ఒకరిద్దరు యూజీసీ తీరును నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఆధిపత్య కుల సంఘాలు మద్దతు పలుకుతున్నాయి. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని యూజీసీ ఇటువంటి మార్గదర్శకాలు జారీచేయటాన్ని బీజేపీలోని ఆధిపత్య కులాల నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా ఎస్సీ, ఎస్టీలతోపాటు ఓబీసీ వర్గాలను సైతం ఈ పరిధిలోకి తీసుకురావటం వారికి ఆగ్రహం కలిగిస్తోంది.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలవుతున్నా కులాన్ని అంతం చేయటం సంగతలా ఉంచి, కుల వివక్షను రూపుమాపేందుకు జరిగే ప్రయత్నాలకు సైతం వ్యతిరేకత ఎదురు కావటం వర్తమాన స్థితిగతులకు అద్దం పడుతుంది. వివక్ష ఎంతగా బాధిస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో దాన్ని అనుభవించేవారికి తప్ప అన్యులకు తెలిసే అవకాశం లేదు. అందుకే కుల వివక్షయినా, లింగ వివక్షయినా అవేమంత పెద్ద విషయాలు కాదన్నట్టు వాదించేవారు కనబడతారు. చదువు సంస్కారాన్ని నేర్పుతుందనీ, జ్ఞానం పరిధి విస్తరించేకొద్దీ అందరూ కుల, మతాల పరిమితులు అధిగమిస్తారనీ సంస్కర్తలు ఆశించారు. విజ్ఞాన కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యాసంస్థల్లో కులవివక్ష రూపుమాపటం సంగతలా ఉంచి, దాన్ని ప్రోత్సహించే ధోరణులు కనబడటం చేదు నిజం. యూజీసీ విడుదల చేసిన గణాంకాల ప్రకారమే ఇటీవలి కాలంలో క్యాంపస్‌లలో కుల వివక్ష పెరిగింది. మొత్తంగా అయిదేళ్లలో 704 విశ్వవిద్యాలయాల నుంచి, 1,553 కళాశాలల నుంచి 1,160 ఫిర్యాదులు అందాయి. మొత్తంగా అంతక్రితం సంవత్సరాలతో పోలిస్తే అయిదేళ్లలో ఇలాంటి ఫిర్యాదుల శాతం 118.4 శాతం పెరిగింది. విద్యాసంస్థలు మాత్రమే కాదు, ఉద్యోగాలు, ప్రమోషన్ల విషయంలో అన్యాయం జరుగుతోందని ఓబీసీ ఉద్యోగ సంఘాలు ఆరోపించటం కనబడుతూనే ఉంది. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు కుల వివక్ష అవాస్తవమని వాదించటం ఆత్మవంచన.

యూజీసీ తనకు తానుగా ఈ మార్గదర్శకాలు రూపొందించలేదు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 2016 జనవరిలో ఆత్మహత్య చేసుకున్న యువ దళిత విద్యార్థి రోహిత్ వేముల తల్లి రాధిక, 2019లో ముంబైలో పీజీ చేస్తూ ప్రాణం తీసుకున్న డాక్టర్ పాయల్ తాడ్వీ అనే ఆదివాసీ యువతి తల్లి అబేదా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఇవి వెలువడ్డాయి. వాస్తవానికి 2012లోనే ఇలాంటివి రూపొందినా, అవి సలహాపూర్వకమైనవి మాత్రమే! ఉల్లంఘనలకు ఎటువంటి చర్యలుండాలో అందులో లేదు. వివక్ష, వేధింపులకు దీటుగా శిక్ష ఉండాలని ఆ తల్లులిద్దరూ పిటిషన్‌లో అభ్యర్థించారు. తాజా మార్గదర్శకాలు పాటించని సంస్థలను యూజీసీ ప్రోగ్రాంల నుంచి దూరం పెట్టడం, కేంద్ర గ్రాంట్లు నిలిపేయటం వంటి చర్యలున్నాయి. ఫిర్యాదుల విషయంలో ఎలా వ్యవహరించాలో నిర్దేశించారు. వివిధ స్థాయిల్లో కమిటీల ఏర్పాటును సూచించారు. ఫిర్యాదులపై వెనువెంటనే దర్యాప్తు చేయటం తప్పనిసరి చేశారు.

ఈ మార్గదర్శకాల వల్ల జనరల్ క్యాటగిరీ విద్యార్థులు వేధింపులకు గురవుతారన్నది ఆందోళన చేస్తున్నవారి వాదన. బహుశా దీన్ని దృష్టిలో పెట్టుకునే కావొచ్చు... ఆర్థికంగా బలహీన వర్గాలకూ, అంగవైకల్యం ఉన్నవారికీ కూడా వివక్ష, వేధింపుల నుంచి రక్షణ కల్పించారు. ఈ మార్గదర్శకాలపై ఉన్న అపోహల్ని తొలగిస్తామనీ, ఇవి దుర్వినియోగమయ్యే అవకాశమే లేదనీ కేంద్రం చెబుతోంది. ఏదేమైనా కుల, మత, లింగ వివక్షలు ఉండరాదంటున్న రాజ్యాంగ అధికరణం 15కు ఈ మార్గదర్శకాలు అనుగుణంగానే ఉన్నాయి. వివక్ష, దాని ఆధారంగా వేధింపులు కళ్లెదుట కనబడుతుండగా ఇలాంటి నిబంధనల్ని వ్యతిరేకించటం, దుర్వినియోగమవుతుందన్న సాకు చెప్పటం ధర్మం కాదు. ఆచరణలో లోటుపాట్లుంటే చక్కదిద్దటానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.ఏకాదశి ప.12.11 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** మృగశిర తె.4.29 వరకు (తెల్లవారితే శుక్రవారం), తదుపరి ఆరుద్ర, **వర్జ్యం:** ప.11.21 నుండి 12.50 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.10.21 నుండి 11.05 వరకు, తదుపరి ప.2.48 నుండి 3.32 వరకు, **అమృత ఘడియలు:** రా.8.20 నుండి 9.48 వరకు, **భీష్మ ఏకాదశి.**

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.49
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

సంతృప్తి

మీ దగ్గర ఉన్నదానికి కృతజ్ఞత కలిగి ఉండండి. ఆ భావన మీకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది. మీ దగ్గర లేని దాని పైన మాత్రమే దృష్టిపెడితే మీరెప్పటికీ తగినంత కలిగి ఉండలేరు. మీరు మీ జీవితాన్ని ఎంతగా ఇష్టపడితే, అంతగా మీరు సంతోషంతో ఉంటారు.

– ఓప్రా విన్‌ఫ్రే, టీవీ హోస్ట్

సంశయం

సరైన నిర్ణయమే తీసుకోగలనా అని సంశయిస్తే, మీరెప్పటికీ నిర్ణయాలు తీసుకోలేరు. 10లో 6 నిర్ణయాలు కరెక్ట్ అయినా, మీరు చక్కగా ఆలోచిస్తున్నట్లు! అంతకంటే తక్కువగా కరెక్ట్ అయినా బాధపడకండి. ఒక్కోసారి నిర్ణయ ఫలితాలు ఎవరి చేతుల్లోనూ ఉండవు.

– సంజీవ్ గోయెంకా, బిలియనీర్ బిజినెస్‌మేన్

ఒలింపియన్

ఒలింపిక్స్‌లో ఒకసారి పాల్గొన్న వారిని కూడా 'ఒలింపియన్' అని పిలుస్తారు. అయితే అలా కాకుండా, 'ఒలింపిక్ పతక విజేత' అని పిలిపించుకోవాలని నేను నిశ్చయించుకున్నాను. మీ ప్రధాన లక్ష్యం నుండి ఎప్పుడూ దృష్టి మరల్చకండి. మీరు కచ్చితంగా సాధిస్తారు.

– రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, ఒలింపిక్ పతక విజేత

పరిపూర్ణత

ఒక సమస్యను పరిపూర్ణంగా పరిష్కరించటానికి సమయం వృథా చేయకండి. దాని కోసం కేవలం 80 శాతం సమయం మాత్రమే కేటాయించండి. ఎందుకంటే మీరింకా పట్టించుకోని 99 ఇతర సమస్యలు మీ పరిష్కారం కోసం ఎదురు చూస్తూ ఉంటాయి.

– దివ్యాంక్ తురాఖియా, బిజినెస్ ఎగ్జిక్యూటివ్

సరిపాళ్లు

ఉత్తమ భోజనం కేవలం ఆహార దినుసుల కలయిక మూలంగానే సిద్ధించదు. ఆ భోజనాన్ని సృష్టించే చేతులు, హృదయం కూడా సరిపాళ్లలో ఉంటాయి. ఏ వంట గదిలోనైనా అత్యంత ముఖ్యమైన అంశం శ్రద్ధ, ఆ తర్వాత మీరు రంగరించే ప్రేమ.

– రష్మీ ఉదయ్‌సింగ్, ఫుడ్ ఎక్స్‌పర్ట్

నా కల!



ప్రతిభకు సామాజిక సరిహద్దులు లేవు. కష్టపడి పని చేయటం మాత్రమే తెలిసి ఉంటుంది. అణగారిన వర్గాల పిల్లలు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వేదికలపైన ప్రదర్శన ఇవ్వాలనేది నా కల. కళ వారికి అందుబాటులో ఉండాలి. అభ్యాసం వారి ఆసక్తి కొద్దీ జరగాలి.

– కె.వి. కృష్ణ ప్రసాద్, సంగీతకారుడు

ఆర్థిక సర్వేకు కొత్త రూపునివ్వాలి!

విశ్లేషణ

ప్రమిత్ భట్టాచార్య

మన దేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న కొత్తలో ముఖ్యమైన విధానపరమైన డాక్యుమెంట్లు ఏవైనా ఉన్నాయా అంటే అవి ప్రణాళికా సంఘం ప్రచురించిన పంచవర్ష ప్రణాళికలే! ప్రణాళికా సంఘం ప్రాధాన్యం కోల్పోయి, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రాభవం పెరిగిన తర్వాత, బడ్జెట్‌కు ముందు ఆర్థిక శాఖ సమర్పించే ఆర్థిక సర్వే క్రమేపీ ఎక్కువ మందిని ఆకర్షించడం మొదలైంది. ఈ సర్వే కొన్నేళ్ళుగా పెక్కు ఉపయోగకరమైన విధానపరమైన ఐడియాలను, ఆలోచనలను రేకెత్తించే అంశాలను మన ముందు ఉంచుతూ వస్తోంది. ఉదాహరణకు, చైనాపై వాణిజ్య, పెట్టుబడులపరమైన ఆంక్షలను విధించడంలోని ఔచిత్యాన్ని 2023–24 ఆర్థిక సర్వే ప్రశ్నించింది. అప్పటికి భారత్–చైనా సంబంధాలు కదలని స్థితిలోనే ఉన్నాయి. చైనా నుంచి వస్తువులను దిగుమతి చేసుకునే బదులు భారత దేశంలో వస్తూత్పత్తి చేసేందుకు చైనా సంస్థలకు అనుమతించడం మెరుగైన ఆలోచన అనిపించుకోవచ్చని సర్వే వాదించింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ మొదట్లో ఆ ఆలోచనను తోసిపుచ్చినా, అది పునః పరిశీలించదగ్గ ప్రతిపాదనేనని ఆ తర్వాత అంగీకరించింది.

సంక్షేమ పథకాల ఫలాలు అందవలసిన వారికి అందడం లేదనీ, వాటిలో లొసుగులు ఉన్నాయనీ గతంలో ఆర్థిక సర్వేలు ఎత్తి చూపాయి. లబ్ధిదారులకు నేరుగా నగదు బదలీ చేయాల్సిన అవసరం ఉందని చెప్పాయి. ఈ ప్రతిపాదన 2009–10, 2010–11 సంవత్సరాల సర్వేలలో మొదట చోటుచేసుకుంది. దానిపై అప్పట్లో మొదట్లో పెద్ద దుమారమే రేగింది. కానీ, అప్పటి నుంచి రైతులు, మహిళలు, ఇతర ఉద్దేశిత లబ్ధిదారుల ఖాతాలలోకి నేరుగా నగదు బదలీ చేయడం సంప్రదాయసిద్ధమైన విధాన సాధనాలలో అంతర్భాగంగా మారింది.

మరింత ఉపయోగపడేలా...

ఆర్థిక సర్వే కొత్త ఆలోచనలను అందించి, ఎక్కడెక్కడ దిద్దుబాటు చర్యలు అవసరమో సూచించగలదు. కానీ, సర్వేలో పది సూచనలు ఉంటే, ఏదో ఒక దానిపై చర్చించి, అమలులోకి తెస్తున్నారు. మిగిలిన తొమ్మిదింటిని గాలికి వదిలేస్తున్నారు. దానికి తగ్గట్లుగానే, సర్వేలో చూపే టేబుల్స్, ఛార్టులలో గాఢత లోపిస్తోంది. మరి పౌరులు, సంస్థలు, ఇన్వెస్టర్లు, ప్రజా సేవకులకు మరింత ఉపయోగకరమైనవిగా ఆర్థిక సర్వేలు ఉండేటట్లు చేయడం ఎలా?

మొదట... వాటిని ప్రాధాన్యం కలిగినవిగా మార్చాలి. తదుపరి ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలో రూపుదిద్దుకోగలిగిన వివిధ సందర్భాలను సర్వే స్థూలంగా వివరించగలగాలి. ఆ యా సందర్భాలలో వివిధ మంత్రిత్వ శాఖలు, రెగ్యులేటరీ ఏజన్సీలు విధానపరంగా ఏ రకంగా స్పందిస్తే బాగుంటుందో కూడా సూచించాలి.

◆ ఆర్థిక సర్వే వివరాలు సంక్షిప్తంగా ఉండాలి. భారతీయ ఆర్థిక వ్యవస్థపై ఇయర్ బుక్‌లా కాకుండా ముఖ్యమైన సవాళ్ళపై దృష్టి కేంద్రీకరించిన సంగ్రహ డాక్యుమెంట్‌గా ఉండాలి. అప్పుడే అది నిజంగా ఉపయోగపడుతుంది.

అటువంటి పరిణామాల విశ్లేషణ చిన్న వ్యాపార సంస్థలు రానున్న నెలలకు సంబంధించి అత్యవసర ప్రణాళికలు తయారు చేసుకునేందుకు సహాయపడుతుంది. బాహ్య వాతావరణం మారగానే, దానికి తగ్గట్లుగా విధానపరంగా చకచకా మార్పులతో స్పందించేందుకు ప్రభుత్వానికి వీలుంటుంది. రకరకాల ప్రత్యామ్నాయాలను లెక్కలోకి తీసుకుంటూ స్వల్ప, మధ్యకాలిక అంచనాలకు రావడంలో నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్‌తో కలసి ఆర్థిక మంత్రిత్వ శాఖ పనిచేయవచ్చు. ఈ అంచనాలను బట్టి ఎటువంటి పరిస్థితులు తలెత్తగలవో ప్రణాళిక వేసుకోవచ్చు. ఆర్థిక మంత్రిత్వ శాఖ వెబ్ సైట్‌లో ప్రతి 3 నెలలకోసారి ఈ అంచనాలను అప్‌డేట్ చేయవచ్చు.

ఏం చేయాలి?

ఒకటి – చాలా భాగం భారతీయ వ్యాపార సంస్థలు సొంత ఆర్థిక, భౌగోళిక రాజకీయ సలహాదారులను నియమించుకోగలిగిన స్థోమత ఉన్నవి కావు. కీలక ఆర్థిక ప్రశ్నలపై మార్గదర్శనం చేయడం ద్వారా సర్వే బృందం ఆ లోటును భర్తీ చేయవచ్చు.

రెండు – సర్వే చాట భారతంలా కాకుండా వీలైనంత సంక్షిప్తంగా ఉండాలి. అది భారతీయ ఆర్థిక వ్యవస్థపై ఇయర్ బుక్‌లా కాకుండా ముఖ్యమైన ఆర్థిక సవాళ్ళపై దృష్టి కేంద్రీకరించిన సంగ్రహ డాక్యుమెంట్‌గా ఉండాలి. అప్పుడే అది నిజంగా ఉపయోగపడుతుంది. నిర్ణయాలు తీసుకునేవారిలో చాలా మందికి సుదీర్ఘ పాఠాలను చదివేంత తీరిక ఉండదు.

మూడు– ఆర్థిక సర్వే అందరి భాగస్వామ్యంతో రూపొందినదిగా ఉండటం సముచితం. వివిధ ఆర్థిక మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సమస్యలపై సర్వే బృందం ఇన్‌పుట్స్ సేకరించాలి. ఆ యా అంశాలపై ఆలోచించదగ్గ విధాన ప్రతిపాదనలు చేసిన వారికి విధాన నోట్సును తయారు చేసేందుకు స్వల్పకాలిక గ్రాంటులు మంజూరు చేయవచ్చు.

ఆ సమావేశాల్లో పాల్గొనేవారు అకడమిక్ పరిశోధకులు, పాలసీ ప్రాక్టీషనర్లు ఇద్దరి మాటలను వినేవారుగా ఉండాలి. ఎటొచ్చీ వయసు విషయంలో కొన్ని పరిమితులు పెట్టుకోవడం వాంఛనీయం. విధాన నిర్ణయ ప్రక్రియలో యువత పాలుపంచుకోవడాన్ని ప్రోత్సహించినట్లు అవుతుంది. బహిరంగ పోటీ వల్ల తుది ఎంపికలను సీరియస్‌గా తీసుకోగల అవకాశం ఉంటుంది.

హ్యాకథాన్ అవసరం

ఎవరో తెలివైన కొద్దిమంది పురుషులు, మహిళలతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ లాంటి సంక్లిష్టమైన ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం కష్టం. చాలామంది విధాన నిర్ణేతలు తాత్కాలిక ప్రాతిపదికపై బయటవారి సలహాలు తీసుకునేందుకు మొగ్గు చూపుతూంటారు. కానీ, దీనికి ఒక విధానపరమైన బృందం అవసరం. ఆ బృందాన్ని నేటి కంప్యూటర్ పరిభాషలో హ్యాకథాన్ అందాం. విద్యావేత్తలు, విధానపరమైన పరిశోధకుల నుంచి సమాచారాన్ని సేకరించి క్రోడీకరించే సంస్థాగత వేదికగా అది పని చేస్తుంది.

నూతన విధాన పరిష్కారాలను ప్రతిపాదించేవారు సంకుచిత ప్రయోజనాల నిమిత్తం ఆ పని చేయడం లేదనీ, వారు పోటీతో కూడిన ప్రక్రియ ద్వారా ఎంపికై వచ్చినవారనీ విధాన నిర్ణేతలకు తెలిస్తే, వారు ఆ పరిష్కారాలను సానుకూలంగా పరిశీలించే అవకాశం ఎక్కువ. హ్యాకథాన్ సూచించిన కొన్ని పరిష్కారాలు నేడు పూర్తిగా ఆచరణ సాధ్యమైనవి కాకపోయినప్పటికీ, అవి రేపటికైనా ఉపయోగపడేవిగా ఉంటాయి. నేటి యువ హ్యాకథాన్ విజేత రేపటి సీనియర్ విధానపరమైన నిర్ణేతగా పరిణమించనూ వచ్చు.

వ్యాసకర్త 'డేటా ఫర్ ఇండియా' రిసెర్చ్ హెడ్; 'న్యూ ఇండియా ఫౌండేషన్' ఫెలో ('ద హిందూస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)

ఇది సంస్కరణ కాదు... సంక్షోభమే!

అభిప్రాయం

డానీ

విశ్వవిద్యాలయాలు చనిపోతున్నాయా? లేక అవి నిదానంగా ఒక పద్ధతిగా, లాభాల కోసం తమను తాము హత మార్చుకుంటున్నాయా? ఆంధ్రప్రదేశ్‌లో చెలరేగిన 'పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్' (పీపీపీ) మెడికల్ కాలేజీల వివాదం నేపథ్యంలో ఈ ప్రశ్న అత్యంత ప్రాసంగికంగా మారింది.

సిడ్నీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్గనైజేషన్ స్టడీస్ ప్రొఫెసర్ పీటర్ ఫ్లెమింగ్ 2021లో ప్రచురించిన 'డార్క్ అకడమియా – హౌ యూనివర్సిటీస్ డై' పరిశోధనా గ్రంథంలో ఒక చేదు నిజాన్ని బయటపెట్టాడు: 'విశ్వవిద్యాలయాలు సంక్షోభాల వల్ల చనిపోవడం లేదు; అవి లాభాల వేటలో ఉండే మేనేజ్‌మెంట్ చేతుల్లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకుంటున్నాయి' అనేది అతని పరిశోధనలో ప్రధాన అంశం. భారత్‌లోని ఉన్నత విద్యా వ్యవస్థ కూడా అదే దారిలో నడుస్తోంది. ముఖ్యంగా వైద్య విద్యలో పీపీపీ మోడల్ ప్రవేశం ఈ 'నిద్రలో హత్య'ను స్పష్టంగా చూపిస్తోంది.

ప్రభుత్వ విద్య అనేది దయాదాక్షిణ్యం కాదు. అది పౌరుల హక్కు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు, ఆదివాసీలు, రైతు–కూలీ కుటుంబాలకు ప్రభుత్వ కాలేజీ ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు... అది ఒక జీవిత లిఫ్ట్! తరాల పేదరికం నుంచి బయటపడే అరుదైన అవకాశం. విద్య పులిపాలు లాంటిదనీ, దాన్ని తాగినవాళ్ళు గర్జిస్తారనీ ఒక సందర్భంలో అంబేడ్కర్ అన్నాడని అంటారు. అణగారిన సమూహాలు విద్యను అందుకుంటే ముందు వారికి ఒక సామాజిక పెట్టుబడి సమకూరుతుంది. సమాజం వెంటనే కాకపోయినా వాళ్ళను నిదానంగా గౌరవిస్తుంది. ఉద్యోగం కూడా లభిస్తే వాళ్ళ ఆర్థిక స్థితి మెరుగవుతుంది. ముందు సమాంతర చలనం, ఆపైన ఊర్ధ్వ చలనం సాధ్యం అవుతుంది. దేశంలో పేదరికాన్ని తొలగించడంలోనూ, సామాజిక న్యాయాన్ని పొందడంలోనూ ఆధునిక కాలంలో విద్య ఒక ఉత్ప్రేరక పాత్రను నిర్వహిస్తుంది.

◆ పీపీపీ అంటే: ప్రభుత్వ భూములు, ప్రభుత్వ నిధులు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రజల ఆరోగ్యం – ఈ నాలుగింటినీ కలిపి ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించడం! లాభం వస్తే ప్రైవేటుది. నష్టం వస్తే ప్రజలది!!

పీపీపీ అంటే ప్రైవేటు విద్యాసంస్థలు కాదనీ, వాటిని ప్రభుత్వ పర్యవేక్షణలోనే నిర్వహిస్తారనీ ప్రభుత్వ ప్రతినిధులు అంటున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వాదన ఏమంటే, విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రైవేట్ సామర్థ్యం అవసరం అనేది. కానీ నేలమీద నిజం ఏమిటి? పీపీపీ అంటే: ప్రభుత్వ భూములు, ప్రభుత్వ నిధులు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రజల ఆరోగ్యం – ఈ నాలుగింటినీ కలిపి ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించడం! లాభం వస్తే ప్రైవేటుది. నష్టం వస్తే ప్రజలది!! ఇది సంస్కరణ కాదు. ఇది లాభాల సామాజికీకరణ, నష్టాల జాతీయాకరణ.

ప్రైవేటీకరణ తరువాత విద్యాసంస్థలు జ్ఞాన కేంద్రాలు కావడం మానేసి విద్యాకర్మాగారాలుగా మారుతున్నాయి. ఇందులో విద్యార్థులు ఒక రెవెన్యూ యూనిట్. ప్రైవేట్ విద్యాసంస్థల అక్షరమాల వేరు. ఏ – అంటే అడ్మిషన్ ఫీ, బీ – అంటే బిల్డింగ్ ఫండ్, సీ – అంటే కాషన్ డిపాజిట్.

మెడికల్ చదువు అంటే సేవకు సిద్ధమైన డాక్టర్లను తయారు చేయడం. కానీ ప్రైవేట్ వ్యవస్థలో బోధన మొదలయ్యే ముందు బ్యాంకు లోన్ మొదలవుతుంది. ఫీజులు, ఋణాలు, వడ్డీల ఒత్తిడిని పెంచుతాయి. నిజానికి ఇది విద్య కాదు. ఇది సర్టిఫికెట్‌తో కూడిన రుణ ఉచ్చు! వైద్య విద్య ప్రమాణాలను పెంచడానికి పీపీపీ అవసరమని ప్రభుత్వం చేస్తున్న వాదనలో ఒక వైచిత్రి ఉంది. ఇప్పటి ప్రభుత్వ విద్యా వ్యవస్థ విఫలమైందని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నది. తార్కికంగా ప్రభుత్వమే విఫలమయినట్టు కాదా? వ్యవస్థను సరిదిద్దకుండా, అందులో పెట్టుబడి పెట్టకుండా, ఉపాధ్యాయులను నియమించకుండా, కాలేజీలను బలోపేతం చేయకుండా దానిని అమ్మేయడం పరిష్కారమా? ఇది పాలనా సౌలభ్యం కావొచ్చు; కానీ ప్రజాస్వామ్య పరిష్కారం కాదు. ఇది కేవలం విద్యారంగ సంక్షోభం కాదు. ఇది ప్రజాస్వామ్య సంక్షోభం. విద్య వ్యాపారమైపోతే పేదలు అజ్ఞానంలో ఉండాల్సి వస్తుంది. ధనవంతులు మరింత శక్తిమంతులైపోతుంటారు. ఈ సమీకరణను అంగీకరించాలా, తిరస్కరించాలా? ప్రశ్నించడమే మొదటి అడుగు. విద్యను రక్షించడమే ప్రజాస్వామ్యాన్ని రక్షించడం! ఎందుకంటే విద్య ప్రజల చేతిలో ఉంటేనే, అధికారం ప్రజల చేతిలో ఉంటుంది. అదేకదా ప్రజాస్వామ్యం!

వ్యాసకర్త రాజకీయ, సామాజిక విశ్లేషకులు

గుర్తించని పద్మాలెన్నో!

అతడు ఒకప్పుడు బస్సు కండక్టర్ పనిచేశాడు. తరువాత కొంత కాలం ఒక షుగర్ ఫ్యాక్టరీలో టైమ్‌కీపర్‌గా ఉన్నాడు. దాదాపు 30 ఏళ్ల పాటు ఉద్యోగం చేస్తూనే... 20 భాషల్లో 20 లక్షలకు పైగా పుస్తకాలు, అరుదైన మైసూరు రాజవంశానికి చెందిన పత్రాలు, పురాతన పత్రికలు సేకరించాడు. 'పుస్తకాలే నా శ్వాస. వచ్చే తరానికి వాటిని కాపాడటం నా బాధ్యత' అంటూ ఈ తరానికి జ్ఞానం పంచుతున్న ఆ సామాన్యుడి పేరు 'అంకె గౌడ'. 75 ఏళ్ల ఆయన తన జీతంలో దాదాపు 80 శాతం మైసూరులోని తన ఇల్లు – ఈ గ్రంథాలయ నిర్మాణానికి ఖర్చు చేశాడు. ఈ అపూర్వమైన కృషికి భారత ప్రభుత్వం ఆయనను 'పద్మశ్రీ'తో సత్కరించింది. ఇలాంటి సామాన్యుడిని అవార్డుల కమిటీకి నామినేట్ చేసిన కర్ణాటక ప్రభుత్వాన్ని అభినందించాలి. ఐతే ఇక్కడ ఒక సందేహం వెంటాడుతోంది. ఇలాంటి అద్భుతాలు చేస్తున్నవారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో లేరా?

1. ఒకసారి ప్రకాశం జిల్లా వేటపాలెం వైపు చూడండి. 108 ఏండ్ల చరిత్రకు సాక్షిగా కనిపిస్తుంది 'సారస్వత నికేతన్' గ్రంథాలయం. తెలుగులో ముద్రణ మొదలైనప్పటి నుండి నేటి వరకు దాదాపు లక్షకు పైగా పత్రికలు, అపూర్వమైన గ్రంథాలు, దినపత్రికల తొలి సంచికలు ఇక్కడ చూడవచ్చు. 50 వేల తెలుగు, సంస్కృతి, చారిత్రక పుస్తకాలు, 28 వేల ఇంగ్లీషు, 2 వేల హిందీ , వెయ్యి ఉర్దూ తదితర భాషా గ్రంథాలున్నాయి. తెలుగు భాషా పరిశోధనలు చేసేవారికి ఇదొక ప్రయోగశాల. 1929లో ఏప్రిల్ 18న మహాత్మాగాంధీ ఈ గ్రంథాలయాన్ని సందర్శించి గుర్తుగా తన చేతికర్రను వదిలి వెళ్లారు.

వేటపాలెం 'సారస్వత నికేతన్'

2. తూరుపు కనుమల్లో 'కరకవలస' అనే కుగ్రామం. అక్కడి గ్రామస్థులు అంతరించి పోతున్న 40 రకాల అరుదైన వరి వంగడాలను కాపాడుకుంటున్నారు. ఎలాంటి రసాయనాలూ లేకుండా తమ పూర్వీకులు పండించిన పంటలు అవి. షుగర్, బీపీలను దరి చేరనివ్వని ఔషధ గుణాలున్న పంటలను కొండవాలులో తమకున్న చిన్న కమతాల్లో మెట్లు కట్టి సాగు చేస్తున్నారు.

3. ఆదిలాబాద్ జిల్లా, పెన్ గంగాతీరం మణియాపూర్. పొలాలకూ, ఊరికీ మధ్య పెద్ద వాగు అడ్డంగా ఉంది. పొలాలకు వెళ్లాలన్నా, పండిన పంటను ఇంటికి తెచ్చుకోవాలన్నా వాగు దాటి వెళ్లాల్సిన పరిస్థితి. అలాంటి పరిస్థితుల్లో గంగారామ్ (80) ఒక్కడే తీగల వంతెన కట్టాడు. ఊరంతా ఆ వంతెన మీద నడిచి వెళ్లి పొలం పనులు చూసుకుంటున్నారు. చేనుకు దారి కోసం చెమటను వంతెనగా మార్చిన ఆ వృద్ధుడిని గౌరవించడం తెలంగాణకు గర్వకారణం కాదా? ఇలాంటి మనుషులను ప్రభుత్వాలు గుర్తించి అవార్డులకు నామినేట్ చేస్తే తెలుగు రాష్ట్రాలకే కీర్తి ప్రతిష్ఠలు!

– శ్యాం మోహన్ । కార్టూనిస్ట్

డేటా పాయింట్

అంతా ఇండిగో!

భారత విమానయాన రంగంలో ఇండిగో ఆధిపత్యం కొనసాగుతోంది. దేశీయ మార్కెట్ వాటాలో అత్యధికం ఈ సంస్థదే. 'స్టాటిస్టా' గణాంకాల ప్రకారం, 2024–25 సంవత్సరానికి దేశంలోని విమాన ఆపరేటర్ల మార్కెట్ వాటాలు ఇలా ఉన్నాయి:

ఎయిర్ లైన్స్‌ల వారీగా దేశీయ మార్కెట్ వాటా



దత్తబోధ

శ్రీ గణపతి సచ్చిదానందస్వామి

బంధాలను జయించాలంటే...

స్తంభాన్ని గట్టిగా కౌగిలించుకుని, 'బాబోయ్! ఈ స్తంభం నన్ను వదలడం లేదే' అని అరిచే వ్యక్తి చందంగానే మన సంసార జీవితం తయారైంది. సంసారం మనల్ని పట్టుకుందని భ్రమపడుతుంటాం. నిజానికి మనమే దాన్ని గట్టిగా పట్టుకుని సతమతమవుతున్నామని గ్రహించం. ఇల్లు, వాకిలి, ఆలు బిడ్డలు, ఆస్తిపాస్తులు... ఇవన్నీ జనన మరణాల మధ్య రాగద్వేషాలతో మనం సమకూర్చుకున్న సామగ్రి మాత్రమే! తామరాకుపై నీటి బొట్టులా జీవించడం నేర్చుకుంటే ఈ బంధాలు మనల్ని ఏమీ చేయలేవు. నిత్య సత్యమైన భగవత్తత్వాన్ని గ్రహించినప్పుడే నిజమైన వైరాగ్యం సిద్ధిస్తుంది.

జీవితంలోని ఆశ్రమ ధర్మాలు మనల్ని ఆధ్యాత్మిక పరిపక్వత వైపు నడిపిస్తాయి. గృహస్థుగా కష్టసుఖాలు, సాధకబాధకాలు అనుభవించిన తర్వాతే వైరాగ్యంపై ఆసక్తి కలుగుతుంది. వానప్రస్థాశ్రమం ఒక గొప్ప సాధన. మిఠాయి దుకాణదారు ఆ మిఠాయిలపై ఆశ పడకుండా ఉంటేనే ఇతరులకు అమ్మగలడు. తనే తినడం మొదలుపెడితే దుకాణం నిలవదు. అలాగే, ఇన్నాళ్లూ ప్రేమించిన భార్య చెంతనే ఉన్నా, అనురక్తుడు కాకుండా ఉండటం వానప్రస్థం నేర్పుతుంది. ఈ దశలో వైరాగ్య సంపన్నుడైన తర్వాతే సన్యాసాశ్రమానికి అర్హత లభిస్తుంది.

పాండిత్యం ఉన్నా వైరాగ్యం లేకపోతే అది వ్యర్థమే. మనసులో రాగద్వేషాలు నింపుకొని గురుబోధలు వింటే అవి తలకెక్కవు. నిండుగా ఉన్న టీ కప్పులో పాలు పోస్తే ఎలా ఒలికిపోతాయో, సంసార లంపటంలో ఉన్నవారికి బోధలు కూడా అలాగే వృథా అవుతాయి. ఉప్పు తింటున్న చీమ పంచదార రుచి చూడాలంటే మొదట తన నోట్లోని ఉప్పు కణాలను ఉమ్మివేయాలి. అలాగే, గుండె నిండా వ్యామోహాలు పెట్టుకుంటే జ్ఞానం రుచించదు. సంసారాన్ని మనమే కోరి తెచ్చుకున్నాం. భార్యాపుత్రులపై మితిమీరిన మమకారం పెంచుకోవడం బలహీనతే గానీ గుణం కాదు. మన బలహీనతలను వదిలి, సద్గురువు బోధలను హృదయంలో స్మరిస్తూ అనుసరిస్తే ఈ సంసారమే ఒక మోక్షసాధనగా మారుతుంది.

ఉయ్యూరు.. దే'దీప'మానం

కృష్ణాజిల్లా ఉయ్యూరు బుధవారం రాత్రి వీరమ్మతల్లి తిరునాళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా దేదీప్యమానంగా మెరిసిపోయింది. మెట్టినింటి నుంచి పల్లకీలో శ్రీ కనక చింతయ్య సమేతంగా బయలెల్లిన అమ్మకు అశేష భక్తజనం గండ దీపాలతో హారతులిచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు బాణసంచా వెలుగులతో ఊరంతా తళుకులీనింది. ఆధ్యాత్మిక శోభను కళ్లకు కట్టింది. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. – ఉయ్యూరు





కప్పస్తంభానికి మొక్కుకుంటున్న గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్

అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, క్రికెటర్లు సూర్యకుమార్ యాదవ్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్ బుధవారం దర్శించుకున్నారు. వీరంతా ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడా ప్రదక్షిణ చేశారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం, అధికారులు స్వామివారి చిత్రపటాలు, శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. – సింహాచలం

చలి ఉత్సవాలు బహిష్కరిస్తాం

హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామ గిరిజనులు

హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టొద్దని నిరసన తెలుపుతున్న యువకులు

అరకులోయ టౌన్: అరకులోయలో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు నిర్వహించే చలి ఉత్సవాలు బహిష్కరిస్తామని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ప్రాంత గిరిజనులు నిరసన చేపట్టారు. బుధవారం బస్కీ పంచాయతీ కేంద్రంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టవద్దని రాసిన టి షర్టులు ధరించి నిరసన తెలిపారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బురిడి దశరథ్, సీపీఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవో నంబర్ 2, 13, 51 రద్దు చేసినట్లు సీఎం చంద్రబాబు అరకు చలి ఉత్సవాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

మద్యం రాబడితో మరో రూ.11,850 కోట్ల అప్పు

▶ మొదటి పేజీ తరువాయి

బాండ్లు జారీచేసి ఇప్పటికే రూ.5,750 కోట్ల మేర అప్పుచేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా అప్పు తీసుకునే పరిమితులను అదనంగా రూ.11,850 కోట్లకు పెంచింది. ఈ మొత్తానికి సెబీ నిబంధనల ప్రకారం నాన్–కన్వర్టబుల్ డిబెంచర్ల బాండ్లు జారీకి సర్కారు అనుమతిచ్చింది. ఈ బాండ్ల జారీకి ట్రస్టీగా బీకన్ ట్రస్టీషిప్ లిమిటెడ్‌కు త్రిపక్ష ఒప్పందం ద్వారా ప్రభుత్వ హామీ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. మరిన్ని నిర్ణయాలు..

- హడ్కో నుంచి టిడ్కో రూ.4,451 కోట్ల టర్మ్ రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి ఆమోదం.
- ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.. హడ్కో నుంచి రూ.900 కోట్ల రుణానికి కూడా ప్రభుత్వ గ్యారెంటీకి ఆమోదం.
- పేదలకు సెంటు భూమిని కేటాయించకపోయినా రాజకీయ పార్టీల ఆఫీసులకు ప్రతీ నియోజకవర్గం, మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములు ఏడాదికి రూ.వెయ్యి చొప్పున లీజు ప్రాతిపదికన కేటాయింపు. గతంలో ఇది 30 సెంట్లుగా ఉంటే ఇప్పుడు 50 సెంట్లకు పెంచుతూ ఆమోదం.
- గత ప్రభుత్వంలో మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలకు మంజూరు చేసిన 600 పోస్టులను చంద్రబాబు ప్రభుత్వం పిడుగురాళ్ల వైద్య కళాశాలకు సర్దుబాటు చేసింది. ఈనెల 8న ఇచ్చిన ఈ ఉత్తర్వులను మంత్రిమండలి ఆమోదించింది. అలాగే, పిడుగురాళ్ల ప్రభుత్వాస్పత్రిని 330 పడకల నుంచి 420 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.
- తిరుపతిలో శిల్పారామం, కన్వెన్షన్ సెంటర్.. విశాఖలో హోటల్, కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధికి గతంలో గార్డెన్ సిటీ రియాల్టీ సంస్థకు ఇచ్చిన లెటర్ ఆఫ్ ఇండెంట్ రద్దు. కొత్తగా ఆసక్తి వ్యక్తీకరణకు దరఖాస్తులు ఆహ్వానించాలని నిర్ణయం.
- అగ్రశ్రేణి అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలం, గ్రూప్–1 హోదా ప్రభుత్వోద్యోగం ఇచ్చేందుకు ఆమోదం.
- అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు ఇచ్చిన ప్లాట్లలో వాస్తు పరంగా కొన్ని ఇబ్బందుల నేపథ్యంలో 112 ప్లాట్లను రద్దుచేసి, వారికి లాటరీ ద్వారా వేరే ప్లాట్లు ఇచ్చేందుకు ఆమోదం. అయితే, ఇది ఇంకా ఎవరికీ విక్రయించని (మ్యుటేషన్ కాని) ప్లాట్లకు మాత్రమే వర్తింపు.
- అమరావతిలో తల్లిదండ్రులిద్దరూ మరణించిన కుటుంబాల మైనర్ పిల్లలకు ల్యాండ్‌లెస్ పూర్ పెన్షన్‌ను బదిలీచేసే అధికారం సీఆర్‌డీఏ కమిషనర్‌కు అప్పగింత.
- ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిశోధన కేంద్రం స్థాపన కోసం విశాఖ జిల్లా ఎండాడ గ్రామంలో 9.04 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ హాస్పిటల్స్ చైర్మన్‌కు కేటాయించేందుకు ఆమోదం.
- పోలవరం ప్రాజెక్టు హిల్ నెంబర్ 902 నుంచి రాతిని తవ్వి తీసుకునే పనిని రూ.247.12 కోట్లకు మెగా సంస్థకు అప్పగించేందుకు ఆమోదం. అలాగే, పోలవరం ఎడమ కాలువ ప్యాకేజీ–66లో టన్నెల్ నిర్మాణంలో పెరిగిన వ్యయం రూ.4.49 కోట్లకు ఆమోదం.
- ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ సవరణ బిల్లు–2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు ఆమోదం.
- పలు సోలార్ విద్యుత్ ప్రాజెక్టులతో పాటు ఇతర సంస్థలకూ భూములు కేటాయింపు.

కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు తదితరులు

అది జంతు కొవ్వా కాదా అనేది అప్రస్తుతం..

ఇక తిరుమల లడ్డూ విషయమై మంత్రి మాట్లాడుతూ.. కల్తీ నెయ్యిపై సిట్ నివేదిక అధికారికంగా ప్రభుత్వానికి ఇంకా రాలేదని.. నివేదిక వచ్చిన తరువాత నివేదికలోని అంశాలను పరిశీలించాక మాట్లాడాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, జంతువుల కొవ్వు కలిసిందని గతంలో చంద్రబాబు పేర్కొన్నారని, ఇప్పుడు జంతువుల కొవ్వు కలిసినట్లు రిపోర్టు లేదు కదా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందిస్తూ.. కల్తీ అయితే జరిగింది కదా.. అది జంతు కొవ్వా కాదా అనేది అప్రస్తుతమన్నారు. తమది బాధ్యతగల ప్రభుత్వం కాబట్టి అప్పటికి ఉన్న నివేదికల ఆధారంగా సీఎం అలా అని ఉంటారని.. కల్తీ అనేది జరిగిందా లేదా అని మంత్రి ఎదురు ప్రశ్నించారు. నిజానికి.. జంతు కొవ్వు కలిసిందా లేదా అన్నదానిపై బాధ్యతగల ప్రభుత్వం నివేదిక రాకుండా మాట్లాడదు.

సాల్మన్ హత్యపై ఎస్సీ కమిషన్ బృందం విచారణ

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ నేత మందా సాల్మన్ హత్యపై విచారణకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ బృందం బుధవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో పర్యటించింది. బృందంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతిబాబు, మేకల భిక్షం, ఎన్‌టీ రామాంజినమ్మ, రావణ సీతారామ్, డాక్టర్ పి.గౌతమ్‌రాజు ఉన్నారు. వీరు సాల్మన్ భార్య మందా కుమారి, కుమారులు మరియదాసు, భిక్షం, కుమార్తెలు జ్యోతి, రాహేలు, సాల్మన్ తమ్ముడు అన్నోజిరావులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్సార్ సీపీ నేతలను, కార్యకర్తలను గ్రామంలో ఉండనివ్వకపోవటంతో తాము బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి తలదాచుకున్నామని సాల్మన్ కుటుంబ సభ్యులు వివరించారు. ఇల్లు శుభ్రం చేద్దామనే ఉద్దేశంతో ఈనెల 9వ తేదీ రాత్రి పిన్నెల్లికి వచ్చినట్లు సాల్మన్ భార్య కుమారి వెల్లడించారు. తెల్లవారగానే బ్రాహ్మణపల్లి వెళ్లేందుకు ప్రయాణం అవుతుండగా మోటుమర్రి పేతురు, అతని తమ్ముడు మోటుమర్రి కాంతారావు వచ్చి సాల్మన్ తలపై బలంగా రాడ్డుతో, కర్రలతో కొట్టడంతో ఒక్కసారిగా అపస్మారక స్థితికి వెళ్లిపోయినట్లు భోరున విలపించారు. ఈనెల 15న మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోకి మృతదేహాన్నీ రానివ్వకపోవడంతో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తమకు అండగా నిలబడి గ్రామంలోనే అంతిమ సంస్కారాలు జరిపించారని పేర్కొన్నారు. అనంతరం సాల్మన్ కుటుంబ సభ్యులతో మాత్రమే కమిటీ మెంబర్లు రహస్యంగా మాట్లాడారు.

రూ.7 కోట్ల చోరీ సొత్తు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శివకిషోర్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా చింతలపూడిలోని కనకదుర్గ ఫైనాన్స్ ఆఫీస్‌లో ఆడిట్ చేసేందుకు వచ్చి, బ్యాంకు లాకర్లలోని బంగారు ఆభరణాలు అపహరించుకుపోయిన ఆడిటర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. అతని నుంచి రూ.7 కోట్ల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని బుధవారం జిల్లా ఎస్పీ కేపీ శివకిషోర్ వెల్లడించారు. ఇక్కడి కనకదుర్గ ఫైనాన్స్ బ్రాంచ్‌లో 2025 సెప్టెంబర్ 9న ఆడిట్ చేసేందుకు నెల్లూరు జిల్లా నాయుడుపేటకు చెందిన ఆడిటర్ వడ్లమూడి ఉమా మహేష్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ నుంచి వచ్చాడు. లాకర్లలోని మొత్తం బంగారు ఆభరణాలు బయటపెట్టించాడు. మధ్యాహ్నం వరకూ ఆడిట్ చేయగా, సాయంత్రం బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ బయటకు వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన ఆడిటర్ క్యాషియర్ ఆశా శ్రీనును కొబ్బరినీరు తేవాలంటూ బయటకు పంపాడు. ముందుగానే పథకం ప్రకారం అతనితో తెచ్చుకున్న బ్యాగ్‌లో 4.484 కిలోల బంగారు ఆభరణాలతో ఉడాయించాడు. మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడిని ఎట్టకేలకు బుధవారం అరెస్టు చేశారు.

అడవి బాట పట్టిన పెద్దపులి

ఊపిరిపీల్చుకున్న ప్రజలు

బుట్టాయగూడెం: ఏలూరు జిల్లాలోని ఏజన్సీ ప్రాంతంలో 8 రోజులపాటు సంచరించిన పెద్దపులి ఎట్టకేలకు బుధవారం అడవిలోకి వెళ్లినట్లు అటవీ అధికారులు గుర్తించారు. బుట్టాయగూడెం మండలం లంకాలపల్లి శివారులో అడవిలో చేరిన చివరి పాదముద్రలు గుర్తించామని వైల్డ్‌లైఫ్ అధికారులు చెప్పారు. ఈనెల 21న తెలంగాణలోని అశ్వారావుపేట మండలం కావిడిగుండ్ల సమీపంలో ఆవులపై దాడి చేసిన పెద్దపులి.. అనంతరం ఏపీలోని బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం, గుబ్బల మంగమ్మగుడి మార్గంలో కొందరు గిరిజనులకు కనిపించింది. అదేరోజు అంతర్వేదిగూడెంలో రెండు ఆవులను, 22న నాగులగూడెం సమీపంలోని ఐదు ఆవులను హతమార్చింది. అలాగే 24న గురుగుమిల్లి, కోటనాగవరం గ్రామాల్లో 2 గేదెలపై దాడి చేసి చంపింది. 25న బుట్టాయగూడెం మండలం అల్లికాల్వ మీదుగా రాయిగూడెం చేరుకుని అక్కడ గేదె దూడను చంపింది. అదేరోజు కొయ్యలగూడెం మండలం బిల్లిమిల్లి, దిప్పకాయలపాడు చేరుకుని అక్కడ ఆవులపై దాడి చేసి చంపింది. 26న మళ్లీ రావిగూడెం చేరుకుని గేదె దూడను చంపింది. అక్కడి నుంచి కండ్రికగూడెం, అమ్మపాలెం గ్రామాల్లో 2 గేదెలను హతమార్చింది. 27న లంకపల్లి రామనర్సాపురం మీదుగా అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. అయితే పులి జాడ కోసం ఫారెస్ట్ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయగా, బుధవారం మధ్యాహ్నం లంకపల్లి సమీపంలో ఉన్న అడవిలోకి వెళ్లినట్లు గుర్తించామని అటవీ అధికారులు చెప్పారు. దీంతో ఏజెన్సీ ప్రాంతవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

బుట్టాయగూడెం మండలం లంకాలపల్లి సమీపంలో అడవిలోకి వెళ్తున్న పెద్దపులి

నయనానందకరం... నరసింహుని కల్యాణోత్సవం

అంతర్వేదిలో బుధవారం అర్ధరాత్రి వైభవంగా వేడుక

సాక్షి, అమలాపురం/సఖినేటిపల్లి: ఆదిదేవుడు అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం నయనానందకరంగా సాగింది. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో బుధవారం రాత్రి 01.56 (గురువారం తెల్లవారుజామున) గంటలకు అంగరంగ వైభవంగా వేడుక నిర్వహించారు. వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణ మధ్య నాలుగు గంటలపాటు నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల కల్యాణం ప్రధానార్చకుడు, వేద పండితుల పర్యవేక్షణలో జరిగింది. అన్నవరం, టీటీడీ దేవస్థానాల తరపున శ్రీస్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కల్యాణం మండపం వద్ద నిర్మించిన భారీ షెడ్లలో భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసీనులై కల్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. బుధవారం పంచముఖ ఆంజనేయస్వామి, కంచుగరుడ వాహనాలపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

ఆంజనేయ వాహనంపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గ్రామోత్సవం

క్షీరారామంలో గోవు మృతి

హడావుడిగా అంతిమ సంస్కారాలు చేయడంపై భక్తుల ఆగ్రహం

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమగోదావరి జిల్లా పంచారామక్షేత్రం క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం (క్షీరారామం)లో పుంగనూరు జాతికి చెందిన గోవు మృతి చెందిన విషయాన్ని వెల్లడించకుండా అంతిమ సంస్కారాలు చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం వెటర్నరీ వైద్యులను కూడా ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రాత్రి పుంగనూరు జాతి గోవు మృతిచెందగా బుధవారం ఉదయం ఖననం చేశారు. సరైన సంరక్షణ లేకపోవడంతోనే గోవు మృతిచెందినట్టు తెలుస్తోంది.

సచివాలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

- నంద్యాల జిల్లా బిల్లలాపురం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మధుశేఖర్
- విధుల్లో ఉండగా సచివాలయ భవనం పైఅంతస్తుకు వెళ్లి కత్తితో మణికట్టు, గొంతు కోసుకున్న వైనం
- అధిక పని ఒత్తిడి, ఆపై ఆర్థిక ఇబ్బందులే కారణం

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మధుశేఖర్

నంద్యాల(అర్బన్): గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సచివాలయ భవనం పైఅంతస్తుకు వెళ్లి కత్తితో ఎడమ చేయి మణికట్టు, గొంతు కోసుకుని ఆత్మహత్యకు యత్నించిన ఘటన నంద్యాల మండలం బిల్లలాపురం సచివాలయ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన కురువ పిడుగు చిన్న నాగన్న, మల్లమ్మ కుమారుడు మధుశేఖర్ నెహ్రూనగర్ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఆర్నెల్ల కిందట నుంచి నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామ సచివాలయానికి బదిలీపై వచ్చాడు. బుధవారం విధుల్లో ఉన్న మధుశేఖర్ భోజనం సమయంలో బాత్‌రూంకు వెళ్లి వస్తానంటూ తోటి సిబ్బందితో చెప్పి సచివాలయ భవనం పైఅంతస్తుకు వెళ్లాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో ఉద్యోగులు వెళ్లి చూడగా మధుశేఖర్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. చాకుతో చేతి మణికట్టు, గొంతు కోసుకోవడంతో రక్తసిక్తమైంది. వెంటనే వారు 108కు ఫోన్ చేసి, అనంతరం ఎంపీడీఓకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం మధుశేఖర్‌ను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆత్మహత్యాయత్నానికి పని ఒత్తిడితో పాటు ఆర్థిక ఇబ్బందులే కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ ఈశ్వరయ్య తెలిపారు.

ప్రాణం మీదకు తెచ్చిన అప్పులు

పెద్దకడబూరు: అప్పుల బాధతో కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామానికి చెందిన భార్యాభర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. భర్త కురువ బీరప్ప(58) మృతి చెందగా, భార్య బీరమ్మ పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా.. బీరప్ప దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు సంతానం. అందరికీ పెళ్లిళ్లు చేసి భార్యాభర్తలు వేరే కాపురం ఉంటున్నారు. సొంత అవసరాల నిమిత్తం అప్పులు అధికంగా చేశారు. అవి తీర్చలేక బుధవారం ఇద్దరూ ఇంట్లోని పురుగుల మందు తాగారు. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

పేరేచర్లలో పత్తి పంట ధ్వంసం

- దుండగుల ఘాతుకం
- న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకోలు

రాత్రికి రాత్రి ధ్వంసం చేసిన పత్తి పంట

మేడికొండూరు: గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామానికి చెందిన పొత్తూరు షేక్ హసన్ పొలంలోని పత్తి పంటను గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సర్వే నంబర్ 339–ఈ లో సుమారు 0.75 ఎకరాల భూమిలో రైతు హసన్ పత్తి పంట సాగు చేశాడు. పంట కోత దశలో ఉండగానే గుర్తు తెలియని దుండగులు పంటను పూర్తిగా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత రైతు షేక్ హసన్ మాట్లాడుతూ వృద్ధుడిని, హృద్రోగినైన తనకు వ్యవసాయం ఒక్కటే ఆధారమని, పంటను నాశనం చేయడంతో తీరని నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని కోరాడు. ఇప్పటికే భూ వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో, పంటను ఉద్దేశపూర్వకంగానే ధ్వంసం చేశారని ఆరోపించాడు. తనకు నష్టపరిహారం ఇప్పించి, ఆదుకోవాలని అధికారులకు విన్నవించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సమగ్ర శిక్షా
ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ప్రకటన
(RFB No.SS-2/2026-GCDO తేది:28-01-2026)
AY 2025-26 కొరకు PM SHRI స్కీమ్స్ క్రింద 1) టూల్స్ & ఎక్విప్‌మెంట్ సరఫరా మరియు స్కిల్ ల్యాబ్స్ నెలకొల్పుట, 2) 4 స్కిల్ హబ్స్ ఆపరేట్ మరియు మెయింటైన్ చేయుట, మ్యాన్‌పవర్ ఏర్పాటుకు ఏజెన్సీని హైర్‌చేయుట కొరకు బిడ్ కొరకు అభ్యర్థన (RFB) లో పాల్గొనుటకు ఆసక్తిగల సంస్థలు/ ఏజెన్సీల నుండి స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ వారు దరఖాస్తులు కోరుచున్నారు. వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ https://tender.apeprocurement.gov.in లో 29-01-2026న ఉ.10.00 గం. నుండి చూడవచ్చును.
సం/- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్షా
DIPR RO No.4773PP/CL/Advt/1/1/2021-22, Dt: 28-01-2026

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" - ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ.టి. నెం. 5,11,13,29,30,32,77,78,79/2025-2026 తేది: 27-01-2026
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేయుటకుగాను "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (e procurement platform) వద్ద చూడవచ్చును.

(A) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం. 29/2025-2026
షార్ట్ టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	02
అంచనా మొత్తం	:	రూ. 2,70,00,000/
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ కొనుటకు తేది	:	24 01 2026
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	31-01-2026
టెండరు బిడ్‌లను తెరచు తేది	:	31-01-2026

(B) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం. 5,11,13,30,32/2025-2026
షార్ట్ టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	09
అంచనా మొత్తం	:	రూ. 4,08,00,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ కొనుటకు తేది	:	28-01-2026
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	03 02 2026
టెండరు బిడ్‌లను తెరచు తేది	:	03-02-2026

(C) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం. 77/2025-2026
టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	09
అంచనా మొత్తం	:	రూ. 1,04,24,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ కొనుటకు తేది	:	27-01-2026
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	10-02-2026
టెండరు బిడ్‌లను తెరచు తేది	:	10-02-2026

(D) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం. 77,78,79/2025-2026
టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	17
అంచనా మొత్తం	:	రూ. 3,44,70,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ కొనుటకు తేది	:	24-01-2026
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	09-02-2026
టెండరు బిడ్‌లను తెరచు తేది	:	09 02 2026

మిగిలిన వివరములు ఆఫీస్ పనివేయువేళలో పొందవచ్చును
Sd/- Superintending Engineer
Guntur Municipal Corporation

యూరియా కూడా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి ధ్వజం

రైతులతో కలిసి ధర్నా చేస్తున్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తదితరులు

నెల్లూరు రూరల్: రైతులకు సక్రమంగా యూరియా కూడా పంపిణీ చేయలేని చంద్రబాబు సర్కారు చేతగాని, చవట, దద్దమ్మ ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. జిల్లాలో యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులతో కలిసి ఆయన బుధవారం నెల్లూరులో జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. యూరియా కొరత తీర్చాలని కోరుతూ వ్యవసాయాధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా.. ముఖ్యమంత్రి కనీసం ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదంటే ఆయనకు రైతులంటే ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తోందని విమర్శించారు. వ్యవసాయశాఖ మంత్రి కూడా స్పందించలేదన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం పెట్టుబడి సాయం రైతుకు రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికి మొదటి ఏడాది మంగళం పాడేసిందన్నారు. రెండో ఏడాదైనా ఇస్తారనుకుంటే రూ.10 వేలు ఇచ్చి సరిపెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఉచిత పంటల బీమా లేక గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

టీడీపీ నేతలు అమ్ముకుంటున్నారు

చంద్రబాబు ప్రభుత్వంలో యూరియాను టీడీపీ నేతలు పంచుకుని బ్లాక్ మార్కెట్లో రెట్టింపు రేటుకు అమ్ముకుని రైతులను దగా చేస్తున్నారని చెప్పారు. వీరి అఘాయిత్యాలతో జిల్లా రైతులు తమిళనాడు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రైతుద్రోహి చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను అడ్డుకుని సీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు.

బస్తా యూరియా.. తగవు పెట్టిందయ్యా..!

- కూటమి నేతల సిఫార్సులు.. తిరగబడిన రైతులు

కూటమి నేతలపై తిరగబడుతున్న రైతులు

సైదాపురం: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురంలో యూరియా కోసం రైతులు రోడ్డు మీదనే కొట్టుకున్నారు. రైతు సేవాకేంద్రాల్లో యూరియా దొరకడం లేదు. మరోవైపు డీలర్లు అధిక ధరలకు యూరియా విక్రయిస్తుండడంతో కొనుగోలు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన సైదాపురం సొసైటీ కేంద్రానికి 400 బస్తాల యూరియా వచ్చింది. దీనికోసం బుధవారం ఉదయం నుంచి రైతులు భారీ సంఖ్యలో సొసైటీ వద్దకు చేరుకున్నారు. పాసుపుస్తకాలతోపాటు టోకెన్ల కోసం నిరీక్షించారు. ఇదే సమయంలో కూటమి నేతల సిఫార్సులు అధికం కావడంతో అక్కడే ఉన్న రైతులు తిరగబడ్డారు. దీంతో సొసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. పలు గ్రామాల రైతుల మధ్య కూడా తీవ్రస్థాయిలో వివాదం ఏర్పడింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో యూరియా తమ ముగింటకే వచ్చేదని.. ఈ ప్రభుత్వం వచ్చాక అసలు దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు బస్తా యూరియా కోసం కొట్టుకునే దుస్థితి దాపురించిందని వాపోతున్నారు.

విమాన ప్రమాదంలో...
అజిత్ పవార్ దుర్మరణం

బారామతి విమానాశ్రయం వద్ద ఘటన

- రన్‌వే దగ్గర్లోనే కుప్పకూలిన విమానం
- మంటలు చెలరేగి పేలిపోయిన వైనం
- అజిత్‌తో పాటు మరో నలుగురి మృతి
- మృతుల్లో పైలట్లు, భద్రతాధికారి, అటెండెంట్
- శోకసంద్రంలో మహారాష్ట్ర
- నేడు బారామతిలో అంత్యక్రియలు
- ప్రధాని, పలువురు నేతల సంతాపం
- విచారణకు విపక్ష నేతల డిమాండ్

బుధవారం ప్రమాదానికి ముందు విమానంలో అజిత్ పవార్, ఆయన భద్రతాధికారి

ప్రమాద స్థలం వద్ద విమాన శకలాలు. మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బారామతి/ముంబై/న్యూఢిల్లీ: మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పుణె జిల్లాలోని పవార్ స్వస్థలమైన బారామతిలో బుధవారం ఉదయం విమానాశ్రయంలో దిగేందుకు కొద్ది క్షణాల ముందు రన్‌వేకు కేవలం 100 అడుగుల దూరంలో ఈ దారుణం జరిగింది. రన్‌వే కన్పించకపోవడంతో మరో రౌండ్ చుట్టి తిరిగి వచ్చే క్రమంలో విమానం అదుపు తప్పింది. క్షణాల వ్యవధిలోనే శరవేగంగా కింద పడిపోయింది. నేలను ఢీకొట్టగానే మంటలు చెలరేగి పేలిపోయింది. ప్రమాద తీవ్రత ధాటికి రెండు ముక్కలైంది. దాంతో పవార్‌తో పాటు విమానంలోని మరో నలుగురు కూడా అక్కడికక్కడే మరణించారు. మృతుల్లో పైలట్ కెప్టెన్ సుమిత్ కపూర్, కో పైలట్ కెప్టెన్ శాంభవీ పాఠక్, పవార్ వ్యక్తిగత భద్రతాధికారి విదీప్ జాదవ్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీ ఉన్నారు. ప్రమాదం జరిగిన కాసేపటికే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. అప్పటికే అజిత్‌తో పాటు అందరూ ప్రాణాలు కోల్పోయారు. అజిత్‌ను ఆయన కళ్లద్దాలు, చేతి వాచీ సాయంతో గుర్తించారు. ఆయనతో పాటు మిగతా నలుగురి మృతదేహాలను బారామతి ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలియగానే అజిత్ కుటుంబీకులతో పాటు ఆయన పార్టీ ఎన్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ఆస్పత్రికి చేరుకున్నారు. వారి శోకంతో ఆ పరిసరాల్లో విషాదం నెలకొంది. మహారాష్ట్ర అంతటా విషాద ఛాయలు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా సంతాపాలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మొదలుకుని పలువురు నేతలు తదితరులు దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. పార్టీలకు అతీతంగా సంతాపం తెలిపారు. మహారాష్ట్ర ఒక గొప్ప నేతను కోల్పోయిందంటూ ఆవేదన వెలిబుచ్చారు. అజిత్ అంత్యక్రియలు ఆయన రాజకీయ కర్మభూమి అయిన బారామతిలో గురువారం ఉదయం పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో జరగనున్నాయి. మోదీ, అమిత్ షా తదితరులు పాల్గొనే అవకాశముంది. మహా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 30 దాకా మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హుటాహుటిన బారామతి చేరుకుని అజిత్ కుటుంబీకులను ఓదార్చారు. ''జరిగింది నమ్మశక్యం కాని ఘోరం. మంచి మిత్రున్ని కోల్పోయాను''అంటూ ఆవేదన వెలిబుచ్చారు. అజిత్ మృతితో తాను పెద్దన్నయ్యను కోల్పోయానంటూ ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా కన్నీటిపర్యంతమయ్యారు. ఆయన మరణం మహారాష్ట్రకు తీరని లోటన్నారు. అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ రాజ్యసభ సభ్యురాలు. వారికి కుమారులు పార్థ్, జై ఉన్నారు. 66 ఏళ్ల అజిత్ మృతితో మహారాష్ట్రలో బీజేపీ సారథ్యంలోని మహాయుతి అధికార కూటమిలో భారీ శూన్యమే ఏర్పడింది. అంతేగాక ఆయన సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ భవితవ్యంపైనా నీలినీడలు కమ్ముకున్నాయి.

ఆ చివరి క్షణాలు...

జిల్లా పరిషత్ ఎన్నికల నేపథ్యంలో పుణెలో నాలుగు ప్రచార ర్యాలీల్లో పాల్గొనే నిమిత్తం అజిత్ పవార్ బుధవారం ఉదయం ముంబై నుంచి విమానంలో బారామతి బయల్దేరారు. అది వీఎస్ఆర్ వెంచర్స్ అనే ప్రైవేట్ సంస్థకు చెందిన 9 సీట్ల సామర్థ్యమున్న చిన్న లియర్‌జెట్–45 మోడల్ విమానం. ప్రమాదం జరిగిన తీరును పౌర విమానయాన శాఖ ఒక ప్రకటనలో వివరించింది. ''విమానం ఉదయం 8.10 గంటలకు ముంబై విమానాశ్రయం నుంచి బయల్దేరింది. 8.18కి విమానం బారామతి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) పరిధిలోకి వచ్చింది. గాలి తీవ్రత ఏమీ లేదని, 3 కి.మీ. దాకా స్పష్టమైన విజిబిలిటీ ఉందని పైలట్‌కు ఏటీసీ సిబ్బంది తెలిపారు. 8.40కల్లా విమానం బారామతి విమానాశ్రయాన్ని సమీపించి లాండింగ్‌కు సిద్ధమైంది. బారామతి విమానాశ్రయం 'అన్‌కంట్రోల్డ్ ఎయిర్‌ఫీల్డ్'. ఇలాంటి విమానాశ్రయాల్లో ఏటీసీ టవర్ ఉండదు. దాంతో దృశ్యమానత తదితరాల ఆధారంగా పైలట్లే తమ విచక్షణ మేరకు లాండింగ్ చేస్తారు. వారికి ఎయిర్ ట్రాఫిక్ సమాచారాన్ని అందజేయడంలో స్థానిక విమానయాన శిక్షణ సంస్థల పైలట్లు, ఇన్‌స్ట్రక్టర్లు సాయపడుతూ ఉంటారు. 8.40 గంటలకు రన్‌వే 11పై విమానం లాండింగ్‌కు ఏటీసీ అనుమతించింది. గాలి వేగం, దృశ్యమానత (విజిబిలిటీ) ఎలా ఉన్నాయని ఏటీసీ ఆరా తీయగా రన్‌వే కన్పించడం లేదని పైలట్ చెప్పారు. లాండింగ్ ప్రయత్నం మానుకుని 'గో అరౌండ్'ప్రక్రియను అనుసరించి విమానం గాల్లోనే మరో రౌండ్ తిరిగింది. ఆ తర్వాత కూడా రన్‌వే కన్పించడం లేదని పైలట్ తెలిపారు. అది కన్పించాక కాల్ చేస్తామని చెప్పారు. తర్వాత కొద్ది సెకన్లకే రన్‌వే కన్పిస్తున్నట్టు చెప్పారు. దాంతో ఉదయం 8.43 గంటలకు రన్‌వే 11పై లాండింగ్‌కు ఏటీసీ అనుమతించింది. కానీ ఏటీసీ లాండింగ్ సందేశానికి విమాన సిబ్బంది నుంచి 'రీడ్ బ్యాక్'ఏమీ రాలేదు. ఏటీసీ సందేశాన్ని పైలట్/కో పైలట్ తిరిగి విన్పించడమే రీడ్‌బ్యాక్. తర్వాత కాసేపటికే, అంటే 8.44 గంటలకు విమానం రన్‌వే కొసకు ఎడమవైపున కుప్పకూలి మంటల్లో చిక్కింది. దాంతో హుటాహుటిన ఎమర్జెన్సీ సర్వీసులను ఘటనా స్థలికి తరలించారు. కానీ అప్పటికే ఘోరం జరిగిపోయింది. అజిత్‌తో పాటు విమానంలోని వారంతా దుర్మరణం పాలయ్యారు''అని ప్రకటన పేర్కొంది. విమానం నేరుగా నేలపై బండరాయిని ఢీకొట్టినట్టు చెబుతున్నారు. అందుకే ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉందని సమాచారం. ప్రమాదానికి ముందు ఆపదలో ఉన్నట్టు తెలిపే 'మే డే'కాల్ ఏదీ పైలట్ నుంచి రాలేదని డీజీసీఏ స్పష్టం చేసింది.

రేపు మాట్లాడతా
అటెండెంట్ పింకీ చివరి మాటలు

ముంబై: ''నాన్నా! డిప్యూటీ సీఎంతో పాటు రేపు (బుధవారం) బారామతి వెళ్తున్నా. రేపు అక్కడి నుంచి నాందేడ్ చేరగానే నీతో మాట్లాడతా'' – బారామతి విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలీ తన తండ్రితో మాట్లాడిన చివరి మాటలివి! ఆ క్షణాలను గుర్తు చేసుకుంటూ పింకీ తండ్రి శివకుమార్ కన్నీటిపర్యంతమయ్యారు. కూతురు ఇంకెప్పటికీ తిరిగి రాదంటూ గుండెలవిసేలా రోదించారు. పింకీ కుటుంబం సెంట్రల్ ముంబైలోని ప్రభాదేవిలో నివసిస్తోంది. ''నా కూతురు ఐదేళ్లుగా ఫ్లైట్ అటెండెంట్‌గా పని చేస్తోంది. రాష్ట్రపతులు, సీఎంలు, పలువురు ప్రముఖ రాజకీయ నాయకుల పర్యటనల సందర్భంగా విమానాల్లో సేవలందించింది''అంటూ శివకుమార్ గుర్తు చేసుకున్నారు. ''రేపే మాట్లాడతా నాన్నా అని చెప్పింది. కానీ ఆ రేపన్నది ఇంకెప్పటికీ రాబోదు''అంటూ విలపించారు. ఆయన అజిత్ సారథ్యంలోని ఎన్సీపీ కార్యకర్త కూడా.

'గుడ్మానింగ్ నానమ్మా!
కో పైలట్ శాంభవి లాస్ట్ మెసేజ్

గ్వాలియర్: 'నానమ్మా! గుడ్మానింగ్' – బారామతి ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు దుర్మరణం పాలైన యువ పైలట్ శాంభవీ పాఠక్ (25) బుధవారం ఉదయం టేకాఫ్‌కు ముందు పంపిన చివరి మెసేజ్ ఇది. దాన్ని తలచుకుంటూ ఆమె నానమ్మ మీరా పాఠక్ గుండెలవిసేలా రోదించారు. ''శాంభవి నాకు మెసేజీలు పంపడం చాలా అరుదు. అందుకే ఇదేమిటా అని కాస్త వింతగా అనిపించింది. కాసేపటికే నా చిన్న కొడుకు ఫోన్ చేసి జరిగిన ఘోరం గురించి చెప్పాడు''అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. చిన్న వయసులోనే పైలట్‌గా అపార ప్రతిభ కనబరిచారు శాంభవి. బుధవారం ప్రమాదం పాలైన విమాన యాజమాన్య సంస్థ అయిన ఢిల్లీకి చెందిన వీఎస్ఆర్ వెంచర్స్‌లోనే ఫస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. ఆమె స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్. ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక ఎయిర్‌ఫోర్స్ స్కూల్లో సాగింది. ముంబై వర్సిటీ నుంచి ఏరోనాటిక్స్, ఏవియేషన్, ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీలో డిగ్రీ చేశారు. కమర్షియల్ పైలట్‌గా న్యూజిలాండ్‌లో ఇంటర్నేషనల్ కమర్షియల్ పైలట్ అకాడెమీలో శిక్షణ పొందారు. ఫ్రోజెన్ ఎయిర్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ కూడా పొందారు. అసిస్టెంట్ ఫ్లైట్ ఇన్‌స్ట్రక్టర్‌గా నూతన పైలట్లకు శిక్షణ కూడా ఇచ్చారు. 1,500 గంటల పాటు పలు విమానాలు నడిపిన అనుభవం శాంభవి సొంతం. ఆమె తండ్రి విక్రం పాఠక్ కూడా వాయుసేనలో పైలట్‌గా చేశారు.

అటూ ఇటూ ఊగింది
ప్రత్యక్ష సాక్షులు

విమానం కుప్పకూలేందుకు కొద్దిసేపటి ముందు అదుపు కోల్పోయినట్టు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. విమానాశ్రయాన్ని సమీపించి కిందిదాకా వచ్చిన అనంతరం లాండ్ అవడానికి బదులుగా విమానం మరోసారి రౌండ్ కొట్టిందని ఒక మహిళ తెలిపారు. ''ఆ వెంటనే విమానం అటూ ఇటూ ఊగుతూ వేగంగా కిందివైపు దూసుకొచ్చింది. అదే ఊపులో నేలను తాకి పేలిపోయింది''అని ఆమె చెప్పుకొచ్చారు. పేలుడు శబ్దాలు సుదూరాల దాకా విన్పించాయన్నారు. పేలుడు తీవ్రతకు విమాన శకలాలు గాల్లో సుదూరాల దాకా ఎగిరి సమీపంలోని నివాస ప్రాంతాల వద్ద పడ్డట్టు మరికొందరు తెలిపారు. విమానం కుప్పకూలాక వరుసగా నాలుగైదు పేలుళ్లు విన్పించినట్టు వివరించారు. తర్వాత కాసేపటికి దగ్గరికి వెళ్లి మృతులను గుర్తించి అంబులెన్సుల్లోకి చేర్చినట్టు వారు చెప్పారు. తర్వాత కాసేపటికే అగ్నిమాపక శకటాలు అక్కడికి చేరుకున్నాయి. అజిత్‌తో పాటు విమానంలోని ఐదుగురినీ వెంటనే ఆస్పత్రికి తరలించినట్టు ఎస్పీ సందీప్‌సింగ్ గిల్ చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ
దిగ్భ్రాంతి

అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. ''అజిత్ ప్రజా నాయకుడు. క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన నేత. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారు. పాలన వ్యవహారాలపై ఆయనకు అద్భుతమైన పట్టుండేది. ఆయన అకాల మరణం నన్నెంతగానో కలచివేసింది''అంటూ ఆవేదన వెలిబుచ్చారు. అజిత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో దేవుడు వారికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. అజిత్ చిన్నాన్న, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్‌తో మోదీ ఫోన్లో మాట్లాడినట్టు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

నెరవేరని 'సీఎం' కల

అజిత్ పవార్. మహారాష్ట్ర రాజకీయాల్లో శిఖర సమానుడైన చిన్నాన్న శరద్ పవార్ నీడను దాటుకుని అంచెలంచెలుగా ఎదిగిన నేత. నాలుగు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతూ వచ్చారు. ఆయన రాజకీయ అడుగులన్నీ ముఖ్యమంత్రి పీఠమే లక్ష్యంగా సాగుతూ వచ్చాయి. కానీ రికార్డు స్థాయిలో ఏకంగా ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రి కాగలిగినా, 'సీఎం' కల మాత్రం నెరవేరకుండానే విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చిన బారామతి గడ్డ మీదే తుది శ్వాస విడిచారు. కష్టించే స్వభావం అజిత్ సొంతం. ముఖ్యంగా సమయ పాలనకు పెట్టింది పేరు. ఆయన తండ్రి అనంత్‌రావ్ ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్‌కు అన్న. 22 ఏళ్ల వయసులో చక్కెర సహకార బోర్డు సభ్యునిగా 1982లో అజిత్ రాజకీయ అరంగేట్రం చేశారు. 1991లో బారామతి లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. కొంతకాలానికే చిన్నాన్న శరద్ పవార్ కోసం ఆ స్థానాన్ని త్యాగం చేసి అసెంబ్లీకి వెళ్లారు. ఏకంగా 8సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారు. కాంగ్రెస్‌ను వీడి శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించాక ఆ పార్టీలో అజిత్ కీలక నేతగా ఎదిగారు. సీఎం కావాలన్న తన అభిలాషను ఎప్పుడూ దాచు కోలేదు. పలుమార్లు ఎన్సీపీకి మెజార్టీ అసెంబ్లీ స్థానాలు దక్కినా కాంగ్రెస్‌కు సీఎం పదవి అప్పగించడాన్ని పలుమార్లు బాహాటంగానే వ్యతిరేకించారు. 2019లోనే చిన్నాన్నతో విభేదించి బీజేపీతో చేతులు కలిపినా ఫడ్నవీస్ సారథ్యంలో ఆ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొద్ది గంటల్లోనే కూలిపోవడంతో మళ్లీ సొంత గూటికి చేరారు. 2022లో మరోసారి శరద్ పవార్‌పై తిరుగుబావుటా ఎగరేయడమే గాక ఎన్సీపీని రెండుగా చీల్చారు. బీజేపీతో చేతులు కలిపి అధికార మహాయుతి సంకీర్ణంలో భాగస్వామిగా కొనసాగుతున్నారు.

సమగ్ర దర్యాప్తు
విపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ/కోల్‌కతా: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి దారితీసిన విమాన ప్రమాదంపై సమగ్ర విచారణకు విపక్షాలు డిమాండ్ చేశాయి. విచారణ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరగాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. అప్పుడే వాస్తవ కారణాలు వెలుగులోకి వస్తాయన్నారు. ''మాకు సుప్రీం కోర్టుపై మాత్రమే విశ్వాసముంది. ఇతర దర్యాప్తు సంస్థలన్నీ విశ్వసనీయత కోల్పోయాయి. వాటి విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావు'' అని ఆరోపించారు. అజిత్ తిరిగి చిన్నాన్న శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీలోకి వెళ్లే యోచనలో ఉన్నట్టు వార్తలొచ్చాయని మమత గుర్తు చేశారు. ఈ సమయంలో జరిగిన విమాన ప్రమాదం పలు అనుమానాలు రేకెత్తిస్తోందని చెప్పారు. మమత డిమాండ్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ సారథి అఖిలేశ్ యాదవ్ తదితరులు కూడా మద్దతు తెలిపారు. వారి డిమాండ్లను బీజేపీ కొట్టిపారేసింది. జరిగింది ప్రమాదమేనని, దానిపై రాజకీయాలు చేయొద్దని అజిత్ చిన్నాన్న, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు.

మన సంకల్పం వికసిత్ భారత్

- అందుకోసం పార్లమెంట్ సభ్యులు ఐక్యంగా పనిచేయాలి
- దేశంలో సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగం ఆగదు
- పేదల బాగు కోసమే వీబీ జీ రామ్ జీ చట్టం
- పదేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పష్టీకరణ
- పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం

న్యూఢిల్లీ: మనందరి సంకల్పమైన వికసిత్ భారత్' పట్ల పార్లమెంట్ సభ్యులంతా ఐక్యంగా ఉండాలని, స్వదేశీ, జాతీయ భద్రత కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల పరిరక్షణ విషయంలో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్' అనే లక్ష్య సాధన కోసం ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక, సామాజిక కార్యక్రమాలను ప్రస్తావించారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగం ఇలాగే కొనసాగుతుందని వివరించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనిక దళాల పరాక్రమాన్ని ప్రపంచం వీక్షించిందని అన్నారు. మన సొంత వనరులతోనే ఉగ్రవాదుల భరతం పట్టామని చెప్పారు. ఉగ్రవాద చర్యలపై నిర్ణయాత్మక ప్రతిచర్య తప్పదని ఉద్ఘాటించారు. మన శక్తి సామర్థ్యాలను బాధ్యతాయుతంగానే ఉపయోగిస్తామని పేర్కొన్నారు. వేర్వేరు అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ దేశ ఐక్యత కంటే అవి ఎక్కువేమీ కాదని వ్యాఖ్యానించారు.

రాజ్యాంగ స్ఫూర్తితో పని చేయాలి

''మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సర్దార్ వల్లభ్‌భాయి పటేల్, జయప్రకాశ్ నారాయణ్, రామ్‌మనోహర్ లోహియా, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్‌బిహారీ వాజ్‌పేయి వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో అవన్నీ సహజమే. కొన్ని అంశాలు మాత్రం ఇలాంటి భిన్నాభిప్రాయాలకు పూర్తిగా అతీతం. వికసిత్ భారత్ సంకల్పం, దేశ భద్రత, ఆత్మనిర్భరత, స్వదేశీ ఉద్యమం, దేశ ఐక్యత, స్వచ్ఛత లాంటివి దేశానికి సంబంధించినవి. దేశ ప్రయోజనాల విషయంలో రాజ్యాంగ స్ఫూర్తితో ఎంపీలు ఐకమత్యంతో పనిచేయాలి.

విద్యాసంస్థల్లో వివక్షకు తావులేదు

దేశంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వం కోసం యూజీసీ కృషి చేస్తోంది. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాల పట్ల వివక్షకు తావులేదు. పేదల సాధికారతే ప్రభుత్వ ధ్యేయం. ఈ శతాబ్దం తొలి 25 ఏళ్లలో ఎన్నో విజయాలు సాధించాం. గత 11 ఏళ్లలో ప్రతి రంగంలో పునాదులు మరింత పటిష్టమయ్యాయి. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన 'వీబీ–జీ రామ్ జీ' చట్టంతో పేదలకు కచ్చితంగా మేలు జరుగుతుంది. ఏటా 125 రోజులపాటు ఉపాధికి హామీ లభిస్తుంది.

మనకు సొంతంగా అంతరిక్ష కేంద్రం

యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం హర్షణీయం. దీనివల్ల మన దేశంలో తయారీ, సేవల రంగాలకు లబ్ధి చేకూరుతుంది. యువతకు నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత, అస్తవ్యస్త పరిస్థితులు ఉన్నప్పటికీ గత 11 ఏళ్లుగా మనదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ బలం పుంజుకుంటోంది. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొనే దిశగా మన ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. గగనయాన్ మిషన్ కోసం మన సైంటిస్టులు ఉత్సాహం పని చేస్తున్నారు.

స్వయం సమృద్ధ దేశంగా భారత్

వందేమాతర గీతం 150 వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. గీత రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రజలు స్మరించుకుంటున్నారు. వందేమాతరంపై పార్లమెంట్‌పై ప్రత్యేక చర్చ చేపట్టినందుకు ఎంపీలకు నా అభినందనలు. స్వయం సమృద్ధ జీవితం లేని స్వాతంత్ర్యం అసంపూర్ణం అంటూ రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి. దేశాన్ని స్వయం సమృద్ధంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం శ్రమిస్తోంది.

'జీ రామ్ జీ'పై విపక్షాల ఆందోళన

రాష్ట్రపతి తన ప్రసంగంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని ప్రస్తావించినప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. జీ రామ్ జీ చట్టంపై రాష్ట్రపతి ప్రసంగానికి మద్దతుగా అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది.

సంపూర్ణ ఆత్మగౌరవంతో ముందడుగు

బ్రిటిష్ వలస పాలన కాలంలో 'మెకాలే కుట్రల' ద్వారా భారతీయుల్లో ఆత్మన్యూనత భావం పెంచారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా అదే కొనసాగింది. కానీ, ఇప్పటి ప్రభుత్వ వలసవాద మనస్తత్వాన్ని వదిలిస్తోంది. సంపూర్ణ ఆత్మగౌరవంతో దేశం ముందుకెళ్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని భద్రత లభిస్తుండడం శుభసూచకం. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం కింద గతేడాది 2.5 కోట్ల మంది ఉచితంగా వైద్య సేవలు పొందారు. గత దశాబ్ద కాలంలో పేదల కోసం ప్రభుత్వం 4 కోట్ల పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చింది. గతేడాది 32 లక్షల ఇళ్ల నిర్మాణం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా సంక్లిష్ట పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వేర్వేరు దేశాల మధ్య భారత్ ఒక వారధిగా పనిచేస్తోంది. సంక్షోభాల నివారణలో తన వంతు పాత్ర పోషిస్తోంది'' అని రాష్ట్రపతి ముర్ము వివరించారు.

వయో నిర్ధారణకు ఆధార్ యాప్

న్యూఢిల్లీ: ఆధార్ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను తీసుకొచ్చింది. ఆన్‌లైన్ సంస్థలు, సోషల్ మీడియా వేదికలు యూజర్ల వయసు నిర్ధారణ నిమిత్తం కూడా ఈ యాప్‌ను ఉపయోగించవచ్చని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ బుధవారం తెలిపారు. తద్వారా పెద్దలకు మాత్రమే ఉద్దేశించిన ఆన్‌లైన్ కంటెంట్ పిల్లలకు అందుబాటులో ఉండకుండా అవి జాగ్రత్త పడేందుకు వీలుంటుందని వివరించారు. అంతేగాక హోటళ్లు, సినిమా హాళ్లు తదితరాల వద్ద ఆధార్‌ను డిజిటల్‌గానే వెరిఫై చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి వచ్చిందన్నారు. మొబైల్ నంబర్‌ను కూడా ఆధార్ కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండా ఈ యాప్ ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వ్యక్తిగత మొబైల్ నంబర్లు లేని పిల్లలు, వయోవృద్ధులైన తల్లిదండ్రులు... ఇలా గరిష్టంగా ఐదుగురి దాకా ప్రొఫైల్స్‌ను ఒక ఆధార్‌కు జత చేస్తూ యాప్‌లో నమోదు చేసుకోవచ్చని కూడా వివరించారు.

ఎన్సీసీ ర్యాలీలో ప్రధాని మోదీ అభివాదం

సిందూర్‌తో బలం చాటాం: మోదీ

న్యూఢిల్లీ: భారతదేశ బలాన్ని, సైనిక దళాల శౌర్య పరాక్రమాలను 'ఆపరేషన్ సిందూర్' ప్రపంచానికి మరోసారి చాటిచెప్పిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా మన స్వదేశీ ఆయుధాల శక్తిసామర్థ్యాలను ప్రదర్శించామని చెప్పారు. ఆధునిక యుద్ధాలు, సైనిక ఘర్షణలు కేవలం దేశ సరిహద్దులకే పరిమితం కాదని, అవి యుద్ధ ట్యాంకులు, తుపాకులతో జరగడం లేదని తెలిపారు. కోడ్స్, క్లౌడ్స్‌తో జరుగుతున్నాయని వివరించారు. సైబర్, ఇన్ఫర్మేషన్ యుద్ధాల గురించి ప్రస్తావించారు. బుధవారం ఢిల్లీ కంటోన్మెంట్‌లో వార్షిక 'ఎన్సీసీ పీఎం ర్యాలీ'లో ప్రధానమంత్రి ప్రసంగించారు. దేశ భద్రత కోసం ఎన్సీసీ కేడెట్లు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశవ్యాప్తంగా 75 వేల మందికిపైగా కేడెట్లు వేర్వేరు ప్రాంతాల్లో సేవలందించారని పేర్కొన్నారు. పౌర రక్షణ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తోపాటు సామాజిక సేవలో పాల్గొన్నారని వెల్లడించారు. మన సైనిక దళాలకు సహకరించారని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారని, జవాన్లకు ప్రాథమిక చికిత్స అందించారని గుర్తుచేశారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా కేడెట్లు 8 లక్షల మొక్కలు నాటారని చెప్పారు. వాటిని సంరక్షించడం మన బాధ్యత అని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈయూతో డీల్ గేమ్ చేంజర్

ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు దేశాలతో మనం కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో(ఎఫ్‌టీఏ) దేశంలో యువతకు లెక్కలేనన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధానమంత్రి మోదీ చెప్పారు. తాజాగా ఈయూతో కుదుర్చుకున్న ఒప్పందంతో లక్షలాది మంది యువతకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. నేడు ప్రపంచం మొత్తం పూర్తి విశ్వాసంతో భారతీయ యువత వైపు దృష్టి సారించిందని అన్నారు. ఇందుకు మన యువతలోని నైపుణ్యాలు, సంస్కారమే కారణమని ఉద్ఘాటించారు. 'ఇదే సమయం, ఇదే సరైన సమయం' అంటూ ఎర్రకోట నుంచి చెప్పానని గుర్తుచేశారు.

ఆ విషయంలో ఎన్సీసీకి తిరుగులేదు

ఎన్సీసీ అంటే ఒక వ్యవస్థ మాత్రమే కాదని.. అదొక విప్లవమని ప్రధాని మోదీ అభివర్ణించారు. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ప్రశంసించారు. దేశం పట్ల అంకితభావం కలిగిన పౌరులను తయారు చేస్తోందన్నారు. యువతలో క్రమశిక్షణ పెంచడంతో ఎన్సీసీకి తిరుగులేదన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతిని కలిగి ఉండడం భారతీయ యువత ప్రత్యేకత అని వెల్లడించారు. వైవిధ్యం పట్ల వారికి ఎనలేని గౌరవం ఉందన్నారు. ప్రపంచం మొత్తం ఒకే కుటుంబంగా భావిస్తుంటారని నరేంద్ర మోదీ తెలిపారు. ఎన్సీసీ కేడెట్ల సంఖ్య ఇటీవల 14 లక్షల నుంచి 20 లక్షలకు పెరిగిందన్నారు. ప్రధానంగా దేశ సరిహద్దులు, కోస్తా తీరాల్లోని యువత ఎన్సీసీలో చేరుతున్నారని తెలిపారు. 'ఎన్సీసీ పీఎం ర్యాలీ'లో కేడెట్ల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో 20 లక్షల మంది మృతి

కీవ్: ఉక్రెయిన్‌పై దురాక్రమణ జెండా ఎగరేసి రష్యా యుద్ధం మొదలెట్టాక రెండు దేశాల్లో మొత్తంగా 20 లక్షల మంది చనిపోయారని 'సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్(సీఎస్ఐఎస్)' సంస్థ తన నివేదికలో పేర్కొంది. ''ఉక్రెయిన్ ప్రతిదాడిలో రష్యాలో కనీసం 12 లక్షల మంది చనిపోయారు. చనిపోయిన వారిలో 3,25,000 మంది సైనికులు ఉన్నారు. తక్కువ సైన్యంతో రష్యాతో పోరాడిన ఉక్రెయిన్ బలగాల్లో 1,40,000 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడటం, జాడ తెలీకుండా పోవడం, శత్రుదేశ సైన్యానికి చిక్కి బందీలుగా రష్యాకు బలవంతంగా తరలిపోయిన కేటగిరీలో 6,00,000 మంది ఉన్నారు. కొద్దిపాటి భూభాగం, విలువైన ఖనిజ నిల్వలపై ఆధిపత్యం పొందే క్రమంలో రష్యా భారీ మూల్యం చెల్లించుకుంటోంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత రష్యా వంటి అగ్రరాజ్యం ఇంతటి ప్రాణనష్టాన్ని చవిచూడడం చరిత్రలో ఇదే తొలిసారి'' అని నివేదిక పేర్కొంది.

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 2,900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 37.0503 టీఎంసీలు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 545.90 అడుగులకు చేరింది. ఇది 200.8378 టీఎంసీలకు సమానం.

భక్తజన నీరాజనం

జగ్గయ్యపేట: స్థానిక రంగుల మండపం నుంచి పెనుగంచిప్రోలుకు పయనమైన గోపయ్య సమేత తిరుపతమ్మ వారు, సహదేవతలు తిరుగు పయనమయ్యారు.

న్యూస్‌రీల్

కరుణామయురాలు తల్లి లూర్దుమాత

రెంటచింతల: కరుణామయురాలు తల్లి లూర్దు మాత అని దాచేపల్లి విచారణ గురువులు రెవ. ఫాదర్ ఏరువ బాల శౌరెడ్డి అన్నారు. స్థానిక కానుకమాత చర్చి 176వ తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా బుధవారం లూర్దుమాత మందిరంలో నిర్వహించిన నవదిన ప్రార్థనలలో సమష్టి దివ్యపూజాబలిని సమర్పించి, భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. లూర్దు మాత దేవుని తల్లిగా కొనియాడబడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు కుటుంబ ప్రార్థన చేసిన వారు ఆ తల్లి ఆశీస్సులు తప్పకుండా పొందుతారన్నారు. కానుకమాత చర్చి సహాయక గురువులు రెవ. ఫాదర్ ప్రసన్నకుమార్, కన్య స్త్రీలు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన రాజశ్యామల నవరాత్రి మహోత్సవాలు

చందోలు(కర్లపాలెం): చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీబగళాముఖి అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా రాజశ్యామల నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి. ఈ నెల 19వ తేదీన ప్రారంభమైన వేడుకలు బుధవారం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ పండితులు రాజశ్యామల హోమం చేశారు. పూజాది కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహోత్సవాల ముగింపు సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చక్రధర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు నజీర్

నరసరావుపేట రూరల్: పట్టణానికి చెందిన విద్యార్థి జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యాడు. పట్టణంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ మహమ్మద్ నజీర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి అండర్-19 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 30వ తేదీ నుంచి ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో పోటీలు జరగనున్నాయి. పోటీలో పాల్గొనేందుకు నజీర్ బయలుదేరి వెళ్లాడు. గతంలో రెండుసార్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో నజీర్ పాల్గొన్నాడు. అండర్-14,అండర్-17 విభాగాలలో జాతీయ స్థాయిలో ఆడాడు. బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 పోటీలలో రాష్ట్ర జట్టుకు నజీర్ ప్రాతినిధ్యం వహించాడు.

సౌర నమూనా గ్రామంగా అత్తలూరు

అమరావతి: మండల పరిధిలోని అత్తలూరు గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్‌గా పల్నాడు కలెక్టర్ ఎంపిక చేసినందున బుధవారం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీహెచ్ వెంకటేశ్వరరావు అసిస్టెంట్ ఇంజినీర్ పి.రవి కిరణ్‌లు సోలార్ విద్యుత్ వల్ల ఉపయోగాలు, లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, సోలార్ విద్యుత్ ప్యానెల్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటికి సోలార్ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలపై మరింత భారం

భూముల విలువ పెంపు పేరిట అదనపు రాబడికి చంద్రబాబు సర్కార్ సన్నాహాలు

చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రియల్ వ్యాపారం ఢమాల్ అంటూ పడిపోయింది. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో ప్రజలపై రెండోసారి భారం మోపేందుకు సర్కార్ సిద్ధమైంది. ప్రస్తుతం రియల్ వ్యాపారులు లబోదిబోమంటున్నారు. రూ.లక్షలు, రూ.కోట్లు విలువ చేసే ప్లాట్లు, భూములను కొనుగోలు చేసేవారు లేక అప్పులకు వడ్డీలు పెరిగి అవస్థలు పడుతున్నారు. కొంత ధర తగ్గించి నష్టాలకైనా వాటిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్నా కొనేవారే లేరు. ప్రస్తుతం అరకొరగా రియల్ వ్యాపారం చేస్తున్న వారికి పెరగనున్న భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు అదనపు భారం కానున్నాయి.

- భారీగా పెరగనున్న భూముల ధరలు
- సంక్షోభంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం
- ఫిబ్రవరి నుంచి పెంచిన ధరలు అమలు
- గెజిట్ విడుదల చేసిన చంద్రబాబు ప్రభుత్వం
- 10 నుంచి 30 శాతం పెంచేందుకు అవకాశం
- ప్రాంతాన్ని బట్టి మారనున్న ధరలు
- చంద్రబాబు 18 నెలల పాలనలో రెండోసారి పెంపుతో కష్టాలు

తెనాలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

తెనాలి టౌన్: చంద్రబాబు ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రజలపై బాదుడే బాదుడు అన్నట్టుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల నెత్తిన భారం మోపిన సర్కారు... ఇప్పుడు భూముల ధరలు మరోసారి పెంచేందుకు రంగం సిద్ధం చేసింది. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి కొత్త చార్జీలు అమలుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్స్, స్టాంపుల శాఖ కమిషనర్ గత నెలలోనే ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న భూముల మార్కెట్ విలువలను సవరించనున్నారు. దీనిపై ప్రజలు తమ సలహాలు, అభ్యంతరాలు తెలపాలని జిల్లా యంత్రాంగం కోరింది.

సవరణలు ఇలా...

ప్రభుత్వ ఆదేశాల మేరకు ధరల సవరణ ప్రక్రియను ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా చేపడతారు. సదరు భూముల విలువలను రెవెన్యూ, మున్సిపల్ పంచాయతీ అధికారులు సమన్వయంతో చర్చించి నిర్ణయిస్తారు. సవరించిన విలువలకు రివిజన్ కమిటీ ఆమోదముద్ర వేస్తుంది. ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కాగా .. ఈ నెల 25వ తేదీ నుంచి సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రతిపాదిత ధరల వివరాలు పొందుపరిచారు. వీటిపై ఈ నెల 29వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించడం, డేటా ఎంట్రీ పూర్తి చేసి, చెక్ లిస్ట్ జనరేషన్, ఫారం ఒకటి - 1, 4 పరిశీలన, 30న అభ్యంతరాల పరిష్కారం, 31న మార్కెట్ విలువల సవరణ కమిటీల ద్వారా తుది అనుమతులు, ఫిబ్రవరి 1వ తేదీన పెరిగిన విలువ అమల్లోకి తీసుకురానుంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ చేసింది. ప్రస్తుత భూముల రిజిస్ట్రేషన్లకు భూమి ధరలో 7.5 శాతం వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు భూమి ధర రూ. లక్ష ఉంటే 7.5 శాతం రిజిస్ట్రేషన్ అంటే రూ. 7,500 చెల్లించాలి. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 20 శాతం భూమి ధర పెరుగుతుంది. అంటే మార్కెట్ ధర రూ. 1.20 లక్షలు అవుతుంది. దీనికి 7.5 శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు అంటే రూ. 9 వేలు చెల్లించాలి. అదనంగా మరో రూ.1,500 రిజిస్ట్రేషన్ చార్జీ భారం ప్రజలపై పడనుంది.

నివాస స్థలాలపైనా...

కమర్షియల్ స్థలాలు కాకుండా నివాస స్థలాలపై సైతం భారం మోపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. దీని వలన జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరగనున్నాయి. దీనికి తోడు ఆర్‌సీసీ భవనాలు, మట్టి మిద్దెలు, రేకుల షెడ్లు, సెల్లార్, సినిమా హాళ్లు, పూరిల్లు, తదితర నిర్మాణాల విలువలను సైతం పెంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం చదరపు అడుగుకు 10 నుంచి 30 శాతం వరకు వాటి మార్కెట్ విలువ పెంచనున్నారు. ఫలితంగా సామాన్యులు సెంటు భూమి కూడా కొనలేని పరిస్థితి ఏర్పడనుంది. జిల్లాలో భూముల విలువ పెంపుపై ఇప్పటికే జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గ్రోత్ సెంటర్ల ఆధారంగానే రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇప్పటికే ప్రకటించారు. సగటున 10 నుంచి 30 శాతం వరకూ పెంపుదల చేపట్టాలని ఆదేశించారు. దీనికి అనుకూలంగా జిల్లాలో భూముల ధరలు పెంచేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఆదాయమే లక్ష్యంగా...

ఈ ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయ లక్ష్యాలలో డిసెంబర్ నాటికి 59 శాతం మాత్రమే సమకూరగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆదాయం పొందాలంటే ధరల సవరణే మార్గమని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే రియల్ ఎస్టేట్ రంగంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వాస్తవంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధరలు పెంచడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2014లో చంద్రబాబు ప్రభుత్వం 100 శాతం గవర్నమెంట్ వాల్యూ పెంచడంతో కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గింది. ప్రస్తుతం 10 నుంచి 15 శాతం వరకు ధరల పెంపు అనివార్యంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. క్రయ విక్రయాలు సక్రమంగా లేక కొనుగోలు శక్తి తగ్గి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక పక్క ఇబ్బంది పడుతుంటే చంద్రబాబు సర్కార్ అధికారం చేపట్టిన రెండేళ్లలోనే మరోమారు ధరల పెంపునకు సిద్ధమైంది. ఫిబ్రవరి ఒకటి నుంచి సవరించిన ప్రకారం రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీల మోత ప్రారంభం కానుంది. పట్టణాల్లో 10 నుండి 15 శాతం, గ్రామాల్లో 10 శాతం పెరిగిన ధరలు అమలు కానున్నాయి. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌కు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దస్తావేజు లేఖర్లు చెబుతున్నారు. ఇన్‌ష్యూరేషన్ ఈసీ తీసుకోవాలంటే ఓటీపీ తప్పనిసరి చేశారని అంటున్నారు. దీనివలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. చలానాలు చెల్లించాలన్నా, పబ్లిక్ డేటా ఎంట్రీకి సర్వస్ సమస్యలు ఎదురవుతున్నట్లు చెబుతున్నారు.

బాగా తగ్గిన క్రయవిక్రయాలు

కొనుగోలు శక్తి లేక క్రయ విక్రయాలు పూర్తిగా మందగించాయి. నెలలో 100 రిజిస్ట్రేషన్‌లు చేస్తే అందులో 50 శాతం తనఖా రిజిస్ట్రేషన్‌లే ఉంటున్నాయి. క్రయవిక్రయాలు బాగా తగ్గాయి. ఉదాహరణకు తెనాలిలోని సుల్తానాబాద్ ఎదురుగా సుందరయ్య కాలనీలో గజం ప్రయివేట్ వాల్యూ రూ.7 వలే నుంచి రూ.8 వేలు ఉంటే ప్రభుత్వ విలువ రూ.18 వేలు ఉంది. దీని వలన బ్లాక్ మనీ వైట్‌గా మారుతోంది. గాం. దీచౌక్‌లో ప్రభుత్వ విలువ గజం రూ.60 వేలు ఉంటే ప్రయివేట్ ధర రూ.మూడు లక్షల వరకు ఉంది. ఈ వ్యత్యాసం వలన ప్రభుత్వానికి నష్టం జరగడమే కాకుండా వాస్తవ పరిస్థితికి భిన్నంగా చార్జీలు విధిస్తున్నారు.

– సిద్ధం ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు, డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్

కార్యాలయం వద్ద ప్రదర్శన

తెనాలి పట్టణంలో 3.3 నుంచి 10 శాతం మేర ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయి. పట్టణంలో 40 వార్డులకుగాను 33 బ్లాక్‌లు ఉన్నాయి. పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. ప్రజల సౌకార్యర్థం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద డిస్‌ప్లే పెడుతున్నాం. నెలకు సగటున 600 రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. వీటిలో చెల్లు రశీదులు, తనఖా, గిఫ్ట్ డీడ్‌లు అధికంగా ఉంటున్నాయి. సేల్ డీడ్‌లు తగ్గాయి.

– కె.బుజ్జిబాబు, సబ్ రిజిస్ట్రార్, తెనాలి

కొనసాగుతున్న సహకార ఉద్యోగుల నిరసన

16 నుంచి నిరవధిక సమ్మెకు నిర్ణయం

ఐక్యత చాటుతున్న సహకార సంఘాల నాయకులు, ఉద్యోగులు

కొరిటెపాడు(గుంటూరు): వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్యామలానగర్‌లోని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన, వంట వార్పు కార్యక్రమం బుధవారం రెండో రోజుకు చేరుకుంది. రెండు రోజులుగా వివిధ జిల్లాల నుంచి పీఏసీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. బుధవారం తిరుపతి, సత్యసాయి జిల్లాలకు చెందిన వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక నాయకులు తోట వెంట్రామయ్య, మువ్వా వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ వెంటనే జీఓ నంబర్ 36ను అమలు పరచి, ఉద్యోగులకు డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలన్నారు. పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. రూ.5 లక్షల ఆరోగ్య బీమా, రూ.20 లక్షల జీవిత బీమా చేయించాలని సూచించారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన వారిని పర్మినెంట్ చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి 12వ తేదీ వరకు ప్రతి రోజు రెండు జిల్లాల ఉద్యోగులతో నిరసన, వంట వార్పు నిర్వహిస్తామన్నారు. 13న రాష్ట్ర సహకార శాఖ రిజిస్ట్రారు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. అప్పటికీ స్పందించకపోతే 16 నుంచి రాష్ట్రంలోని 2050 సంఘాలను మూసి వేసి నిరవధిక సమ్మెకు దిగుతామని చెప్పారు. కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు బి.రఘురాం, సత్యనారాయణ, ఎస్.ఖాజా మొయుద్దీన్, హరికృష్ణ, ఆంజనేయులు, కోటిరెడ్డి, పద్మనాభరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, సత్యసాయి జిల్లాల పీఏసీఎస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు ప్రజలకు చేరువ కావాలి

జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

గుంటూరు వెస్ట్: జిల్లాలో రెవెన్యూ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరింతగా మెరుగుపరిచేలా తహసీల్దార్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి నిర్వహించిన రెవెన్యూ అధికారుల వర్క్ షాప్‌లో కలెక్టర్ మాట్లాడుతూ... దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ఇటీవల అనేక ఆదేశాలు జారీ చేసిందన్నారు. నిషేధిత భూముల జాబితాలో ఉన్న కొన్ని రకాల భూములు తొలగించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయి నుంచి ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలోనే దరఖాస్తులు పరిష్కరించటానికి అవకాశం కల్పించారన్నారు. క్షేత్రస్థాయిలోని అధికారులు సక్రమంగా విచారణ ద్వారానే రెవెన్యూ సమస్యలు ఎక్కువ శాతం పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. నూతనంగా రెవెన్యూ శాఖలో జారీ చేసిన ఆదేశాలపై అవగాహన కోసం రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయి నుంచి తహసీల్దార్లకు, మండల సర్వేయర్లకు, క్షేత్రస్థాయిలో పనిచేసే విలేజ్ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లకు రెవెన్యూ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ సేవలు, దరఖాస్తులు సత్వరమే పరిష్కారం కోసం డివిజన్, మండల, గ్రామస్థాయి రెవెన్యూ సర్వే అధికారుల సామర్థ్యాలను పెంచేందుకు ప్రతి నెల రెవెన్యూ వర్క్‌షాప్‌లలో శిక్షణ నిర్వహించి సమీక్షిస్తామని తెలిపారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలను ఇబ్బంది పెట్టకుండా నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సత్వరమే పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తులలో పరిష్కరించే అంశాలను క్షేత్రస్థాయిలో విచారణను సత్వరమే పూర్తి చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరిష్కరించలేని అంశాలను పూర్తి వివరాలతో దరఖాస్తుదారులకు వివరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని గుర్తించి మొదటిసారిగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. విలేజ్ రెవెన్యూ అధికారులకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం లేదని, నిబంధనలకు విరుద్ధంగా పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వెంటనే చేపట్టాలన్నారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా తొలగింపునకు సంబంధించిన దరఖాస్తులను మూడు నెలల్లో నూరు శాతం పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి అన్ని రెవెన్యూ ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే కచ్చితంగా పంపించాలన్నారు. సమావేశంలో డీఆర్వో షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, తెనాలి ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి, ఏడీ సర్వేయర్ పవన్ కుమార్, ఆర్డీవో కె. శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

30న జీజీహెచ్ ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభం

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమ్ని ఆఫ్ నార్త్ అమెరికా (జింకానా) సహకారంతో నిర్మించిన కానూరి – జింకానా మాతాశిశు సంరక్షణ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదీన ప్రారంభించనున్నారు. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం జీజీహెచ్‌లో ఎంసీహెచ్ బ్లాక్‌ను తనిఖీ చేశారు. బందోబస్తు, ట్రాఫిక్, పారిశుద్ధ్యం తదితర అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఆయా విభాగాల్లో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, డీఎస్పీ అబ్దుల్ అజీజ్, జింకానా ప్రతినిధులు బాబుల్ రెడ్డి, రామ కోటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, ఉప రవాణా కమిషనర్ సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ బాధితుడికి రూ.20.49 లక్షలు చెల్లింపు

నగరంపాలెం: ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో రూ.లక్షల్లో మోసపోయిన బాధితునికి జిల్లా సైబర్‌క్రైం పోలీసులు ఊరటనిచ్చారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి బుధవారం వెలువడిన ఒక ప్రకటనలో కేసు వివరాలను తెలిపారు. గతేడాది మే 22న మంగళగిరికి చెందిన బాధిత వ్యాపారికి నీరజ్‌కుమార్, ప్రియాంకరెడ్డి (మహారాష్ట్ర)లు జీజీఎఫ్‌పీ ఎక్స్ఛేంజ్ ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాం పరిచయం చేశారు. మొదట్లో బాధితునికి లాభాలు చూపించారు. ఈ క్రమంలో నీరజ్‌కుమార్, ప్రియాంకరెడ్డిలు బాధితునికి హర్షవర్ధన్ పరిచయం చేశారు. ఒక పథకంలో చేరాలని ఒప్పించారు. నిబంధనల మేరకు ట్రేడ్ ముగిశాక 25 శాతం కమీషన్ చెల్లించాల్సి ఉందన్నారు. ట్రేడింగ్ మొత్తాన్ని ప్లాట్‌ఫాంలోనే ఉంచుతామని నమ్మించారు. ట్రేడింగ్ వైబ్‌సైట్లు మొరాయించడంతోపాటు వారి ఫోన్ నంబర్లు స్తంభించాయి. బాధితుడు మోసపోయినట్లు గుర్తించాడు. గతేడాది సెప్టెంబర్ 2న గుంటూరు సైబర్‌క్రైం పీఎస్‌లో, సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. రూ.81.20 లక్షలు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు గుంటూరు సైబర్ సెల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఇప్పటి వరకు రూ.20.49 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బాధితుడికి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నగదు అందించారు. మిగతా నగదు రాబట్టేందుకు చర్యలు కొనసాగుతాయని జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్‌బాషా తెలిపారు. అనుమానాస్పద ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాంలను నమ్మి మోసపోవద్దని ప్రజలను జిల్లా ఎస్పీ సూచించారు.

నేటి నుంచి బార్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ

నెహ్రూనగర్: గుంటూరు జిల్లాలో నోటిఫై చేసిన బార్ షాపుల్లో ఖాళీగా ఉన్న వాటి నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం బుధవారం రీ నోటిఫికేషన్ జారీ చేసిందని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గుంటూరు జిల్లాలో 42 బార్లకు, పల్నాడు జిల్లాలో 22 బార్లకు రీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 26, మున్సిపాలిటీల పరంగా మంగళగిరి 6, తెనాలి 9, పొన్నూరులో ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏడాదికి రూ.75 లక్షల లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. మిగిలిన ప్రాంతాల్లో రూ.55 లక్షల ఫీజు చెల్లించాలన్నారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీన సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ, 5న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డ్రా తీసి షాపులు కేటాయిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అరుణకుమారి, ఏఈఎస్ మారయ్య బాబు పాల్గొన్నారు.

7 నుంచి కొండవీడు ఫెస్ట్

- తుది ప్రణాళిక ఖరారు
- కోటను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

ఉత్సవాల వివరాలు వెల్లడిస్తున్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

యడ్లపాడు: కొండవీడు కోట గొప్ప పర్యాటక కేంద్రంగా, అలాగే భావితరాలకు ఈ ప్రాంత చరిత్ర తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఫిబ్రవరి 7, 8వ తేదీల్లో కొండవీడు ఫెస్ట్ – 2026 నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి బుధవారం కొండవీడు కోటను సందర్శించారు. ఉత్సవాల నిర్వహణపై శాఖలవారీగా చేపట్టాల్సిన విధులను సమీక్షించి మీడియాతో మాట్లాడారు. ఉత్సవాలు కొండపైనే నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజులు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఆయా కార్యక్రమాలను వారు వెల్లడించారు.

ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం

సందర్శకులు తమ వాహనాలను కొండ దిగువన ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో నిలిపి, అక్కడి నుంచి ఘాట్‌రోడ్డు మీదుగా ఏర్పాటు చేసిన 10 ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా కొండపైకి చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. భద్రతా కారణాలరీత్యా ఇతర వాహనాలకు కొండపైకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

పర్యాటక అభివృద్ధికి చర్యలు

జాతీయ స్థాయి పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా కొండవీడును తీర్చిదిద్ది పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రక కొండవీడు కోట పూర్వవైభవాన్ని చాటి చెప్పేలా ఫిబ్రవరి 7, 8వ తేదీల్లో 'కొండవీడు హెరిటేజ్ ఉత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రకటించారు. తొలిరోజు ప్రత్యేక అతిథిగా పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు మరో ఇద్దరు మంత్రులు పాల్గొంటారన్నారు. ఉత్సవాల ముందు ఫిబ్రవరి 5న ప్రచార కార్యక్రమం, కొండవీడు చరిత్ర తెలిపే ప్రత్యేక గీతం ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఉత్సవాల అనంతరం ఫిబ్రవరి 10వ తేదీ నుంచి వేసవి ముగిసే వరకు కొండపై పర్యాటకుల కోసం నైట్ క్యాంపెయిన్, భోజన వసతులు అందుబాటులో తెస్తున్నట్లు తెలిపారు. రూ.220 కోట్లతో చౌడవరం నుంచి కోటకు 5 కి.మీ. టన్నెల్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసేలా చర్యలు, అలాగే కోటపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దర్గా, మసీదులకు పురావస్తుశాఖ అనుమతులతో మరమ్మతులు చేపడతామని తెలిపారు. వీటితో పాటు జంతు ప్రదర్శనశాల, సఫారి రైడింగ్ ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు చేస్తున్నామని తెలిపారు.

అందుబాటులో ఎండీటీ మందులు

నరసరావుపేట: కుష్ఠువ్యాధిని ఎండీటీ (బహుళ ఔషధ చికిత్స) మందుల ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని, ఈ మందులు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా అందజేస్తారని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పర్శ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌పై బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది వివక్షత అంతం చేయటం, గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎంవీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 9831200669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేది, సమయం : 18-02-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18.02.2026, మధ్యాహ్నం 3.00 గం॥ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి బాలాజీ కాటన్ ట్రేడర్స్, ప్రొప్రైయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ కె.నరసింహారావు
(ఖాతా నెం.లు : 019500870001 1534, 019500EG00000106 & 019500IL00000206)

రిజిస్టర్డు ఆఫీస్ : [illegible], గుంటూరు-522003.

ప్రొప్రైయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ కె.నరసింహారావు.

ఫ్యాక్టరీ చిరునామా : డి.నెం. 79/1. [illegible], గుంటూరు-522003.

హామీదారులు : [illegible]

పూర్తి వివరాలు / ఆస్తి వివరాలు : [illegible]

రిజర్వు ధర: రూ. 31.50 లక్షలు | ధరావత్తు : రూ. 3.15 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు : [illegible]
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.18-02-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించబడును.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం: విశాఖపట్నం, తేది : 23-01-2026 | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

లోకమంతా యోగావశిష్టమే..!

ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ గరికిపాటి నరసింహారావు

హాజరైన భక్తులు

నరసరావుపేట: నేటి సమాజమంతా యోగావశిష్టంతో నిండిపోయిందని మహాసహస్రావధాని, ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. పట్టాభిపురం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ 49వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి రచించిన యోగావశిష్టంపై బుధవారం ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. డాక్టర్ గరికిపాటి నరసింహారావు ప్రవచనం చేస్తూ.. రాముడికి వశిష్ట మహర్షికి జరిగిన సంవాదమే యోగావశిష్టమని అన్నారు. రాముడికి కలిగిన నేను ఎవరనే సందేహనివృత్తికై వశిష్ట మహర్షి వద్దకు వెళ్లారని చెప్పారు. జీవి పుట్టగానే మాయతో నిండి ఉంటాడని, దాన్నుంచి బయటపడేదే యోగావశిష్టం అని పేర్కొన్నారు. మన మనోభావాలను బట్టే మన ఆలోచనా విధానం ఉంటుందన్నారు. జీవి ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరంలోకి ఎందుకు ప్రవేశించాలనీ రాముడు వశిష్టుని అడిగారని తెలిపారు. జన్మనెత్తడానికి దుఃఖానికి కారణం నేను అనేది వదలి పెట్టాలన్నారు. బంధాల వలన వినాశనం తప్పదన్నారు. దేశభక్తి లేనిదే దైవభక్తి లేదని తెలిపారు. ప్రతి హిందూ అన్నవాడు ఏదో రకమైన బొట్టు పెట్టుకోవాలని సూచించారు. ఒకనాడు విశ్వగురువుగా ఉన్న భారతదేశం కొన్ని కారణాల వల్ల విశ్వగురు స్థానాన్ని కోల్పోయిందని, దాన్ని మళ్లీ విశ్వ గురు స్థానంలో నిలబెట్టేందుకు ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కిసాన్ సభ ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ

లక్ష్మీపురం: అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా నేటి సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ కోరారు. గుంటూరు బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతాయన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ప్రారంభిస్తారని తెలిపారు, అనంతరం వికసిత్ భారత్ 2047 అనే అంశంపై ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్, మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, రిటైర్ ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, ఆర్.వీర రాఘవయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అనంతరం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించడానికి ప్రజా కళాకారుడు వంగపండు దుష్యంత్ వస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే వేమన సాంఘిక నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

రెంటచింతల: స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించనున్న స్థానిక కానుకమాత చర్చి 176 తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. నాలుగు పళ్ల సైజు విభాగంలో బుధవారం జరిగిన ఈ ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన కొప్పుల గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డిల గిత్తలు 4,391.6 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతి రూ. 60 వేలను కైవసం చేసుకున్నాయి. ఏలూరు జిల్లా నూజివీడు మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన కంబైన్డ్ ఎడ్లు 4,379.3 అడుగుల దూరం లాగి రెండవ బహుమతి రూ. 40 వేలను దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా కంభం మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన వెంకటగిరి హేమలత నాయుడు గిత్తలు 4,208.9 అడుగుల దూరం లాగి 3 వ బహుమతి రూ. 35 వేలను, పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామానికి చెందిన గిత్తలు 4,066 అడుగుల దూరంలాగి 4 వ బహుమతి రూ.25 వేలను, వైఎస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలం పాలూరు గ్రామానికి చెందిన కె. వెంకట హేమలతారెడ్డి గిత్తలు 3,964 అడుగుల దూరం లాగి 5 వ బహుమతి రూ. 18 వేలను గెలుపొందాయి. ఇలా 9వ స్థానం వరకు నగదు బహుమతులు గెలుచుకున్నాయి. బలప్రదర్శనలో మొత్తం 12 జతలు పాల్గొనగా మిగిలిన 3 జతలకు కూడా రూ. 4 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందచేసినట్లు కమిటీ సభ్యులు వైఎల్ మర్రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, ఏరువ జోజిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, బొడపాటి రామకృష్ణ, మూలి రాజారెడ్డి, ఎం.చిన్న శౌర్రెడ్డి పాల్గొన్నారు.

యువకుడి హత్య!

- చీరాల ఆర్వోబీ కింద మృతదేహాన్ని కనుగొన్న స్థానికులు
- కత్తిపోట్లు, తలపై తీవ్ర గాయాలు
- మృతుడు కారంచేడు స్వర్ణ వాసిగా గుర్తింపు

చీరాల: చీరాలలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద బుధవారం యువకుడి మృతదేహం కలకలం రేపింది. ఆర్వోబీ కింద రైలు పట్టాల మధ్య రక్తమడుగులో ఉన్న యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారం అందించారు. ఒన్‌టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహంపై కత్తి పోట్లు, తీవ్ర గాయాలు ఉండటంతో దారుణంగా కొట్టి హత్య చేశారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి మృతిపై సోషల్ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా మృతుడి వివరాలు లభించాయి. మృతుడు కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన కొండె ప్రణాద్(17)గా గుర్తించారు. మృతుడు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. దీంతో మృతుడి బంధువులు చీరాల వచ్చి గుర్తించారు. అనంతరం మృతుడు వినియోగించిన బైక్ ఘటనా స్థలానికి దగ్గరలో కనుగొన్నారు. మంగళవారం రాత్రి పనికి వెళుతున్నానని చెప్పి బైక్‌పై చీరాల వచ్చాడు. అయితే రాత్రి ఇంటికి రాలేదు. ఉదయం చీరాల ఆర్వోబీ కింద శవమై కనిపించాడు. మృతి గల కారణాలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తలపై, శరీరంపై గాయాలు ఉండటం బట్టి దుండగులు రైల్వే వంతెన దగ్గరకు తీసుకువచ్చి రాళ్లతో కొట్టి చంపి పడవేసి ఉంటారని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై ఒన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

చరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 6(2) తో చదువుకోవలసిన ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు హైపొథికేట్/తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన చరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు, హామీదారులకు తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : స్టేషన్ రోడ్డు, గుంటూరు

ఇ-వేలం తేది & సమయం: 18.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 18.02.2026, మ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : మెస్సర్స్ డి డి & కంపెనీ, ఎఫ్ నెం.5ఎ, 5వ అంతస్తు, జయ ప్రధ అపార్ట్‌మెంట్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522004. హామీదారు : శ్రీ డి. దినేష్, ఎఫ్ నెం.5ఎ, 5వ అంతస్తు, జయ ప్రధ అపార్ట్‌మెంట్, 6వ లేన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522004. మొత్తం బకాయి: తేది.31.03.2025 నాటికి బకాయి రూ.39,01,214.68/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఒక వెయ్యి రెండు వందల పద్నాలుగు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా స్వాధీనం. చరాస్తి వివరములు:

క్ర.సం.	రిజిస్ట్రేషన్ నెం.	రిజిస్ట్రేషన్ తేది	ఛాసిస్ నెం.	ఇంజన్ నెం	తయారు చేయబడిన సం॥	మోడల్
	వాహనం వివరములు					
1	AP39EJ8899	26-03-2020	WDD2131226L0256000619	65692980048702	06/2019	MERCEDEZ BENZ E350D BS VI

రిజర్వు ధర : రూ.27.80 లక్షలు | ధరావత్తు : రూ.2.78 లక్షలు | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 18.02.2026 న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. 5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది: 23.01.2026, ప్రదేశం : విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

తుళ్లూరులో గ్రామసభ

పాల్గొన్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారాయణ

తాడికొండ: మంగళవారం తుళ్లూరులో నిర్వహించిన గ్రామ సభలో రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖామంత్రి పి.నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన పెదపరిమి సమీపంలో నిర్మిస్తున్న అమరజీవి పొట్టి శ్రీ రాములు స్మృతివనంలో మొదటి శ్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజధానికి భూములిచ్చిన రైతుల అభిప్రాయాలు తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, అమరావతి నిర్మాణంతో పాటు గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన పనులు చేపడుతున్నామన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమి కోసం ఇప్పటికే ల్యాండ్ అక్విజేషన్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, రాజధానిలో రోడ్ల నిర్మాణానికి ఆటంకంగా ఉన్న మరో 400 ఎకరాలకు భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి 16 నాటికి విగ్రహం ఏర్పాటు చేసేలా పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాట్లు చేస్తుందన్నారు. అమరావతిలో భూములు పొందిన ఇతర ప్రైవేట్ సంస్థలు కూడా తమ పనులు వేగవంతం చేశాయని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి అభివృద్ధి చేస్తామన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-1-45/2/9/1, 8వ అంతస్తు, MVR వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003, ఫోన్: 98312 00669, 9640933383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 18-02-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18-02-2026, మధ్యాహ్నం 3 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీ ఉదయ్ కాటన్ సిండికేట్, (అకౌంట్ నెం.019500870001 1181, 019500IL00000473) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైయిటర్ : చుండూరి ఉదయ్ కిరణ్, ఫ్లాట్ నెం.2, 3వ అంతస్తు, శ్రీ సాయి టవర్స్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ & శ్రీ సిహెచ్. లోక బ్రహ్మయ్య, శ్రీమతి సిహెచ్. అరుణ కుమారి, తిమ్మాపురం, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా - 522000. బ్రాంచ్ ఆఫీస్: స్టేషన్ రోడ్డు (019500), డిమాండ్ నోటీసు తేది.08-04-2021, బకాయి మొత్తం: తేది.31.03.2025 నాటికి రూ.4,32,87,405.20 పై (అక్షరాల నాలుగు కోట్ల ముప్పై రెండు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల ఐదు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 08-07-2021. ముందస్తు అమ్మకం ప్రకటన తేది : 21-08-2025.

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం, డి.నెం.176/ఏ లోని మొత్తం ఏరియా ఎ.1.74 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు/లేదా అందు గల భవనం యావత్తు ఆస్తి శ్రీ సి. లోక బ్రహ్మయ్య గారి పేరున కలదు. డాక్యుమెంట్ నెం.4/2009 ప్రకారం శ్రీ సి. లోకబ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి: 0.58 సెంట్లు విస్తీర్ణముకు హద్దులు: తూర్పు : బొద్దులూరి లక్ష్మీ నారాయణ గారి భూమి, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయమ్మ గారి భూమి, ఉత్తరం: పావులూరి నరసయ్య గారి భూమి. డాక్యుమెంట్ నెం.2732/2010 ప్రకారం శ్రీ సి. లోకబ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి: 0.58 సెంట్లు విస్తీర్ణముకు హద్దులు: తూర్పు : బొద్దులూరి లక్ష్మీ నారాయణ గారి భూమి, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయమ్మ గారి భూమి, ఉత్తరం: పావులూరి నరసయ్య గారి భూమి. డాక్యుమెంట్ నెం.7381/2012 ప్రకారం శ్రీ సి. లోకబ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి: 0.58 సెంట్లు విస్తీర్ణముకు హద్దులు: తూర్పు : బొద్దులూరి లక్ష్మీ నారాయణ గారి భూమి, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయమ్మ గారి భూమి, ఉత్తరం: పావులూరి నరసయ్య గారి భూమి.	రూ. 61.4 లక్షలు	రూ. 6.14 లక్షలు

నియమ నిబంధనలు: [illegible]
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 18.02.2026 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 23-01-2026, ప్రదేశం : విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

లారీ ఢీకొని బాలుడు మృతి

మృతిచెందిన రూవ్వ మహేష్

దాచేపల్లి: లారీ ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. దాచేపల్లి బస్టాండ్ సెంటర్‌లో అతివేగంతో వస్తున్న లారీ ఢీకొట్టటంతో గురజాల మండలం దైద గ్రామానికి చెందిన రూవ్వ మహేష్(7) దుర్మరణం చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం.. గోపి, నందిని దంపతులకు కుమార్తె అంజలి, కుమారుడు మహేష్ సంతానం. తెలంగాణలోని అడవిదేవులపల్లిలో నివాసం ఉంటున్న గోపి అనారోగ్యంతో నాలుగేళ్ల క్రితం మృతిచెందాడు. దీంతో కుమార్తె, కుమారుడిని తల్లిదండ్రుల స్వగ్రామమైన దైదలో ఉంచి చదివిస్తోంది. ఈ క్రమంలో నారాయణపురంలోని ఓ లాడ్జిలో పనిచేస్తూ నందిని దాచేపల్లిలో ఉంటోంది. మహేష్‌కి జ్వరం వస్తుండటంతో అమ్మమ్మ పురం భూలక్ష్మి దాచేపల్లిలో ఉంటున్న కుమార్తె వద్దకు తీసుకువచ్చింది. హస్పిటల్‌లో చికిత్స అనంతరం తల్లి, అమ్మమ్మలతో కలిసి లాడ్జి వద్దకు మహేష్ వచ్చాడు. ఈక్రమంలో తెలిసిన వ్యక్తి మహేష్‌ను ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని బస్టాండ్ సెంటర్ వద్దకు వచ్చాడు. మహేష్ నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో మహేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీని ఆపేసి పోలీసులకు సమాచారం అందించారు. కుమారుడి మరణవార్త తెలుసుకున్న నందిని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుంది. అప్పటివరకు తనతో ఉన్న కుమారుడు మృత్యువాతపడటంతో బోరున విలపించింది. మృతిచెందిన కుమారుడిని ఒడిలోకి తీసుకుని నందిని ఏడుస్తున్న తీరు చూపరులచే కంటతడి పెట్టించింది. మహేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గురజాల వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మిర్చి యార్డు సమాచారం

(బుధవారం ధరలు)



వచ్చిన బస్తాలు	86,859
అమ్మకాలు	84,540
నిల్వ	17,560

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500-23,000
నంబరు-5	13,500-22,000
341	14,000-25,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500-20,500
నంబరు-5	13,500-21,000
341	13,000-22,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 - 20,000
బాడిగ-355	14,000 - 23,000
దేవనూరు డీలక్స్	14,000 - 25,000
ఆర్మూర్	12,000 - 17,000
తాలుకాయలు	8,000 - 10,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000-19,000
బాడిగ - 355	13,500-22,500
తాలు	8,000 - 10,000

-కొరిటెపాడు (గుంటూరు)

ఎయిడెడ్ పాఠశాలల్లో హిందీ పండిట్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు నగరంలోని రెండు ఎయిడెడ్ పాఠశాలల్లో రెండు గ్రేడ్-2 హిందీ పండిట్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిపై భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీమ్ బాషా బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట 10వ లైనులోని రెడెన్నియల్ ఆదివాసీ ప్రాథమికోన్నత పాఠశాల, శ్రీనివాసరావుపేటలోని శ్రీరవీంద్రనాథ్ ఠాగూర్ కమిటీ ప్రాథమికోన్నత పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిపై మూడేళ్ల పని చేసేందుకు హిందీ పండిట్ శిక్షణతో పాటు టెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఫిబ్రవరి 4వ తేదీలోపు సంబంధిత పాఠశాలల కరస్పాండెంట్లకు స్వయంగా, లేదా సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్/ఎయిడెడ్‌రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు జీవోఎంఎస్ 58 ప్రకారం ఏకీకృత జాబితాను డీఈఓ పోర్టల్‌లో ప్రచురించి, నియామక పరీక్ష పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణం సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్ర 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉదయం 11 గంటల నుంచి అవబృథ స్నానం, చక్రతీర్థం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాసన, మహాపూర్ణాహుతి, ధ్వజారోహణం, సప్తవరణ, ఋత్విక్ సమ్మానం, వేదాశీర్వాదనంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

వాడరేవు తీరంలో మృతదేహం లభ్యం

చీరాల: వాడరేవు సముద్రతీరంలో ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. గమనించిన స్థానికులు ఈపురుపాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఈపురుపాలెం ఎస్ఐ ఎ.చంద్రశేఖర్ మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మీడియా గ్రూపుల్లో పోస్ట్ చేసిన వృద్ధుడి వివరాలు లభించాయి. మృతుడు గ్రంధి గుణశేఖరావు (70) రామకృష్ణాపురం పంచాయతీ కొత్తపాలెం వాసిగా గుర్తించారు. అయితే మృతుడు మంగళవారం సాయంత్రం 4గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడని తెలిపారు. అనంతరం సముద్రతీరంలో శవమై కనిపించడంపై దర్యాప్తు చేపట్టారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

LAND FOR SALE

■ 60 అ॥రోడ్డుని అనుకుని 4 ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌నుండి 12 కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1 కి.మీ. 4 ఎకరాలు. రూ. 5 కోట్లు ✆ 83175 28192

SERVICES

CHANGE OF NAME

■ I, hitherto known as SHAIK KHURSHID URAF SHAIK QURSHEEDUNNISA, D/o GAFAR KHAN, W/o ABDUL SALAM SHAIK, R/o 25-13-7/9, Near Tukaram Rice Mill, 29th ward, ponnur Mandalam, Ponnur, PO ; Ponnur , Dist : Guntur, Andhra Pradesh-522124 have changed my name and shall hereafter be known as SHAIKH QURSHEEDUNNISA.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED

■ గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడీ వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665

■ సిటీ జంబో జిరాక్స్ 8/1 అరండల్‌పేట గుంటూరు నందు జిరాక్స్ తీయుటకు యువకులు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ గుంటూరు లోకల్ వారు మాత్రమే సంప్ర॥ 9441065559

■ గుంటూరు కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్య భర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వసతి సౌకర్యం కలదు. 9866132826, 9441121025

■ తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ:డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383

■ తెనాలి రేపల్లె గుంటూరులో పని చేయుటకు ఆయాలు నర్సులు కేర్ టేకర్స్ (M/F) కావలెను. జీతం: 18000/-. నం॥ 799123705, 7893145549

■ గుంటూరు నాదాకోడూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు, సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్, అనుభవం కలిగిన పేషంట్ కేర్ టేకర్స్‌కావలెను.9542018425, 0863-2222287

■ ఆఫీస్‌గర్ల్స్ కావలెను. 10th, 18 to 35 సం॥లోపు స్త్రీ అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్, సర్టిఫికెట్స్‌తో కమతం కమ్యూనికేషన్స్, 5/1, అరండల్‌పేట (SBI ప్రక్కన) గుంటూరుకు హాజరుకాగలరు.

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ.18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పని చేయుటకు పదవ తరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకు ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939

■ Hydలోపెద్దవారికి సేవచేయుటకు బేబీకేర్,ఇంటి/వంటపనికి హెల్పర్స్,ఆయాలు, కేర్‌టేకర్స్ స్త్రీ/పు కావలెను.జీతం:18,000 to 30,000/ రూం + మీల్స్ ఫ్రీ. 8977182524, 9347335969

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

గుంటూరు 7075167663 7075167541

గమనిక
[illegible]

క్లుప్తంగా

దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ

ఫిరంగిపురం: మండలంలోని యర్రగుంట్లపాడు గ్రామంలో నుదురుపాడు పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు ఆరోగ్యశిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ టి.కేశవరావు ప్రారంభించారు. శిబిరంలో 30 పశువులకు చూడి పరీక్షలు, ఎద ఇంజక్షన్‌లను పశువైద్యాధికారి షేక్.పీర్ అహ్మద్ చేశారు. 70 దూడలు, 600 జీవాలకు నట్టల నివారణ మందును అందజేశారు. 23 పశువులకు సాధారణ వ్యాధి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పాడి పశువుల మేత ఖర్చులకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి లోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. పశు గ్రాస సాగుకు సబ్సిడీ అందిస్తున్నారన్నారు. అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ఆర్.వినీల, ఎంపీటీసీ సభ్యుడు పి.స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

తాడేపల్లి రూరల్: రాష్ట్రస్థాయిలో జరుగనున్న టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు తాడేపల్లికి చెందిన గుడ్‌న్యూస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ రెవ.ఫాదర్ జె.ఆరోగ్యదాస్ మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన గుంటూరులోని ఎస్‌ఎస్‌వీ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన గుంటూరు జిల్లాస్థాయి బాలుర విభాగంలో టెన్నిస్‌బాల్, క్రికెట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. 9వ తరగతి చదువుతున్న వి.షాలేము, కె.వెంకటేష్, 8వ తరగతి చదువుతున్న ఆర్.సంతోష్‌లు ఫిబ్రవరి 7వ తేదీన నెల్లూరులో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రెవ.ఫాదర్ ఎస్.సుగంధన్, క్యాంపస్ ఇన్‌చార్జి రెవ.ఫాదర్ సెబాస్టియన్, ఫిజికల్ డైరెక్టర్స్ కె.అజయ్‌కుమార్, డి.సురేష్ తదితరులు అభినందించారు.

ప్రభుత్వం యాజమాన్యంతో చర్చలు జరపాలి

తాడేపల్లి రూరల్: కూటమి ప్రభుత్వం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. కార్మికులు 421 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో స్పందన కనిపించకపోవడం విచారకరమని మండిపడ్డారు. సువర్ణకుమారి, రిబ్కా, కాసమ్మ, రమాదేవి, ఇమాంబి, శారమ్మ, లక్ష్మమ్మ, నాగమల్లేశ్వరి, నాయకులు గురవయ్య, సుభాని, సాంబయ్య, అంకయ్య, నాగేశ్వరరావు, సుబ్బారావు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రతిభ చాటాలి

మంగళగిరి టౌన్: ప్రతి విద్యార్థి తమ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతిభను చాటాలని నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి పేర్కొన్నారు. ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాలలో ఇటీవల గుంటూరులో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 22, 23 తేదీల్లో గుంటూరు జిల్లా చోడవరం చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో తమ కళాశాల విద్యార్థి ఫార్మ్‌డీ మొదటి ఏడాది చదువుతున్న చింత లహరి ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్, డ్రగ్ డెవలప్‌మెంట్ విభాగంలో ఉత్తమ ఈ–పోస్టర్ ప్రజంటేషన్‌కు మొదటి బహుమతి, కె.భావ్యకు అదే విభాగంలో ద్వితీయ బహుమతి వచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ పాముల రెడ్డి, అధ్యాపకులు సాయిశ్రీలక్ష్మి, తదితరులు ఉన్నారు.

క్రీస్తు బోధనలు ఆదర్శం

దొంతిరెడ్డి వేమారెడ్డి

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

వేమారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న చర్చి ప్రతినిధులు

మంగళగిరి టౌన్: శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని.. అనుచరణీయమని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరులోని ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం పారిస్ నూతన దేవాలయ ప్రతిష్టారాధనకు బుధవారం హాజరైన వేమారెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామయుడు క్రీస్తు అని పేర్కొన్నారు. చర్చిని పునఃనిర్మించడం సంతోషదాయకమన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే క్రీస్తు బోధనల సారాంశమని వివరించారు. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని.. క్రీస్తు బోధనలు, ఆయన ఆచరించిన విధానాలను బట్టి మానవాళికి తెలుస్తుందని తెలిపారు. అనంతరం చర్చి ప్రతినిధులు వేమారెడ్డికి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ యేసురత్నం, వైఎస్సార్ సీపీ నాయకులు నాలి వెంకట కృష్ణ, కొల్లి శ్యామ్‌కుమార్ రెడ్డి, మల్లవరపు సుధారాణి, ఫిరోజ్, ఈదులమూడి డేవిడ్ రాజు, చిన్నారి యాదవ్, దర్శి రమేష్, సుబ్బారావు, ప్రేమ్ చంద్, నీలిమ, ఏసుదాసు, సాంబయ్య, బాలు, నాగేశ్వరరావు, పంతగాని రమేష్, ఏసుపాదం, రత్నకోటి, ఏసోబు, సత్యానందం, వెంకటేశ్వరరావు, గురునాథం, సుభాకర్, మాతంగి బాబు, చిలకోటి మధు, గుర్రం భరత్, మండేపూడి బుజ్జి, హర్ష, వినయ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలలు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న విద్యార్థులు

తాడేపల్లి రూరల్: బాలలు నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలని సిస్టర్ విద్య పేర్కొన్నారు. బుధవారం పెనుమాకలో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చైతన్య బాలల పార్లమెంట్ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంపికైన పార్లమెంట్ మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ.. సమాజం పట్ల, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటికి పరిష్కార మార్గాలను కనుగొనే విధంగా చైతన్య బాలల పార్లమెంట్ పిల్లలకు తర్ఫీదు ఇస్తున్నామన్నారు. మహిళా పోలీస్ అరుణిమ మాట్లాడుతూ.. బడిలో గానీ, బడి బయట గానీ మీరు ఎదుర్కొంటున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. ఎస్.నాగమణి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, సీజనల్‌గా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 52 మంది బాలబాలికలు, గ్రామ సచివాలయ సిబ్బంది, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, గుడ్ షెపర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది పోతురాజు, అనీల్‌కుమార్, ఇశ్రాయేల్, స్థానిక అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సాగునీరందక రైతుల అవస్థలు

నేడు ఇరిగేషన్ ఎస్‌ఈకి రైతులతో కలిసి వినతి పత్రం అందజేయనున్న వజ్రబాబు

వజ్రబాబు

తాడికొండ: బండారుపల్లి మేజర్‌కు సకాలంలో సాగునీరందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని పరిస్థితి దుర్మార్గమని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు అన్నారు. రైతుల సమస్యలపై స్పందించిన ఆయన బుధవారం మాట్లాడుతూ.. మేడికొండూరు, తాడికొండ, ఫిరంగిపురం మండలాల్లో మిర్చి పసుపు, మొక్కజొన్న ఇతర పంటలు పండిస్తున్న పొలాలకు గుంటూరు బ్రాంచి కెనాల్ నుంచి సాగునీరు అందక రైతన్నలు అవస్థలు పడుతున్నారన్నారు. గుంటూరు బ్రాంచి కెనాల్ పరిధిలో గుంటూరు డివిజన్ కింద బండారుపల్లి మేజర్, వంకాయలపాడు మేజర్, కొండవీటి మేజర్‌లకు కలిపి సుమారు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా కేవలం 300 క్యూసెక్కుల నీరు మాత్రమే ఇస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు సత్వరం స్పందించి సాగర్ నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎన్ఎస్‌పీ కుడి కాలువ ఇరిగేషన్ ఎస్‌ఈని నియోజకవర్గ రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

ఫిరంగిపురం కార్యక్రమంలో పాల్గొన్న సంఘ అధ్యక్షుడు అశోక్‌కుమార్

మేడికొండూరులో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఏపీ ఎన్జీవో నాయకులు

ఫిరంగిపురం: మండల కేంద్రంలో ఏపీ ఎన్జీవో అమరావతి యూనిట్ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు బి.అశోక్‌కుమార్, తహసీల్దార్ జె.ప్రసాదరావు, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యంలు బుధవారం ఏపీ ఎన్జీవో జిల్లా క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎ.రవిబాబు, కార్యదర్శి కరీం, ట్రెజరర్ ఎ.పూర్ణయ్య, సంయుక్త కార్యదర్శి పి.చిన్న అంకమ్మరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, ఏవో వాసంతిలు పాల్గొన్నారు.

మేడికొండూరు: ఏపీ ఎన్జీవో అమరావతి యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మేడికొండూరు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 2026 నూతన సంవత్సర జిల్లా క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల మధ్య ఐక్యతను చాటుతూ ఈ ఆవిష్కరణలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కె.డేవిడ్ ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవో పి.పూర్ణశంకరరావు, డెప్యూటీ ఎంపీడీవో కె.సుబ్బారావు క్యాలెండర్లను ఆవిష్కరించారు. మేడికొండూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుబ్బారావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారిణి డాక్టర్ స్నేహమాధురి క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు, సంక్షేమం కోసం తమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. క్యాలెండర్ల ఆవిష్కరణకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అమరావతి యూనిట్ అధ్యక్షులు బి.అశోక్ కుమార్, కార్యదర్శి ఎస్కె కరీం, ట్రెజరర్ ఎ.పూర్ణయ్య, సంయుక్త కార్యదర్శి పి.చిన అంకమ్మరావు, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు

తాడికొండ: తాడికొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు తాడికొండ ఎంపీడీవో కె.సమతావాణి బుధవారం తెలిపారు. ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరగనున్న ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు వివిధ విభాగాల మండలస్థాయి అధికారులు తమ పరిధిలోని శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆమె సూచించారు.

సెల్‌టవర్ నిర్మాణం నిలిపివేయాలంటూ ఫిర్యాదు

దుగ్గిరాల: సెల్‌టవర్ నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ చిలువూరు బాధిత మహిళలు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెల్‌టవర్ నిర్మాణం కారణంగా చిన్న పిల్లకు రేడియేషన్ సమస్య వచ్చే అవకాశం ఉందని.. గర్భిణులు, స్త్రీలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని.. శరీర అంగవైకల్యం, మానసిక ఎదుగుదలలో లోపాలు తలెత్తుతాయని మహిళలు వాపోయారు. ప్రస్తుతం వివిధ రకాల క్యాన్సర్స్ ద్వారా కీమోథెరపీ తీసుకుంటున్న బాధితులు ఉన్నారని.. వారిపై ప్రభావం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. కార్యక్రమంలో నంబూరి లావణ్య, నెమలికంటి అంజిమ్మ, ఝాన్సీ, బేబీ సరోజిని, దాసరి మౌనిక, కె.లక్ష్మీ, బండ్లమూడి విక్టోరియారాణి, కూరపాటి స్వర్ణలత, కంచర్ల సంపూర్ణమ్మ, కుసులూరి లావణ్య తదితర గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఆగని నల్లమట్టి మాఫియా

ఒక లారీ సంపాదన రోజుకు రూ.70 వేలు

తాడేపల్లి రూరల్: రాజధాని ప్రాంతంలో పలుచోట్ల చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్‌లు ఏర్పాటు చేసేందుకు చేపట్టిన మట్టి తవ్వకాలు కొందరికి అధిక మొత్తంలో సొమ్ము చేకూరుస్తోంది. గత మూడు రోజుల నుంచి అక్రమ మట్టి తవ్వకాలపై కథనాలు వెలువడడంతో స్పందించిన మంగళగిరి పట్టణ, తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌ల పరిధి అధికారులు నామమాత్రంగా కేసులు నమోదు చేసి మమ అనిపించారు. మంగళవారం రాత్రి 10 గంటల నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు పెనుమాక, కృష్ణాయపాలెం నుంచి వచ్చే అక్రమ మట్టి లారీలు రూటు మార్చి యర్రబాలెం మీదుగా డాన్‌బాస్కో స్కూల్ నుంచి మంగళగిరి వెళ్లకుండా డోలాస్‌నగర్, ప్రకాష్‌నగర్, నులకపేట మీదుగా మాతాశ్రీ ఆశ్రమం ఎదురుగా ఉన్న బ్రహ్మానందపురం రోడ్‌లో నుంచి వారధి ఎక్కి విజయవాడ వైపు వెళుతున్నాయి. రాజధానిలో నల్లమట్టి దోపిడీలో సామాన్య కార్యకర్త సైతం ఒక రాత్రికి రూ.70 వేలు సంపాదిస్తుండడం గమనార్హం. ఈ అక్రమ రవాణాను సీఆర్డీఏ, ప్రభుత్వ పెద్దలు నివారించాలని రాజధాని రైతులు కోరుతున్నారు.

కిసాన్ సభలను జయప్రదం చేయాలి

దుగ్గిరాల: అఖిల భారత కిసాన్ సభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. బుధవారం దుగ్గిరాల మండల గ్రామాల్లో ప్రచారం చేపట్టి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతు, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలో గురువారం నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరగే అఖిల భారత కిసాన్ సభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, యు.బాబురావు, బుజ్జి, సుబ్బారావు, ఆంజనేయులు, వై.బాబురావు, యేసుపాదం, సాంబశివరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఏసీఎల్‌తో పూర్తయిన ఒప్పందం

తాడికొండ: ప్రజారాజధాని అమరావతిలోని ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి గ్రామాల పరిధిలో జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఎన్ఐఏసీఎల్ తమ ప్రాంతీయ కార్యాలయాన్ని నిర్మించనుంది. దీంతో బుధవారం అధికారికంగా ఒప్పందం పూర్తయ్యింది. సీఆర్డీఏ తరపున ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు, న్యూ ఇండియా ఎష్యూరెన్స్ కంపెనీ తరపున చీఫ్ రీజినల్ మేనేజర్ వి.రాజాకు ఒప్పంద పత్రాలు అందజేశారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ సీహెచ్ రాంబాబు ఈ ప్రక్రియను నిర్వహించగా కంపెనీ ప్రతినిధులు జి.అప్పలరాజు, అజీజ్ షేక్, వి.బసివిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకుల సమావేశం

తాడికొండ: పార్టీకోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ కమిటీల నియామకం చేయాలని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు సూచించారు. బుధవారం గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ కార్యాలయంలో తుళ్లూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని వివరించారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీల నియామకం త్వరితగతిన పూర్తిచేసి అందజేస్తే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మైనేని నాగ మల్లేశ్వరరావు, పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కత్తెర పురుగును నివారించాలి

దుగ్గిరాల: మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెర పురుగును రైతులు గుర్తించి నివారించాలని ఇన్‌చార్జి ఏడీఆర్.విజయబాబు తెలిపారు. బుధవారం దుగ్గిరాల మండలం పెదకొండూరు, శృంగారపురం గ్రామాల్లో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈక్రాప్ నమోదును ఫిబ్రవరి 20వ తేదీలోపు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు సాయికృష్ణ, మంజుల, రాఘవ, రైతులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

దుగ్గిరాల: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదులుగా సేకరించి స్థానిక ఎమ్మెల్యేకు అందిస్తామని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం దుగ్గిరాల మండల కేంద్రంలోని శివాలయం సెంటర్‌లో ఆయన 'వస్తున్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. పోకూరి కవిత, షేక్.రజాక్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో ఇక్కట్లు

మంగళగిరి టౌన్: యర్రబాలెం డాన్‌బాస్కో పాఠశాల వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై బుధవారం రాత్రి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద నుంచి డాన్‌బాస్కో స్కూల్ వరకు వాహనాలు గంటల తరబడి నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు. భారీ వాహనాల రాకపోకల వల్లే ఎన్నడూ లేని విధంగా రోజూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని స్థానికులు చెబుతున్నారు. ఆయా సమయాల్లో అంబులెన్స్ వెళ్లడానికి కూడా అవకాశం లేదని వ్యాఖ్యానిస్తున్నారు.

ఎల్‌ఓసీ చెక్కులు పంపిణీ

తాడేపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసీ చెక్కులను తాడేపల్లి టీడీపీ నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ.. తాడేపల్లి పట్టణం 6వ వార్డుకు చెందిన అంబటి మణికి రూ.30,325లు, 17వ వార్డుకు చెందిన కుక్కల వరలక్ష్మికి రూ.49,492ల ఎల్‌ఓసీ చెక్కులను అందజేశామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరుకు సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకా పుల్లారెడ్డి, మురళి, శ్రీనివాసరావు, భాస్కర్, దుర్గారావు, శ్రీను, బచ్చయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కిల్కారీ సేవలను వినియోగించుకోవాలి

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.లింగరాజు యాదవ్ బుధవారం గర్భిణులు, బాలింతలకు కిల్కారీ సేవలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు మొబైల్ ఫోన్‌లో కిల్కారీ కాల్ నంబర్ 911600403600 ద్వారా వచ్చే సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. కిల్కారీ కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి, బిడ్డ సంరక్షణ గురించి వివరిస్తారన్నారు. కాల్‌లో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి, హైరిస్కు, బర్త్‌ప్లాన్, టీకాలు, ఫ్యామిలీ ప్లానింగ్, రక్తహీనత గురించి వివరంగా చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం దేవకృప, ఆశా కార్యకర్తలు రమణ, అనూషలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

తాడేపల్లి రూరల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూటీఎఫ్ తాడేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులతో గౌరవంగా వ్యవహరించాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టర్‌లో ఎంట్రీలను ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయించాలని కోరారు. సింగిల్ ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.వెంకటేశ్వరరావు, సీహెచ్. సత్యశివనాగేశ్వరరావు, టి.ఆంజేయులు, గఫార్, ప్రేమ సుధారాణి, ధనరాజారావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంతర కళాశాలల చదరంగం పోటీలు ప్రారంభం

తాడికొండ: తాడికొండ మండలం మోతడక చలపతి ఫార్మసీ కళాశాలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను చలపతి ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్వీ రామారావులు ప్రారంభిచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రోజూ చదువుతో కుస్తీ పడే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు చదరంగం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తమ కళాశాల ఈ పోటీలకు నిలయంగా మారడం హర్షణీయం అన్నారు. పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీడీ ఏవీ రాఘవయ్య వ్యవహరిస్తుండగా పురుషులు, మహిళల విజేతలను సౌత్‌జోన్ అంతర విశ్వ విద్యాలయాల జట్లుగా ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో వివిధ వర్సిటీ అనుబంధ కళాశాలలకు చెందిన 25 టీమ్‌లు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ గుండిమెడలోని టీడీపీ కార్యకర్తకు నాయకులు బుధవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ.. గుండిమెడ గ్రామానికి చెందిన తమ కార్యకర్త తురక సాంబయ్య ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నారని, వారిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, అనుమోలు పాములు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీ ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్

యూబీఏ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల విద్యార్థులు

మంగళగిరి టౌన్, దుగ్గిరాల: మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాల మండలం తుమ్మడి గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నత్ భారత్ అభియాన్(యూబీఏ) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు కార్యక్రమ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నిర్వహించనున్న సర్వేను సమర్థంగా చేపట్టడానికి పలు సూచనలు అందించారు. నరేష్‌బాబు మాట్లాడుతూ.. ఈ గ్రామ సర్వే గ్రామాభివృద్ధికి పునాది అవుతుందని, నిజాయితీ, బాధ్యతతో సర్వే చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్యం, అపరిశుభ్రత, డిజిటల్ అక్షరాస్యత, సుస్థిర వ్యవసాయం, మహిళా సాధికారతపై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. సర్వే చేయడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, దేశభక్తి పెరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో తుమ్మపూడి గ్రామ కార్యదర్శి రవికుమార్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రసన్నలక్ష్మి, కళాశాల అధ్యాపకులు శాంతి, స్టూడెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, బ్లెస్సీ, తేజ వివేక్, హర్షవర్ధన్, గ్రామ సర్పంచ్ షేక్.అజీజున్, ఎంపీటీసీ వి.లక్ష్మీదేవి, ఈవో ఎ.రవి, మండలస్థాయి అధికారులు ఎంపీడీవో శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం షేక్.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత తాగునీటి ప్లాంట్ ప్రారంభం

మంగళగిరి టౌన్: కాజ గ్రామంలో స్థానికులు బొమ్ము తాతిరెడ్డి బుధవారం ఉచిత ఆల్కలైన్ తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. తన తండ్రి దివంగత బొమ్ము రామిరెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఈ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించామని తాతిరెడ్డి అన్నారు. ఆయన ఉదారతను స్థానికులు అభినందించారు.

దీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.,
నోటీసు
ప్రియమైన ఖాతాదారులకు, మీకు మెరుగైన సేవలు అందించుటకు దీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్ త్వరలో కొత్త భవనానికి మార్చబడుతున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.
కొత్త చిరునామా :
దీ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
మంగళగిరి బ్రాంచ్, డో నెం.5-511/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, నారాయణ కాలేజి ప్రక్కన, తెనాలి రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.
ఫోన్ : 63039 16321, 08645-233222.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, పుట్టిన రోజు, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలి

వైఎస్సార్‌సీపీ నేతలు భూమన, రోజా డిమాండ్

నగరి: కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్‌ చేశారు. జనసేన ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు బుధవారం చిత్తూరు జిల్లా నగరిలో జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మైక్‌ పట్టుకుని ఊగిపోయిన పవన్‌కళ్యాణ్‌ ఆడవాళ్లకు అన్యాయం చేస్తే తాట తీస్తా అన్నారని, మరి మొన్న జానీ మాస్టర్, నిన్న కిరణ్‌రాయల్‌ నేడు అరవ శ్రీధర్‌.. ఇలా మహిళలను లైంగిక వేధింపులకు గురిచేస్తుంటే వారిపై చర్యలకు పవన్‌ ఎందుకు ఊగడం లేదని ప్రశ్నించారు. జనసేన కామసేనగా, కామాంధులసేనగా మారిపోయిందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధాల పేకలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చకపోగా విడతల వారీగా ఎమ్మెల్యేల అశ్లీల వీడియోలను మాత్రం ప్రత్యేక ప్యాకేజీగా ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కీచక ఎమ్మెల్యేపై చర్యలు చేపట్టి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. దీనికి బాధ్యత వహించి పవన్‌కళ్యాణ్, చంద్రబాబు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీ రెడ్డెప్పరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు రాహుల్‌రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితురాలి మొర పట్టదా బాబూ!

సీఎంకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ ప్రశ్న

సాక్షి,అమరావతి: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ తీవ్రంగా మండిపడ్డారు. రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ అకృత్యానికి బలైన బాధితురాలు స్వయంగా సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం తాటిపర్తి చంద్రశేఖర్‌ మీడియాతో మాట్లాడారు. ''ఒక మహిళ మీ వద్దకు వచ్చి మీ ఎమ్మెల్యే నన్ను వేధిస్తున్నాడు, న్యాయం చేయండి అని మొరపెట్టుకున్నా.. స్పందించరా చంద్రబాబూ? ఇదేనా మీ 40 ఏళ్ల అనుభవం? ఇదేనా మహిళా లోకానికి మీ దృష్టిలో ఉన్న విలువ? రాష్ట్రంలో చంద్రబాబు పాలన కీచకపర్వంగా మారింది. 10 విహారయాత్రలు, 3 హత్యలు, ఆరు మానభంగాలుగా పాలన సాగుతోంది. హోంశాఖను 'వర్క్‌ ఫ్రమ్‌ హోం' శాఖగా మార్చేశారు, హోం మంత్రి పోలీస్‌ వ్యవస్థను పాతాళానికి తొక్కేశారు. మీ ఇంట్లో మహిళ అయితే ఇలాగే మౌనంగా ఉంటారా?'' అని చంద్రశేఖర్‌ విమర్శించారు. ''కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటనను పంచాయితీ చేసి పక్కదారి పట్టించారు. ఎమ్మెల్యేలు ఆదిమూలం, మహ్మద్‌ నజీర్, కూన రవికుమార్‌ అకృత్యాలపైనా చర్యల్లేవు. చిన్నపిల్లలపై అఘాయిత్యాలు జరిగినా పట్టించుకోని దద్దమ్మ ప్రభుత్వం ఇది' అని విమర్శించారు.

కూటమి ప్రభుత్వ విప్‌పై తక్షణం కేసు పెట్టాలి

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్‌

సాక్షి,అమరావతి: మాజీ సీఎం వైఎస్‌ జగన్‌ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తేనే కేసులు పెట్టి రోడ్డు మీద బేడీలు వేసి నడిపించిన పోలీసులు.. మహిళా ఉద్యోగిపై ఏడాదిన్నరకు పైగా లైంగిక దాడి చేస్తూ వేధిస్తున్న కూటమి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ వ్యవహారం వెలుగుచూసి 24 గంటలు గడిచినా కనీసం కేసు కూడా ఎందుకు నమోదు చేయలేదని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అరవ శ్రీధర్‌పై తక్షణం కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్‌ చేశారు. ఇటీవలే మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఏ లైంగిక వేధింపులపై ఒక మహిళ ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా.. ఫిర్యాదు చేసిన మహిళపైనే కేసు పెట్టి వేధిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పేకాట ఆడుతూ దొరికిపోయిన మంత్రి సంధ్యారాణి కొడుకుపైనా కేసు నమోదు చేయాలన్నారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ కళ్యాణ్, హోంమంత్రి అనిత తోపాటు స్పీకర్, మహిళా కమిషన్‌ స్పందించాలని వరుదు కళ్యాణి డిమాండ్‌చేశారు.

నిందితుడిని కాపాడేందుకే త్రిసభ్య కమిటీ

''కూటమి ఎమ్మెల్యే శ్రీధర్‌ అకృత్యాలకు బలైన ఆడబిడ్డ ఆధారాలతో సహా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లబోసుకుంటే ఓ మహిళ అయి ఉండి రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించరే? కనీసం కేసు కూడా ఎందుకు నమోదు చేయలేదు. ప్రభుత్వం, పోలీస్‌ వ్యవస్థ చేతిలో ఉంటే.. కళ్ల ముందు ఆధారాలు కనిపిస్తుంటే డిప్యూటీ సీఎం పవన్‌ కళ్యాణ్‌ మాత్రం విచారణకు పార్టీ నాయకులతో త్రిసభ్య కమిటీ వేయడం సిగ్గుచేటు. కాలం గడిచే కొద్దీ బాధితురాలినే నిందితురాలిగా మార్చే కుట్ర చేస్తున్నారన్న అనుమానం కలుగుతోంది.

ఇది నారా వారి నామినేషన్..

కమీషన్లదే డామినేషన్

పోలవరం ప్రాజెక్టులో రూ.247.12 కోట్ల విలువైన పనులను మేఘాకు నామినేషన్‌ పద్ధతిపై అప్పగింతకు కేబినెట్‌ గ్రీన్‌ సిగ్నల్‌

ప్రధాన డ్యామ్‌ నిర్మాణానికి అవసరమైన అదనపు రాళ్లు, మట్టిని 902 హిల్‌ నుంచి తవ్వుకునే పనులు అప్పగింత

2014-19 తరహాలోనే మళ్లీ నామినేషన్‌ దందాకు తెరతీసిన బాబు సర్కారు

- పుంగనూరు బ్రాంచ్‌ కాలువలో రూ.480.22 కోట్ల విలువైన లైనింగ్‌ పనులు ఎన్‌సీసీ సంస్థకు నామినేషన్‌పై అప్పగింత
- అస్మదీయులకు నామినేషన్‌ పద్ధతిలో భారీ పనులు అప్పగించడం వెనుక కారణాలు ఏమిటన్నది బహిరంగ రహస్యమే
- 2019-24లో నామినేషన్‌ పద్ధతికి వైఎస్సార్‌సీపీ సర్కార్‌ మంగళం
- ఒక్క పనిని కూడా నామినేషన్‌ పద్ధతిపై అప్పగించని వైనం

సాక్షి, అమరావతి : రూ.లక్షలోపు విలువైన పనులను ఎగ్జిక్యూటివ్‌ ఇంజినీర్‌ (ఈఈ).. రూ.2 లక్షలలోపు విలువైన పనులను సూపరింటెండింగ్‌ ఇంజినీర్‌ (ఎస్‌ఈ).. రూ.3 లక్షలలోపు విలువైన పనులను చీఫ్‌ ఇంజినీర్‌ (సీఈ) నామినేషన్‌ పద్ధతిలో కాంట్రాక్టర్లకు అప్పగించవచ్చన్నది ప్రభుత్వ నిబంధన. అదికూడా వరదలు, కరువు వంటి పరిస్థితులు సంభవించినప్పుడు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధించిన పనులను మాత్రమే నామినేషన్‌ పద్ధతిలో అప్పగించాలన్నది నిబంధన. ఆ పనులకు టెండర్లు పిలిస్తే తక్షణమే సహాయక చర్యలు చేపట్టడానికి వీలుండదు కాబట్టి నామినేషన్‌ పద్ధతిలో అప్పగించే వెసులుబాటు కల్పించారు. ఇటీవల కాలువల మరమ్మతులు, పూడికతీత వంటి సాగునీటి సంఘాకు చెందిన రూ.10 లక్షల వరకూ విలువైన పనులను నామినేషన్‌ పద్ధతిలో అప్పగించేలా నిబంధనలను సవరించారు. ఈ నిబంధనల్ని కచ్చితంగా అమలు చేయాల్సిన ప్రభుత్వమే.. వాటికి నిలువునా పాతరేసింది.

ఏకంగా రూ.247.12 కోట్ల పనులకూ 'నామినేషన్‌'

రూ.లక్ష కాదు.. రూ.2 లక్షలు కాదు. పోలవరం ప్రాజెక్టులో ఏకంగా రూ.247.12 కోట్ల విలువైన పనులను అస్మదీయ కాంట్రాక్టు సంస్థకు నామినేషన్‌ పద్ధతిలో కట్టబెట్టేయడానికి బుధవారం కేబినెట్‌ గ్రీన్‌ సిగ్నల్‌ ఇచ్చింది. పోలవరం ప్రధాన డ్యామ్‌ గ్యాప్‌-1, గ్యాప్‌-2లో బట్రెస్‌ డ్యామ్, ప్రధాన డ్యామ్‌ నిర్మాణానికి ఇప్పటికే తవ్విన రాయి, మట్టితోపాటు అదనంగా అవసరమయ్యే మట్టి, రాళ్లను 902 హిల్‌ నుంచి తవ్వి తీసుకునే పనులను ఆ ప్రాజెక్టు పనులు చేస్తున్న మేఘా సంస్థకే నామినేషన్‌పై కట్టబెట్టేయడం గమనార్హం. అస్మదీయులకు నామినేషన్‌ పద్ధతిలో భారీ ఎత్తున పనులు కట్టబెట్టి, ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టి కమీషన్లు వసూలు చేసుకోవడం 2014-19 మధ్య అప్పటి ప్రభుత్వ ముఖ్యనేతలు రివాజుగా మార్చుకున్నారు. పోలవరం హెడ్‌వర్క్స్‌ పనుల్లో రూ.2,917 కోట్ల పనులను నవయుగ సంస్థకు నామినేషన్‌పై కట్టబెట్టడమే అందుకు పరాకాష్ట. దేశ చరిత్రలో ఇంత పెద్దఎత్తున నామినేషన్‌ పద్ధతిలో పనులు కట్టబెట్టిన దాఖలాలు ఎక్కడా లేవు. కృష్ణా పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణం దగ్గర నుంచి నీరు-చెట్టు పనుల వరకూ రూ.15 వేల కోట్లకు పైగా విలువైన పనులను నామినేషన్‌ పద్ధతిలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అస్మదీయులకు కట్టబెట్టింది.

వైఎస్సార్‌సీపీ హయాంలో మంగళం పాడేసినా..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నామినేషన్‌ పద్ధతికి మంగళం పాడింది. 2019-24 మధ్య ఐదేళ్లలో నామినేషన్‌పై పనులు అప్పగించకుండా టెండర్ల ద్వారా పారదర్శకంగా పనులు అప్పగించింది. పోలవరం హెడ్‌ వర్క్స్‌లో చంద్రబాబు సర్కార్‌ నవయుగకు నామినేషన్‌ పద్ధతిలో కట్టబెట్టిన పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసి.. వాటికి రివర్స్‌ టెండరింగ్‌ నిర్వహించింది. తక్కువ ధరకు కోట్‌ చేసిన మేఘా సంస్థకు అప్పగించింది. తద్వారా ఖజానాకు రూ.680 కోట్లను ఆదా చేసింది. కేంద్ర జలసంఘం సూచనల మేరకు పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌ ఛానల్‌కు ఆర్‌సీసీ డయాఫ్రం వాల్‌ ఎండ్‌ కటాఫ్, ప్రధాన డ్యామ్‌ గ్యాప్‌-2లో వైబ్రో స్టోన్‌ కాలమ్స్‌-డీప్‌ సాయిల్‌ మిక్సింగ్, గ్యాప్‌-1లో డయాఫ్రం వాల్‌ కటాఫ్, గ్యాప్‌-3లో కాంక్రీట్‌ డ్యామ్, స్పిల్‌ వే, స్పిల్‌ ఛానల్‌కు ఇరువైపులా ఏటవాలుగా రక్షణ పనులకు 2021 మే 7న రూ.683 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచింది. రివర్స్‌ టెండరింగ్‌ ద్వారా రూ.669.47 కోట్లకు మేఘాకు అప్పగించింది. తద్వారా ఖజానాకు రూ.13.53 కోట్లను ఆదా చేసింది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారం వరద ఉద్ధృతి వల్ల కోతకు గురైన ప్రాంతాన్ని యథాస్థితికి తేవడం, సమాంతరంగా కొత్త డయాఫ్రం వాల్‌ నిర్మాణం, దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు మరమ్మతులు చేసే పనులకు 2023 ఏప్రిల్‌ 28న 1615.75 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచింది. రివర్స్‌ టెండరింగ్‌ ద్వారా 1,599.21 కోట్లకు మేఘాకు అప్పగించింది. దీనివల్ల ఖజానాకు రూ.16.54 కోట్ల ఆదా అయ్యాయి. ఇప్పుడు ప్రధాన డ్యామ్‌ నిర్మాణానికి అదనంగా అవసరమైన మట్టి, రాయిని 902 హిల్‌ నుంచి సమకూర్చుకునే పనులకు టెండర్లు నిర్వహించకుండా నామినేషన్‌ పద్ధతిపై బాబు సర్కార్‌ అప్పగించడం వెనుక కారణాలు ఏమిటన్నది బహిరంగ రహస్యమేనని సాగునీటిరంగ నిపుణులు తేల్చిచెబుతున్నారు.

చంద్రబాబు సర్కార్‌ 2024లో అధికారంలోకి వచ్చీరాగానే హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం రెండో దశలో అంతర్భాగమైన పుంగనూరు బ్రాంచ్‌ కెనాల్‌ పనుల ద్వారా నామినేషన్‌ దందాకు తెరతీసింది. ఈ కెనాల్‌ను 79.6 కి.మీ. నుంచి 220.35 కి.మీ. వరకూ వెడల్పుచేసి, ప్రవాహ

హంద్రీ-నీవాతో షురూ

సామర్థ్యం పెంచే పనులకు రూ.1,929 కోట్ల వ్యయంతో 2021 సెప్టెంబర్‌ 4న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సాంకేతిక అనుమతి ఇచ్చింది. ఈ పనులకు నిర్వహించిన టెండర్లలో రూ.1,217.49 కోట్లకు ఎన్‌సీసీ సంస్థ కాంట్రాక్ట్‌ దక్కించుకుని.. వాటిని పూర్తిచేయానికి 2023 ఫిబ్రవరి 1న ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ పనులను ఎన్‌సీసీ సంస్థ ఇప్పటివరకూ పూర్తిచేయలేదు. 25 శాతంలోపు మాత్రమే పనులు పూర్తయ్యాయని అధికార వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాయి. వాస్తవానికి.. ఏదైనా పని పూర్తయ్యాకే ఆ పనికి కేటాయించిన నిధుల్లో ఎంత మిగిలాయన్నది తేల్చవచ్చు. కానీ.. ఇక్కడ పనులు పూర్తికాకముందే వాటికి ప్రభుత్వం ఇచ్చిన సాంకేతిక అనుమతిలో రూ.711.51 కోట్ల మేర మిగులు ఉందని తేల్చడంపై అధికార వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో రూ.480.22 కోట్ల వ్యయంతో పుంగనూరు బ్రాంచ్‌ కెనాల్‌కు 75.075 కి.మీ. నుంచి 207.80 కి.మీ. వరకూ లైనింగ్‌ చేసే పనులను నామినేషన్‌ పద్ధతిలో ఎన్‌సీసీ సంస్థకు అప్పగిస్తూ 2024 డిసెంబర్‌ 24న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మౌనం దాల్చిన పవన్‌

- ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ లైంగిక దాడిపై నోరుమెదపని వైనం
- మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం దాటవేత
- రెండురోజుల పర్యటనకు ఢిల్లీ వచ్చిన పవన్‌

సాక్షి, అమరావతి/సాక్షి,న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రి పవన్‌ కళ్యాణ్‌ మౌనం దాల్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన పవన్‌ కళ్యాణ్‌ ఓ ప్రైవేటు హోటల్లో బస చేశారు. బుధవారం ఉదయం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసేందుకు వెళుతున్న సమయంలో.. అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు బైట్‌ ఇవ్వాలంటూ కోరగా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైన అజిత్‌ పవార్‌ మృతిపై విచారం వ్యక్తం చేశారు. 'రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ ఓ మహిళను పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి, మోసం చేశాడు దీనిపై మీరేమంటారు' అంటూ మీడియా ప్రతినిధులు మరో మారు ప్రశ్నించినా పవన్‌ మౌనంగా కారెక్కి వెళ్లిపోయారు. ఇదిలా ఉంటే పవన్‌ బస చేసిన హోటల్లోకి మీడియా సిబ్బందిని అనుమతించడంపై పవన్‌ వ్యక్తిగత సిబ్బంది హోటల్‌ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నా దగ్గర ఎవరూ ఉండొద్దు ఢిల్లీ అధికారులకు పవన్‌ ఆదేశం

అలాగే తన వద్ద ఢిల్లీ అధికారులు ఎవరూ ఉండడానికి వీల్లేదని పవన్‌ కళ్యాణ్‌ ఆదేశాలు జారీ చేశారు. హోటల్‌కు వచ్చిన అధికారులను పంపేశారు. ''మీరు ఇక్కడ ఉండటం వల్ల నాదగ్గరకు ఎవరు వస్తున్నారు, నేను ఎవర్ని కలుస్తున్నాను అనే విషయాలు బయటకు లీక్‌ అవుతున్నాయి. నాకు ప్రత్యేకమైన భద్రత ఏమీ అక్కర్లేదు వెళ్లిపోవాలి'' అంటూ అధికారులను పంపేసినట్లు తెలిసింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు పవన్, ఆయన వ్యక్తిగత సిబ్బంది తప్ప ఎవరూ హోటల్లో లేరు.

మంత్రివర్గ సమావేశానికి డుమ్మా కొట్టి ఢిల్లీకి పవన్‌

ప్రభుత్వ విప్, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై తీవ్రస్థాయిలో లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సమయంలో ఆ పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ హఠాత్తుగా ఢిల్లీ వెళ్లడంపై సొంత పార్టీలోనే రకరకాలుగా చర్చలు సాగుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉన్నా సరే డుమ్మా కొట్టి ఢిల్లీ వెళ్లడంపై ఆ పార్టీ నేతలే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్‌ బడ్జెట్‌ సమావేశాల నేపథ్యంలో నియోజకవర్గ అంశాలతోపాటు సొంత శాఖకు సంబంధించిన కార్యక్రమాలకు కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు కేంద్ర మంత్రులను కలిసేందుకు వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నప్పటికీ.. ఆ పార్టీలోనే కొందరు నేతలు మాత్రం మంత్రివర్గ సమావేశంలో సీఎం, సహచర మంత్రుల వద్ద ప్రభుత్వ విప్‌ అరవ శ్రీధర్‌ వ్యవహారంపై మాట్లాడాల్సి వస్తుందనే అధినేత హడావుడిగా ఢిల్లీ పర్యటన పెట్టుకుని ఉంటారని చర్చించుకుంటున్నారు.

సీఎం చంద్రబాబు స్పందించలేదు

- తిరుపతి ఎస్పీ ఇప్పటికీ నా ఫిర్యాదు తీసుకోవడం లేదు
- పవన్‌ కళ్యాణ్‌ని కలిసేందుకు తీవ్రంగా యత్నించా
- రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ శాడిస్ట్‌లా ప్రవర్తించారు
- మీడియాతో కూటమి ఎమ్మెల్యే బాధితురాలు
- రూ.25 కోట్లు డిమాండ్‌ చేయడమేమిటి? నేనే రూ.7 లక్షలు ఇచ్చాను

సాక్షి, అమరావతి : నారావారిపల్లి వెళ్లి సీఎం చంద్రబాబును కలిసి రైల్వే కోడూరు కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ లైంగిక వేధింపులు, పెళ్లి చేసుకుంటానని నమ్మించి చేసిన మోసాలపై ఫిర్యాదు చేశానని ప్రభుత్వ ఉద్యోగిని, బాధితురాలు తెలిపారు. ఆమె తన న్యాయవాదితో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. తన ఫిర్యాదుపై ఇంత వరకూ సీఎం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్‌ కళ్యాణ్‌ను కలిసి తన గోడు చెప్పుకోవాలని తీవ్రంగా యత్నించినా ఫలితం లేకపోయిందని ఆమె విచారం వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై ఇప్పటికీ తిరుపతి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు తీసుకోవడం లేదని ఆమె స్పష్టం చేశారు. తాను రైల్వే కోడూరు ఎమ్మెల్యేనని, తాను చెప్పినట్టు వినాలని శ్రీధర్‌ బెదిరించేవారని, తన విషయంలో ఆయన ఓ శాడిస్ట్‌లా ప్రవర్తించేవారని ఆమె ఆరోపించారు. నీ బదిలీ, ఉద్యోగోన్నతి నా చేతిలోనే ఉంటాయని బెదిరించేవాడని పేర్కొన్నారు.

అబార్షన్‌ చేయించుకోమని కొట్టేవాడు

2024 జూన్‌ 14న ఫేస్‌ బుక్‌ ద్వారా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపానని, తొలుత మర్యాదపూర్వకంగా పలకరించిన ఎమ్మెల్యే, ఆ తర్వాత క్రమంగా వ్యక్తిగత వివరాలు సేకరించి తన అసలు రూపాన్ని బయటపెట్టారని బాధితురాలు ఆరోపించారు. అధికార గర్వంతో తనను లోబర్చుకునే యత్నం చేశారని, కలవడానికి నిరాకరిస్తే ప్రమోషన్లు, బదిలీల విషయంలో అడ్డుకుంటానని బెదిరించారని ఆమె పేర్కొన్నారు. జూలై 9న బలవంతంగా కారులో ఎక్కించుకుని, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని కన్నీటి పర్యంతమయ్యారు. ఆ సమయంలో ఎమ్మెల్యే తన జుట్టు పట్టుకుని లాగి, బాగా కొట్టారని ఆమె వివరించారు. ఈ దారుణం ఎవరికైనా చెబితే తన మూడేళ్ల బాబుకు ప్రాణహాని తలపెడతానని ఎమ్మెల్యే భయపెట్టారని ఆమె ఆరోపించారు. ఈ క్రమంలో తాను గర్భవతిని కూడా అయ్యానని, అయితే ఎమ్మెల్యే అబార్షన్‌ చేయించుకోవాలని తీవ్రంగా ఒత్తిడి చేశారని, వినలేదని ఇంటికొచ్చి కొట్టి హింసించేవారని చెప్పారు. భర్తకు విడాకులు ఇచ్చేస్తే పెళ్లి చేసుకుంటానని నమ్మించి అబార్షన్‌ చేయించారని ఆమె పేర్కొన్నారు. తాను మోసపోతున్నానని గ్రహించి ఆధారాలను టెలిగ్రామ్‌ వంటి యాప్‌ల ద్వారా దాచుకున్నట్లు తెలిపారు.

నా దగ్గర రూ.7 లక్షలు తీసుకున్నాడు

జనవరి 7, 2026న ఎమ్మెల్యే తనను పెళ్లి చేసుకోనని ముఖం చాటేయడంతో పాటు, తన భర్తకు కూడా ఫోన్‌ చేసి విడాకులు తీసుకోవాలని బెదిరించారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన భర్త, కుటుంబ సభ్యులు తనను దూరం పెట్టారని, తన బాబునూ తన వద్ద ఉండనివ్వడం లేదని, భర్త వచ్చి తీసుకుని వెళ్లిపోయారని వాపోయారు. శ్రీధర్‌ను ను తాను రూ.25 కోట్లు డిమాండ్‌ చేసినట్లు ప్రచారంలో ఉన్న ఆడియో తనది కాదని, ఆయనను తాను డబ్బులు డిమాండ్‌ చేయలేదని, తానే ఎమ్మెల్యేకి రూ.7 లక్షలు ఇచ్చానని బాధితురాలు వివరించారు. తన తండ్రి ప్రభుత్వ ఉన్నతాధికారి కావడం వల్ల తాను స్వతహాగా స్థితిమంతురాలినని ఆమె తెలిపారు. కానీ ఎమ్మెల్యే తనని ఆర్థికంగా, శారీరకంగా వాడుకుని వదిలేశారని ఆమె మండిపడ్డారు.

ఎవరూ న్యాయం చేయడం లేదు:

ఎమ్మెల్యే శ్రీధర్‌ తన అధికార బలంతో పోలీసులను, తన చుట్టూ ఉన్న వ్యవస్థను వాడుకుంటూ తనకు న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నారని బాధితురాలు ఆరోపించారు. తాను ఎన్నిసార్లు కూటమి పెద్దలను కలవడానికి వెళ్లినా ఎవరూ స్పందించలేదని, పైగా తననే దోషిగా చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఒక మహిళా ఉద్యోగి ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని, పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్‌చేశారు. తనకు రక్షణ కల్పించాలని, తన బాబును తనకు దక్కేలా చేయాలని కోరారు. ఎమ్మెల్యే శ్రీధర్, అతని తల్లి వీటిని డీప్‌ ఫేక్‌ వీడియోలని కొట్టిపారేయడం కేవలం తప్పించుకునే యత్నం మాత్రమేనని, ఫోరెన్సిక్‌ పరీక్షల్లో నిజాలు బయటకు వస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

మరీ ఇంత మోసమా బాబూ!

18 నెలల్లో రూ.20 వేల కోట్ల విద్యుత్‌ చార్జీల భారమా !

అధికారంలోకి వస్తే విద్యుత్‌ చార్జీలు తగ్గిస్తామన్నారు

- ఏపీఈఆర్‌సీ బహిరంగ విచారణలో ప్రభుత్వాన్ని నిలదీసిన జనం
- తిరుపతి, విజయవాడ, కర్నూలులో ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ
- వినియోగదారుల అభ్యంతరాలకు సమాధానం చెప్పలేకపోయిన సీఎండీలు
- విద్యుత్‌ నియంత్రణ మండలి దుస్థితిపై తీవ్ర అసంతృప్తి

ఇన్‌చార్జ్‌ చైర్మన్‌ హోదాలో ప్రజల నుంచి ఒక్కరే అభిప్రాయాలను స్వీకరించిన పీవీఆర్‌ రెడ్డి

సాక్షి, అమరావతి: అధికారంలోకి వస్తే విద్యుత్‌ చార్జీలు పెంచబోమని.. అవసరమైతే ఉన్న చార్జీలను తగ్గిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలపై దాదాపు రూ.20 వేల కోట్ల చార్జీల భారాన్ని వేయడం అన్యాయమని, నమ్మినందుకు ఇంతగా మోసం చేస్తారా? అంటూ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఏపీ ఈపీడీసీఎల్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్‌ విద్యుత్‌ పంపిణీ సంస్థలు సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదిక (అగ్రిగేట్‌ రెవెన్యూ రిక్వైర్‌మెంట్‌-ఏఆర్‌ఆర్‌), రిటైల్‌ టారిఫ్‌ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్‌ విద్యుత్‌ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్‌సీ) నాలుగు రోజులపాటు బహిరంగ విచారణ నిర్వహించింది. ఈ నెల 20న తిరుపతిలో మొదలుపెట్టి.. 22, 23 తేదీల్లో విజయవాడ, 27న కర్నూలులో బహిరంగ విచారణల ద్వారా 71 మంది నుంచి అభిప్రాయాలను, అభ్యంతరాలను ఏపీఈఆర్‌సీ స్వీకరించింది. నేరుగా 32 మంది, వర్చువల్‌ (ఆన్‌లైన్‌) ద్వారా 39 మంది అభ్యంతరాలను వెల్లడించారు. బహిరంగ విచారణలో వచ్చిన సూచనలను పరిశీలించిన అనంతరం ఏపీఈఆర్‌సీ తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. దాని ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్‌ 1 నుంచి కొత్త టారిఫ్‌ అమలులోకి వస్తుంది.

చేస్తాం.. చూస్తాం

బహిరంగ విచారణలో ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులపై విద్యుత్‌ సంస్థల సీఎండీలు సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌ విద్యుత్‌ కొనుగోళ్లకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలకు వివరణ ఇచ్చారు. స్మార్ట్‌ మీటర్లు పెట్టడం వల్ల విద్యుత్‌ బిల్లులు అధికంగా వస్తున్నాయని అందిన ఫిర్యాదులపై సీపీడీసీఎల్‌ సీఎండీ పి.పుల్లారెడ్డి స్పందిస్తూ.. కెపాసిటర్లు సరిగ్గా పెట్టుకోకపోవడం వల్లనే బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ప్రభుత్వ విభాగాల విద్యుత్‌ బకాయిలను, ప్రైవేటు సంస్థల బకాయిలను, కుప్పం రెస్కో బకాయిలను ఎందుకు వసూలు చేయలేదని వచ్చిన ప్రశ్నలపై ఎస్పీడీసీఎల్‌ సీఎండీ శివశంకర్‌ తోలేటి స్పందిస్తూ.. వాటిలో అధిక శాతం కోర్టు కేసుల్లో ఉన్నాయని తెలిపారు. కుప్పం రెస్కోకు టారిఫ్‌ను నిర్ణయించాల్సిందిగా ఏపీ ఈఆర్‌సీని సీఎండీ కోరారు. టైమ్‌ ఆఫ్‌ డే బిల్లింగ్‌లో పీక్, ఆఫ్‌ పీక్‌ అవర్స్‌కు వేస్తున్న విద్యుత్‌ చార్జీలు, ఆక్వా రంగంలో విద్యుత్‌ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులకు ఈపీడీసీఎల్‌ సీఎండీ ఐ.పృథ్వీతేజ్‌ వివరణ ఇచ్చారు. వివిధ వర్గాలకు ఇస్తున్న ఉచిత, రాయితీ విద్యుత్‌ను గతం నుంచీ ఇస్తున్నట్టుగానే ఇకపైనా కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇంధన శాఖ అదనపు కార్యదర్శి కిశోర్‌కుమార్‌ తెలిపారు. ఈ మొత్తం బహిరంగ విచారణలో ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, వైర్లు వంటి మెటీరియల్‌ కొనుగోళ్లపై ఆరోపణలు వస్తున్నాయని, భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా ఉండేందుకు వచ్చే రెండు నెలల్లోగా ఏపీఈఆర్‌సీ నిబంధనలు (రెగ్యులేషన్‌) రూపొందిస్తుందని చైర్మన్‌ పీవీఆర్‌ రెడ్డి ప్రకటించారు.

వివిధ వర్గాలకు చెందిన ప్రజల నుంచి ఏపీఈఆర్‌సీ సభ్యుడైన పీవీఆర్‌ రెడ్డి ఇన్‌చార్జ్‌ చైర్మన్‌ హోదాలో ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. తొలి ఏడాదిలోనే రూ.15 వేల కోట్లకు పైగా భారం వేశారని, తర్వాత వేసిన వాటితో కలిపి ఇప్పటి వరకూ 4 విడతల్లో రూ.20 వేల కోట్లకుపైగా భారం మోపడంతో విద్యుత్‌ బిల్లులు రెట్టింపు అయ్యాయని, దీనిపై ఏపీఈఆర్‌సీ చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరారు. డిస్కంలు ట్రూఅప్‌ పేరుతో వాస్తవ లెక్కలు కాకుండా అత్యధికంగా ప్రతిపాదనలు ఇస్తున్నారని, అది సమంజసం కాదని మండిపడ్డారు. జాతీయ రహదారులపై ఉండే వీధి దీపాలకు గ్రామాల పరిధిపి కేటగిరీ-4లో చేర్చాలని జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు కోరారు. వాటర్‌ ప్లాంట్‌ వ్యాపారులకు విద్యుత్‌ బిల్లులు కేటగిరీ-2లోకి మార్చడం వల్ల బిల్లులు అధికంగా వస్తున్నాయని, వీటిని కేటగిరీ-3లోకి మార్చాలని వాటర్‌ ప్లాంట్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు విజయవాడ, కర్నూలులో విజ్ఞప్తి చేశారు.

తొలి ఏడాదే రూ.15 వేల కోట్ల భారం

కేంద్ర కేబినెట్‌లో జనసేనకు చోటివ్వండి

లింగమనేనికి రాజ్యసభ..

బాలశౌరికి మంత్రి పదవికి పట్టు

వీరిద్దరి కోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌ షాతో పవన్‌కళ్యాణ్‌ మంతనాలు

సాక్షి, న్యూఢిల్లీ: డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ తన వర్గానికి పదవుల కోసం హస్తిన వేదికగా లాబీయింగ్‌కు తెర లేపారు. ఇటీవల సీఎం చంద్రబాబు ఇక్కడికొచ్చి తన బంధువు, రాజమండ్రి బీజేపీ ఎంపీ పురందేశ్వరికి కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించాలని కోరినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో పవన్‌ కూడా ఇప్పుడు అదే బాటపట్టారు. తనకు, సీఎం చంద్రబాబుకు అత్యంత ఆప్తుడైన లింగమనేని రమేష్‌కు రాజ్యసభ సీటు ఇవ్వాలని పైరవీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే, తన పార్టీలో కీలకంగా ఉన్న మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించాలని బుధవారం రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్‌ షాని కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఢిల్లీలో ప్రచారం జరుగుతోంది.

లింగమనేని కోసం పవన్‌ ఆరాటం..

త్వరలో ఏపీకి చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండడంతో వీటికోసం అటు టీడీపీ ఇటు జనసేన, బీజేపీ పెద్దఎత్తున లాబీయింగ్‌ చేస్తున్నాయి. ఇప్పటికే ఆశావహులు ఢిల్లీ వేదికగా పైరవీలు చేస్తుండగా.. సీఎం చంద్రబాబు ఇటీవల తన అస్మదీయుల కోసం అమిత్‌షాను కలిసిన విషయం తెలిసిందే. మంత్రి లోకేశ్‌కు అత్యంత ఆప్తుడుగా ఉన్న కిలారు రాజేశ్‌కు రాజ్యసభ సీటు కేటాయించాలని చంద్రబాబు అడగ్గా.. కూటమిలో భాగస్వామిగా ఉన్న తమకు కూడా రాజ్యసభలో చోటు కల్పించాలని పవన్‌ తాజాగా పట్టుబడుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఆయన కూడా అమిత్‌షాతో భేటీ అయ్యారు. ఏడాది క్రితం ఖాళీ అయిన రెండు స్థానాలను టీడీపీ ఒకరికి, బీజేపీ మరొకరికి పంచుకున్నాయి. అప్పట్లో పవన్‌ లాబీయింగ్‌ చేసినా ఫలితం దక్కలేదు. అయితే, ఇప్పుడు ఖాళీ అయ్యే సీట్లలో జనసేన నుంచి లింగమనేని రమేష్‌కు అవకాశం కల్పించాలంటూ పవన్‌ అమిత్‌ షాను అడిగినట్లు తెలుస్తోంది. తమ పార్టీకి మంత్రి పదవిస్తే వచ్చే ఎన్నికల్లో ఉత్సాహంగా పని చేసే అవకాశం ఉంటుందని బీజేపీ అధిష్టానం ఎదుట పవన్‌ విన్నవించినట్లు సమాచారం. కాగా ఉప్పాడ సముద్ర రక్షణ కోసం గోడ నిర్మాణం, రాష్ట్రంలో పరిపాలన, ఇతర ముఖ్యమైన విషయాలపై కేంద్ర హోంమంత్రితో చర్చించినట్లు పవన్‌కళ్యాణ్‌ 'ఎక్స్‌'లో పోస్టు చేశారు.

బ్రూడర్స్‌ దిగుమతి వద్దు

ప్రధానమంత్రికి లేఖరాసిన పీఎఫ్‌ఎఫ్‌ఐ

సాక్షి, అమరావతి: ఆగ్నేయాసియా దేశాల నుంచి తల్లి రొయ్యల (బ్రూడర్స్‌) దిగుమతులను మళ్లీ ప్రారంభించాలనే ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా రొయ్యల రైతులు, ఆక్వారంగ ప్రతినిధుల ఆందోళన తీవ్రమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జోక్యం చేసుకుని దిగుమతి గండం నుంచి ఆక్వారంగాన్ని కాపాడాలని ప్రాన్‌ ఫార్మర్స్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ఇండియా (పీఎఫ్‌ఎఫ్‌ఐ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధానికి రాసిన లేఖను బుధవారం విజయవాడలో విడుదల చేసింది. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేశంలోని 9 తీరరాష్ట్రాలకు చెందిన రైతుసంఘాలు ఏకగ్రీవంగా ఆగ్నేయాసియా నుంచి రొయ్యల దిగుమతుల ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయని ఆ లేఖలో గుర్తుచేసింది. ప్రపంచంలోనే అత్యంత స్థిరమైన రొయ్యల ఉత్పత్తిదారుగా భారతదేశం ఎదిగిందని పేర్కొంది. ఇప్పుడు రైతులు, ఎగుమతిదారులు, ఫీడ్‌ తయారీదారులు, ఆక్వాకల్చర్‌ నిపుణులు తల్లిరొయ్యల దిగుమతులను వ్యతిరేకిస్తున్నా మళ్లీ కమిటీ ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తోంది.

WRITE THE APPLICATIONS OF LENSES IN DAY TO DAY LIFE

LIGHT REFLECTION AND REFRACTION

4 MARKS QUESTIONS

1. Observe the following table.

Material	A	B	C	D
Refractive index	1.52	1.4	2.42	1.7

i) Which of the above substances is considered as denser medium.

ii) Find the velocity of light in 'A'

A. i) 'C' is considered as denser medium because the refractive index is very high.

ii) Velocity of light in A: $n = \frac{C}{V}$

$$1.52 = \frac{3\times10^8}{V}$$

$$V = \frac{3\times10^8}{1.52} = 1.97\times10^8$$

2. What are your conclusions from the experiment that you have conducted to study reflection through glass slab?

A. My conclusions are:

i) The ray travels in a different path as shown below depending on the incident angle.



ii) Lateral shift of the glass slot in the distance between the parallel lines LM and NO

3. Convex mirror used for rear view on an automobile has a radius of curvature of 3.00m. If a bus is located at 5.00m from this mirror, Find the position nature and size of the image

A. Radius of curvature = R = 3m

Object distance = u = - 5m

Image - distance =V=?

Height of the image=h_i = ?

we know that $\frac{2}{R} = \frac{1}{u} + \frac{1}{V}$

$$\frac{2}{3} = \frac{1}{-5} + \frac{1}{v} \Rightarrow \frac{1}{v} = \frac{2}{3} + \frac{1}{5} \Rightarrow \frac{1}{V} = \frac{10+3}{15} = \frac{13}{15}$$

$$V = \frac{15}{13} = +1.15\text{m}$$

The image 1.15m at the back of the mirror

$$\text{Magnification} = m = \frac{v}{u} = \frac{1.15}{(-5)} = +0.23$$

The image is virtual, erect and small in size by a factor of 0.23

4. An object 4.0 cm in size, is placed at 25.0cm in front of a concave mirror of focal length 15.0 cm. At what distance from the mirror should a screen be placed in order to obtain a sharp image? Find the nature and the size of the image.

A. object size = h_o = + 4.00 cm

object distance = u = - 25.00 cm

focal length = f = -15.00 cm

Image - distance V =?

Image size = h_i = ?

i.e know that $\frac{1}{f} = \frac{1}{u} + \frac{1}{v}$

$$\frac{1}{-15} = \frac{1}{-25} + \frac{1}{V} \Rightarrow \frac{1}{V} = \frac{1}{-15} + \frac{1}{25} \Rightarrow \frac{1}{v} = \frac{-5+3}{75} = \frac{-2}{75}$$

$$v = \frac{75}{2} = -37.5\,\text{cm}$$

The screen should be placed at 37.5 cm in from the mirror the image is real

$$\text{Also magnification} = m = \frac{h_i}{h_o} = -\frac{v}{u}$$

$$\frac{h_i}{u} = -\frac{(-37.5)}{(-25)}$$

$$h_i = -\frac{4(-37.5)}{(-25)} = -6\text{cm}$$

The image is inverted and enlarged.

5. An object 5.0 cm in length is placed at a distance of 20 cm in front of a convex mirror of radius of curvature 30cm. Find the position of the image, its nature and size.

A. Radius of curvature = R = +30 cm

Object distance = u = -20 cm

Image distance = v = ?

Height of the object = hi = + 5 cm

Height of the image = hi = ?

We know that,

$$\frac{2}{R} = \frac{1}{u} + \frac{1}{V}$$

$$\frac{2}{30} = \frac{1}{-20} + \frac{1}{V} \Rightarrow \frac{1}{15} = \frac{1}{-20} + \frac{1}{v} \Rightarrow$$

$$\frac{1}{v} = \frac{1}{15} + \frac{1}{20} \Rightarrow \frac{1}{v} = \frac{4+3}{60}$$

$$v = \frac{60}{7} = +8.57\text{cm}$$

The image is 8.57 cm at the back of the mirror magnification =

$$m = -\frac{v}{u} = -\frac{\frac{60}{7}}{(-20)} = \frac{60}{7} \times \frac{1}{20} = +0.42$$

the image is virtual erect and small in size by a factor of 0.42

6. A concave mirror produces three times magnified real image of an object placed at 10cm in front of it. Where is the image located?

A. Given image is real. Hence, it is an inverted image so magnification must be negative.

It is given that the image is magnified three times.

$$\text{Magnification}(m) = \frac{h_i}{h_o} = -\frac{V}{u} = -3m$$

$$\text{given } u = -10\text{cm} \qquad -\frac{V}{-10} = -3$$

$$\frac{V}{10} = -3 \Rightarrow V = -30\text{cm}$$

Thus the image is located at a distance of 30cm from the mirror on the object side.

7. How do you appreciate the role of lenses in our daily life?

A.
1) Lenses are used in eye glasses and contact lenses to correct vision problems and to help people see more clearly.
2) Lenses are used in cameras and smart watches to capture images and record videos.
3) Lenses are used in microscopes to magnify small objects and to study microscopic organisms and structures.
4) Lenses are used in telescopes to study the stars and galaxies and to explore the universe.
5) Lenses are used in binoculars and telescopes to observe distant objects and to enjoy nature.
6) Lenses are used in projectors to display images and videos on a large Screen.
7) Lenses are used in magnifying glasses and reading glasses to help people see small.
8) Lenses are used in laser prints and photocopies to focus the laser beams and produce sharp images.
9) Lenses are used in CD and DVD players to focus the laser beam and read the data from the discs.
10) Lenses are used in many scientific Instruments and medical devices. such as endoscope, spectrometers and ultra sounds to the study and diagnose various Conditions.

8. Explain the uses of concave mirrors.

Uses of concave mirrors:

A.
1) Concave mirrors are commonly used in torches, search lights and vehicle headlights to produce powerful parallel beams of light rays.
2) They are often used as showing mirrors to see a larger image of the face.
3) Dentists use concave mirrors to see large images of the teeth of patients.
4) Large concave mirrors are used in concentrate sun light to produce heat in solar furnaces.
5) Concave mirrors are used in reflecting telescopes to from images of distant objects in space.
6) They are used in microscope and telescope to focus light and produce magnified images of small objects.
7) Concave mirrors are used satellite dishes to reflect and focus radio waves from outer space.

9.

Material medium	Air	Ice	Ruby	Benzene
Refractive Index	1.0003	1.31	1.71	1.50

Observe the table and answer the following Questions

i) Which material medium Light travels faster?

ii) In which material medium the speed of light is least?

iii) What is the speed of light in air?

iv) Calculate the speed of light in Benzene? (Speed of light in vacuum is 3×10^8 m/s)

Continued on next page..

A. i) Air ii) Ruby
iii) 3×10^8 m/s
iv) Speed of light in Benzene(v)= C/n = $3\times10^8 ms^{-1}/1.5 = 2\times10^8 ms^{-1}$

10.

Material medium	Air	water	Benzene	Diamond
Speed of Light in the medium	3×10^8	$\frac{9}{4}\times10^8$	2×10^8	$\frac{5}{4}\times10^8$

Observe the table and answer the following Questions.
i) In which material medium light travels faster?
ii) In which material medium light travels lowest?
iii) In which material medium the refractive index is least?
iv) In which material medium the refractive index is greatest?
v) Calculate the refractive index of Benzene?
(Speed of light in vacuum is $3\times10^8 ms^{-1}$)

A. i) Air ii) Diamond
iii) Air iv) Diamond
v) Refractive index of Benzene(n)= C/V
$= (3\times10^8) /2\times10^8 = 1.5$

11. Fill the following table which is related to convex lens.

Position of the object	**position of of the image**	**Relative size of the image**	**Nature of the image**
Beyond $2F_1$			Rear and inverted
	At $2F_2$	small size	
Between F_1 and $2F_1$		Enlarged	
	Behind the lens		Erected

A.

Position of the object	**position of of the image**	**Relative size of the image**	**Nature of the image**
Beyond $2F_1$	Between F_2 and $2F_2$	diminished	Rear and inverted
At $2F_1$	At $2F_2$	small size	Rear and inverted
Between F_1 and $2F_1$	Beyond $2F_2$	Enlarged	Rear and inverted
Between F_1 Optical Center O	Behind the lens	Enlarged	Erected

12. State the differences between concave and convex mirrors.

A.

Convex mirror	**Concave mirror**
1. After reflection from the mirror the light rays diverge	1. After reflection from the mirror the light rays converge
2. The reflecting surface curved outward	2. The reflecting surface curved inward
3. Radius of curvature and focal length are taken as positive, in sign convention	3. Radius of curvature and focal length are taken as negative, in sign conversion.
4. It's magnification is positive only.	4. It's magnification may be both positive and negative
5. Magnification of convex mirror is in between zero and one.	5. Magnification value of concave mirror having all values.
6. The image formed due to convex mirror is always virtual.	6. The image formed due to concave mirror is generally real. But when an object placed between vertex and focus it is virtual.
7. The image formed due to convex mirror is always diminished.	7. The image formed due to concave mirror is diminished or magnified or same size based on position of object.
8. The image due to convex mirror is always erect	8. Generally the image is inverted except when the object is placed between P and F.

13. Write the applications of lenses in day to day life.

A. 1. Bi-concave lenses are used to correct myopia.
2. Bi-convex lenses are used to correct hypermetropia.
3. Bi-focal lenses are formed by using both concave and convex lenses which are used to correct presbyopia.

14. Write the rules for sign convention.

A. Rule for sign convention :
1. All distances should be measured only from the pole.
2. The distances measured in the direction of incident light are, to be taken positive and measured in the opposite direction of incident light are to be taken negative.
3. Height of object (h_0) and height of image (h_1) are positive if measured upward from the axis and negative if measured downwards.
4. For a concave mirror ' f ' and ' R ' are negative and for a convex mirror these are positive.

8 MARKS QUESTIONS

1. Write an activity to understand the phenomenon of refraction of light using glass slab and prove that for normal incidence , no refraction occurs.

Procedure:

A. 1) Draw a thick straight line in ink, over a sheet of white paper on a table.
2) Place a glass slab over the line in such a way that one of its edges makes on angle with the line.
3) Look at the portion of the line under the slab from the sides note down your observation.
4) Next place the glass slab such that it is normal to the line and observe.
5) Look at the line from the top of the glass slab. observe the part of the line beneath the glass slab.



Observations:
1) The line under the slab appears to be bent and it is due to refraction.
2) The part of the line under the glass slab does not appear bent because the ray of light is perpendicular to the slab and does not make any angle, so it appears straight.
3) The part of the line beneath the slab appears to be raised because of refraction.

Explanation:
1) We draw a straight line ABCD on white paper and place a glass slab PQRS on it such as side PQ makes an angle with line ABCD.
2) When we look at ray BC placed under the slab, the line appears to be bent. This is due to the refraction of light. Light at paint B is going from air the glass slab, so it bends towards the normal.
3) Light at point C is going from glass slab to air so it bends away from the normal.
4) When the glass slab is placed such that the edge PQ is normal to ABCD, the part BC under the slab does not appear to be bent because the ray AB incident at an angle $\angle i$, so the angle of refraction $\angle r = 0^\circ$. Therefore, at point B there is no bending and refraction occurs. Similarly, at point C, there is no refraction.
5) When we look at the line from the top of the slab, it appears to be raised due to refraction.

conclusion: This activity demonstrates the phenomenon of refraction and for normal incidence, there no refraction occurs.

AV Sudhakar
School Assistant (PS),
ZPPHS Chennarayunipalem,
Bogole (M), SPSR Nellore

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. Which of the following statements correctly explains why a 4f electron is easier to remove than a 4s electron?
A) 4f orbitals have higher energy because they are closer to the nucleus
B) 4s orbitals have greater penetration power and experience stronger nuclear attraction
C) 4f orbitals have smaller size compared to 4s orbitals
D) 4f orbitals contain more electrons than 4s orbitals

2. H. J. Moseley used a special clue to identify elements correctly. What was this clue?
A) The colour of the element
B) The atomic weight of the element
C) The characteristic X-ray pattern emitted by the element
D) The chemical reactivity of the element

3. Which of the following pairs is correctly matched between a predicted "eka-element" and the element discovered later?
A) Eka-boron → Gallium
B) Eka-aluminium → Germanium
C) Eka-silicon → Scandium
D) Eka-aluminium → Gallium

4. According to Lewis, which part of the atom contains the valence electrons?
A) Positively charged kernel
B) Nucleus only
C) Outer shell of the atom
D) Inner electron shells

5. How many oppositely charged ions surround one Na? ion in a sodium chloride crystal?
A) 4 B) 6
C) 8 D) 12

● న్యూస్‌మేకర్

అచ్చా... చల్తా హూ...

‘అచ్చా... చల్తా హూ... దువాఓంమే యాద్ రఖ్‌నా’... ఇది అర్జిత్ సింగ్ సూపర్ హిట్ పాట. వీడ్కోలును సూచించే పాట ఇది. అర్జిత్ సింగ్ తన కెరీర్ పీక్‌లో ఉండగా 38 ఏళ్ల వయసుకే రిటైర్మెంట్ ప్రకటించడం ఇప్పుడు సంగీతాభిమానులకు అశనిపాతంగా ఉంది. అయితే తాను కేవలం సినిమా ప్లేబ్యాక్‌కు మాత్రమే దూరమవుతున్నానని అర్జిత్ ప్రకటించడం కొద్దిలో కొద్ది ఊరట. అర్జిత్ నిర్ణయం వెనుక.. అర్జిత్ స్వభావం పై కథనం....

‘తుమ్ హి హో’ అంటూ ‘ఆషికీ2’తో, ‘అచ్చా చల్తా హు’ అంటూ ‘అయ్ దిల్ హై ముష్కిల్’తో దుమారం రేపి ఆ తర్వాత వందలాది పాటలతో దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడు అర్జిత్ సింగ్ తన ప్లేబ్యాక్ సింగింగ్‌కు గుడ్‌బై చెప్పడం ఇప్పుడు సంచలనంగా మారింది. క్రీడాకారులకు రిటైర్మెంట్ ఉండొచ్చేమోగాని ప్లేబ్యాక్ సింగర్లకు పాడినంత కాలం అవకాశాలు ఉంటాయి. అందునా అర్జిత్ సింగ్ వంటి స్టార్ సింగర్‌కు డైరీ నిండిపోయేన్ని పాటలున్నాయి. అయినా సరే అర్జిత్ సింగ్ రిటైర్‌మెంట్ తీసుకోవడం పట్ల అభిమానులు డిజప్పాయింట్ అయినా కొంతమంది ‘ఆల్ ది బెస్ట్’ చెబుతున్నారు. అర్జిత్ తెలుగులో కూడా దాదాపు పాతిక పాటలు పాడాడు.

అదే కారణం...

అర్జిత్ సింగ్ ముందు నుంచి కూడా బాలీవుడ్ తరహా లగ్జరీ జీవితాన్ని ఇష్టపడేవాడు కాదు. అతనికి తను పుట్టి పెరిగిన పశ్చిమ బెంగాల్‌లోని జియాగంజ్ అనే ఊరు ఇష్టం. అతని తల్లి బెంగాలి. తండ్రి పంజాబీ శిక్కు. ముంబై అంధేరిలో అతనికి ఇల్లు, కోట్ల రూపాయల డబ్బు ఉన్నా నేటికీ ఎక్కువగా జియాగంజ్‌లోనే బైక్ వేసుకుని తిరుగుతూ ఉంటాడు. మామూలు యువకుడిలా అందరితో కలిసి క్రికెట్ ఆడుతుంటాడు. ప్లేబ్యాక్ సింగర్‌గా ఉండాలంటే మ్యూజిక్ డైరెక్టర్ల ఇష్టానుసారం, సినిమాల అర్జెన్సీని బట్టి రికార్డింగ్స్‌కు హాజరు కావాలి. అదొక్కటే కాక హీరోల, మ్యూజిక్ డైరెక్టర్ల ఇష్టాఇష్టాల రాజకీయాలు కూడా ఉంటాయి. ఇవన్నీ అర్జిత్‌కు నచ్చకపోయి ఉండొచ్చు. గతంలో సల్మాన్‌ఖాన్ ఒక వేడుకను హోస్ట్ చేస్తూ అవార్డు తీసుకోవడానికి స్టేజ్ మీదకు వచ్చిన అర్జిత్‌ను చూసి ‘కొంచెం నీట్‌గా తయారయ్యి రావొచ్చుగా. నిద్రలో లేచి వచ్చినట్టు ఉన్నావు’ అన్నాడు. దానికి అర్జిత్ సరిగ్గా సమాధానం చెప్పలేదు. దాంతో ‘సుల్తాన్’లో అర్జిత్ పాడిన పాటను వేరొకరికి ఇచ్చారు. తర్వాత అర్జిత్ సల్మాన్‌కు బహిరంగంగా సారీ చెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత గొడవ సద్దుమణిగింది. తాజాగా సల్మాన్‌ఖాన్ చిత్రం ‘బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్’లో సల్మాన్ ఖాన్ కోసం అర్జిత్ పాడాడు. కాదన్న సల్మాన్ ఖాన్‌కు పాట పాడటంతో తన ప్రయాణం ముగిసిందని అర్జిత్ భావించి ఉండొచ్చు.

లైవ్ ప్రోగ్రామ్స్ ద్వారా...

అర్జిత్ సింగ్ లైవ్ ప్రోగ్రామ్స్‌కు వేలాదిగా తరలి వచ్చే అభిమానులు ఉన్నారు. అమెరికా, గల్ఫ్ దేశాలలో అర్జిత్ కచ్చేరీలు భారీ హంగామాగా జరుగుతాయి. అందులో పెద్ద రాబడి కూడా ఉంటుంది. ప్లేబ్యాక్ సింగర్లకు ఇచ్చే పారితోషికంతో పోలిస్తే ఈ డబ్బు చాలా ఎక్కువ. అందువల్ల కూడా అర్జిత్ ప్లేబ్యాక్ సింగింగ్ నుంచి రిటైర్‌మెంట్ ప్రకటించి ఉండొచ్చు. ఇకపై అర్జిత్ మ్యూజిక్ కంపోజర్‌గా, ప్రయివేట్ ఆల్బమ్స్ గాయకుడిగా, లైవ్ సింగర్‌గా తన జర్నీ ద్వారా ప్రేక్షకులను కలుస్తూనే ఉంటాడు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆమె

మొదట్లో... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో మహిళలు అరుదుగా కనిపించేవారు. ఆ తరువాత... అంతంత మాత్రంగా అన్నట్లుగా ఉండేవారు. అయితే రకరకాల కారణాల వల్ల మన దేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో మహిళల భాగస్వామ్యం వేగంగా పెరుగుతోంది.

36 భారతదేశంలోని మొత్తం టెక్ ఉద్యోగులలో మహిళలు సుమారు 36 శాతం ఉన్నారు

20 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) నిపుణులలో మహిళలు సుమారు 20 శాతం ఉన్నారు.

4 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) రంగాలలో మహిళల సంఖ్య 2027 నాటికి దాదాపు నాలుగు రేట్లు పెరుగుతుందని అంచనా.

4-8 మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నప్పటికీ, భారతదేశ టెక్ రంగంలో కార్య నిర్వాహక (ఎగ్జిక్యూటివ్ లెవల్ పొజిషన్) స్థాయి పదవులలో 4-8 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు.

2,100 భారతదేశంలో మహిళల నేతృత్వంలోని ఏఐ స్టార్టప్‌లు 2020లో 520 ఉండగా, వీటి సంఖ్య 2024 నాటికి 2.100కు చేరింది.

20 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌కు సంబంధించిన విద్యలో మహిళా ప్రాతినిధ్యం 2024లో 5 శాతం ఉండగా 2025లో 20 శాతానికి పెరిగింది.

66 66 శాతం కంటే ఎక్కువమంది మహిళలు తాము చేసే ఉద్యోగాలలో ఏఐని ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నారు. 2024లో 40 శాతం కంటే తక్కువగా ఉన్న స్థాయి నుండి ఇది గణనీయమైన పెరుగుదల.

79 భారతదేశంలో ఉన్నత స్థాయి పదవులలో ఉన్న మహిళలలో 79 శాతం మంది జనరేటివ్ ఏఐ(జెన్)ని ఉపయోగిస్తున్నారు.

5-1 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)లలో మాస్టర్స్ చేస్తున్న ప్రతి అయిదుగురు విద్యార్థులలో ఒకరు మహిళే. ఒక సంవత్సరం క్రితం 20 మందిలో ఒకరు ఉండేవారు.

28 ప్రపంచ వ్యాప్తంగా మహిళలు చేస్తున్న ఉద్యోగాలలో దాదాపు 28 శాతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల ప్రమాదంలో ఉన్నాయని యూఎన్ నివేదిక తెలియజేసింది. పురుష ఉద్యోగుల (21 శాతం)తో పోల్చితే ఇది ఎక్కువ.

33-19 జెన్‌ఏఐ నిపుణులలో మహిళలు 33 శాతం ఉన్నారు. సీనియర్ స్థాయిలో 19 శాతం ఉన్నారు. భారతదేశంలో మహిళల కంటే 65 శాతం ఎక్కువగా పురుష జెన్‌ఏఐ నిపుణులు ఉన్నారు.

16-20 భారతీయ టెక్ రంగంలో లింగ వేతన వ్యత్యాసం (జెండర్ పే గ్యాప్) సుమారు 16 శాతం ఉందని, అధిక డిమాండ్ ఉన్న టెక్ ఉద్యోగాల విషయంలో ఈ వ్యత్యాసం 20 శాతం దాటుతోందని రాండ్‌స్టాడ్ డిజిటల్ ఇండియా తెలియజేసింది.

1 ● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 1 మిలియన్ మహిళలకు నైపుణ్యాన్ని అందించడానికి ‘ఏఐ కిరణ్’కు రూపకల్పన చేశారు.
● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి నైపుణ్య వ్యాప్తి (స్కిల్ డెవలప్‌మెంట్)లో మన దేశ మహిళలు మొదటి స్థానంలో ఉన్నారు.

25 గత రెండు సంవత్సరాలలలో ఏఐ కార్యక్రమాలపై ఆసక్తి బాగా పెరిగింది. ఈ వృద్ధి రేటులో మహిళల సంఖ్య గతంతో పోల్చితే ఎక్కువగా ఉంది. ఎంసీఏ సైబర్ సెక్యూరిటీ కోర్సులు చేసేవారిలో ఇప్పుడు 25 శాతం మహిళలు ఉన్నారు. జనరేటివ్ ఏఐలో డాక్టరేట్ క్యాండిడేట్స్‌లో 15 శాతం ఉన్నారు.

240 మైక్రోసాఫ్ట్, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఎంఎస్‌డిఈ) కలిసి 240 గంటల శిక్షణను అందించడానికి ‘ఏఐ కెరీర్స్ ఫర్ ఉమెన్’ కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

నేడు నేషనల్ న్యూస్ పేపర్ డే

అక్షర ధీర

‘పత్రికొక్కటున్న పదివేల సైన్యం... పత్రికొక్కటున్న మిత్రకోటి’... ఆనాటి నార్ల వారి మాట ఇప్పటికీ శక్తిమంతమైనదే. పత్రికల శక్తిని తెలియజేసేదే! పత్రిక అంటే ప్రజల ఆత్మీయ నేస్తం. దారి చూపే దీపం. సమాజానికి ముప్పు వాటిల్లినప్పుడు పత్రిక ప్రజల గొంతుక అవుతుంది. పాశుపతాస్త్రం అవుతుంది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి నేటి వరకు రిపోర్టర్, ఫొటో జర్నలిస్ట్, పొలిటికల్ కార్టూనిస్ట్... వివిధ స్థాయిలలో పత్రికారంగంలో మెరిసిన మహిళలు ఎంతోమంది ఉన్నారు...

జేమ్స్ ఆగస్టస్ హికీ 1780 జనవరి 29న ‘హికీస్ బెంగాల్ గెజిట్’ పత్రికను ప్రారంభించారు. ఇది మన దేశంలోని మొదటి వార్తాపత్రిక మాత్రమే కాదు ఆసియాలోని మొట్టమొదటి వార్తాపత్రిక కూడా. భారతదేశంలో నిశ్శబ్దంగా మొదలైన ప్రింట్ జర్నలిజం సామాజిక రంగాన్ని ప్రభావితం చేసే శక్తిగా ఎదిగింది. స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమకారుల గొంతుక అయింది.

నాయకులు, విప్లవకారుల అభిప్రాయాలను సాధారణ ప్రజలకు చేరవేయడం ద్వారా రాజకీయ పరివర్తన సాధనాలుగా పనిచేశాయి. అప్పటి బ్రిటిష్ ఇండియాలోని కలకత్తాలో ప్రారంభమైన ‘హికీస్ బెంగాల్ గెజిట్’ లేదా ‘ది ఒరిజినల్ కలకత్తా జనరల్ అడ్వర్టైజర్’ రెండు సంవత్సరాల పాటు నడిచింది. ఈ పత్రిక నాటి గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ పరిపాలనను తీవ్రంగా వ్యతిరేకించింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు తొలి బీజం వేసింది.

అరుణ అడుగు జాడలలో...

భారతీయ పత్రికరంగంలో కీలక పాత్ర పోషించిన మహిళా జర్నలిస్ట్‌లలో అరుణ అసఫ్ అలీ మొదటి వరుసలో నిలుస్తారు. స్వాతంత్ర్యోద్యమ పోరాట యోధురాలైన అరుణ 1950 చివరిలో ‘పేట్రియాట్’ దినపత్రికను, ‘లింక్’ వారపత్రికను ప్రారంభించారు. ఈ పత్రికలు కార్మికుల హక్కులు, సామాజిక న్యాయంపై దృష్టి సారించాయి. సైద్ధాంతిక చర్చలకు వేదికలయ్యాయి.

ఛాయాచిత్ర సంచలనం

ఫొటో జర్నలిజం ద్వారా ప్రింట్ మీడియాలో సత్తా చాటిన జర్నలిస్ట్ హోమై వ్యరవాలా. ‘డాల్డా’ పేరుతో సుపరిచితురాలైన ఆమె భారతదేశంలోని తొలి మహిళా ఫొటో జర్నలిస్ట్. రెండవ ప్రపంచ యుద్ధం మొదలైనప్పుడు ఆమె ముంబైలోని ‘ది ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా’ పత్రికలో పనిచేస్తున్నారు. తొలినాళ్లలో హోమై తీసిన ఫొటోలు ఆమె భర్త పేరుతో ప్రచురితమైనాయి.

‘మహిళలు అన్నిచోట్లా తిరగడం ఆరోజుల్లో చాలామంది ఇష్టపడేవారు కాదు. నేను చీర కట్టుకొని, మెడలో కెమెరాతో తిరుగుతూ ఉన్నప్పుడు నన్ను వింతగా చూసేవారు. సరదా కోసం అలా తిరుగుతున్నానని అనుకునేవారు. నన్ను సీరియస్‌గా తీసుకునేవారు కాదు. దాంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఫొటోలు తీయగలిగాను. నాపై ఎవరూ పెద్దగా దృష్టి పెట్టకపోవడం వల్ల సున్నితమైన ప్రాంతాలకు వెళ్లి కూడా ఫొటోలు తీయగలిగాను. నాకు ఎవరూ అడ్డుపడలేదు. దీంతో అరుదైన ఫొటోలు తీసి ప్రచురింపజేయగలిగాను. ఆ ఫొటోలు ప్రచురితమైన తరువాతే ఆ పనిని నేను ఎంత సీరియస్‌గా చేస్తున్నానో ప్రజలు గుర్తించారు’ అని చెబుతుండేవారు హోమై వ్యరవాలా.

మాయా జాలం!

మన దేశంలోని ప్రముఖ మహిళా రాజకీయ కార్టూనిస్ట్‌లలో మాయా కామత్ ఒకరు. ఆంగ్ల సాహిత్యంలో పట్టా పొందిన మాయ చిన్నప్పటి నుంచి బొమ్మలు గీస్తూ ఉండేవారు. లిన్ జాన్‌స్టన్ పుస్తకం ‘ఫర్ బెటర్ ఆర్ ఫర్ వర్స్’ ప్రేరణతో కార్టూన్‌లు గీయడం ప్రారంభించారు కామత్. ఎన్నో ప్రధాన స్రవంతి వార్తాపత్రికలలో కార్టూనిస్ట్‌గా పనిచేశారు. ‘సక్సెస్‌ఫుల్ ఉమెన్ కార్టూనిస్ట్’గా గుర్తింపు తెచ్చుకున్నారు.

‘కర్ణిక కహెన్’ అనే కార్టూన్ క్యారెక్టర్‌ను సృష్టించి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు కనికా మిశ్రా. దేశంలో జరిగే సంఘటనపై వ్యాఖ్యానించేలా ‘సామాన్య పురుషుడు’ కార్టూన్ క్యారెక్టర్‌లు ఎన్నో వచ్చాయి. దీనికి భిన్నంగా ‘కర్ణిక కహెన్’ను తీసుకువచ్చారు.



అరుణ అసఫ్ అలీ

హోమై వ్యరవాలా



మాయా కామత్

సామాన్య మహిళలే సారథులు

వివిధ సామాజిక సమస్యలపై పోరాడుతూ పైకి ఎదిగిన మహిళ కవితా దేవి. బుందేల్‌ఖండ్ గ్రామీణ ప్రాంతానికి చెందిన కవిత ‘ఖబర్ లహరియా’ పత్రిక ఎడిటర్–ఇన్–చీఫ్‌గా దేశవ్యాప్తంగా ఎంతోమంది దృష్టిని ఆకర్షించారు. తనలాంటి భావాలు ఉన్న మహిళలతో కలిసి ‘ఖబర్ లహరియా’కు రూపకల్పన చేశారు. బుందేలీ, బజ్జికా, అవధిలాంటి హిందీలోని వివిధ గ్రామీణ మాండలికాలలో ఈ పత్రిక ప్రచురితమవుతుంది. బుందేల్‌ఖండ్‌లోని సామాన్య మహిళలే ఈ పత్రికకు రిపోర్టర్‌లు. సారథులు.

పిచాయ్- ప్రింట్ రీడర్

‘నాకు ఫిజికల్ పేపర్ చదవడం అంటేనే ఇష్టం’ అని చెబుతుంటారు సుందర్ పిచాయ్.

సాంకేతిక దిగ్గజం ‘గూగుల్’కు సీఈవో అయిన పిచాయ్ నోట ఆన్‌లైన్ కాకుండా ‘ఫిజికల్ న్యూస్ పేపర్’ అనే మాట వినిపించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది.

‘నేను ఓల్డ్ స్కూల్’ అని చెప్పకనే చెప్పారు పిచాయ్. ఈ నేపథ్యంలో ఫిజికల్ న్యూస్‌పేపర్లు, పుస్తకాలు చదవడం వల్ల కలగే ఉపయోగాల గురించి సామాజిక మాధ్యమాలలో చర్చ నడిచింది. సమాచారాన్ని ఎక్కువ కాలం పాటు గుర్తించడానికి ఫిజికల్ ఫార్మట్ ఉపయోగపడుతుందనే చెబుతున్నారు విశ్లేషకులు.

● మన(సు)లో మాట

వృద్ధాప్యం శరీరానికి మాత్రమే.. మనసుకు కాదు!

నా వయసు 65 సంవత్సరాలు. నేను రిటైర్ట్ ప్రభుత్వోద్యోగిని. నా భార్యకు 55 ఏళ్లు. తను టీచర్‌గా పని చేస్తోంది. నాకు బీపీ, షుగర్ ఉన్నాయి కానీ నియంత్రణలోనే ఉన్నాయి. నా భార్య కొంచెం లావుగా ఉంటుంది. మోకాళ్ల నొప్పి తప్ప ఆమెకు ఇతర ఆరోగ్య సమస్యలు ఏమీ లేదు. మాది ప్రేమ వివాహం. పెళ్లైన మొదట్లో మేము చాలా అన్యోన్యంగా ఉండేవాళ్లం. పిల్లలు పుట్టి బాధ్యతలు పెరిగిన తర్వాత మా మధ్య మానసికంగా, శారీరకంగా దూరం పెరిగింది. ఆమె పిల్లలతో కలిసి పడుకునేది. మేము ఏ నెలకో రెండు నెలలకో ఒకటి రెండుసార్లు కలిసేవాళ్లం. ఇటీవలే మా పిల్లలకు పెళ్లిళ్లు చేశాం. వాళ్లు బాగానే సెటిల్ అయ్యారు. నా భార్యకు ఐదేళ్ల క్రితం మెనోపాజ్ వచ్చింది. అప్పటినుంచి ఆమె నన్ను పూర్తిగా దూరం పెట్టింది. ఇప్పుడు మా ఇంట్లో మేమిద్దరమే ఉంటున్నాం. నాతో ఒకే బెడ్‌మీద పడుకోదు. ఎప్పుడైనా నేను ప్రేమగా దగ్గరకు వెళితే– కాటికి కాళ్లు చాపే వయసులో ఇంకా నీకు ముద్దు మురిపాలు కావాలా– అంటూ చికాకుతో విదిలించి కొడుతుంది. మా పెళ్లయి ఇన్నేళ్లయినా నేను వేరే స్త్రీని ముట్టుకున్నది లేదు. కనీసం ఊహించుకున్నది కూడా లేదు. భార్యతో కలసి సరదాగా గడపాలని కోరుకోవడం తప్పు! అది కూడా ఆమెకు ఇష్టం ఉండదు. నా భార్య, నా పిల్లలు కలిసి నన్ను ఒక సైకియాట్రిస్టు దగ్గరకు తీసుకెళ్లారు. ఆయన మా పిల్లల కంటె కొంచెం పెద్దవారు. కనీసం నా వెర్షన్‌కూడా వినకుండా నాకే క్లాస్ పీకారు మీరు కోరికలు తగ్గించుకోవాలి అని చెప్పి నాకు ఏవో మాత్రలు రాశారు. నాకు ఈ విషయమై చాలా బాధగా ఉంది. నా కోరికలో ఏమైనా తప్పుందా? నా విషయంలో నా భార్యా పిల్లల వైఖరి సరైనదేనంటారా? మీ అభిప్రాయం, సూచనలు, సలహాల కోసం గంపెడంత ఆశతో రాస్తున్నాను.

– ఎన్.ఎస్.ఎన్.మూర్తి, విజయనగరం

మూర్తిగారూ, మీరు రాసిన ప్రశ్నలో ఎక్కడా అశ్లీలత లేదు. మితిమీరిన కోరికలు లేవు. బాధ్యత లేని ప్రవర్తన లేదు. మీరు మీ భార్యతో ప్రేమను, సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు. అవి దొరకక పోవడంతో మీరు ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. వయసు పెరిగినంత మాత్రాన ప్రేమ, జీవిత భాగస్వామితో దగ్గరగా ఉండాలనే భావన పూర్తిగా పోదు. అది సహజమే. అయితే మెనోపాజ్ తర్వాత హార్మోన్లలో ర్పడిన అసమతుల్యత వల్ల ఆమెలో వచ్చిన శారీరక, మానసిక మార్పులను మీరు అర్థం చేసుకోవాలి. అయితే ఆమెది కేవలం మెనోపాజ్ వల్ల వచ్చిన సమస్యగా మాత్రమే చూడలేం. పిల్ల బాధ్యతల కారణంగా మీరిద్దరూ ఇప్పటివరకూ భార్యాభర్తల కంటే తల్లిదండ్రుల్లా ఎక్కువగా జీవించారు. మీ మధ్య మాటలతో పాటు భావోద్వేగ అనుబంధం కూడా తగ్గిపోయింది. ఇప్పుడు పిల్లలు వెళ్లిపోయిన తర్వాత మీరు మళ్లీ భార్యాభర్తలుగా దగ్గరగా ఉండాలని కోరుకుంటున్నారు కానీ మీ భార్య ఇంకా అమ్మ పాత్రలోనే నిలిచిపోవడం వల్ల ఒక భార్య ఇవ్వాల్సిన ప్రేమ, ఆప్యాయతల వంటివి ఆమె పూర్తిగా మరచిపోయింది. ఇప్పుడు ఒక్కసారిగా మీరు అన్నీ ఆశించేటప్పుడ ఆమెకు అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇది చాలా మంది దంపతుల్లో కనిపించే సమస్యే. ఆమెను తప్పు పట్టడం కానీ, నిందించడం కానీ సరైనది కాదు. ఇది కేవలం మాత్రలతో తగ్గిపోయే సమస్య కూడా కాదు. ఆమె వైపు నుంచి కూడా సమస్యను అర్థం చేసుకోవల్సి ఉంటుంది. మీ ఇద్దరూ కలిసి ఒకసారి కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. అక్కడ మీ ఇద్దరూ భద్రంగా, స్వేచ్ఛగా మాట్లాడుకునే వాతావరణాన్ని కల్పిస్తారు. మీ మధ్య ఉన్న అపోహను తొలగించి, ఒక సమతుల్యమైన పరిష్కారం కోసం అందరం కలిసి ప్రయత్నిద్దాం. చివరిగా ఒక మాట... వృద్ధాప్యం అనేది శరీరానికి మాత్రమే, మనసుకు కాదు. అన్ని బరువు బాధ్యతలూ తీరిన తర్వాత భార్యాభర్తలు ఒకరికొకరు దగ్గరయ్యే మంచి సమయం అది. జీవితపు చివరి రోజులు ప్రేమతో అన్యోన్యంగా గడపాల్సిన సమయం అలా అన్నీ మంచిగా జరగాలని కోరుకుందాం!

డా. ఇండ్ల విశాల్ రెడ్డి,
సీనియర్ సైకియాట్రిస్ట్,
విజయవాడ. మీ సమస్యలు, సందేహాలు పంపవలసిన మెయిల్ ఐడీ:
sakshifamily3@gmail.com

● బ్యూటిప్స్

పాలు కారే ముఖానికి...



పాలు తాగడం వల్ల వంటికి బలం వచ్చినట్లే... పాలు పూయడం ద్వారా మేనికి మెరుపు వస్తుంది. ముఖ్యంగా వింటర్‌లో చర్మం పొడిబారిపోతుంది. ఈ కాలంలో చర్మాన్ని తేమగా ఉంచడానికి పచ్చి పాలను మించింది మరొటి లేదు. పాలలో ఉండే విటమిన్ ఎ, డి, ఇతర పోషకాలు పొడిబారి, నిర్జీవంగా మారిన చర్మాన్ని తిరిగి నిగనిగలాడేలా చేయగలవు. ఇందుకోసం నాలుగైదు స్పూన్ల పాలలో రెండు మూడు చిటికల పసుపును కలిపి పేస్ట్‌లా తయారు చేసుకుని ముఖం మీద పూసి, చేతివేళ్ళతో 5 నుంచి 7 నిమిషాల పాటు సున్నితంగా మర్దన చేయండి. ఆరిన తర్వాత గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి. మంచి ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఇలా చేయండి.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో) జనవరి 28న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,74,420	1,68,600	1,67,080	1,68,600	1,71,800	1,67,240
బంగారం (22 క్యారెట్లు)	1,60,468	1,51,400	1,53,150	1,55,940	1,57,320	1,53,300
వెండి	3,82,000	3,72,000	4,00,000	3,72,000	3,73,000	4,00,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

బెంగళూరు ఫైనల్ చేరేందుకు ఆఖరి అవకాశం

వడోదర: ఇరవై రోజులుగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ 'ప్లేఆఫ్స్' రేస్ మజిలీకి చేరింది. ఐదు జట్లలో ఒక్క రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మాత్రమే ప్లేఆఫ్స్‌కు అర్హత సంపాదించింది. వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి పది రోజుల క్రితమే అందలమెక్కిన ఆర్‌సీబీ... నేరుగా ఫైనల్ చేరే అవకాశాన్ని మాత్రం అందిపుచ్చుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ఇటీవల ఢిల్లీ, ముంబై జట్లతో జరిగిన వరుస మ్యాచ్‌ల్లో బెంగళూరు ఓడింది. ఇప్పుడు ఆర్‌సీబీకి మిగిలింది ఆఖరి మ్యాచ్. గురువారం యూపీ వారియర్స్‌తో జరిగే ఈ పోరులో గెలిస్తే లీగ్ నిబంధనల ప్రకారం 'టాప్'లో నిలిచి ఆర్‌సీబీ టీమ్ నేరుగా టైటిల్ వేటలో నిలుస్తుంది. అలాగని ఓడితే అగ్రస్థానం ఉన్నపళంగా చేజారదు. ఎందుకంటే పట్టికలో బెంగళూరు సరసన 10 పాయింట్లు నెగ్గే అర్హత ఒక్క గుజరాత్ జెయింట్స్‌కే ఉంది. కానీ ఈ జట్టు రన్‌రేట్‌లో చాలా వెనుకబడి ఉంది. ఇక ప్రస్తుత మ్యాచ్ యూపీ వారియర్స్‌కే అత్యంత కీలకం. ఇందులో ఓడిపోతే ఇంకో మ్యాచ్ ఉన్నప్పటికీ యూపీ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

రాత్రి 7:30 గంటల నుంచి 'స్టార్‌స్పోర్ట్స్', 'జియో హాట్‌స్టార్'లో ప్రత్యక్ష ప్రసారం

నాలుగోది చేజారె...

వైజాగ్ టి20లో భారత్ పరాజయం • 50 పరుగులతో న్యూజిలాండ్ గెలుపు
శివమ్ దూబే మెరుపులు వృథా • తిరువనంతపురంలో శనివారం చివరి టి20

టి20 సిరీస్‌లో వరుసగా మూడు అద్భుత ప్రదర్శనల తర్వాత భారత జట్టు విశాఖ తీరంలో న్యూజిలాండ్ ముందు తలవంచింది. 216 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తొలి బంతికే అభిషేక్ శర్మ అవుట్‌తో మొదలైన ఇన్నింగ్స్ చివరకు ఓటమితో ముగిసింది. 15 బంతుల అర్ధ సెంచరీతో శివమ్ దూబే పోరాడినా... దురదృష్టవశాత్తూ అతని నిష్క్రమణతో ఓటమి ఖాయమైంది. సీఫెర్ట్, కాన్వే, సాంట్నర్‌ల మెరుగైన ప్రదర్శనతో ఎట్టకేలకు సిరీస్‌లో తొలి గెలుపుతో కివీస్‌కు కాస్త ఊరట దక్కింది.

శివమ్ దూబే

సాక్షి, విశాఖపట్నం: న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌లో టీమిండియాకు తొలి పరాజయం ఎదురైంది. సిరీస్ గెలుచుకున్న తర్వాత బుధవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో జరిగిన నాలుగో మ్యాచ్‌లో కివీస్ 50 పరుగుల తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. టిమ్ సీఫెర్ట్ (36 బంతుల్లో 62; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాన్ కాన్వే (23 బంతుల్లో 44; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 50 బంతుల్లోనే 100 పరుగులు జోడించగా... చివర్లో డరైల్ మిచెల్ (18 బంతుల్లో 39 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిని ప్రదర్శించాడు. అనంతరం భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. శివమ్ దూబే (23 బంతుల్లో 65; 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. రింకూ సింగ్ (39; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. సిరీస్‌లో భారత్ 3–1తో ఆధిక్యంలో ఉండగా, చివరి పోరు శనివారం తిరువనంతపురంలో జరుగుతుంది.

ఓపెనర్ల దూకుడు...

అర్ష్‌దీప్ వేసిన తొలి ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టి కివీస్ ఇన్నింగ్స్‌ను జోరుగా మొదలు పెట్టిన సీఫెర్ట్... హర్షిత్ వేసిన తర్వాతి ఓవర్లో సిక్స్, ఫోర్ బాదాడు. అతడి మరుసటి ఓవర్లో కూడా ఓపెనర్లిద్దరు కలిసి 15 పరుగులు రాబట్టగా... రవి బిష్ణోయ్ తొలి ఓవర్లో కాన్వే 2 ఫోర్లు, సిక్స్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 71 పరుగులకు చేరింది. 25 బంతుల్లో సీఫెర్ట్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే శతక భాగస్వామ్యం తర్వాత కివీస్ 35 బంతుల వ్యవధిలో 37 పరుగులు మాత్రమే చేసి నాలుగు వికెట్లు చేజార్చుకుంది. గ్లెన్ ఫిలిప్స్ (16 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) కొంత దూకుడుగా ఆడగా, చివరి 3 ఓవర్లలో 47 పరుగులు రాబట్టి న్యూజిలాండ్ మెరుగైన స్కోరును అందుకుంది. బుమ్రా వేసిన 19వ ఓవర్లో మిచెల్, హెన్రీ (6 నాటౌట్) కలిసి 2 ఫోర్లు, సిక్స్ సహా మొత్తం 19 పరుగులు సాధించారు.

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సీఫెర్ట్

సాంట్నర్

దూబే సిక్సర్ల జోరు...

భారీ లక్ష్య ఛేదనలో అభిషేక్ శర్మ (0) ఇన్నింగ్స్ తొలి బంతికే వెనుదిరగ్గా... కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (8) కూడా విఫలమయ్యాడు. సామ్సన్ (15 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా భారీ స్కోరు చేయడంలో మళ్లీ విఫలం కాగా, హార్దిక్ పాండ్యా (2) ప్రభావం చూపలేదు. వరుసగా రెండు సిక్సర్లతో తన స్కోరును మొదలు పెట్టిన రింకూ ఆ తర్వాతా కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. రింకూ అవుటైన తర్వాత దూబే మెరుపు షాట్లతో జట్టు విజయంపై ఆశలు రేపాడు. తొలి బంతికే సిక్స్‌తో ఖాతా తెరిచిన దూబే... సోధి ఓవర్లో వరుసగా 2, 4, (వైడ్), 6, 4, 6, 6 బాదడంతో మొత్తం 29 పరుగులు లభించాయి. డఫీ వేసిన తర్వాతి ఓవర్లో కూడా అతను మరో 2 సిక్స్‌లు కొట్టి 15 బంతుల్లోనే అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అయితే దురదృష్టవశాత్తూ అతను రనౌటయ్యాడు. 31 బంతుల్లో 71 పరుగులు చేయాల్సిన స్థితిలో హర్షిత్ కొట్టిన షాట్ బౌలర్ హెన్రీ చేతికి తగిలి నాన్ స్ట్రయికింగ్ ఎండ్‌లో స్టంప్స్‌కు తగిలింది. దాంతో దూబే అవుట్ కావడంతో పాటు భారత్ గెలుపు ఆశలు ముగిశాయి.

సూర్యకుమార్

4 రెండేళ్ల క్రితం టి20 ప్రపంచకప్ సాధించిన తర్వాత భారత జట్టు 40 అంతర్జాతీయ టి20 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగుసార్లు మాత్రమే టీమిండియా ఆలౌటైంది. భారత్‌ను ఆలౌట్ చేసిన జట్లలో జింబాబ్వే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ఉన్నాయి.

2 అంతర్జాతీయ టి20ల్లో 'గోల్డెన్ డక్'గా వెనుదిరగడం అభిషేక్ శర్మకిది రెండోసారి. ఈ భారత క్రికెటర్ల జాబితాలో రోహిత్ శర్మ (3 సార్లు) తొలి స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్, సంజు సామ్సన్, అభిషేక్ శర్మ (2 సార్లు చొప్పున) ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు.

3 అంతర్జాతీయ టి20ల్లో వేగవంతమైన అర్ధ సెంచరీ చేసిన మూడో భారతీయ బ్యాటర్‌గా శివమ్ దూబే (15 బంతుల్లో) నిలిచాడు. తొలి రెండు స్థానాల్లో యువరాజ్ సింగ్ (12 బంతుల్లో), అభిషేక్ శర్మ (14 బంతుల్లో) ఉన్నారు.

4 రింకూ సింగ్ ఈ మ్యాచ్‌లో ఫీల్డర్‌గా 4 క్యాచ్‌లు అందుకొని భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు పట్టిన అజింక్య రహానే రికార్డు (4)ను సమం చేశాడు.

స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) రింకూ (బి) కుల్దీప్ 44; సీఫెర్ట్ (సి) రింకూ (బి) అర్ష్‌దీప్ 62; రచిన్ (సి అండ్ బి) బుమ్రా 2; ఫిలిప్స్ (సి) రింకూ (బి) కుల్దీప్ 24; చాప్‌మన్ (సి) హర్షిత్ (బి) బిష్ణోయ్ 9; మిచెల్ (నాటౌట్) 39; సాంట్నర్ (రనౌట్) 11; ఫోక్స్ (సి) రింకూ (బి) అర్ష్‌దీప్ 13; హెన్రీ (నాటౌట్) 6; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 215. వికెట్ల పతనం:** 1–100, 2–103, 3–126, 4–137, 5–152, 6–163, 7–182. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–33–2, హర్షిత్ 4–0–54–0, బుమ్రా 4–0–38–1, రవి బిష్ణోయ్ 4–0–49–1, కుల్దీప్ యాదవ్ 4–0–39–2.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) కాన్వే (బి) హెన్రీ 0; సామ్సన్ (బి) సాంట్నర్ 24; సూర్యకుమార్ (సి అండ్ బి) డఫీ 8; రింకూ (ఎల్బీ) (బి) ఫోక్స్ 39; పాండ్యా (సి) ఫోక్స్ (బి) సాంట్నర్ 2; దూబే (రనౌట్) 65; హర్షిత్ (సి) రచిన్ (బి) సోధి 9; రవి బిష్ణోయ్ (నాటౌట్) 10; అర్ష్‌దీప్ (సి) సాంట్నర్ (బి) సోధి 0; బుమ్రా (సి) సోధి (బి) సాంట్నర్ 4; కుల్దీప్ (సి) సీఫెర్ట్ (బి) డఫీ 1; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (18.4 ఓవర్లలో ఆలౌట్) 165. వికెట్ల పతనం:** 1–0, 2–9, 3–55, 4–63, 5–82, 6–145, 7–157, 8–157, 9–162, 10–165. **బౌలింగ్:** హెన్రీ 3–0–24–1, డఫీ 3.4–0–33–2, ఫోక్స్ 3–0–29–1, సోధి 4–0–46–2, సాంట్నర్ 4–0–26–3, ఫిలిప్స్ 1–0–7–0.

శ్రియాన్షి బోణీ

బ్యాంకాక్: థాయ్‌లాండ్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ ప్లేయర్లు తరుణ్ మన్నేపల్లి, శ్రియాన్షి వలిశెట్టి శుభారంభం చేశారు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 43వ ర్యాంకర్ తరుణ్ 54 నిమిషాల్లో 22–20, 21–17తో ప్రపంచ 55వ ర్యాంకర్ కాంతాపోన్ వాంగ్‌చరోన్ (థాయ్‌లాండ్)ను ఓడించాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 64వ ర్యాంకర్ శ్రియాన్షి 49 నిమిషాల్లో 14–21, 21–13, 21–19తో ప్రపంచ 45వ ర్యాంకర్ వెన్ యు జాంగ్ (కెనడా)ను బోల్తా కొట్టించింది. మహిళల సింగిల్స్ బరిలో ఉన్న భారత ఇతర క్రీడాకారిణులు రక్షిత శ్రీ, అష్మిత చాలిహా, ఆకర్షి కశ్యప్, అనుపమ, మాళవిక, తస్నిమ్ మీర్, తాన్యా హేమంత్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. రక్షిత శ్రీ 21–18, 13–21, 14–21తో సుపనిద (థాయ్‌లాండ్) చేతిలో, అష్మిత 17–21, 16–21తో దేవిక సిహాగ్ (భారత్) చేతిలో, ఆకర్షి 17–21, 18–21తో హినా అకెచి (జపాన్) చేతిలో, అనుపమ 13–21, 20–22తో పెంగ్ యు వె (చైనీస్ తైపీ) చేతిలో, తస్నిమ్ 9–21, 19–21తో హువాంగ్ యు సున్ (చైనీస్ తైపీ) చేతిలో, తాన్యా11–21, 13–21తో జూలీ జేకబ్సన్ (డెన్మార్క్) చేతిలో, మాళవిక 12–21, 8–21తో ఇషారాణి బారువా (భారత్) చేతిలో ఓడిపోయారు. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత రైజింగ్ స్టార్ అన్‌మోల్ ఖరబ్ 21–12, 21–12తో లో సిన్ యాన్ హ్యాపీ (హాంకాంగ్)పై గెలిచింది. పురుషుల సింగిల్స్‌లో భారత్‌కే చెందిన కిరణ్ జార్జి, మిథున్ మంజునాథ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించగా... మన్‌రాజ్ సింగ్, ప్రియాన్షు రజావత్, శంకర్ ముత్తుస్వామి తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

స్వియాటెక్ అవుట్ | ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పోలాండ్ స్టార్‌కు నిరాశ

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

సుమతి పాత్రలో..?

సాయి పల్లవి

'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో సాయిపల్లవి నటించనున్నారా? అంటే అవుననే సమాధానమే ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలజీ సినిమా 'కల్కి 2898 ఏడీ'. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, దీపికా పదుకోన్, కమల్‌హాసన్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం 2024 జూన్ 27న విడుదలై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. 'కల్కి 2898 ఏడీ' సినిమా రిలీజైనప్పుడే ఈ చిత్రం సీక్వెల్ 'కల్కి 2898 ఏడీ 2'ను మేకర్స్ ప్రకటించిన విషయం గుర్తుండే ఉంటుంది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ సినిమాలో దీపికా పదుకోన్ నటించడం లేదని, ఇటీవల ఓ సందర్భంలో మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. దీంతో కథలో కీలకమైన సుమతి (దీపిక క్యారెక్టర్) పాత్రలో ఎవరు నటించనున్నారనే చర్చ కొన్ని రోజులుగా ఫిల్మ్‌నగర్‌లో జరుగుతోంది. ఆలియా భట్, ప్రియాంకా చోప్రా తదితర కథనాయికల పేర్లు వినిపించాయి. తాజాగా సాయిపల్లవి పేరు తెరపైకి వచ్చింది. మంచి ఎమోషనల్ డెప్త్ ఉన్న 'కల్కి 2898 ఏడీ' చిత్రంలోని సుమతి పాత్రలో దక్షిణాదికి బాగా సుపరిచితురాలైన సాయిపల్లవి నటిస్తే బాగుటుందని మేకర్స్ భావిస్తున్నారట. మరి... 'కల్కి 2'లో సాయిపల్లవి భాగం అవుతారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. మరోవైపు ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభమవుతుందని, ప్రభాస్ కూడా పాల్గొంటారని భోగట్టా. ఈ సీక్వెల్‌ని వచ్చే ఏడాది రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

పవర్‌ఫుల్

శ్రుతీహాసన్

'ఆకాశంలో ఒక తార' సినిమాలో భాగమయ్యారు హీరోయిన్ శ్రుతీహాసన్. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తున్నారు. పవన్ సాధినేని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. కాగా, జనవరి 28న (బుధవారం) శ్రుతీహాసన్ బర్త్ డే. ఈ సందర్భంగా 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో శ్రుతీహాసన్ నటిస్తున్న విషయాన్ని వెల్లడించి, ఈ సినిమా నుంచి ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ''ఈ సినిమా కథలో ఓ కీలక మలుపుకు కారణమైన పాత్రలో శ్రుతీహాసన్ నటిస్తున్నారు. ఆమె ప్రెజెన్స్ పవర్‌ఫుల్‌గా ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది. తెలుగు, మలయాళ తమిళ, హిందీ భాషల్లో ఈ వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

కాలమే తన్నేరా లక్‌ని...

సంతోష్ శోభన్, మానసా వారణాసి

'గాబరా గాబరా సోదరా లైఫ్ మొత్తం ... కాలమే తన్నేరా లక్‌ని ఆమడ దూరం...' అంటూ మొదలవుతుంది 'గాబరా గాబరా' పాట. సంతోష్ శోభన్, మానసా వారణాసి హీరో హీరోయిన్లుగా నటించిన ద్విభాషా (తెలుగు, తమిళం) చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'లోని పాట ఇది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ నిర్మించిన ఈ మ్యూజికల్ రొమాంటిక్ లవ్‌స్టోరీ చిత్రం ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల కానుంది. బుధవారం ఈ సినిమాలోని 'గాబరా గాబరా...' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. 'బంతి భోజనంలో బంతిని వడ్డిస్తారా, చేపను వేపాక చెరువులో వేస్తారా, సంబంధం లేని పనులనే చేస్తున్నాం... సిగ్గే పడకనే, చెత్త చేరింది లోనే' అనే లిరిక్స్‌తో 'గాబరా గాబరా...' పాట సాగుతుంది. సంగీత దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్ స్వరకల్పనలో రాకేందు మౌళి సాహిత్యం అందించిన ఈ పాటను సంతోష్ నారాయణన్ పాడారు.

మొత్తం అడవిలోనే!

క్రితికా సింగ్, కిలారు ప్రేమ్‌చంద్, మిషా నారంగ్, దీక్షిత్ శెట్టి

దీక్షిత్ శెట్టి, క్రితికా సింగ్ నటిస్తున్న చిత్రం 'శబార'. ప్రేమ్‌చంద్ కిలారు దర్శకత్వంలో హర్షిత చదలవాడ, దుర్గా చుంచు, రమాదేవి కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం 'హార్ట్ బీట్ ఆఫ్ శబార' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ– ''నేను నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్'కి మంచి సపోర్ట్ ఇచ్చారు. ఇప్పుడు 'శబార' మూవీని కూడా అలానే సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను. శబార అంటే ప్రపంచం. ప్రేమ్‌చంద్ సృష్టించిన ప్రపంచమిది. కథ మొత్తం అడవిలోనే జరుగుతుంది'' అని తెలిపారు. ప్రేమ్‌చంద్ కిలారు మాట్లాడుతూ– ''మా నాన్న నాకు దేవుడి కంటే ఎక్కువ. అలాంటి నాన్ననే ఎదిరించి సినిమా తీస్తున్నానంటే... ఈ చిత్రం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి'' అని చెప్పారు. ''నన్ను నమ్మి ఇంత మంచి పాత్ర ఇచ్చిన ప్రేమ్‌చంద్‌గారికి ధన్యవాదాలు'' అన్నారు క్రితికా సింగ్. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు మిథున్ ముకుందన్, నటులు రాజీవ్ పిళ్లై, భూషణ్ కల్యాణ్, మోహన్ భగత్, క్యాస్ట్యూమ్ డిజైనర్ సుమయ, ప్రొడక్షన్ డిజైనర్ శివ కామేష్ తదితరులు మాట్లాడారు.

హారర్... థ్రిల్

రాజీవ్ కనకాల

పవన్ తాత, డా. చమిందా వర్మ హీరో హీరోయిన్లుగా పరిచయమవుతున్న చిత్రం 'హ్రీం'. రావూరి రాజేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రం కీలక పాత్రలు పోషించారు. సుజాత మల్లాల సమర్పణలో శివమ్ మీడియా పతాకంపై శివ మల్లాల నిర్మించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఈ సందర్భంగా శివ మల్లాల మాట్లాడుతూ– ''హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రమిది. 'హ్రీం' అంటే ధర్మార్థ కామ మోక్షాలు కలగలిసిన బీజాక్షరం. ఇప్పటివరకు ఎవరూ చెప్పని ఒక వాస్తవ కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. వరంగల్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేశాం. నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా శరవేగంగా జరుగుతున్నాయి'' అని తెలిపారు.

సోల్ ట్రిప్

జగపతిబాబు

జగపతి బాబు, శ్రీకాంత్, అలీ, శివానీ రాజశేఖర్, శివాత్మికా రాజశేఖర్, వర్ష బొల్లమ్మ సోలో ట్రిప్ ప్లాన్ చేసుకున్నారు. వీళ్లతో ఈ ట్రిప్‌ని చేయించింది విజయ్ దాట్ల. 'పోస్టర్, అన్వేషి' వంటి సినిమాలు చేసిన హీరో, నిర్మాత విజయ్ దాట్ల 'సోల్ ట్రిప్' పేరుతో ఓ అడ్వెంచరస్ టాక్ షో చేశారు. రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్ సమర్పణలో విజయ్ దాట్ల ఈ షోని హోస్ట్ చేశారు. తాజాగా ఈ టాక్ షో పోస్టర్‌ను విడుదల చేశారు. ''తెలుగు నటీనటులతో 'సోల్ ట్రిప్' పేరుతో ట్రావెల్ బేస్డ్ అడ్వెంచరస్‌గా ఈ షో ఉంటుంది. మొదటి సీజన్‌లో జగపతిబాబు, శ్రీకాంత్, అలీ, శివానీ రాజశేఖర్, శివాత్మికా రాజశేఖర్, వర్ష బొల్లమ్మ పాల్గొన్నారు. త్వరలో ఓ ఓటీటీ చానెల్‌లో ప్రసారం కానుంది'' అని విజయ్ దాట్ల తెలిపారు.

సమాజానికి సందేశం

వంశీ, సంధ్య

వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ఠ జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించారు. చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ని 'ఉప్పెన, పెద్ది' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా విడుదల చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ–''అంతా కొత్తవాళ్లతో తీసిన సినిమా 'శ్రీ చిదంబరంగారు'. నేటి సమాజానికి అవసరమైన కథ ఇది. చాలామంది యువత చిన్న చిన్న సమస్యలకే ఆత్మహత్య వరకు వెళ్లిపోతున్నారు. మీలోని లోపం మీకు బలం అవ్వాలని చెప్పే కథ ఇది'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అక్షయ్ రామ్ పొడిశెట్టి, సంగీతం: చందు రవి.

హే భగవాన్ నా కెరీర్ బెస్ట్ - సుహాస్

నరేంద్ర రెడ్డి, గోపీ అచ్చర, శివాని, సుహాస్, వంశీ నందిపాటి

సుహాస్, శివానీ నగరం హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'హే భగవాన్'. గోపీ అచ్చర దర్శకత్వంలో బి. నరేంద్ర రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 20న రిలీజ్ కానుంది. నిర్మాత–డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సుహాస్ మాట్లాడుతూ–''నా గత చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో నేను మంచి ఎంటర్‌టైన్‌మెంట్ రోల్ చేశాను. నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉంది'' అని చెప్పారు. ''మా టీజర్ ప్రేక్షకులకు నచ్చిందని అనుకుంటున్నాను. ఫిబ్రవరి 20న మా నిర్మాతకు ఈ సినిమా రూపంలో బ్లాక్‌బస్టర్ ఇవ్వబోతున్నాను'' అని చెప్పారు గోపీ అచ్చర. ''మా మొదటి ప్రయత్నం ఇది. ప్రేక్షకులు సక్సెస్ ఇస్తారనే నమ్మకం ఉంది'' అని పేర్కొన్నారు నరేంద్ర రెడ్డి. ''ఈ సినిమాలో కొత్త సుహాస్‌ను చూస్తారు. ఓ మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. హిట్ సాధిస్తామనే నమ్మకం ఉంది'' అని పేర్కొన్నారు నిర్మాత– పంపిణీదారుడు వంశీ నందిపాటి.

అతి ప్రేమ భయానకం

నిఖిత శ్రీ, జయ శివ

జయ శివ సూర్య హీరోగా నటించిన సినిమా '100డేస్ లవ్‌స్టోరీ'. 'అతి ప్రేమ భయానకం' అనేది ఈ సినిమా క్యాప్షన్. ఈ చిత్రంలో నిఖిత శ్రీ, ఇషా మనోహరి ప్రియ హీరోయిన్లుగా నటించారు. విజయ్ మిత్ర దర్శకత్వంలో పురిపండ. వి. వెంకటరమణ మూర్తి శర్మ నిర్మించిన ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన నిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ–''ప్రేమ మోజులో నేటి యువత తమ జీవితాలను కోల్పోతున్నారు. ఈ పరిస్థితుల్లో యువత మేల్కోవాల్సిన అవసరం ఉంది'' అని చెప్పారు. ''హీరోగా ఈ సినిమా నాకు మంచి పేరు తీసుకొస్తుందనే నమ్మకం ఉంది'' అని చెప్పారు జయ శివ సూర్య. ''అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే చిత్రం ఇది'' అని తెలిపారు విజయ్ మిత్ర. ''మా చిత్రాన్ని ఫిబ్రవరి 13న రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం'' అని తెలిపారు వెంకట రమణ.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲ 487	నిఫ్టీ ▲ 167
82,345	25,343

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	23,810	▼	6
డోజోన్స్	48,994	▼	10
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,167	▼	41
డాక్స్	24,901	▲	6
షాంఘై	4,151	▲	11
నికాయ్	53,359	▲	25

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.89	92.91
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	123.20	127.67
€	యూరో	ఎస్‌బీఐ	106.81	110.85
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	48.00	61.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.13	65.08
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	70.04	73.81
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.56	25.07
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.08	25.35
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.31	14.13

దక్షిణాసియాకు 3,300 కొత్త విమానాలు అవసరం

- అందులో భారత్ వాటా 90 శాతం
- 2044 నాటికి బోయింగ్ అంచనా

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రాబోయే దాదాపు రెండు దశాబ్దాల్లో 2044 నాటికి దక్షిణాసియాలోని ఎయిర్‌లైన్స్‌కి సుమారు 3,300 కొత్త విమానాలు అవసరం కానున్నాయి. ఇందులో భారత్ వాటా దాదాపు 90 శాతం ఉండనుంది. అమెరికన్ విమానాల తయారీ దిగ్గజం బోయింగ్ తమ కమర్షియల్ మార్కెట్ ఔట్‌లుక్ (సీఎంవో)లో ఈ మేరకు అంచనాలు వేసింది. బుధవారమిక్కడ ఏవియేషన్ సదస్సు వింగ్స్ 2026 కార్యక్రమం సందర్భంగా బోయింగ్ ఎండీ (కమర్షియల్ మార్కెటింగ్, యురేషియా, ఇండియన్ సబ్‌కాంటినెంట్) అశ్విన్ నాయుడు ఈ విషయాలు తెలిపారు. 3,300 విమానాల డిమాండ్‌కి సంబంధించి 2,875 చిన్న విమానాలు, 395 పెద్ద విమానాలు ఉండవచ్చని చెప్పారు. ప్రాంతీయంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారత్‌లో విమానాల సంఖ్య వచ్చే 20 ఏళ్లలో నాలుగు రెట్లు పెరగనుందని నాయుడు తెలిపారు. ఇదే సమయంలో భారత్, దక్షిణాసియాలో ప్యాసింజర్ ఎయిర్ ట్రాఫిక్ సగటున 7 శాతం వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మధ్యతరగతి జనాభా, ఆర్థిక వృద్ధి, ఎయిర్‌పోర్టులు, కనెక్టివిటీ పెరుగుతుండటం ఇందుకు దోహదపడుతుందని వివరించారు.

భారీగా సిబ్బంది ..

వచ్చే రెండు దశాబ్దాల్లో ప్రాంతీయంగా విమానయాన సంస్థలకు సుమారు 1,41,000 మంది సిబ్బంది అవసరమవుతారని నాయుడు తెలిపారు. ఇందులో 45,000 మంది పైలట్లు, 45,000 మంది టెక్నీషియన్లు, 51,000 మంది క్యాబిన్ సిబ్బంది ఉంటారని వివరించారు. దక్షిణాసియాలో మెయింటెనెన్స్, రిపేర్, డిజిటల్ సర్వీసులు, శిక్షణ మొదలైన ఏవియేషన్ సర్వీసులపై 195 బిలియన్ డాలర్ల పైగా పెట్టుబడులు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. హైటెక్ తయారీ రంగం, ఈకామర్స్ తదితర రంగాల దన్నుతో ఎయిర్ కార్గో మార్కెట్ గణనీయంగా వృద్ధి చెందనుందని, ఈ నేపథ్యంలో కొత్తవి, కన్వర్ట్ చేసిన ఫ్రైటర్ల సంఖ్య ప్రస్తుత స్థాయి నుంచి అయిదు రెట్లు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు.

వెండి, పసిడి అదే పరుగు..

- రూ. 3.85 లక్షలకు సిల్వర్
- పసిడి @ రూ. 1.71 లక్షలు

న్యూఢిల్లీ: వెండి, పసిడి రేట్లు ఆగకుండా పరుగులు తీస్తూనే ఉన్నాయి. అమెరికన్ డాలరు బలహీనంగా ఉండటం, అంతర్జాతీయ మార్కెట్లలో కొనుగోళ్ల దన్నుతో సరికొత్త రికార్డులు నెలకొల్పుతున్నాయి. తాజాగా బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో వెండి కిలో ధర మరో రూ. 15,000 పెరిగి ఇంకో కొత్త ఆల్ టైం గరిష్టం రూ. 3,85,000కి ఎగిసింది. అటు 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ. 5,000 మేర పెరిగి రూ. 1,71,000కు ఎగిసింది. బంగారం, వెండి రేట్లు పటిష్టంగా ర్యాలీ చేస్తున్నాయని, ప్రతీ రోజు కొత్త గరిష్టాలకు ఎగదోసేందుకు బుల్స్‌కి కొత్త కారణాలు లభిస్తున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. అంతర్జాతీయంగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య పరంగా అనిశ్చితులు మొదలైన అంశాల వల్ల సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండి రేట్లకు రెక్కలొస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకి (31.1 గ్రాములు) 74.57 డాలరు పెరిగి 5,256.35 డాలర్లకు చేరింది. ఇంట్రాడేలో 130.13 డాలర్లు ఎగిసి 5,311.38 డాలర్ల స్థాయిని కూడా తాగింది. అటు సిల్వర్ ధర 0.12 శాతం పెరిగి 112.22 డాలర్లకు చేరింది. అటు ఫ్యూచర్స్ మార్కెట్ కామెక్స్‌లో గోల్డ్ ఏప్రిల్ కాంట్రాక్టు ఒక దశలో దాదాపు 200 డాలర్లు పైగా పెరిగి 5,344.70 డాలర్ల వద్ద ట్రేడయ్యింది. ఇక సిల్వర్ సైతం సుమారు పది డాలర్లకు పైగా పెరిగి ఒక దశలో 116.11 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యింది. దేశీయంగా ఎంసీఎక్స్‌లో ఏప్రిల్ కాంట్రాక్టు రూ. 1,75,848 వద్ద, సిల్వర్ మార్చి కాంట్రాక్టు రూ. 3,85,200 వద్ద ట్రేడయ్యింది. అనిశ్చితికి, టారిఫ్ బెదిరింపులు, ఫెడరల్ రిజర్వ్ స్వతంత్ర ప్రతిపత్తిపై అనుమానాల్లాంటివి భౌగోళిక-రాజకీయ అనిశ్చితికి దారితీస్తూ, సిల్వర్, గోల్డ్ ధరలను ఎగదోస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు.

మారుతీ లాభం ప్లస్

క్యూ3లో రూ. 3,879 కోట్లు

న్యూఢిల్లీ: కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 4 శాతం వృద్ధితో రూ. 3,879 కోట్లను తాకింది. కొత్త కార్మిక చట్టాల అమలుకు చేపట్టిన రూ. 594 కోట్ల వన్ టైమ్ ప్రొవిజన్ ప్రభావం చూపినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 3,727 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా రూ. 38,764 కోట్ల నుంచి రూ. 49,904 కోట్లకు జంప్‌చేసింది. జీఎస్‌టీ సంస్కరణల ప్రభావంతో దేశీ కార్ల మార్కెట్‌లో చిన్న కార్ల నేతృత్వంలో వేగవంత రికవరీ ప్రారంభమైనట్లు కంపెనీ పేర్కొంది. ఈ నేపథ్యంలో క్యూ3లో కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా 5,64,669 యూనిట్లను దేశీయంగా విక్రయించినట్లు వెల్లడించింది. ఈ కాలంలో 1,03,100 యూనిట్ల ఎగుమతులుసహా మొత్తం 6,67,769 వాహనాలు విక్రయించింది. వెరసి ఏప్రిల్–డిసెంబర్ కాలంలోనూ 17,46,504 యూనిట్ల విక్రయాలతో కొత్త రికార్డ్ నెలకొల్పినట్లు కంపెనీ వెల్లడించింది.

మారుతీ షేరు బీఎస్‌ఈలో 2.4 శాతం నష్టంతో రూ. 14,877 వద్ద ముగిసింది.

రెండో రోజూ 'ట్రేడ్ డీల్' లాభాలు

- సెన్సెక్స్ 487 పాయింట్లు ర్యాలీ
- 167 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

ముంబై: ఐరోపా సమాఖ్య(ఈయూ)తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒడంబడిక ఉత్సాహం దేశీయ మార్కెట్లో రెండో రోజూ కొనసాగింది. ఫలితంగా బుధవారం సెన్సెక్స్ 487 పాయింట్లు పెరిగి 82,345 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 167 పాయింట్లు లాభపడి 25,343 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే లాభాలతో మొదలయ్యాయి. ఎఫ్‌ఎంసీజీ, ఫార్మా మినహా అన్ని రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. ఒక దశలో సెన్సెక్స్ 646 పాయింట్లు ఎగసి 82,504 వద్ద, 197 పాయింట్లు దూసుకెళ్లి 25,372 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

- డిసెంబర్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలు మెప్పించడంతో భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ షేరు 9% పెరిగి రూ.453 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 10% పెరిగి రూ.458 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.27,083 కోట్లు పెరిగి రూ.3.31 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ నిఫ్టీల్లో అత్యధికంగా లాభాపడిన షేరు ఇదే.
- ఏషియన్ పెయింట్స్ షేరు 4% నష్టపోయి రూ.2,511 వద్ద స్థిరపడింది. కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావంతో క్యూ3లో నికర లాభం 5% క్షీణత షేరు పతనానికి ప్రధాన కారణమైంది. ఒక దశలో 7% పతనమై రూ.2,451 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. సెన్సెక్స్, నిఫ్టీల్లో అత్యధికంగా నష్టపోయిన షేరు ఇదే.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

వొడాఫోన్‌కు తగ్గిన నష్టాలు	పటిష్టంగానే పారిశ్రామికరంగం

మరోసారి జీవితకాల కనిష్టానికి రూపాయి

డాలర్ మారకంలో రూపాయి విలువ 31 పైసలు క్షీణించి బుధవారం సరికొత్త జీవితకాల కనిష్టం 91.99 వద్ద ముగిసింది. తద్వారా గత శుక్రవారం జీవితకాల కనిష్ఠ ముగింపు (91.90) రికార్డు కనుమరుగైంది. నెలాఖరు కావడంతో దిగుమతిదారులు, హెడ్జర్ల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడం, అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు దేశీయ కరెన్సీ కోతకు కారణమయ్యాయి. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో డాలర్ మారకంలో రూపాయి విలువ 91.60 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. భారత్-ఈయూల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం, అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ పుంజుకోవడంతో ప్రథమార్థంలో 18 పైసలు బలపడి 91.50 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరికి వారం రోజుల్లోనే రెండోసారి జీవితకాల కనిష్టం 91.99 వద్ద ముగిసింది.

గోల్డ్‌లోన్ సూపర్ రన్

- రెండేళ్లలోనే రెట్టింపైన పసిడి రుణాలు
- రూ.15.6 లక్షల కోట్లకు చేరిన బంగారం రుణ మార్కెట్
- ఏడాది కాలంలో 42 శాతం వృద్ధి

ముంబై: బంగారం ధరలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరుగుతుండడం.. వాటి తనఖా రుణాల మార్కెట్ విస్తరణకు అనుకూలిస్తోంది. 2025 నవంబర్ నాటికి రెండేళ్లలో పసిడి రుణాలు రెట్టింపై రూ.15.6 లక్షల కోట్లకు చేరాయి. ధరల పెరుగుదలతో బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు వాటిపై మరింత మొత్తంలో రుణాల మంజూరునకు వీలు కల్పిస్తోంది. 2025 నవంబర్ నాటికి ఏడాది కాలంలో బంగారం తనఖా రుణాలు 42 శాతం పెరిగాయి. 2024 నవంబర్ నాటికి ఏడాది కాలంలో పెరుగుదల 39 శాతంగా ఉంది. దీంతో 2023 నాటికి రుణాల మొత్తం రూ.7.9 లక్షల కోట్లుగా ఉంటే, 2025 నవంబర్ చివరికి రూ.15.6 లక్షల కోట్లకు వృద్ధి చెందింది. మొత్తం రిటైల్ రుణాల్లో పసిడి రుణాల వాటా 9.7 శాతానికి చేరింది. ఏడాది క్రితం ఇది 8.1 శాతంగా ఉంది. ఈ వివరాలను క్రెడిట్ బ్యూరో సంస్థ క్రిఫ్ హైమార్క్ విడుదల చేసింది. పసిడి రుణాల్లో రూ.2.5 లక్షలకు మించినవి మొత్తం రుణాల్లో సగం మేర ఉన్నాయి. 2023 మార్చి నాటికి ఇవి 36.4 శాతంగా ఉన్నాయి. 36 శాతం రుణాలు పురుషులు తీసుకున్నవే.

మరింత వేగవంతం..

2024–25 ఆర్థిక సంవత్సరంలో జారీ అయిన బంగారం రుణాలు, వాటి విలువ 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి 8 నెలల్లోనే అధిగమించడం గమనార్హం. బంగారం రుణాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు 60% వాటాతో ఆధిపత్యం చలాయిస్తున్నాయి. బంగారం రుణ ఆధారిత ఎన్‌బీఎఫ్‌సీల వాటా 8.1%గా ఉంది. బంగారం రుణ ఆస్తుల నాణ్యత మెరుగుపడినట్లు క్రిఫ్ హైమార్క్ తెలిపింది.

దక్షిణాదిలోనే అధికం..

బంగారం రుణాల మార్కెట్ దక్షిణాదిలోనే ఎక్కువగా ఉంది. మూడింట రెండొంతుల బంగారం రుణాలు దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇక పది రాష్ట్రాల పరిధిలోనే 90% రుణాలు ఉండడం గమనార్హం. 2025 నవంబర్‌తో ముగిసిన ఏడాది కాలంలో బంగారం రుణాల్లో 67% వృద్ధి గుజరాత్‌లో నమోదైంది. ఆ తర్వాత కర్ణాటక, మహారాష్ట్రలో 50% వృద్ధి కనిపించింది. బంగారం రుణాలు సకాలంలో చెల్లించని రాష్ట్రాల్లో ఎక్కువగా తమిళనాడు, యూపీ, మహారాష్ట్రలు ఉన్నాయి.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఓసీఎల్‌లో 394 అప్రెంటిస్‌లు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్) పైప్‌లైన్స్ డివిజన్‌కు సంబంధించి ఐదు రీజియన్‌లలో టెక్నికల్/నాన్ టెక్నికల్ ట్రేడుల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 394.
» **పైప్‌లైన్ రీజియన్ల వారీగా ఖాళీలు:** ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్స్–101, వెస్టర్న్ రీజియన్ పైప్‌లైన్స్–136, నార్దరన్ రీజియన్ పైప్‌లైన్స్–54, సదరన్ రీజియన్ పైప్‌లైన్స్–40, సౌత్ ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్స్–63.
» **ట్రేడులు/విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, టీ–ఐ, అసిస్టెంట్ హ్యూమన్ రిసోర్స్, అకౌంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్.
» **అర్హత:** 12వ తరగతి ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 31.01.2026 నాటికి 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హతలు, వైద్య పరీక్షలు, సర్టిఫికేట్‌ల పరిశీలన ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 28.01.2026.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 10.02.2026
» **వెబ్‌సైట్:** https://iocl.com

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో 260 వర్క్‌మెన్ పోస్టులు

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో వర్క్‌మెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 260.
» **విభాగాలు:** షీట్ మెటల్ వర్కర్, వెల్డర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, పెయింటర్, మెషినిస్ట్, క్రేన్ ఆపరేటర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ప్లంబర్, షిప్‌రైట్‌ఉడ్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.23,300.
» **వయసు:** 07.02.2026 నాటికి 45 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 07.02.2026
» **వెబ్‌సైట్:** https://cochinshipyard.in

ఎన్ఐఆర్‌డీపీఆర్, హైదరాబాద్‌లో 98 బిల్డింగ్ కన్సల్టెంట్ పోస్టులు

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్(ఎన్ఐఆర్‌డీపీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో బిల్డింగ్ కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 98
» **పోస్టుల వివరాలు:** సీనియర్ కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్–10, కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్–88.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 31.12.2025 నాటికి 30 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 29.01.2026
» **వెబ్‌సైట్:** http://career.nirdpr.in

తెలుగు విశ్వవిద్యాలయంలో దూరవిద్యా కోర్సుల్లో ప్రవేశాలు

తెలంగాణ రాష్ట్రం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో దూరవిద్యా కేంద్రం ద్వారా పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **కోర్సుల వివరాలు:** పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు.
» **అర్హత:** కోర్సును అనుసరించి ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 31.03.2026
» **ఆలస్య రుసుముతో దరఖాస్తులకు చివరితేది:** 30.04.2026.
» **వెబ్‌సైట్:** https://teluguuniversity.ac.in

సన్నద్ధతతో.. సక్సెస్ దిశగా

» మరికొద్ది రోజుల్లో సివిల్స్ ప్రిలిమ్స్ నోటిఫికేషన్
» ఈ నెల 14నే విడుదల కావల్సిన నోటిఫికేషన్ వాయిదా
» పరీక్ష తేదీ కూడా వాయిదా పడే అవకాశం
» సుదీర్ఘ, స్పష్టమైన ప్రణాళికతోనే సత్ఫలితం

సివిల్స్ ప్రిలిమ్స్-2026

సివిల్స్ ప్రిలిమ్స్–2026 నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉంది. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సహా దాదాపు 20 కేంద్ర సర్వీసుల్లోకి అభ్యర్థుల ఎంపికకు నిర్వహించే ప్రక్రియ ఇది. సాధారణంగా సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ వాయిదా పడదు. కాని ఈసారి ప్రిలిమ్స్ నోటిఫికేషన్ వాయిదా పడింది. ఈ నెల 14నే విడుదల కావల్సిన నోటిఫికేషన్ పరిపాలన కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు నిర్వాహక సంస్థ.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటించింది. మరికొద్ది రోజుల్లోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. సివిల్స్ -2026 ప్రిలిమ్స్ పరీక్ష విధానం, ఇందులో రాణించేందుకు ప్రిపరేషన్ తదితర వివరాలు..

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.. దాదాపు ఏడాదికిపైగా సాగే మూడంచెల ఎంపిక ప్రక్రియ. ఇందులో విజయానికి మూడు నుంచి ఐదేళ్లపాటు తదేక దీక్షతో ప్రిపరేషన్ సాగిస్తుంటారు. అయితే స్పష్టమైన ప్రణాళికతో, పరీక్ష తీరుపై అవగాహనతో తొలిదశలోనే విజయం సాధించొచ్చనేది నిపుణులు, గత విజేతల అభిప్రాయం.

సామర్థ్య స్థాయిపై అంచనా

సివిల్స్ అభ్యర్థులు ముందుగా తమ వ్యక్తిగత సామర్థ్య స్థాయిని అంచనా వేసుకోవాలి. అకడమిక్‌గా తమకున్న నైపుణ్యాలు, బలాలు, బలహీనతలు, సివిల్స్ ప్రిపరేషన్ పరంగా అనుసరించాల్సిన టైం మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై స్పష్టత ఏర్పరచుకోవాలి. వ్యక్తిగత సామర్థ్యంపై అవగాహనతో ప్రిపరేషన్‌కు ఉపక్రమించాలి. పరీక్ష విధానానికి సంబంధించి.. సిలబస్ విశ్లేషణ, వాటిపై పట్టు సాధించేందుకు అందుబాటులో ఉన్న వనరులు (మెటీరియల్, ఇతర అభ్యసన సదుపాయాలు) సేకరించుకోవాలి.

ఆప్షనల్‌పై అవగాహన

ప్రిలిమ్స్ ప్రిపరేషన్ ప్రారంభించే ముందే.. మెయిన్స్‌లో ఎంపిక చేసుకోవాల్సిన ఆప్షనల్‌పైనా స్పష్టత ఏర్పరచుకోవాలి. ఫలితంగా ఇది ప్రిలిమ్స్ ప్రిపరేషన్ సమయంలో కలిసొస్తుంది. కొన్ని ఆప్షనల్ పేపర్ల విషయంలో(పాలిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, సోషియాలజీ) ప్రిలిమ్స్, మెయిన్స్ ఉమ్మడి ప్రిపరేషన్‌కు అవకాశం ఉంటుంది.

నిర్దిష్ట ప్రణాళిక

సివిల్స్ ప్రిపరేషన్‌లో నిర్దిష్ట ప్రణాళికను అనుసరించాలి. పటిష్టమైన సమయ ప్రణాళిక రూపొందించుకోవాలి. ఉద్యోగం చేస్తూ ప్రిపేరవ్వాలనుకునే వారు తమ పని వేళలకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. రోజుకు కనీసం ఆరు నుంచి 8 గంటలు ప్రిపరేషన్‌కు కేటాయించగలగాలి.

సిలబస్ పరిశీలన

సివిల్స్ లక్ష్యాన్ని గట్టిగా నిర్దేశించుకున్న అభ్యర్థులు ముందుగా సిలబస్ ఆసాంతం పరిశీలించాలి. దానికి అనుగుణంగా తమకు అనుకూలంగా, ప్రతికూలంగా ఉన్న అంశాలు/పేపర్లను వేర్వేరుగా ఒక జాబితాలో రూపొందించుకోవాలి. ప్రతికూలంగా భావిస్తున్న అంశాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి. వీలైతే శిక్షణ తీసుకోవడం కొంతమేలు చేస్తుంది. అదే సమయంలో వ్యక్తిగతంగానూ సదరు పేపర్/సబ్జెక్ట్‌లో రాణించేందుకు అవసరమైన, అందుబాటులో ఉన్న సెల్ఫ్ లెర్నింగ్ టూల్స్‌ను వినియోగించుకోవాలి.

ప్రస్తుత నెట్ యుగంలో ప్రతి అంశానికి సంబంధించిన సమాచారం ఒక్క క్లిక్‌తో కళ్ల ముందు ప్రత్యక్షమవుతోంది.

గత పరీక్షల విశ్లేషణ

ప్రిపరేషన్ పరంగా గత ప్రశ్న పత్రాల విశ్లేషణ ఎంతో మేలు చేస్తుంది. కనీసం నాలుగైదు ప్రీవియస్ కొశ్చన్ పేపర్లను పరిశీలించాలి. దీని ఆధారంగా పరీక్షలో అడుగుతున్న ప్రశ్నల తీరు, ఆయా అంశాలకు లభిస్తున్న వెయిటేజీపై అవగాహన ఏర్పడుతుంది. దీనికి అనుగుణంగా తాము ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అంశాలను గుర్తించొచ్చు.

మెటీరియల్ సేకరణ

సిలబస్, గత ప్రశ్న పత్రాల ఆధారంగా పరీక్ష తీరుతెన్నులపై అవగాహన పొందిన తర్వాత మెటీరియల్ సేకరణపై దృష్టి పెట్టాలి. ఆయా పేపర్లు/సబ్జెక్ట్‌లకు సంబంధించి ప్రామాణిక మెటీరియల్‌ను సేకరించుకోవాలి. ఒక్కో సబ్జెక్ట్‌కు కనీసం రెండు పుస్తకాలు చదివే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో చాలా మంది అభ్యర్థులు చేసే పొరపాటు.. ఒకే సబ్జెక్ట్/పేపర్‌కు సంబంధించి నాలుగైదు పుస్తకాలు సేకరించుకోవడం. కానీ ఇది సరైంది కాదనేది నిపుణుల అభిప్రాయం. సిలబస్ పరంగా అన్ని అంశాలు పొందుపర్చిన ఒకట్రెండు ప్రామాణిక పుస్తకాలు చదివితే సరిపోతుందని నిపుణులు, గత టాపర్స్ చెబుతున్నారు.

ముఖ్యమైన అంశాలు

పూర్తి స్థాయి ప్రిపరేషన్ ప్రారంభించిన అభ్యర్థులు ముందుగా పరీక్ష కోణంలో ముఖ్యమైన, అదే విధంగా తమకు క్లిష్టమైన అంశాలపై పట్టు సాధించేలా కృషి చేయాలి. అయితే ఇతర సబ్జెక్ట్‌లు/పేపర్లను విస్మరించకుండా.. ఇదే సమయంలో వాటి ప్రిపరేషన్‌కు కూడా సమయం వెచ్చించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. క్లిష్టమైన, ముఖ్యమైన అంశాల కోసం కొంత ఎక్కువ సమయం కేటాయించాలి. అంతేకాని మిగతా సబ్జెక్ట్‌లను విస్మరించి వీటి కోసమే పూర్తి సమయం వెచ్చించడం సరికాదు.

అనుసంధానంతో ముందుకు

ప్రిలిమ్స్ ప్రిపరేషన్ పరంగా అభ్యర్థులు అనుసంధాన దృక్పథాన్ని అనుసరించాలి. సిలబస్‌లో పోలిక ఉన్న సబ్జెక్ట్‌లను అనుసంధానం చేసుకుంటూ ముందుకు సాగాలి. జాగ్రఫీ–ఎకానమీ, పాలిటీ–ఎకానమీ, కరెంట్ అఫైర్స్–ఎకానమీ, పాలిటీ అంశాల విషయంలో ఈ అప్రోచ్ ఎంతో కలిసొస్తుంది. ఫలితంగా సమయం కూడా ఆదా అవుతుంది. ఒకే సమయంలో రెండు సబ్జెక్ట్‌లపై అవగాహన పొందే అవకాశం లభిస్తుంది.

కరెంట్ అఫైర్స్ ప్రాధాన్యంగా

ఇటీవల కాలంలో ప్రిలిమ్స్ ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే కరెంట్ అఫైర్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. కాబట్టి అభ్యర్థులు తప్పనిసరిగా కరెంట్ అఫైర్స్‌ను నిరంతరం ఫాలో అవ్వాలి.

విశ్లేషణాత్మక అధ్యయనం

ప్రిలిమ్స్ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలోనే నిర్వహిస్తున్నప్పటికీ.. అభ్యర్థులు మాత్రం విశ్లేషణాత్మక దృక్పథంతో అధ్యయనం సాగించాలి. ఫలితంగా అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష కోణంలో అవసరమైన డిస్క్రిప్టివ్ అప్రోచ్ అలవడుతుంది.

ప్రాక్టీస్ చేసుకుంటూ

సివిల్స్ ప్రిపరేషన్‌లో.. అధ్యయనంతోపాటు ప్రాక్టీస్ కూడా ముఖ్యమే అని గుర్తించాలి. సదరు సబ్జెక్ట్‌లోని ముఖ్యాంశాలను నోట్స్ రూపంలో పొందుపరచుకోవాలి. ఇది రివిజన్ సమయంలో ఎంతో ఉపకరిస్తుంది.

ప్రిలిమ్స్+మెయిన్స్

సివిల్స్ అభ్యర్థులు ప్రిలిమ్స్, మెయిన్స్ సిలబస్ అంశాలను ఒకే సమయంలో చదివే వ్యూహం అనుసరించాలి. దాదాపు 70 శాతం సిలబస్ అంశాలు సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలోనూ ఉమ్మడిగా ఉన్నాయి. వీటిని ప్రిలిమ్స్ ప్రిపరేషన్ సమయంలోనే విశ్లేషణాత్మక దృక్పథంతో చదివితే.. మెయిన్స్‌కు కూడా సన్నద్ధత లభిస్తుంది. అయితే ప్రిలిమ్స్‌కు నెల రోజుల ముందు నుంచి మాత్రం పూర్తిగా ప్రిలిమ్స్‌కే సమయం కేటాయించాలి.

చివరి నెల రోజులు రివిజన్

ప్రిలిమ్స్ పరీక్షకు నెల రోజుల ముందు నుంచి పూర్తిగా రివిజన్‌కే సమయం కేటాయించాలి. ఈ వ్యవధిలో కొత్త అంశాలను చదవాలనుకోవడం, అందుకోసం కసరత్తు చేయడం వల్ల లభించే అదనపు ప్రయోజనం అంతంతమాత్రమే. దీనికి బదులుగా రివిజన్‌కు సమయం కేటాయించడం వల్ల అప్పటి వరకు తాము చదివిన అంశాల్లో మరింత పట్టు సాధించే అవకాశం ఉంటుంది.

సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష విధానం

పేపర్	సబ్జెక్ట్	ప్రశ్నలు	మార్కులు
పేపర్–1	జనరల్ స్టడీస్	100	200
పేపర్–2	ఆప్టిట్యూడ్ టెస్ట్	80	200
మొత్తం	మార్కులు		400

- **ఒక్కో పేపర్‌కు లభించే సమయం:** రెండు గంటలు
- **కనీస అర్హత మార్కులు:** పేపర్–2లో 33 శాతం మార్కులతో ఉత్తీర్ణత, పేపర్–1 కనీస అర్హత మార్కులను యూపీఎస్సీ నిర్దేశిస్తుంది. వీటి ఆధారంగా అభ్యర్థులను మెయిన్ ఎగ్జామినేషన్‌కు ఎంపిక చేస్తారు. అయితే తుది ఫలితాల్లో మాత్రం ఈ మార్కులను పరిగణనలోకి తీసుకోరు.

సివిల్స్ ప్రిలిమ్స్–2026 సమాచారం

- **నోటిఫికేషన్ విడుదల:** జనవరి చివరి వారం/ఫిబ్రవరి మొదటి వారం
- **ప్రిలిమ్స్ పరీక్ష తేదీ:** 2026, మే 24
- **అకడమిక్ అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి
- **వయసు:** జనరల్ కేటగిరీకి గరిష్ట వయోపరిమితి 32 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ట వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం: తెలుగు
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: జాగ్రఫీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం: జనరల్ ఇంగ్లిష్

క్లుప్తంగా...

ప్రైవేట్ స్కూల్ బస్సు దగ్ధం
తప్పిన పెను ప్రమాదం

పుట్లూరు: అనంతపురం జిల్లా పుట్లూరు మండలం చింతకుంట సమీపంలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. పుట్లూరులోని శ్రీరామ గ్లోబల్ స్కూల్‌కు చెందిన బస్సు బుధవారం పాఠశాల ముగిసిన తర్వాత 20 మంది విద్యార్థులతో కడవకల్లుకి బయలుదేరింది. చింతకుంట సమీపంలో బస్సు మొరాయించింది. దీంతో విద్యార్థులను మరో వాహనంలో గ్రామానికి తీసుకెళ్లారు. అయితే నిలిచిపోయిన బస్సు నుంచి కాసేపటికే మంటలు చెలరేగి, క్షణాల్లో మొత్తం వ్యాపించాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

1న విద్యారంగ సమస్యలపై ధర్నా

సాక్షి, అమరావతి: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 1న ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేయనున్నట్లు కమిటీ కన్వీనర్ డి.రమేష్ పట్నాయక్ ప్రకటించారు. భాగ్యసామ్య సంఘాలైన ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హృదయ రాజు, చిరంజీవి, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరహరి, రమణయ్యతో సంయుక్తంగా బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా విధానాన్ని తిరోగమనంలో నడిపిస్తున్న ఎన్ఈపీ–2020 విధానాలను రాష్ట్రంలో అమలు చేయకూడదని, విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ ధర్నాలో అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే 25న మహాధర్నా
డీవైఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీలోగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. వచ్చేనెల 15 వరకు అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే 15 నుంచి 20వ తేదీ వరకు కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 25న విజయవాడలో మహాధర్నా చేయాలని, నిరుద్యోగుల శక్తి చూపించాలని నిర్ణయించింది. నిరుద్యోగుల సమస్యలు తీర్చాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ బుధవారం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ముఖ్య అతిథి, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు మాట్లాడుతూ మాటల గారడీలో దిట్ట అయిన సీఎం చంద్రబాబుకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఆయన విధానాలు విరుద్ధంగా ఉంటాయన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప.. ఈ ప్రభుత్వంలో కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్లు లేవన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు యువతను మోసం చేశారని ధ్వజమెత్తారు. డీవైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎం బేటి రామచంద్ర, వివిధ నిరుద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

పాక్ గూఢచారులకు సహకరించిన నిందితుడికి ఐదేళ్ల జైలు

విశాఖ లీగల్: పాకిస్తాన్ గూఢచారులకు సహకరించిన కేసులో కీలక నిందితుడికి ప్రత్యేక ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) కోర్టు ఐదేళ్ల ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసును విశాఖపట్నంలోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం విచారించింది. ఎన్ఐఏ అధికారులు బుధవారం విడుదల చేసిన వివరాల ప్రకారం ... నిందితుడు అల్తాఫ్ హుసేన్ ఘూంచీభాయ్ (షకీల్)పై ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాలను న్యాయస్థానం సమర్థించింది. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా పాకిస్తాన్ గూఢచార సంస్థలతో కలిసి పనిచేశాడని ఎన్ఐఏ అభియోగాలు నిరూపించగలిగింది. దర్యాప్తు ప్రకారం, నిందితుడు భారతీయ మత్స్యకారుల పేర్లపై ఉన్న భారత సిమ్‌కార్డులు, ఓటీపీలను దుర్వినియోగం చేసి, వాటిని పాకిస్తాన్ గూఢచారులకు అందించాడు. ఈ సిమ్ కార్డుల ద్వారా నకిలీ గుర్తింపులతో భారత రక్షణ సిబ్బందిని సంప్రదించి, సున్నితమైన సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష విధించింది. ఈ తీర్పు ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రభుత్వం, న్యాయవ్యవస్థ ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నాయో స్పష్టమవుతోందని ఎన్ఐఏ అధికారులు తెలిపారు.

ఇక చిన్న నోట్ల ఏటీఎంలు!

రూ.10, రూ.20, రూ.50 నోట్లు అందుబాటులో ఉంచడంపై కేంద్రం దృష్టి

ముంబైలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు .. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడంపై త్వరలో నిర్ణయం

సాక్షి, స్పెషల్ డెస్క్

డిజిటల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నా.. ఇప్పటికీ నగదు లావాదేవీలు భారతీయుల దైనందిన జీవితంలో భాగంగానే ఉన్నాయి. చిన్న నోట్లతో ముడిపడిన లావాదేవీలు ఎక్కువగానే జరుగుతున్నాయి. అయితే మార్కెట్లో చిన్న నోట్ల కొరత తీవ్రంగా ఉంది. ఇందుకు పరిష్కారంగా రూ.10, రూ.20 నాణేలను విరివిగా ప్రవేశపెట్టినా జనం నుంచి వీటికి స్పందన అంతంతే ఉంది. ఈ నేపథ్యంలో తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం పలు మార్గాలను అన్వేషిస్తోంది.

ఇళ్లకే పరిమితం అవుతున్న నాణేలు!

తక్కువ విలువ కలిగే కరెన్సీ నోట్ల కొరతకు చెక్ పెట్టేందుకు, అలాగే మన్నికగా ఉంటాయన్న భావనతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొన్నేళ్లుగా రూ.10, రూ.20 కాయిన్స్ వైపు మొగ్గు చూపుతోంది. నోట్లకు అలవాటు పడిన జనం ఈ కాయిన్స్‌ను తీసుకుంటున్నా అవి తిరిగి చలామణి వ్యవస్థలోకి రావడం లేదు. చాలావరకు ఇళ్లకే పరిమితం అవుతున్నాయని ఓ బ్యాంక్ ఉన్నతాధికారి సాక్షికి తెలిపారు. కాగా ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ సమస్యపై దృష్టి సారించింది. రూ.10, రూ.20, రూ.50 నోట్లను జారీ చేయడానికి కొత్త రకమైన ఏటీఎంలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. డిమాండ్‌ను తీర్చడానికి చిన్న కరెన్సీ నోట్లను పెద్ద ఎత్తున ముద్రించాల్సిందిగా ఆర్‌బీఐని కోరాలని భావిస్తోంది. అలాగే పెద్ద నోట్లను డిపాజిట్ చేస్తే చిన్న నోట్లు, నాణేలను ఇచ్చే హైబ్రిడ్ ఏటీఎంలను కూడా ప్రవేశపెట్టనుంది.

పరిశీలనలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరు

తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను పంపిణీ చేసే నమూనా యంత్రాలను ప్రస్తుతం ముంబైలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నారు. ఈ ఏటీఎంలకు ఆమోదముద్ర పడితే వీటిని దేశవ్యాప్తంగా ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వంటి జనం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేస్తారు. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ముంబై శాఖలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరును ఆర్‌బీఐ పరిశీలించింది. ముంబై పైలట్ ఫలితాలను సమీక్షించడంతో పాటు ఆర్‌బీఐ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఏటీఎంలను బ్యాంకుల ద్వారా విస్తృతంగా అందుబాటులోకి తెచ్చే అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చలామణిలో ఉన్న కరెన్సీలో పరిమాణం పరంగా 41.2% వాటా రూ.500 నోట్లదే. విలువలో 86% వాటాతో ఈ పెద్ద నోటు ఆధిపత్యం చెలాయిస్తోంది.

రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50 నోట్లు మొత్తం కరెన్సీలో పరిమాణం పరంగా 38% వాటా ఉంటాయి. విలువలో 3.1% మాత్రమే.

2016 నవంబర్ 4 నాటికి చలామణిలో ఉన్న కరెన్సీ విలువ రూ.17.97 లక్షల కోట్లు. కాగా 2026 జనవరి 9 నాటికి ఇది రూ.39.27 లక్షల కోట్లకు చేరింది.

న్యాయాధికారులూ.. ఏఐతో జాగ్రత్త

- కృత్రిమ మేధస్సు కంటే మానవ మేధస్సుకే ప్రాధాన్యమివ్వండి
- ఏఐ సాధనాల విషయంలో అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండండి
- న్యాయాధికారులకు స్పష్టం చేసిన హైకోర్టు

సాక్షి, అమరావతి: కృత్రిమ మేధస్సు (ఏఐ) అనేది కేవలం సమాచారాన్ని సమకూర్చుకోవడానికి ఉపయోగపడే సాధనం మాత్రమేనని, అది మానవ మేధస్సుకు లేదా సాక్ష్యాలను విశ్లేషించే సామర్థ్యానికి ప్రత్యామ్నాయం కానే కాదని హైకోర్టు స్పష్టం చేసింది. కృత్రిమ మేధస్సు కంటే న్యాయమూర్తి తన మానవ మేధస్సుకే అధిక ప్రాధాన్యమివ్వాలని పేర్కొంది. ఓ సివిల్ వివాదంలో అడ్వొకేట్ కమిషనర్ ఇచ్చిన నివేదికతో విభేదిస్తూ.. ఆ నివేదికను రద్దు చేయాలని గుమ్మడి ఉషారాణి, మరొకరు విజయవాడ కోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని కొట్టేస్తూ విజయవాడ కోర్టు న్యాయాధికారి గత ఏడాది ఆగస్టు 19న ఉత్తర్వులిచ్చారు. అడ్వొకేట్ కమిషనర్ నివేదిక కేవలం సాక్ష్యం మాత్రమేనని, దానిపై అభ్యంతరం ఉంటే ట్రయల్ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్‌లో తేల్చుకోవాలని ఆ న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో నాలుగు తీర్పులను ఉదహరించారు. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ గుమ్మడి ఉషారాణి, మరొకరు హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి విచారణ జరిపారు. ముఖ్యంగా కింది కోర్టులు తమ తీర్పుల విషయంలో ఏఐ సాధనాలను ఉపయోగించే సందర్భాల్లో అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని హైకోర్టు న్యాయమూర్తి చెప్పారు. ఏఐ ఇచ్చే సమాచారాన్ని యథాతథంగా తీసుకోకుండా న్యాయాధికారులు తమ విచక్షణను, న్యాయపరమైన ఆలోచనను ఉపయోగించి నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తీర్పులు లేదా ఉత్తర్వులు ఎప్పుడూ చట్టపరమైన సూత్రాల ఆధారంగా ఉండాలే తప్ప, ఏఐ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఉండకూడదని తేల్చిచెప్పారు. న్యాయ పరిశోధన కోసం ఏఐను ఉపయోగించే వారు, అది అందించే సమాచారాన్ని, తీర్పులను అత్యంత జాగ్రత్తగా, కఠినంగా పరిశీలించాలని సూచించారు. 'ఏఐ సాధనాలు పైకి నమ్మకంగా, ప్రభావవంతంగా కనిపించే సమాధానాలు ఇవ్వగలిగినా అవి వాస్తవంగా, చట్టపరంగా తప్పయ్యే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో ఏఐ అసలు ఉనికిలో లేని తీర్పులను సృష్టించడంతోపాటు సమస్యకు సంబంధం లేని తీర్పులను తప్పుగా అన్వయించవచ్చు. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. కృత్రిమ మేధస్సు వల్ల గోప్యతకు భంగం కలగడంతో పాటు న్యాయ వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసం దెబ్బతింటుంది' అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

అందుకే.. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేం

'ప్రస్తుత కేసులో కింది కోర్టు న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో ఏఐ సాధనాన్ని ఉపయోగించి ప్రస్తావించిన తీర్పులు అసలు ఉనికిలోనే లేవు. కానీ.. ఆ న్యాయాధికారి ఆ కేసుకు చట్టబద్ధమైన న్యాయ సూత్రాన్ని మాత్రం సక్రమంగానే అన్వయించారు. సీపీసీ ప్రకారం అడ్వొకేట్ కమిషనర్ నివేదిక కేవలం ఒక సాక్ష్యం మాత్రమేనని, దానిపై అభ్యంతరాలుంటే ట్రయల్ సమయంలో క్రాస్ ఎగ్జామినేషన్ ద్వారా తేల్చుకోవచ్చని ఆ న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో చెప్పారు. ఈ నేపథ్యంలో కమిషనర్ నివేదికను కొట్టివేయాల్సిన అవసరం లేదని కూడా ఆ న్యాయాధికారి చెప్పారు. ఇదే చట్టబద్ధమైన న్యాయసూత్రం. దీనిని ఆ న్యాయాధికారి ఈ కేసుకు సరైన రీతిలో అన్వయింప చేశారు. ప్రస్తుత కేసులో కింది కోర్టు ఉత్తర్వుల్లో చట్టపరమైన లోపం గానీ, న్యాయపరిధి ఉల్లంఘన గానీ లేనే లేదు. అందువల్ల ఆ ఉత్తర్వుల్లో మేం ఏ రకంగానూ జోక్యం చేసుకోలేం' అని తేల్చి చెప్పారు. ఉషారాణి, మరొకరు దాఖలు చేసిన సివిల్ రివిజన్ పిటిషన్ (సీఆర్‌పీ)ను కొట్టేస్తున్నట్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ ఇటీవల తీర్పు వెలువరించారు.

ఏడీ పోస్టుల ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబిల్డ్, ట్రాన్స్ జెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ సర్వీసెస్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు తాత్కాలిక ఎంపిక జాబితాను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఫలితాలను https://psc.ap.gov.inలో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది.

ఎట్టకేలకు గ్రూప్–2 ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఏపీపీఎస్సీ గ్రూప్–2 ఫలితాలను బుధవారం తెల్లవారుజామున విడుదల చేశారు. మొత్తం 905 పోస్టులకు 891 పోస్టుల రిజల్ట్స్ ప్రకటించారు. స్పోర్ట్స్ కోటాపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండడంతో రెండు పోస్టులకు ఫలితాలు ఇవ్వలేదు. దివ్యాంగులు, స్పెషల్ కేటగిరీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లేక ఆ కేటగిరీ పోస్టుల ఫలితాలను కూడా నిలిపివేశారు.

గత ప్రభుత్వంలో నోటిఫికేషన్

గత ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో గ్రూప్–2 నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 ఫిబ్రవరి 25న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. చెప్పిన ప్రకారమే నెల రోజుల్లో ఫలితాలు ప్రకటించింది. అనంతరం 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసి మేలో మెయిన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో నాటి ప్రతిపక్ష టీడీపీ నాయకులు కొందరు అభ్యర్థులతో హైకోర్టులో పరీక్షలపై పిటిషన్లు వేయించారు. వైఎస్ జగన్ ప్రభుత్వానికి యువతలో మంచి పేరు వస్తుందన్న అక్కసుతో పిటిషన్లు వేయించి నిరుద్యోగులను నైరాశ్యంలోకి నెట్టేశారు. దాంతో 2024 మే/జూన్‌లో జరగాల్సిన మెయిన్స్ పరీక్షలకు బ్రేకులు పడ్డాయి. ఎన్నికలు పూర్తయిన తర్వాత అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం అడ్డంకులు తొలగించి పరీక్ష పెడతారని అభ్యర్థులు ఆశపడ్డారు. అయితే అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం రాగానే ఏపీపీఎస్సీని అస్తవ్యస్తం చేసింది. అనేక రకాల డ్రామాల నడుమ ఏడాది తర్వాత 2025 ఫిబ్రవరి 23న గ్రూప్–2 మెయిన్స్ నిర్వహించారు. గత నెలలో సర్టిఫికెట్ల పరిశీలన, కంప్యూటర్ నైపుణ్య పరీక్షలు పూర్తి చేశారు. తాజాగా బుధవారం తెల్లవారుజామున ఫలితాలు విడుదల చేశారు.

వృద్ధురాలి నుంచి రూ.52 లక్షలు కాజేసిన సైబరాసురులు

తిరుపతి క్రైమ్: సైబర్ నేరస్తులు 66 ఏళ్ల వృద్ధురాలి నుంచి రూ.52 లక్షలు కాజేసిన ఘటన తిరుపతి నగరంలోని అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని ఆర్‌సీ నగర్‌లో నివాసముంటున్న సాయి వర్మ అనే వృద్ధురాలిని ఈ నెల 4న న్యూరో క్యాపిటల్ నెట్ అనే టెలిగ్రామ్ చానల్ ద్వారా ఓ గుర్తు తెలియని వ్యక్తి సంప్రదించాడు. తాము స్టాక్ మార్కెట్ నిపుణులమని పరిచయం చేసుకుని ఐపీఓ ఆధారిత షేర్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించాడు. ప్రారంభంలో నమ్మకం కలిగించే ఉద్దేశంతో వృద్ధురాలి నుంచి రూ.20 వేలు అకౌంట్‌కు జమ చేయించుకుని రూ.25 వేలు ఆమెకు తిరిగి జమ చేశాడు. లాభాలు బాగా వస్తున్నాయని వృద్ధురాలు బలంగా నమ్మడంతో అకౌంట్‌లో ఉన్న రూ.52.13 లక్షలను మోసగాళ్లకు ఆర్‌టీజీఎస్ ద్వారా పంపింది. తర్వాత ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో సుమారు రూ.50 లక్షల లాభం చూపించినప్పటికీ ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసే ప్రయత్నం చేయగా.. వారు ఇప్పుడే రాదని తిరిగి పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. దీంతో ఆమెకు అనుమానం రావడంతో నకిలీ వెబ్‌సైట్‌గా గుర్తించి, 1930కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అలిపిరి సీఐ రామకిషోర్ తెలిపారు.

పేరుకుపోతున్న బకాయిలు

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల మేర పెండింగ్

- రూ.500 కోట్ల మేర మందులు, సర్జికల్స్ సరఫరా చేసిన కంపెనీలకు బాబు ప్రభుత్వం మొండిచేయి
- బిల్లులు ఇవ్వకపోతే పరికరాలు సరఫరా చేయలేమని కంపెనీల హెచ్చరిక

సాక్షి, అమరావతి: ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన వైద్యశాఖను ప్రభుత్వం అస్తవ్యస్తం చేస్తోంది. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల మేర బకాయిలు చెల్లించకుండా పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. మరోవైపు ప్రభుత్వాస్పత్రులకు మందులు, సర్జికల్స్, వైద్య పరికరాలు సరఫరా చేసిన కంపెనీలకు ప్రభుత్వం నిధులు విదల్చడం లేదు. రూ.వందల కోట్ల బిల్లులను కనీసం ప్రాసెస్ చేయకుండా ఏపీఎంఎస్ఐడీసీ స్థాయిలోనే తొక్కి పెట్టేస్తున్నారు. దీంతో మందులు, సర్జికల్స్ సరఫరా చేయలేమంటూ కంపెనీలు చేతులెత్తేస్తున్నాయి. ప్రభుత్వం కంపెనీలకు ఏకంగా రూ.500 కోట్ల మేర బకాయి పడినట్టు తెలుస్తోంది. ఆ బిల్లులను రాబట్టుకోవడం కోసం సరఫరాదారులు వైద్య, ఆర్థిక, శాఖలతో పాటు 'ముఖ్య'నేత కార్యాలయంలోని ఉన్నతాధికారులను ప్రాధేయపడుతున్నప్పటికీ నిధులు మాత్రం రావడం లేదు. మొత్తం పెండింగ్ బిల్లుల్లో రూ.200 కోట్ల మేర ఇప్పటికే ఎంఎస్ఐడీసీ నుంచి ప్రాసెస్ చేసి సీఎఫ్ఎంఎస్‌కు ఎక్కించారు. రూ.150 కోట్ల మేర నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం) బిల్లులు ఆగిపోయాయి. మరో రూ.150 కోట్ల మేర బిల్లులు పూర్తిస్థాయిలో ప్రాసెస్‌కు నోచుకోవడం లేదు. ఇంత పెద్దమొత్తంలో బిల్లులు నిలిచిపోవడంతో నాలుగో క్వార్టర్ సరఫరా చేయలేమని ఇప్పటికే పలు కంపెనీలు అధికారులకు తెగేసి చెప్పినట్టు సమాచారం. గత కొద్ది నెలలుగా బాబు గద్దెనెక్కిన నాటి నుంచి ప్రభుత్వాస్పత్రులను మందులు, సర్జికల్స్ కొరత వేధిస్తోంది. నిబంధనల మేరకు ఉండాల్సిన అన్ని మందులు, సర్జికల్స్ అందుబాటులో ఉండడం లేదు.

మందులు బయట నుంచి తెచ్చుకోవాలట..

ఈ నేపథ్యంలో మందులు, సర్జికల్స్ బయట కొనుక్కోవాలని రోగులకు సిబ్బంది చీటీలు రాసిస్తున్నారు. గత నెలలో ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలోనూ డీఎంఈ ఆస్పత్రుల్లో వైద్యులు రాసిచ్చిన మందులు ఉచితంగా ఇవ్వలేదని దాదాపు 40 శాతం మేర రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇంత దుర్భర పరిస్థితులు ఉంటే సరఫరా అయిన అరకొర మందులకు కూడా ప్రభుత్వం కంపెనీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం లేదు. అంతేకాకుండా ప్రభుత్వాస్పత్రులకు కూడా ఆరోగ్యశ్రీ నిధులను చెల్లించకపోవడంతో జీజీహెచ్‌లలో పరిస్థితి దారుణంగా మారింది. ప్రభుత్వం సరఫరా చేయని మందులను జీజీహెచ్‌లకు వచ్చే ఆరోగ్యశ్రీ నిధులతో కొనుగోలు చేస్తుంటారు. ఆ నిధులను చెల్లించకపోవడంతో ఆస్పత్రులకు సైతం మందులు, సర్జికల్స్ ఇవ్వలేమని కంపెనీలు తేల్చి చెప్పేస్తున్నాయి.

గీతం యూనివర్సిటీ ఓ దోపిడీ సంస్థ

- రూ.5 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆ సంస్థకు ఎలా ఇస్తారు?
- దీనిపై ఇతర రాజకీయ పార్టీలతో కలిసి పోరాడతాం
- విశాఖలో చంద్రబాబు కుటుంబం భూ దోపిడీ
- శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

డాబా గార్డెన్స్ (విశాఖ): రూ.ఐదు వేల కోట్ల విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతం విద్యాసంస్థలకు అప్పగించాలన్న ప్రతిపాదనను రద్దు చేయాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్‌కు, మేయర్‌కు వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం వినతి పత్రం అందజేశారు. శాసనమండలిలో విపక్షనేత, వైఎస్సార్‌సీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, కార్పొరేటర్లు, పార్టీ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. గీతం యూనివర్సిటీ ఓ దోపిడీ సంస్థ అని ఆరోపించారు. విశాఖలో సీఎం చంద్రబాబు కుటుంబం భూ దోపిడీకి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తూ.. 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గీతం విద్యాసంస్థలకు ఆ భూమిని అడ్డగోలుగా రెగ్యులరైజ్ చేయడానికి సిద్ధమైన ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పు పట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఇతర రాజకీయ పార్టీలు, మేధావులతో కలిసి పోరాడుతామని చెప్పారు. గీతం కబ్జాలో ఉన్న భూములను గురువారం వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి పరిశీలిస్తామని, 30న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ భూమి రెగ్యులరైజ్ చేయాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని చెప్పారు.

'స్పీడ్ ఆఫ్ డూయింగ్' అంటే ఇదేనా!

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే విశాఖలో రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు దోచుకోవడంలో స్పీడా అని బొత్స ప్రశ్నించారు. కూటమిలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ నేతలతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కూడా దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ తరచూ నీతి ప్రవచనాలు చెబుతుంటారని, రూ.5వేల కోట్ల ప్రభుత్వ భూమిని దోచుకోవడం నీతివంతమైన పాలనా అనే దానికి పవన్‌కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు బొత్స స్పందిస్తూ.. గతంలో విశాఖ భూ దోపిడీపై వేసిన సిట్‌ను మరోసారి ఓపెన్ చేయాలని కోరుతున్నామన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఈ సిట్‌ని ఏర్పాటు చేశారని, తిరిగి టీడీపీ హయాంలోనే దాన్ని పూర్తి చేయాలని కోరుతున్నామని చెప్పారు. కొత్త పరిశ్రమలకు భూమిలివ్వడం సాధారణ విషయమే అయినా.. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న గీతం ఓ దోపిడీ సంస్థ అని, అలాంటి సంస్థ కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని తిరిగి వారికి ఎలా రెగ్యులరైజ్ చేస్తారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మాట్లాడుతూ.. ఈ భూ కేటాయింపులు అన్యాయమని, విశాఖ ఎంపీ భరత్‌కు చెందిన గీతం విద్యాసంస్థల ఆక్రమణలో ఉన్న భూమిని వారికి రెగ్యులరైజ్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. విశాఖలో భూ దోపిడీపై మేధావులు, విద్యావంతులు ఆలోచించాలన్నారు. దీనిపై తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు.

నెడ్‌క్యాప్‌కు 73.41 ఎకరాల దేవుడి భూమి

30 ఏళ్లకు లీజుకిస్తూ ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఫీడర్ లెవల్ సోలరైజేషన్ (ఎఫ్ఎల్ఎస్) పథకంలో భాగంగా సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు చిత్తూరు జిల్లాలోని యడమర్రి, తవనంపల్లె, రామకుప్పం మండలాల్లోని మూడు గ్రామాల పరిధిలో వివిధ ఆలయాలకు సంబంధించిన 73.41 ఎకరాల దేవుడి భూములను నేషనల్ రెనెవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (నెడ్‌క్యాప్)కు 30 ఏళ్లకు లీజుకిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎకరాకు ఏడాదికి రూ.30 వేల చొప్పున లీజు ధరను నిర్ణయించి, ప్రతీ రెండేళ్లకు ఐదు శాతం చొప్పున లీజు మొత్తం పెంచునున్నట్టు ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మాన్సాస్ ట్రస్టుకు సీజీఎఫ్ వసూలు నుంచి మినహాయింపు

విజయనగరం జిల్లాలోని మాన్సాస్ ట్రస్టుకు దేవదాయ శాఖ చట్టంలోని సెక్షన్ 65, 70, 161 నిబంధనల నుంచి పదేళ్ల పాటు మినహాయింపునిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా నిబంధనల ప్రకారం ఇక నుంచి మాన్సాస్ ట్రస్టు దేవదాయ శాఖ ఎండోమెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఫండ్, కామన్ గుడ్ ఫండ్, అర్చక వెల్ఫేర్ ఫండ్‌కు చెల్లింపులు జరపాల్సిన అవసరం ఉండదు. దేవదాయ శాఖకు చెల్లించాల్సిన పాత బకాయిలను సైతం రద్దు చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దేవదాయ శాఖ ఏడీసీ - 1గానూ రామచంద్రమోహనే

దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రస్తుతం అదనపు కమిషనర్(ఏడీసీ) – 1గా పదవీ విరమణ చేస్తున్న చంద్రకుమార్ స్థానంలో ప్రస్తుతం దేవదాయ శాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న రామచంద్రమోహన్‌నే ప్రభుత్వం నియమించింది. దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఏడీసీ – 2గా పనిచేస్తున్న రామచంద్రమోహన్ గత ఏడాది కాలంగా పూర్తి స్థాయి అదనపు బాధ్యతల్లో కమిషనర్‌గా కొనసాగుతుండగా.. తాజాగా ఏడీసీ –1గానూ ఆయననే ఇన్‌చార్జిగా నియమించడంతో ప్రస్తుతం కమిషనర్ కార్యాలయంలో అత్యున్నత మూడు పోస్టుల్లోనూ ఒక్కరే పనిచేస్తున్నట్టు అయింది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

ఏపీహెచ్ఐఎంఎస్ కోసం టెక్నికల్ కమిటీ

సాక్షి, అమరావతి: ఏపీ ఉద్యాన సమాచార, నిర్వహణ వ్యవస్థ(ఏపీహెచ్ఐఎంఎస్)ను అభివృద్ధి చేసేందుకు టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేస్తూ వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ బుధవారం ఉత్తర్వు లిచ్చారు. ఉద్యాన శాఖకు సంబంధించి టెండర్లు దక్కించుకున్న సంస్థ ఇటీవల చేపట్టే సమయంలో ర్యాపిడ్ఎస్ పద్ధతిలో ఆర్ఎఫ్‌పీ డాక్యుమెంట్స్, ప్రీ క్వాలిఫికేషన్ అండ్ టెక్నికల్ ఎవాల్యుయేషన్, టెండర్ దారుల ప్రజెంటేషన్స్, ఎల్-1 బిడ్డర్స్ ఎంపిక వంటి కార్యకలాపాలను పది మందితో ఏర్పాటు చేసిన ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

వింగ్స్ ఇండియాలో ఏపీ స్టాల్

సాక్షి, అమరావతి: హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2026 వైమానిక ప్రదర్శనలో రాష్ట్ర విమానయాన రంగంలో పెట్టుబడి పెట్టడానికి ఉన్న అవకాశాలను వివరించడానికి ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసింది. ఈ స్టాల్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు.

కార్మిక చట్టాలు మెరుగ్గా అమలు

కార్మికశాఖ కమిషనర్ గంధం చంద్రుడు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొత్త కార్మిక చట్టాలను మెరుగ్గా అమలు చేస్తామని కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడు తెలిపారు. కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంతీయ సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పారదర్శక, వేగవంతమైన సేవలే లక్ష్యంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేపడుతున్నామన్నారు. మొబైల్ యాప్‌లో మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల పనివేళల నమోదు, భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్, ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామన్నారు.

కోకో ధరల కోసం కమిటీ

సాక్షి, అమరావతి : కోకోధరలను నిర్ణయించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యానశాఖ డైరెక్టర్ చైర్మన్‌గా, అదనపు డైరెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీ అధికారిక సభ్యులుగా డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ వీసీ, సీపీసీ ఆర్ఐ (కాసర్గోడ్) డైరెక్టరును నియమించారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌గా సీపీసీఆర్ఐ మాజీ డైరెక్టర్ పి.చౌడప్ప, కోకో చాక్లెట్ రంగ నిపుణుడు నితిన్ చోర్డియాతో పాటు మార్కెటింగ్ శాఖ కమిషనర్, మార్క్‌ఫెడ్ ఎండీ, ఏపీ సూక్ష్మ సేద్యం ప్రాజెక్టు ఆఫీసర్, పండ్ల విభాగం జాయింట్ డైరెక్టర్, విజయరాయి ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ సైంటిస్ట్, ఏలూరు ఉద్యాన శాఖ జిల్లాఅధికారి, కాంపో, ఆయిల్ పామ్, కోకో ప్రాసెసర్స్, ఆదర్శ రైతులను సభ్యులుగా నియమించారు.

గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన పుస్తకాలు

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన పుస్తక ప్రమురణలను అందించేందుకు ఎమెస్కో సంస్థ ముందుకొచ్చింది. ఎమెస్కో విజయకుమార్ సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ విషయాన్ని తెలియజేశారు. పుస్తకాల జాబితాను సీఎంకు విజయకుమార్ అందించారు.

సినీ నటి కృష్ణవేణి జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

సాక్షి, అమరావతి: దివంగత సినీ నటి కృష్ణవేణి జీవిత చరిత్ర 'మీర్జాపురం రాణీ-కృష్ణవేణి' అనే పేరుతో సీనియర్ జర్నలిస్ట్ భగీరథ రాసిన పుస్తకాన్ని సీఎం చంద్రబాబు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. నటి, గాయని స్టూడియో అధినేత అయిన కృష్ణవేణి జీవితం ఈ తరం వారికి మార్గదర్శకం అని సీఎం కొనియాడారు.

కాఫీకల్లోతు కష్టాలు

పల్పింగ్ కేంద్రాల వద్ద పనులు

ఆర్వీనగర్‌లోని ఏపీఎఫ్‌డీసీ డివిజన్ కార్యాలయం

అగ్రగామి సంస్థగా ఉన్న ఏపీఎఫ్‌డీసీ నష్టాలబాట పట్టింది. విశాఖ రీజియన్ పరిధిలో ఈ సంస్థకు 4,010 హెక్టార్ల విస్తీర్ణంలో కాఫీ తోటలున్నాయి. పర్యవేక్షణ లోపం, ప్రభుత్వం నుంచి సాయం అందకపోవడం తదితర కారణాలతో గడ్డుపరిస్థితులు ఏర్పడ్డాయి. ఏటా కొన్ని వేలాది మందికి ఉపాధి కల్పించే ఈ సంస్థకు 2006 నుంచి కష్టాలు మొదలయ్యాయి.

- తోటల్లో ఏటా తగ్గుతున్న దిగుబడులు
- నియామకాలు లేక తగ్గిన సిబ్బంది
- పర్యవేక్షణ లేక పెరుగుతున్న దొంగతనాలు
- ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఏపీఎఫ్‌డీసీ

గూడెంకొత్తవీధి: కాఫీ పేరు వినగానే ఒకప్పుడు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(ఏపీఎఫ్‌డీసీ) గుర్తుకు వచ్చేది. సుమారు నాలుగు వేల హెక్టార్ల విస్తీర్ణంలో కాఫీ తోటలు.. అంతర పంటగా మిరియాలు, వేలాదిమందికి తోటల్లో ఉపాధి..ఆరులక్షల పనిదినాలు.. రూ.20కోట్లకు పైగా లావాదేవీలు ఇలా కళకళలాడుతూ ఉండే సంస్థ గత కొన్నేళ్లుగా గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటోంది.

2006 నుంచి తిరోగమనం

గతంలో ఒక వెలుగువెలిగిన ఏపీఎఫ్‌డీసీకి 2006నుంచి కష్టాలు మొదలయ్యాయి. ఆ సమయంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండటంతో వారు అల్లూరి జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో ఏపీఎఫ్‌డీసీ ఆధీనంలో ఉన్న కాఫీ తోటలను స్వాధీనం చేసుకుని గిరిజనులకు పంచిపెట్టారు. సంస్థకు చెందిన పల్పింగ్ యూనిట్లు, యార్డులు, గోదాములు వంటి వాటిని పేల్చివేశారు. సంస్థకు చెందిన ఒక రేంజి అధికారిని కాల్చి చంపారు. ఈఘటనలన్నీ సంస్థకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టాయి. ఆ తరువాత కాలంలో హుద్‌హుద్ తుపాను సంస్థను నిండాముంచింది. తోటల్లో అనేక చెట్లు నేలకూలడంతో సంస్థ దిగుబడులను పూర్తిగా కోల్పోయింది.

కార్పొరేషన్‌గా ఉన్న ఈ సంస్థకు ప్రభుత్వం తరఫు నుంచి సాయం అందడం లేదు. సిబ్బంది నియామకాలు లేకపోవడం, తోటలపై పర్యవేక్షణ లోపం, తోటల్లో దొంగతనాలు పెరిగిపోవడం, దిగుబడులు తగ్గడం వంటి అనేక కారణాలు సంస్థ మనుగడను ప్రశ్నార్థకంగా చేశాయి.

తగ్గుతున్న దిగుబడులు

సంస్థకు చెందిన తోటల్లో దిగుబడులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 2022-23లో 200 మెట్రిక్ టన్నుల దిగుబడి రాగా, 2023-24లో 140 మెట్రిక్ టన్నుల దిగుబడులే వచ్చాయి. 2024-25లో 190 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఈఏడాది ఇది మరింత తగ్గి 170 మెట్రిక్ టన్నులకు మించి దిగుబడులు వచ్చే అవకాశం కనిపించడం లేదని సంస్థ అధికారులే చెబుతున్నారు.

పెరుగుతున్న దొంగతనాలు

అల్లూరి జిల్లా వ్యాప్తంగా సుమారు 2.50 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలు సాగులో ఉన్నాయి. రానున్న రోజుల్లో మరో లక్ష ఎకరాల్లో తోటల విస్తరణకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈనేపథ్యంలో రైతుల తోటల విస్తీర్ణం పెరగడం వల్ల ఆ పక్కనే ఉన్న సంస్థకు చెందిన తోటల్లో ఫలసాయం దొంగల పాలవుతోంది. తోటల పర్యవేక్షణకు సిబ్బంది ఉండటం లేదు. పదవీ విరమణ పొందడంతో సంస్థలో ఉద్యోగాలన్నీ ఖాళీ అయ్యాయి.క్షేత్రస్థాయి సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడం వల్ల తోటలపై పర్యవేక్షణ కరవై దొంగతనాలను నియంత్రించ లేకపోతున్నారు.

ధరల పెరుగుదలతో కాస్త ఊరట

ఏపీఎఫ్‌డీసీ సంస్థ దిగుబడుల విషయంలో వెనకబడినా నాణ్యత, ధరల విషయంలో ముందుంటోంది. సంస్థకు చెందిన కాఫీకి అంతర్జాతీయ మార్కెట్‌లో కిలోకు సగటున రూ.600 వరకూ ధర లభిస్తోంది. దీని వల్ల కొంతమేర ఆర్థిక కష్టాలనుంచి గట్టెక్కుతోంది. ఈసంస్థకు నర్సీపట్నంలో కాఫీ శుద్ధికర్మాగారం ఉంది. రాజమహేంద్రవరం, నెల్లూరు ప్రాంతాల్లో జీడిమామిడి, వెదురు, యూకలిప్టస్ తోటలున్నాయి. వాటితో వచ్చిన లాభాలతో సంస్థ మనుగడ సాగిస్తోంది.

నెరవేరని హామీలు

ఇటీవల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కాఫీ కార్మికులు కొద్దిరోజులపాటు విధులను బహిష్కరించారు. సంస్థ అధికారులతో పలుమార్లు చర్చలు జరిపారు. ఆఖరికి సంస్థ ఎండీ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో తోటల్లో మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. అయితే సంస్థ యాజమాన్యం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని కాఫీకార్మికసంఘం నాయకులు అంటున్నారు. ఒకప్పుడు వేలాదిమందికి ఉపాధి కల్పించిన ఏపీఎఫ్‌డీసీ సంస్థ నేడు వెలవెలబోతూ కనిపిస్తోంది.

ఏపీఎఫ్‌డీసీ తోటల్లో పనులు లేవు

గతంలో ఏపీఎఫ్‌డీసీకి చెందిన కాఫీతోటల్లో ఏడాది పొడువునా కూలీ పనులు ఉండేవి. ఇప్పుడు పనులు లేకపోవడం వల్ల ఉపాధికి కరవైంది. దీంతో సొంత కాఫీతోటల్లో పనుల పైనే ఆధారపడాల్సి వస్తోంది.

– చెడ్డా రాజు, గొందిపల్లి గిరిజన రైతు

సంస్థను నిర్వీర్యం చేస్తున్నారు

ఏపీఎఫ్‌డీసీని నిర్వీర్యం చేస్తున్నారు.ఉద్యోగాలను భర్తీ చేయలేదు. ఉన్న తోటలనైనా పర్యవేక్షించుకోలేని పరిస్థితి ఉంది. తోటల్లో దొంగ తనాలు పెరగడం సంస్థ నష్టపోతోంది. సంస్థ పురోభివృద్ధికి అధికారులు దృష్టి సారించాలి

–సత్యనారాయణ, సీఐటీయూ మండల కార్యదర్శి

దిగుబడులు తగ్గాయి

ఈఏడాది సంస్థకు చెందిన కాఫీతోటల ద్వారా 200 మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అంచనా ఉంది. కనీసం 170 టన్నుల లక్ష్యాన్ని అయినా సాధించాలనుకుంటున్నాం. గతంతో పోల్చితే ఏపీఎఫ్‌డీసీ తోటల్లో దిగుబడులు బాగా తగ్గాయి.

– సత్యం, డీఎం, నర్సీపట్నం కాఫీ క్యూరింగ్ కేంద్రం

నకిలీ ఏజెన్సీల మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలనే ఆశయంతో కేంద్రం ప్రవేశపెట్టిన 'విద్యాంజలి' ద్వారా కేవలం వస్తు రూపంలోనే విరాళాలను స్వీకరించాలని సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక దాతలు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిపై బుధవారం విజయవాడలో శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీడీ మాట్లాడుతూ.. విద్యాంజలి పోర్టల్ పేరుతో నకిలీ ఏజెన్సీలు సమాంతరంగా రిక్రూట్‌మెంట్లు నిర్వహిస్తూ నిరుద్యోగ యువత నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

వేరుశనగ కొనుగోళ్లకు నోడల్ ఏజెన్సీగా ఆయిల్ ఫెడ్

సాక్షి, అమరావతి: రబీ 2025-26 వ్యవసాయ మార్కెటింగ్ సీజన్‌లో కనీస మద్దతు ధరకు వేరుశనగ కొనుగోళ్ల కోసం నోడల్ ఏజెన్సీగా ఏపీ ఆయిల్‌ఫెడ్‌ను నియమిస్తూ వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఇదే సీజన్‌లో శనగలు, కందులు, పెసలు, మినుములు కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీగా ఏపీ మార్క్‌ఫెడ్‌ను నియమిస్తూ ఆదేశాలిచ్చారు.

సీఎం అరకు పర్యటన రద్దు

- యథావిధిగా నేడు చలి ఉత్సవం ప్రారంభం

సాక్షి, పాడేరు : సీఎం చంద్రబాబు గురువారం అరకు లోయ పర్యటన రద్దయ్యింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన రద్దయినట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, అరకు చలి ఉత్సవం మాత్రం గురువారం యథావిధిగా ప్రారంభమవుతుందని.. మంత్రులు సంధ్యారాణి, కందుల దుర్గేష్ పాల్గొంటారని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు.

ఐద్వా కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కనినికా బోస్ ఘోష్

- అధ్యక్షురాలిగా కొనసాగనున్న పీకే శ్రీమతి
- ముగిసిన ఐద్వా జాతీయ మహాసభలు

సాక్షి, హైదరాబాద్ : హైదరాబాద్ వేదికగా నాలుగు రోజులపాటు సాగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏఐడీడబ్ల్యూఏ-ఐద్వా) 14వ జాతీయ మహాసభలు బుధవారం ముగిశాయి. మహాసభల ముగింపు సందర్భంగా 109 మంది సభ్యులతో కూడిన నూతన కేంద్ర కార్యనిర్వాహక కమిటీ (సీఈసీ)ని ఎన్నుకున్నారు. ఇందులో 20 మంది కొత్త సభ్యులు ఉన్నారు. సీఈసీ 36 మంది సభ్యులతో జాతీయ సచివాలయాన్ని ఎన్నుకుంది. కేరళకు చెందిన పి.కె.శ్రీమతి అధ్యక్షురాలిగా తిరిగి ఎన్నికయ్యారు. ఐద్వా కేంద్ర కమిటీ నూతన ప్రధాన కార్యదర్శిగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన కనినికా బోస్ ఘోష్, కోశాధికారిగా తపసి ప్రహరాజ్ ఎన్నికయ్యారు. ఈ నెల 25 నుంచి 28 వరకు సాగిన మహాసభల్లో అంతర్జాతీయ, జాతీయ రాజకీయ పరిణామాలపై నివేదికలు, సంస్థాగత కార్యకలాపాలపై రూపొందించిన నివేదికలను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తం 18 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.

వీఆర్‌కు చిప్పగిరి, పత్తికొండ ఎస్ఐలు

కర్నూలు: ఓ కేసులో పత్తికొండ కోర్టులో సరెండర్ అవుతున్న వ్యక్తిని కోర్టు ప్రాంగణం నుంచి బలవంతంగా లాక్కెళ్లిన ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, పత్తికొండ ఎస్ఐ విజయ్‌కుమార్ నాయక్‌తో పాటు చిప్పగిరి పీఎస్ కానిస్టేబుల్ షబ్బీర్ బాషా, రామోజీలను వీఆర్‌కు పంపారు. ఈ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చిప్పగిరి మండలం డేగులపాడు గ్రామానికి చెందిన శివయ్య పొలంలో గంజాయి సాగు చేస్తుండటంతో అతనిపై చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడు లొంగిపోయేందుకు గత నెల 24న పత్తికొండ కోర్టుకు వచ్చాడు. తన న్యాయవాది ద్వారా సరెండర్ పిటిషన్ దాఖలు చేయించారు. ఈ పిటిషన్‌పై జడ్జి నిర్ణయం కోసం శివయ్య కోర్టులో వేచి చూస్తుండగా పోలీసులు మఫ్టీలో కోర్టు హాలులోకి దూసుకొచ్చి బలవంతంగా లాక్కెళ్లి అరెస్టు చేశారు. దీనిని అడ్డుకోబోయిన న్యాయవాదులను సైతం తోసేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. దౌర్జన్యపూరితంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పత్తికొండ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీ, కర్నూలు రేంజ్ డీఐజీ, డీఎస్పీలను ఆదేశించడంతో ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను శాఖాపరమైన చర్యల్లో భాగంగా వీఆర్‌కు పంపుతూ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు పరిధిలో న్యాయ ప్రక్రియకు భంగం కలిగేలా వ్యవహరించడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించడంతో ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించారు.

అగ్ని భద్రతా పరిశోధనపై.. తిరుపతి ఐఐటీ ఒప్పందం

ఒప్పంద పత్రాలతో సత్యనారాయణ, రామలింగం

ఏర్పేడు: భారత్‌లో అగ్ని భద్రతా పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి చెన్నైలోని ఆదిత్ ఫైర్ టెస్టింగ్ లాబొరేటరీతో బుధవారం తిరుపతి ఐఐటీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కేఎన్ సత్యనారాయణ, ఆదిత్ ఫైర్ టెస్టింగ్ లాబొరేటరీ డైరెక్టర్ పి.జ్యోతి రామలింగం పొన్నుసామి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. దేశంలో అగ్ని భద్రత సవాలుగా మారిందన్నారు. ఈ సవాలును పరిష్కరించడానికి ఉక్కు, కాంక్రీటుతో సహా నిర్మాణ వ్యవస్థల అగ్ని పనితీరుకు సంబంధించిన పరిశోధన ఫలితాలను విశ్లేషించడానికి, వివరించడానికి తాము విద్యా, సాంకేతిక నైపుణ్యాన్ని అందిస్తామని ఐఐటీ డైరెక్టర్ చెప్పారు. భవనాల అగ్ని నిరోధకతను బలోపేతం చేయడం, నివాసితులకు, ఆస్తులకు ఎక్కువ భద్రతను కల్పించే ఆవిష్కరణలకై పరిశోధనలు చేయనున్నట్లు వారు వివరించారు.

6 కేజీల గంజాయి స్వాధీనం

- నెల్లూరు నగరంలో ముగ్గురి అరెస్ట్

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏఎస్పీ దీక్ష

నెల్లూరు(క్రైమ్) : గంజాయి విక్రయాలకు పాల్పడుతోన్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్, వారి నుంచి 6.660 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నెల్లూరు ఏఎస్పీ దీక్ష ఈ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. నెల్లూరు రూరల్ మండలం వైఎస్సార్‌నగర్ తొమ్మిదో వీధిలోని ఓ ఇంట్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ ఇంటిపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ నెల 27న ఆ ఇంట్లో సోదాలు చేసి గంజాయి విక్రేతలైన అదే ప్రాంతానికి చెందిన అరవ ఓంరేష్, సయ్యద్ లియాకత్ అలీ, నగరంలోని కపాటిపాళెంకు చెందిన ఊట్ల జాన్ వెస్లీలను అదుపులోకి తీసుకున్నారు. విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన రూ.66 వేలు విలువ చేసే 6.660 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీసుస్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా ఏఓబీ సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి నెల్లూరులో విక్రయిస్తున్నట్లు వెల్లడించడంతో నిందితులను అరెస్ట్ చేశారు.

వెండి నాగపడగల తయారీ కేంద్రంలో ప్రమాదం

- సిబ్బందికి తీవ్ర గాయాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆలయంలోని వెండి నాగపడగల తయారీ కేంద్రంలో బుధవారం ప్రమాదం జరిగింది. వెండి కరిగించేందుకు ఉపయోగించే గ్యాస్ పైపు ఊడిపోవడంతో మాధవ్ అనే వ్యక్తికి మోకాలు వరకు కాలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆలయ ఈవో బాపిరెడ్డి ఆలయం తరఫున ఆర్థిక సాయం అందించారు.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో అద్దె కార్ల వినియోగానికి అనుమతి

సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్)లో మొత్తం 210 అద్దె కార్లకు వినియోగానికి ప్రభుత్వం అనుమతులిచ్చింది. ఈఎన్‌సీ ఉపయోగించే కారుకు నెలకు రూ. 60 వేల చొప్పున,. సీఈలు, ఎస్ఈలు ఉపయోగించే కార్లుకు రూ.45 వేల చొప్పున.. ఈఈలు, డిప్యూటీ ఈఈలు ఉపయోగించే కార్లకు రూ. 35 వేల చొప్పున చెల్లించేలా ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్‌లో 2025-26 సంవత్సరానికి పదోన్నతులకు సంబంధించి సీఈ, ఎస్ఈలకు సీనియారిటీ జాబితాపై రెండు వేర్వేరు జీవోలను ప్రభుత్వం జారీ చేసింది.

యూజీసీ నిబంధనలపై స్పష్టత అవసరం: ఏబీవీపీ

సాక్షి, అమరావతి: ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నిబంధనలపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) జారీ చేసిన నోటిఫికేషన్‌లో మరింత స్పష్టత అవసరమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ వివక్ష రహిత భారతాన్ని నిర్మించాల్సిన బాధ్యత యూజీసీతో పాటు అన్ని విద్యాసంస్థలపై ఉందన్నారు. 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించాలంటే నిబంధనల్లోని కొన్ని అంశాలపై దృష్టి సారించి అపోహలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

చింత తీరేనా..?

- చింతపండు సీజన్ ప్రారంభం
- నేటి నుంచి హిందూపురం మార్కెట్‌లో విక్రయాలు
- పెరిగిన చింతపండు ఉత్పత్తి వ్యయం
- ఈ ఏడాదీ దిగుబడి అంతంత మాత్రమే
- గిట్టుబాటు ధరలపై రైతుల్లో ఆందోళన

మడకశిర: దాదాపు 4 నెలల పాటు పండుగ తరహాలో సాగే చింత పండు సీజన్ ప్రారంభమైంది. రైతులు చింతకాయలను చెట్ల నుంచి కోసే ప్రక్రియను ప్రారంభించారు. కోసిన చింత కాయలను శుద్ధి చేసి మార్కెట్‌కు తరలించడానికి సిద్ధమవుతున్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో వివిధ పంటలను సాగు చేసి నష్టపోయిన రైతులను చింతపండు కొంతమేర ఆర్థికంగా ఆదుకుంటోంది. ఏడాదికోసారి చేతికొచ్చే చింతఫలసాయంతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పుడైనా గట్టెక్కుతామా.. లేకుంటే మళ్లీ నష్టాలు తప్పవా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు.

నేటి నుంచి 'పురం' మార్కెట్..

చింతపండు విక్రయాలకు రాష్ట్రంలోనే హిందూ పురం మార్కెట్ పేరుగాంచింది. మార్కెట్‌లో గురువారం నుంచి చింతపండు విక్రయాలు ప్రారంభం కానున్నాయి. సత్యసాయి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. ప్రతి వారం రెండు రోజులు (సోమ, గురువారం) చింతపండు మార్కెట్ ఉంటుంది. 'పురం' మార్కెట్‌కు దజిల్లాలోని రైతులే కాకుండా పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రైతులు కూడా పెద్ద ఎత్తున చింతపండు తీసుకువచ్చి విక్రయిస్తారు.

రెండు రకాలుగా..

సత్యసాయి జిల్లాలో మడకశిర, హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాల్లో చింతపండు ఉత్పత్తి అధికంగా ఉంటుంది. సరిహద్దు రాష్ట్రం కర్ణాటలోని పావగడ, మధుగిరి, శిర, హిరియూర్, చెళ్లకెర తదితర ప్రాంతాల్లో కూడా చింతపండు అధికంగా ఉత్పత్తి అవుతుంది. రెండు రకాలుగా చింతపండును ఉత్పత్తి చేసి మార్కెట్‌కు తరలిస్తారు. మొదటి రకం (కరిపుళి), రెండో రకం (పువ్వు పండు). మొదటి రకానికి ధర అధికంగా ఉంటుంది. రెండో రకం కాస్త తక్కువగా ధర పలుకుతుంది.

మడకశిర సమీపంలో చింతపండును కుప్పగా వేసిన దృశ్యం

ఈ ఏడాది దిగుబడి అంతంతమాత్రమే..

చింతపండును శుద్ధి చేస్తున్న కూలీలు

గత ఏడాది చింతపండు దిగుబడి ఆశించిన స్థాయిలో లేదు. ఈ ఏడాది కూడా అంతకన్నా తక్కువగానే దిగుబడి ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే చింతపండు ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగింది. కూలీల ఖర్చులు రైతులకు భారంగా మారాయి. చింతకాయలను కోయడానికి పురుషులకు రోజుకు రూ.900, కోసిన కాయలను ఏరివేయడానికి మహిళలకు రోజుకు రూ.300 చెల్లించాలి.అంతే కాకుండా చింతకాయలు శుద్ధి చేసి పండు తీయడానికి రోజుకు మహిళలకు మరో రూ.300 చెల్లించాల్సి ఉంటుంది.చివరగా చింతపండును మార్కెట్‌కు వాహనాల్లో తరలించడానికి రూ.వేలల్లో ఖర్చవుతుంది. ఈ నేపథ్యంలో రైతులకు గిట్టుబాటు కావాలంటే కరిపుళి రకం (మొదటిరకం) క్వింటాల్ ధర రూ.28 వేలు, పువ్వు పండు (రెండోరకం) క్వింటాల్ ధర రూ.18 వేల వరకు పలకాల్సి ఉంటుంది. ప్రారంభంలో చింత పండు ధరలు బాగానే ఉన్నా... ఆ తర్వాత తగ్గుముఖం పడుతాయి. ఇలాంటి పరిస్థితిలో మార్కెట్‌లో ధరలు ఏ మేరకు పలుకుతాయో చూడాల్సిందే.

ధర లభిస్తే గట్టెక్కుతాం

చింతపండుకు ఆశించిన స్థాయిలో ధర లభిస్తే గట్టెక్కుతాం. లేకపోతే ఖర్చులు కూడా గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి ఏడాది ఉత్పత్తి వ్యయం పెరుగుతున్నా ధరలు ఆ మేర పెరగవు. ప్రభుత్వం చింతపండు ధరలు నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

–వన్నేష్, పీబ్యాడిగెర, అగళి మండలం

లాభాలు వచ్చే పరిస్థితి లేదు



ఈ ఏడాది చింత ఫలసాయం ఏమాత్రమూ లేదు. దీంతో లాభాలు వచ్చే పరిస్థితి లేదు. ఖరీఫ్,రబీలో వివిధ పంటలు సాగు చేసి నష్టపోతున్నాం.ఈ నష్టాన్ని చింతపండులోనైనా పూడ్చుకుందామని అనుకున్నాం. దిగుబడి లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ఆదాయం రాదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

–నాగేగౌడ్, దేవగానిపల్లి, అమరాపురం మండలం

సౌకర్యాలు కల్పించాం

హిందూపురం మార్కెట్‌లో చింతపండు విక్రయాలను గురువారం నుంచి ప్రారంభిస్తాం. వారంలో రెండు రోజులు చింతపండు మార్కెట్ ఉంటుంది. మార్కెట్‌లో చింతపండు విక్రయానికి రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాం. చింతపండు మార్కెట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– కేదర్‌నాథ్, సూపర్‌వైజర్, హిందూపురం మార్కెట్‌యార్డు

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రసిద్ధ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయమైన పాతగుట్టలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి/మార్చి నెలల్లో (ఫాల్గుణ మాసం) జరిగే ఈ వేడుకల్లో స్వామివారి ఎదుర్కోలు, తిరుకల్యాణోత్సవం, రథోత్సవం వంటి ప్రత్యేక కార్యక్రమాలు, వాహన సేవలు జరుగుతాయి.
ఈ సంవత్సరం మాఘ శుక్ల దశమి బుధవారం ఉదయం 10 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనంతో ఆరంభ మయ్యాయి. సాయంత్రం ఐదు గంటలకు అంకురార్పణ జరిగింది.
ఈ సందర్భంగా ఆ విశేషాలు...



పాతగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

యాదాద్రి ప్రధానాలయానికి అనుబంధంగా ఉన్న పాతగుట్ట శివాలయం వద్ద ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

ప్రధాన ఉత్సవాలు: అంకురారోపణం, ధ్వజారోహణం, ఎదుర్కోలు, లక్ష్మీనరసింహస్వామి తిరుకల్యాణోత్సవం, దివ్య విమాన రథోత్సవం, చక్రతీర్థం.

ప్రత్యేకత: యాదాద్రి ప్రధానాలయం తరహాలోనే ఇక్కడ కూడా వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం ఉత్సవాలు జరుగుతాయి.

పూర్వకాలంలో తపస్సునకు అనువైన స్థలాన్ని అన్వేషిస్తూ మహర్షులు ఈ కొండ గుహను చూసి పరమానందభరితుల య్యారు. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణానికి ఆనందించి

వారు తపస్సు చేసుకున్న ఆనవాళ్లు ఈ కొండ గుహలో అక్కడక్కడా మనకు ఇప్పటికీ కనిపిస్తుండటం విశేషం.

మహర్షుల తపస్సునకు ఆర్తత్రాణ పరాయణుడు అనాథరక్షకుడు, పిలిస్తే పలికే దైవమైన శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు ఏకశిలను చీల్చుకొని, మన కష్టాలను పారద్రోలుటకు ప్రత్యక్షమైనారు. శ్రీ స్వామివారిని దర్శించిన మహర్షులు తమ తపమునకు మెచ్చి వచ్చిన శ్రీ స్వామి వారిని వివిధ స్తోత్రాలతో స్తుతిస్తూ అర్చనాదులు నిర్వర్తించారు. అనాటి నుండి ఈనాటి వరకు శ్రీస్వామివారికి అర్చనాదులు జరుగుతున్నాయి.

విశేషమైన విష్ణు పుష్కరిణి

విష్ణుపుష్కరిణి మహా మహిమాన్విత మైంది. ఈ పుష్కరిణి నీరు కొండపైన రెండు ఫలకాల నుండి ధారగా సర్వకాల సర్వావస్థలలో ప్రవహిస్తుంటుంది. ఈ తీర్థపుష్కరిణిలో స్నానమాచరించిన భూతప్రేత పిశాచాది గ్రహపీడలు, మానసిక వ్యాధులు, దీర్ఘకాలికరోగాలు నివారించబడుతున్నాయి. శ్రీస్వామి వారి మాహాత్మ్యానికి నిదర్శనంగా ఈ పుష్కరిణి తీర్థం భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతోంది. నిత్యం ఎందరో భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించి తరిస్తుంటారు.

యాదగిరిగుట్ట నుండి రెండు కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ క్షేత్రంలో జరిగే స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా ఆలయ అర్చకులు కోరుతున్నారు.

– యంబ నరసింహులు,
సాక్షి, భువనగిరి

శ్రీశ్రీశ్రీ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు

- మాఘ శుక్ల ఏకాదశి 29-01-2026 గురువారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ఠ, మూల మంత్ర హవనం, వేదపారాయణలు 6 గంటలకు భేరీ పూజ, దేవతాహ్వానం
- మాఘ శుక్ల ద్వాదశి 30-01-2026 శుక్రవారం 9 గంటలకు హవనం, 11.30 గం.లకు 'సింహ వాహన' అలంకార సేవ, 6 గంటలకు హవనము.
- మాఘ శుక్ల త్రయోదశి 31-01-2026 శనివారం ఉదయం 9 గంటలకు హవనం, 9.30కు తిరుమంజన ఉత్సవం, 11.30కు శ్రీ హనుమంత వాహన అలంకార సేవ, 6 గంటలకు హోమం
- మాఘ శుక్ల పౌర్ణమి 01-02-2026 ఆదివారం ఉదయం 5 గంటలకు రథాంగ హోమం, 8 గంటలకు శ్రీ స్వామి వారి దివ్య విమాన రథోత్సవం
- మాఘ బహుళ పాడ్యమి 02-02-2026 సోమవారం ఉదయం 6 గంటలకు దేవతోద్వాసన, పుష్పయాగం, డోలోత్సవం
- మాఘ బహుళ విదియ 03-02-2026 మంగళవారం ఉదయం 10.00 గంటలకు అష్టోత్తర శతఘటాభిషేకం, మహదాశీర్వచనం, పండిత సన్మానం, ఉత్సవ పరిసమాప్తి.

సాఫల్యానికి సోపానం భీష్మ ఏకాదశి

మాఘశుద్ధ ఏకాదశికే భీష్మ ఏకాదశి అని, జయ ఏకాదశి అనీ, సఫల ఏకాదశీ అని పేరు. భీష్మనిర్యాణానంతరం వచ్చిన ఏకాదశి కనుక ఈ భాగవత శిఖామణి పేరున ఈ ఏకాదశిని 'భీష్మ ఏకాదశి' అని పిలుస్తారు. ఈ రోజు ఏ కార్యం తలపెట్టినా అది ఖచ్చితంగా విజయవంతం అవుతుందని నమ్మకం. ఈ భీష్మ ఏకాదశినాడు విష్ణు సహస్రనామం పఠిస్తే అనేక శుభాలు కలుగుతాయి. ఈ రోజున శ్రీ మహావిష్ణువుని పూజించిన వారికి స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని పెద్దల విశ్వాసం.

మాఘమాసంలో శుక్లపక్ష ఏకాదశి విష్ణుప్రీతికరమైన మహాపర్వణి. ఈ రోజున నారాయణార్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ, జప ఉపవాసాదులు విశేష ఫలాలను ఇస్తాయి. కౌరవుల తరపున కురుక్షేత్ర రణ క్షేత్రంలో యుద్ధానికి దిగిన భీష్ముడు.. అర్జునుడు బాణాలకు గాయపడిన భీష్ముడు అంపశయ్యపైకి చేరుకొని.. మరణించే మంచి సమయం కోసం ఎదురు చూస్తూ.. పాండవులకు రాజ్యధర్మం ఉపదేశించాడు. అంపశయ్యపైనుంచే విష్ణువును వేయి విధాలుగా కీర్తిస్తూ, విష్ణు సహస్ర నామావళిని ఈ మానవాళికి అందించాడు. మిక్కిలి సంతోషించిన శ్రీకృష్ణుడు మాఘశుద్ధ ఏకాదశి తిథిని భీష్మ సంస్మరణదినంగా ప్రకటించాడు.

భీష్మ ఏకాదశి విశిష్టత

ఈ భీష్మ ఏకాదశి రోజున నరసింహ కల్యాణం జరిపిస్తారు. అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి కళ్యాణం, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో, సింహాచలం నరసింహ స్వామి ఆలయంలో, యాదగిరి గుట్ట, భద్రాచాలం సీతారాముల వారి ఆలయంలో ప్రత్యేకపూజాది కార్యక్రమాలను నిర్వహిస్తారు. అయితే ఈరోజు చేసే ఉపవాసం అత్యంత ఫలదాయకం.

పూజ, ఉపవాస నియమాలు

పూజకోసం విష్ణుమూర్తి పటానికి పసుపు, కుంకుమలు, తామర పువ్వులు, తులసి దళాలు, జాజిమాలతో అలంకరించాలి. విష్ణు అష్టోత్తరం, నారాయణ కవచం, శ్రీమన్నారాయణ హృదయం, విష్ణు సహస్రనామాలు, విష్ణు పురాణం పఠించాలి. లేదంటే కనీసం'ఓం నమోనారాయణాయ' అనే అష్టాక్షరీ మంత్రాన్ని 108 సార్లు జపించాలి. అనంతరం ఆవు నేతితో పంచహారతి ఇవ్వాలి. దేవాలయాల్లో విష్ణు అష్టోత్తరం, సత్యనారాయణ వ్రతం, బ్రహ్మోత్సవ దర్శనం, లక్ష తులసిపూజ వంటివి నిర్వహించడం శుభప్రదం.

● మంచి మాటలు

మానవుడు ఏమి సంకల్పించినా భగవంతుడు 'తథాస్తు! తథాస్తు!' అని ఆశీర్వదిస్తూ ఉంటాడు.
ఈ సత్యాన్ని మానవుడు అసలు గుర్తించలేడు, భగవంతుని నుండి మానవుడు దేనినీ దాచలేడు, మన ఆలోచనలు కూడా, ఆయనకు తెలుస్తాయి, ఎందువలనంటే ఆయన సర్వత్రా నిండి ఉన్నాడు కనుక!
మీరు మంచి సంకల్పాన్ని అభివృద్ధి చేసుకోవాలి, అపుడే తాను మంచి ఫలితాలు పొందగలడు.
చెడు, స్వార్థ పూరిత ఆలోచనల నుండి చెడ్డ ఫలితాలే ప్రాప్తిస్తాయి.

మానవుడు తన సంకల్పం మంచిగా ఉన్నదా, లేదా, అని విచారణ చేయడు కానీ, ఏదైనా చెడ్డ ఫలితాన్ని అనుభవించవలసి వచ్చినప్పుడు మాత్రం 'భగవంతుడు 'నాకెందుకిట్టి ఫలితాన్నిచ్చాడు? 'అని బాధ పడతాడు.

అది తన సంకల్ప దోషమే గానీ, భగవంతుని దోషం కాదు.

● నిర్మలవాణి

అసుర సంహార శక్తులు

సృష్టి పరిణామ క్రమంలో, సమతుల్య స్థితిలో లేని, అంటే నిరుపయోగకరమైన లేదా హానికరమైనవిగా ఉండి, అహంకారపూరితంగా, జిత్తులమారిగా ప్రవర్తిస్తూ అతి భారీగా లేక అతి సూక్ష్మంగా ఉండే ఎన్నో రకాలైన జంతువులు, మొక్కలు కాలక్రమేణా తొలగించబడ్డాయి.

ఇలా తొలగించబడ్డ జీవులు మానవుల ఆధ్యాత్మిక అభివృద్ధి ఎదుగుదలకు, స్వీయ ధార్మిక స్వాతంత్ర్యానికి, వ్యతిరేకమైన శక్తులుగా రుపాంతరం చెంది, మిక్కిలి అహంకార ధోరణితో ఉండి మనలోనే సూక్ష్మంగా తిష్ట వేసుకుని పనిచేస్తుంటాయి. ఆ విధంగానే చాలామందిలో వారు వాటి అహంకారంతో జన్మించడంవలన ఇటువంటి భారమైన దుష్టశక్తులన్నీ భవసాగరంలోనే బలపడి, మానవులకు అర్థం కాని రీతిలో చాలా సూక్ష్మంగా

పనిచేస్తూ ఒక వైరస్ లా అనుక్షణం వినాశనాన్నే చేస్తుంటాయి.

ప్రకృతిలో కాలాను సారంగా అన్నీ సరైన రీతిలో సక్రమంగా జరుగుతాయి. ఉదాహరణకు శీతాకాలంలో చెట్ల ఆకులు రాలిపోతాయి. ఇలా రాలిపోవడం ద్వారా ఆకులలోని నత్రజని భూమిలోనికి చేరుకోవాలి. తద్వారా, చెట్లకి పోషణ లభిస్తుంది. అదీ కాకుండా అలా ఆకులు రాలిపోయినప్పుడు భూమాతకు అవసరమైన సూర్య కిరణాలు కూడా తిన్నగా భూమిలోనికి చొచ్చుకునిపోయి భూమికి పోషణ ఇస్తాయి. ఆ విధంగా చెట్టుకు తగినంత పోషణ లభించినప్పుడు తిరిగి అవి పచ్చగా, ఏపుగా పెరుగుతాయి.

అప్పుడు వాటికి సూర్యరశ్మి తగిలి తగినంత క్లోరోఫిల్ తయారు చేసుకుంటాయి. అంతే కాకుండా అవి భూమాత నుండి తీసుకున్న నీటిని వాతావరణంలోనికి వెదజల్లి వర్షాధారానికి ఒక వాహికగా ఉపయోగపడతాయి. వర్షాకాలంలో వానలు పడటంవలన అవి తిరిగి నీటితో పోషింపబడతాయి. మళ్ళీ అలాగ ఆకులు రాలుతూనే ఉంటాయి, మళ్ళీ చిగురిస్తూనే ఉంటాయి. ఇదంతా అతి సుందరంగా జరుగుతుంది. దీనిలో మార్పేమీ ఉండదు. ఇదంతా ఒక అందమైన రీతిలో జరిగే నిరంతర ప్రక్రియ. అదే ప్రకృతి సిద్ధమైనది కూడా. అయితే మనిషి అనాలోచిత మూర్ఖపు విధానాలతో ప్రకృతికి భంగం కలుగుతుంది. ప్రకృతిని నాశనం చేసే దుష్టశక్తులను ఏకాదశ రుద్రులు నాశనం చేస్తారు.

శ్రీ మాతాజీ నిర్మలాదేవి

నేటి ఆధునికీకరణ ప్రభావం వలన అంతరించిపోతున్న సహజత్వాన్ని, ప్రకృతిని మీరు ఆత్మసాక్షాత్కారం ద్వారా దైవికంగా పొందిన మీ చైతన్య తరంగాల ద్వారా రక్షించగలరు. ఆత్మసాక్షాత్కారం పొందిన తరువాత మన లోనే వున్న ఏకాదశ రుద్ర శక్తులు ఎలా పనిచేస్తాయో అనే విషయం మనం మొట్టమొదటగా తెలుసుకుంటాము.

కాని ఈ శక్తిని మనలో పెంపొందించుకోవడానికి ముందుగా మనలని మనం ఆత్మ విమర్శ చేసుకోవాలి– మనం నిర్మాణాత్మకమైన స్థితివైపు వెళ్తున్నామా? లేక వినాశనం వైపు వెళ్తున్నామా? అని. మనలో ఉన్న ఈ ఏకాదశ రుద్ర శక్తి చాలా శక్తిమంతమైనది. ఎంత శక్తిమంతమైనది అంటే అది కేవలం ప్రకృతిలోనే కాదు. మానవులలోకూడా అంత శక్తిమంతంగా పనిచేస్తుంది.

– డా. పి. రాకేశ్
(పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవి ప్రవచనాల ఆధారంగా)

● ఇస్లాం వెలుగు

పశ్చాత్తాపం
దైవ కరుణను కురిపించిన కన్నీటి కావ్యం

ప్రతి మతం మనిషిని నీతిపథంలో నడవమని కోరుతుంది. కానీ మనిషి అప్పుడప్పుడు దారి తప్పి అపరాధాల ఊబిలో కూరుకుపోతుంటాడు. అలాంటి ఒక హృద్యమైన గాథ హజ్రత్ మూసా (అలైహిస్సలాం) కాలంలో జరిగింది.

నాడు భయంకరమైన కరువు. నేల బీటలు వారింది, చెట్లు ఎండిపోయాయి, మూగజీవాలు దాహంతో విలవిల్లాడుతున్నాయి. ప్రజలంతా కన్నీళ్లతో మూసా (అలైహిస్సలాం) వద్దకు చేరి, 'ఓ దైవప్రవక్తా! మాపై కరుణ చూపమని ఆ అల్లాహ్‌ను వేడుకోండి' అని ప్రార్థించారు.

మూసా (అలైహిస్సలాం) వేలమంది ప్రజలతో కలిసి అడవికి వెళ్లి, ఆకాశం వైపు చేతులెత్తి ఇలా వేడుకున్నారు

''ఓ సర్వలోక పరిపాలకుడా! ఈ పసిపిల్లల ఆకలిని చూడు, ఆ వృద్ధుల దీనస్థితిని చూడు, నోరులేని మూగజీవాల తపనను చూడు.. నీ కరుణామృతాన్ని వర్షం రూపంలో కురిపించు''.

కానీ చిత్రంగా, ప్రార్థన ముగియగానే మేఘాలు కమ్ముకపోగా, ఎండ తీక్షణత మరింత పెరిగింది. మూసా (అలైహిస్సలాం) ఆశ్చర్యంతో అల్లాహ్‌ను ప్రశ్నించగా, దివ్యవాణి ఇలా పలికింది:

''ఓ మూసా! మీ మధ్య ఒక వ్యక్తి ఉన్నాడు. అతను గత నలభై ఏళ్లుగా నా పట్ల అవిధేయుడిగా ఉంటూ పాపాలు చేస్తున్నాడు. అతని ఉనికి వల్లనే వర్షం ఆగిపోయింది. అతను ఈ సమూహం నుండి విడిచి వెళితేనే నేను కరుణిస్తాను''

మూసా (అలైహిస్సలాం) ఆ సమూహాన్ని ఉద్దేశించి గంభీరంగా ప్రకటించారు. ఆ మాటలు విన్న ఆ పాపాత్ముడి గుండె ఒక్కసారిగా ఆగిపోయినంత పని అయ్యింది. 'నేను బయటకు వెళ్తే వేలమంది ముందు నా పరువు పోతుంది, వెళ్లకపోతే నా వల్ల ఇంతమంది ప్రాణాలు గాల్లో కలుస్తాయి' అని అతను లోలోపల కుమిలిపోయాడు.

అతను తల దించుకున్నాడు. కళ్ల వెంట నీరు ధారగా కారుతోంది. తన 40 ఏళ్ల పాపపు జీవితం కళ్ల ముందు మెదిలింది. గుండె నిండా పశ్చాత్తాపంతో, పెదవులు కదపకుండా మనసులోనే ఇలా ఆర్తనాదం చేశాడు: 'ఓ నా దయామయుడా! నలభై ఏళ్లుగా నేను నిన్ను ధిక్కరించినా నువ్వు నాకు ఆహారాన్ని అందించావు. నా తప్పులను లోకానికి తెలియకుండా దాచి ఉంచావు. ఈ రోజు నేను నీ చెంతకు పశ్చాత్తాపంతో వస్తున్నాను. నన్ను అందరి ముందు తలదించుకునేలా చేయకు.. నన్ను క్షమించు ప్రభూ!'

అతని కంటి నుండి రాలిన ఆ పశ్చాత్తాపపు చుక్క నేలను తాకక ముందే..
నిప్పులు కురిపించే ఆకాశం ఒక్కసారిగా నల్లని మేఘాలతో నిండిపోయింది. చూస్తుండగానే కుంభ వృష్టి మొదలైంది.

మూసా (అలైహిస్సలాం) ఆశ్చర్యపోయి, ''ప్రభూ! ఎవరూ బయటకు వెళ్లలేదే, మరి వర్షం ఎలా కురిసింది?'' అని అడిగారు.

అప్పుడు అల్లాహ్ ఇలా సమాధానమిచ్చాడు:

''ఓ మూసా! ఎవరి వల్ల వర్షం ఆగిపోయిందో, అతని పశ్చాత్తాపం వల్లనే ఇప్పుడు వర్షం కురుస్తోంది. అతను నాతో సంధి చేసుకున్నాడు.''

కుతూహలంతో మూసా (అలైహిస్సలాం) ''అతనెవరో నాకు చూపిస్తావా ప్రభూ?'' అని అడగగా, అల్లాహ్ ఎంతో ప్రేమతో ఇలా అన్నాడు:

''అతను పాపాలు చేస్తున్నప్పుడే నేను అతని రహస్యాన్ని దాచి ఉంచాను.. మరి ఇప్పుడు అతను నా ప్రియమైన వాడిగా మారినప్పుడు, అతనిని నేను ఎలా అవమానిస్తాను?''

ఈ గాథ ఇచ్చే మధురమైన సందేశం...

మనిషి ఎన్ని తప్పులు చేసినా, మనసు నిండా పశ్చాత్తాపంతో దేవుడి వైపు ఒక్క అడుగు వేస్తే, ఆ దేవుడు పది అడుగులు ముందుకు వచ్చి అతడిని కౌగిలించుకుంటాడు. మనిషి కంటి నుండి రాలే పశ్చాత్తాపపు కన్నీటి చుక్కకు దేవుని ఆగ్రహాన్ని చల్లబరిచే శక్తి ఉంది.

– ముహమ్మద్ ముజాహిద్

● సువార్త

పరిశుద్ధమైన ప్రతిష్ఠిత

'పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారం చేయుడి. సర్వభూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి' 'యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావాన్ని ఆయనకు ఆరోపించుడి. ప్రతిష్ఠితములగు ఆభరణాలను ధరించుకొని ఆయన యెదుట సాగిలపడుడి'. 'సంతోషంతో యెహోవాను సేవించుడి. ఉత్సాహగానం చేయుచు ఆయన సన్నిధికి రండి'

– కీర్తన 96:9, 29:2,100:2.

ఈ పై మూడు వచనాలు చాలా చాలా గొప్ప విషయాన్ని వెల్లడిచేయడం అనేది ఎంతో మనస్సు పెట్టి గమనించదగ్గది. దేవుడు ఆరాధన కోరుకుంటున్నాడు. అందుకు ఆయన యోగ్యుడు కూడా అన్నది దావీదు తన స్తుత్యర్పణ కీర్తన ద్వారా ఎంతో వైవిధ్యంగా ఎంతో వివరంగా తెలియజేస్తూ ఉన్నాడు.

క్రొత్త నిబంధన అను ఈ క్రీస్తు యుగాన పరిశుద్ధ అలంకరణలు లేదా ప్రతిష్ఠిత ఆభరణములు ఏమంటే, క్రీస్తు మరియు పరిశుద్ధాత్ముడు అని చెప్పవచ్చు. నేనే సత్యము అన్న క్రీస్తు గొప్ప ఆభరణం కూడా. ఆత్మతో సత్యముతో దేవుని ఆరాధించాలి అన్నది ఆజ్ఞ. బాప్తిస్మము ద్వారా కొత్తగా జన్మించిన వారు పరిశుద్ధాత్మను వరముగా పొందుకుంటారు. ఇట్టి ఆత్మతో, వాక్యమను సత్యముతో ప్రతి ప్రభువుదినాన దేవున్ని ఆరాధించగలుగుతారు. హృదయంలో క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుకొని, దేహమనే దేవాలయంలో పరిశుద్ధాత్మునికి చోటిచ్చిన వారే దేవుని ఆరాధించుటకు అర్హులవుతారు. తమ కొరకు ప్రాణం పెట్టిన క్రీస్తును శిరస్సుగా హత్తుకొన్న వారు సమాజంగా కూడితే అదే సంఘం. ఇట్టి క్రీస్తు ప్రభువు వారి సంఘమే దేవుని నివాసం.

దేవునికి నివాసులైన వారే ఆత్మ, సత్యము అను పరిశుద్ధాలంకారాలతో ఆయన్ను ఆరాధించగలుగుతారు. క్రీస్తును ధరించుకోవడం గొప్ప భాగ్యం. అనేకమైన పరిశుద్ధ అలంకరణలకు క్రీస్తు కేంద్రకం. లోకంలో నుండి పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారై క్రీస్తు పరిశుద్ధ రక్తంతో పాపాలు కడుగుకొని పరిశుద్ధులై ఇలా క్రీస్తు చేత కొనబడినవారై క్రీస్తును ధరించుకొని క్రీస్తునందు వర్ధిల్లుతూ ఉండుటే పరిశుద్ధ అలంకరణములు కలిగి ఉండుట అని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే ప్రధాన యాజకుడు, కాపరి, ప్రభువైన క్రీస్తు ద్వారా అద్వితీయ సత్యదేవుని ఆరాధించగలుగుతారు. పరిశుద్ధమైన ప్రతిష్ఠిత ఆభరణముల అలంకారములతోనే దేవుని అత్యున్నతంగా ఆరాధించే వీలుంటుంది.

దేవుని నివాస కేంద్రమైన ఒక్కటే శరీరమను ప్రభువైన క్రీస్తు సంఘము అనే రాజ్యం ద్వారానే అద్వితీయ సత్య దేవుని ఘనంగా మనసారా ఆరాధించే వీలుంటుంది. ఇది అరుదైన రాజగ్రంథ సమాచారం. దీనికి తలవంచే వినయ సంపన్నులే నిజమైన ఆత్మ సంబంధ సంపన్నులు.

మరింత అదనపు సమాచారం ఏమంటే -

పాత నిబంధనలో యెరూషలేమును స్త్రీగా వర్ణించి చెప్పబడిన మాటలు ఉన్నాయి. 'నేల నాటబడి చిగురు వృద్ధియగునట్లు నేను నిన్ను వృద్ధిలోనికి తేగా నీవు ఎదిగి పెద్దదానవై ఆభరణభూషితురాలైతివి' – యెహె 16:7. పరిశుద్ధ అలంకారములు, ప్రతిష్ఠిత ఆభరణములు అనే ఆత్మ సంబంధ వరములు మనంతట మనమే మన శక్తి యుక్తులకొలది సంపాదించుకొనే అవకాశం లేదు. తన దైన ఐశ్వర్య కృపను బట్టి ఆ దేవుడే ఇప్పుడు క్రీస్తు ద్వారా అనుగ్రహిస్తూ ఉన్నాడు. దేవుని నివాస కేంద్రమైన ఒక్కటే శరీరమను ప్రభువైన క్రీస్తు సంఘము అనే రాజ్యం ద్వారానే అద్వితీయ సత్య దేవుని ఘనంగా మనసారా ఆరాధించే వీలుంటుంది. ఇది అరుదైన రాజగ్రంధ సమాచారం. దీనికి తలవంచే వినయ సంపన్నులే నిజమైన ఆత్మ సంబంధ సంపన్నులు. పిల్లలు యవ్వనులు, పెద్దలు, వద్దులు ఎవరైనా అంతా అంతటా పరిశుద్ధులుగా ఉంటూ దాన్ని సదా కాపాడుకుంటూ ఉంటేనే దేవున్ని ఆరాధించే అవకాశం ఉంటుంది.

– జేతమ్

బిజినెస్ రీల్

జోయాలుక్కాస్ అతిపెద్ద జ్యువెలరీ సేల్

న్యూఢిల్లీ: ఆభరణాల విక్రయ సంస్థ జోయాలుక్కాస్ 'ఈ సంవత్సరం యొక్క అతి పెద్ద జ్యువెలరీ సేల్' పేరుతో ఆఫర్ ప్రకటించింది. ఇందులో భాగంగా బంగారం, కట్, అన్‌కట్ డైమండ్స్, విలువైన రాళ్లు, ప్లాటినం, వెండి ఆభరణాల తయారీ ఛార్జీలపై ఫ్లాట్ 40% తగ్గింపు పొందవచ్చు. ఫిబ్రవరి 22 వరకు ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ డిస్కౌంటుతో పాటు, జోయాలుక్కాస్‌లో ప్రతి కొనుగోలుపై ఉచిత జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత బీమా, హామీతో కూడిన బైబ్యాక్ పొందవచ్చు. నూతన డిజైన్లు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దిన కలెక్షన్లు కస్టమర్లను ఆకట్టుకుంటాయని గ్రూప్ చైర్మన్ జోయ్ అలుక్కాస్ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా శాలరీ అకౌంట్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) ప్రత్యేక సేవింగ్స్ అకౌంట్‌ని ప్రారంభించింది. రూ. 3 లక్షల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ లిమిట్, జీవితకాలం ఉచిత ప్రీమియం డెబిట్–క్రెడిట్ కార్డులు, రూ. 1.5 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా, రూ. 15 లక్షల వరకు జీవిత బీమా, తక్కువ వడ్డీ రేటుపై రిటైల్ రుణాలు, 100 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజు మాఫీ, లాకర్ చార్జీలపై 60 శాతం వరకు డిస్కౌంట్ తదితర ఫీచర్లు ఇందులో ఉంటాయి. కేంద్ర ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్‌ఎస్) చొరవతో ఈ అకౌంటును ప్రారంభించినట్లు బ్యాంకు తెలిపింది.

'సెప్టెంబర్ నుంచి మేడిన్ ఇండియా సీ295ల డెలివరీ'

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశీయంగా తయారు చేసిన సీ295 మిలిటరీ రవాణా విమానాల డెలివరీలను ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి అందించనున్నట్లు విమానయాన దిగ్గజం ఎయిర్‌బస్ హెడ్ (డిఫెన్స్, స్పేస్–భారత్, దక్షిణాసియా) వెంకట్ కె. తెలిపారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కి మొత్తం 56 విమానాలను అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు స్పెయిన్లో తయారు చేసిన 16 విమానాలను సరఫరా చేసినట్లు వివరించారు. 2031 నాటికి మరో 40 విమానాలను అందించాల్సి ఉందని చెప్పారు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టం (టీఏఎస్‌ఎల్) భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ వీటిని తయారు చేస్తోంది. తెలంగాణలోని ఆదిభట్లలో కొంత భాగాన్ని, వదోదరలో తుది అసెంబ్లింగ్ చేసి వీటిని అందించనుంది. విమానానికి సంబంధించి 14,500 పైచిలుకు విడిభాగాల్లో 13,500 పైగా విడిభాగాలను ఇక్కడే తయారు చేస్తున్నట్లు వెంకట్ చెప్పారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)

29-1-2026

విశాఖ	515-00
చిత్తూరు	573-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515-00
విజయవాడ	550-00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	515-00
వరంగల్	517-00
రిటైల్ ధర	5.75

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
BEL	454.25	9.21
ONGC	268.23	8.18
COALINDIA	445.2	5.27
ETERNAL	266.7	5.06
HINDALCO	1,003.00	4.28

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TATACONSUM	1,133.40	-4.55
ASIANPAINT	2,512.00	-4.22
MARUTI	14,880.00	-2.39
SUNPHARMA	1,608.00	-1.89
MAXHEALTH	960	-1.59

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	10,510
ఎన్‌ఎస్‌ఈ	1,39,331
ఎన్‌ఎస్‌ఈ(డెరివేటివ్స్)	1,89,063
ఎఫ్ఐఐ	+ 480
డీఐఐ	+ 3,361

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	62.99	$	62.39
బ్రెంట్	67.19	$	66.59

ఏజెంటిక్ ఏఐ నిపుణులకు డిమాండ్

- 50 శాతం పైగా కొరత
- 2030 నాటికి 3.5 బిలియన్ డాలర్లకు దేశీ మార్కెట్
- క్వెస్‌కార్ప్ నివేదిక

ముంబై: దేశీయంగా ఏజెంటిక్ ఏఐ, స్పెషలైజ్డ్ జెన్‌ఏఐ నిపుణులకు గణనీయంగా డిమాండ్ పెరుగుతోంది. డిమాండ్–సరఫరా మధ్య 50 శాతం పైగా వ్యత్యాసం ఉండగా, ఆయా ఉద్యోగాల పోస్టింగ్‌ల ఏటా 35–40 శాతం పెరుగుతోంది. 28,000 జాబ్ పోస్టింగ్స్ ఆధారంగా క్వెస్ కార్ప్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. రిపోర్టు ప్రకారం కంపెనీలు ప్రస్తుతం ఏజెంటిక్ ఏఐని ప్రయోగాత్మక పరీక్షలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో వ్యాపార అవసరాలకు వినియోగించుకుంటున్నాయి. దీనితో పూర్తి స్థాయి సామర్థ్యాలున్న నిపుణులను నియమించుకోవడంపై దృష్టి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారతీయ ఏజెంటిక్ ఏఐ మార్కెట్ 3.5 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు నెలకొన్నాయి. 2024లో ఇది 276 మిలియన్ డాలర్లుగా నమోదైంది. సిస్టంలు స్వయంగా నిర్ణయాలు, చర్యలు తీసుకోగలిగే మరింత అధునాతన కృత్రిమ మేధను ఏజెంటిక్ ఏఐగా వ్యవహరిస్తున్నారు.

నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు..

- సీనియర్ ఆర్కిటెక్చర్, సేఫ్టీ ఉద్యోగులకు జీతభత్యాలు సగటు స్థాయికంటే 20–28 శాతం అధికంగా ఉంటున్నాయి.
- 70 –75 శాతం జీసీసీలు, భారీ కంపెనీలు అంతర్గతంగా నిర్మాణాత్మక ఏఐ శిక్షణ ప్రోగ్రాంల దన్నుతో 30–35 శాతం అడ్వాన్స్‌డ్ ఏఐ ఉద్యోగాలను భర్తీ చేసుకునే అవకాశం ఉంది. మొత్తం అధునాతన ఏఐ నియామకాల్లో రిమోట్ ఉద్యోగుల వాటా 15–20 శాతం ఉండనుంది.
- మొత్తం ఏజెంటిక్ ఏఐ హైరింగ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల వాటా 54 శాతం స్థాయిలో ఉండనుంది.
- టెక్, సాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్) సంస్థలు తమ ఉత్పత్తుల్లో 68 శాతం ఏజెంటిక్ ఏఐని పొందుపరుస్తున్నాయి.
- ఏజెంటిక్ ఏఐ హైరింగ్‌లో మిడ్–సీనియర్ ప్రొఫెషనల్స్ వాటా 70 శాతం పైగా ఉంటోంది. కెరియర్ తొలినాళ్లలో ఉన్న వారి రిక్రూట్‌మెంట్ 20 శాతం మేర ఉంటోంది. గవర్నెన్స్, సేఫ్టీ, ప్రోడక్ట్ స్ట్రాటజీ విభాగాల్లో లీడర్‌షిప్ ఉద్యోగాలు పెరుగుతున్నాయి.
- 72 శాతం ఉద్యోగార్థుల్లో టూల్–కాలింగ్, ఆర్కెస్ట్రేషన్ మొదలైన నైపుణ్యాలు ఉంటున్నాయి. 63 శాతం ఉద్యోగాలకు రిట్రీవల్–ఆగ్మెంటెడ్ జనరేషన్ టూల్ సామర్థ్యాలు ఉండాలని కంపెనీలు అడుగుతున్నాయి. లాంగ్‌గ్రాఫ్, ఆటోజెన్, క్రూఏఐ నైపుణ్యాలకు డిమాండ్ 43 శాతం మేర పెరిగింది.
- మూడేళ్ల క్రితం కనిపించని చాలా మటుకు ఉద్యోగాలకు ప్రస్తుతం డిమాండ్ నెలకొంది. ఏఐ ఆర్కెస్ట్రేషన్ ఇంజినీర్లు, ఏజెంట్ బిహేవియర్ అనలిస్టులు, ఏజెంట్ సేఫ్టీ అండ్ గవర్నెన్స్ స్పెషలిస్టులు, వెక్టార్ డేటాబేస్ ఆర్కిటెక్టులు, ఏజెంట్ లైఫ్‌సైకిల్ మేనేజర్లు, ఏజెంటిక్ ఏఐ ప్రోడక్ట్ మేనేజర్లు మొదలైనవి ఇందులో ఉన్నాయి.భారత్‌లో టెక్నాలజీ నిపుణులకు సంబంధించి ఏజెంటిక్ ఏఐ అనేది కొత్త నైపుణ్యం మాత్రమే కాదు, కెరియర్‌కి దిశా నిర్దేశం చేస్తోంది.
- ప్రాంతాలవారీగా చూస్తే ఏజెంటిక్ ఏఐ హైరింగ్‌లో బెంగళూరు, హైదరాబాద్‌ల వాటా దాదాపు 62 శాతంగా ఉంది. గవర్నెన్స్, వినియోగం, వర్క్‌ఫ్లో నిర్వహణలకు కేంద్రాలుగా ఎన్‌సీఆర్, పుణె, చెన్నై ఎదుగుతున్నాయి. ప్రస్తుతం మొత్తం హైరింగ్‌లో కొచ్చి, కోయంబత్తూర్, జైపూర్, అహ్మదాబాద్‌లాంటి ద్వితీయ శ్రేణి నగరాల వాటా దాదాపు 10 శాతంగా ఉంది.

కొత్తగా 7 రూట్లపై ఎతిహాద్ ఎయిర్‌వేస్ దృష్టి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సర్వీసుల విస్తరణకు అనుమతులు లభిస్తే భారత్‌లో మరిన్ని నగరాలకు ఫ్లయిట్స్‌ని నడిపే యోచనలో ఉన్నట్లు ఎతిహాద్ ఎయిర్‌వేస్ సీఈవో ఆంటోనోల్డో నెవిస్ తెలిపారు. గోవాతో పాటు 5–7 నగరాలకు సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉందని వివరించారు. అలాగే హైదరాబాద్, అహ్మదాబాద్‌లాంటి నగరాలకు ఫ్లయిట్స్‌ని రెట్టింపు చేయవచ్చని చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో 11 నగరాలకు సర్వీసులు అందిస్తున్నట్లు తెలిపారు. విదేశీ విమానయాన సంస్థలకు ట్రాఫిక్ హక్కులపై పరిమితులు విధించడం భారత్‌కే నష్టం కలిగిస్తుందని నెవిస్ చెప్పారు. ముందుగా మార్కెట్‌ని విస్తరించేందుకు విదేశీ ఎయిర్‌లైన్స్‌కి అవకాశం లభిస్తే, తర్వాత దాన్ని దేశీ విమానయాన సంస్థలు అందిపుచ్చుకోవచ్చని వివరించారు. 2025లో గ్లోబల్‌గా కంపెనీ 20 శాతం వృద్ధి సాధించగా, భారత మార్కెట్లో మాత్రం ఒక మోస్తరు స్థాయికే పరిమితమైనట్లు పేర్కొన్నారు. తమ విజన్ 2030లో భారత మార్కెట్ కీలకంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో భారత్‌లో 15–20 శాతం వృద్ధి అంచనా వేస్తున్నామని, ఒకవేళ అది సాధ్యపడకపోతే ఇతర మార్కెట్లవైపు దృష్టి సారిస్తామని వివరించారు.

బీఎస్‌ఎన్‌ఎల్‌తో వయాశాట్ జట్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: డైరెక్ట్ టు డివైజ్ సేవలందించే దిశగా ప్రభుత్వ రంగ దిగ్గజం బీఎస్‌ఎన్‌ఎల్‌తో కలిసి పని చేస్తున్నట్లు అంతర్జాతీయ శాటిలైట్ కమ్యూనికేషన్స్ సేవల సంస్థ వయాశాట్ ఇండియా ఎండీ గౌతమ్ శర్మ తెలిపారు. భారత్‌లో మూడు దశాబ్దాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపారు. దేశీయంగా డిఫెన్స్, ఏవియేషన్ మార్కెట్లలో భారీగా అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడంపై మరింతగా దృష్టి పెడుతున్నామని వివరించారు. భారత్‌లో తమకు 4 గ్రౌండ్ స్టేషన్లు ఉన్నాయని, హైదరాబాద్, చెన్నైలోని ఇంజినీరింగ్ కేంద్రాల్లో కలిపి సుమారు 350 మంది సిబ్బంది ఉన్నారని శర్మ పేర్కొన్నారు. గ్లోబల్ కార్యకలాపాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటోందని వివరించారు. భారతీయ నేవీ శాట్‌కామ్ వ్యవస్థను ఆధునీకరించేందుకు వయాశాట్‌తో బీఎస్‌ఎన్‌ఎల్ ఇటీవల ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా 60కి పైగా విమానయాన సంస్థలకు రోజుకు 14,000 ఫ్లయిట్లలో ఇన్ ఫ్లయిట్ కనెక్టివిటీ సేవలు అందిస్తోంది.

హైదరాబాద్‌లో బీఏఎస్‌ఎఫ్ డిజిటల్ హబ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రసాయనాల దిగ్గజం బీఏఎస్‌ఎఫ్ తాజాగా హైదరాబాద్‌లో తమ గ్లోబల్ డిజిటల్ హబ్‌ని ఏర్పాటు చేసే ప్రణాళికల్లో ఉంది. 2026 తొలి త్రైమాసికంలో దీన్ని ప్రారంభించనున్నట్లు సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ డిర్క్ ఎల్వర్‌మాన్ తెలిపారు. ఇది యూరప్ (లుడ్విగ్‌షాఫెన్, మాడ్రిడ్), ఆసియా పసిఫిక్‌లో (కౌలాలంపూర్) ఉన్న నెట్‌వర్క్‌కు ఇది అనుబంధంగా ఉంటుందని వివరించారు. బీఏఎస్‌ఎఫ్ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కొత్త సంస్థ కింద నియామకాల ప్రక్రియ, కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు ఎల్వర్‌మాన్ తెలిపారు. భారత్‌లో తమ తయారీ, పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను పటిష్టం చేసుకునేందుకు డిజిటల్ హబ్ తోడ్పడుతుందని వివరించారు.

సివిల్ ఏవియేషన్‌పై హెచ్‌ఏఎల్ మరింతగా ఫోకస్

సంస్థ సీఎండీ సునీల్ వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: పౌర విమానయాన విభాగంపై మరింతగా దృష్టి పెట్టనున్నట్లు ప్రభుత్వ రంగ ఏరోస్పేస్ దిగ్గజం హెచ్‌ఏఎల్ సీఎండీ డీకే సునీల్ వెల్లడించారు. వ్యాపారంలో ఈ విభాగం వాటా ప్రస్తుతం 5–6 శాతంగా ఉండగా 25 శాతానికి పెంచుకోనున్నట్లు వివరించారు. ఈ క్రమంలో సూపర్‌జెట్ 100 (ఎస్‌జే100) ఎయిర్‌క్రాఫ్ట్‌లను ప్రస్తుత ప్లాంట్లలో వచ్చే మూడేళ్లలో సెమీ–నాక్డ్ డౌన్ విధానంలో రూపొందించనున్నట్లు చెప్పారు. రష్యాకి చెందిన పబ్లిక్ జాయింట్ స్టాక్ కంపెనీ యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్‌తో హెచ్‌ఏఎల్ ఇటీవలే ఇందుకు సంబంధించిన ఒప్పందం కుదుర్చుకుంది. ఓవైపు వీటిని లీజు పద్ధతిలో అందిస్తూనే, దేశీయంగా ఈ విమానాల తయారీకి ఏర్పాట్లు చేసుకోనున్నట్లు సునీల్ చెప్పారు. దేశంలో ప్రాంతీయంగా కనెక్టివిటీపై దృష్టి పెడుతున్నందున 200 పైగా ఎస్‌జే100 విమానాలకు డిమాండ్ నెలకొనవచ్చని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే మూడునాలుగేళ్లలో తమ కంపెనీ ఆదాయాల్లో ఈ విమానాలతో పాటు హెలికాప్టర్లకు కూడా గణనీయంగా వాటా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ పవన్ హన్స్ సంస్థ దేశీయంగా తయారైన 10 ధృవ్ న్యూ జనరేషన్ హెలికాప్టర్లను కొనుగోలు చేసి, ఓఎన్‌జీసీ ఆఫ్‌షోర్ కార్యకలాపాల కోసం వినియోగించనున్నట్లు సునీల్ చెప్పారు. బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్‌ఎఫ్) నుంచి కూడా ఈ విమానాలకోసం ఆర్డర్లు ఉన్నట్లు తెలిపారు. కార్యకలాపాలపై ఏటా రూ. 2,500–3,000 కోట్ల వరకు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం రూ. 31,000 కోట్ల ఆదాయం ఆర్జించగా, ఈ ఆర్థిక సంవత్సరం సుమారు 7–8 శాతం వృద్ధి అంచనా వేస్తున్నట్లు వివరించారు.

వివో కొత్త స్మార్ట్‌ఫోన్ 'వివో ఎక్స్200టీ'

న్యూఢిల్లీ: మొబైల్ తయారీ సంస్థ వివో తన ప్రీమియం సెగ్మెంట్‌లో జైస్ పార్టనర్‌షిప్‌తో 'వివో ఎక్స్200టీ' స్మార్ట్ మొబైల్‌ను లోకి విడుదల చేసింది. స్పెసిఫికేషన్ల చూస్తే.., 6.67 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 120హెచ్‌డీ రిఫ్రెష్ రేటు, హెచ్‌డీఆర్ 10+ సపోర్ట్ ఉంది 3.73 గిగాహెర్జ్ ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400+ ప్రాసెసర్‌ను అమర్చారు. ఈ ఫోన్‌లో వెనక వైపు 50 ఎంపీ సామర్థ్యం కలిగిన 3, ముందువైపు 32 ఎంపీ కెమెరా లున్నాయి. 6,200ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఉంది. ఇది 90డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 40డబ్ల్యూ వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. రెండు వేరియంట్లలో లభిస్తోంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.59,999గా, 12జీబీ+ 512జీబీ వేరియంట్ ధర రూ.69,999గా ఉన్నాయి. ఈ మొబైల్‌కు ఐదేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, 7ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇవ్వనున్నట్లు కంపెనీ హామీ ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ కార్డులతో కొనుగోళ్లపై రూ.5వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చు. ఫోన్ ఎక్స్ఛేంజీ బోనస్ రూ.5 వేలు లభిస్తుంది. ప్రస్తుతం ప్రీబుకింగ్స్ మొదలయ్యాయి.

పటిష్టంగానే పారిశ్రామికరంగం

డిసెంబర్‌లో 7.8 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: దేశ పారిశ్రామిక రంగం డిసెంబర్‌లో బలమైన పనితీరు చూపించింది. పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) రెండేళ్ల గరిష్ట స్థాయిలో 7.8 శాతం వృద్ధి చెందింది. మైనింగ్, తయారీ, విద్యుదుత్పత్తి రంగాలు రాణించడం ఇందుకు దారితీసింది. ఈ వివరాలను జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) విడుదల చేసింది. 2024 డిసెంబర్ నెలలో ఐఐపీ వృద్ధి 3.7 శాతంగా ఉండడం గమనార్హం. ''పారిశ్రామిక పనితీరు 2025 డిసెంబర్‌లో మరింత బలపడింది. ఐఐపీ వృద్ధి 7.8 శాతంతో రెండేళ్లలోనే గరిష్ట స్థాయికి చేరింది. 2025 నవంబర్‌లో నమోదైన 7.2 శాతం తర్వాత అధిక వృద్ధిని నమోదు చేసింది''అని ఎన్‌ఎస్‌వో తెలిపింది. వాస్తవానికి 2025 నవంబర్ నెలకు ఐఐపీ వృద్ధిని లోగడ 6.7 శాతంగా అంచనా వేయగా, తాజాగా దీన్ని 7.2 శాతానికి సవరించింది.

- తయారీ రంగంలో వృద్ధి 2025 డిసెంబర్‌లో 8.1 శాతంగా నమోదైంది. ఏడాది క్రితం ఇదే నెలలో ఈ రంగం వృద్ధి 3.7 శాతంగా ఉంది.
- మైనింగ్ రంగంలో ఉత్పత్తి 6.8 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఇదే నెలలో వృద్ధి 2.7 శాతంగా ఉంది.
- విద్యుదుత్పత్తి 6.3 శాతం వృద్ధి చెందింది. 2024 డిసెంబర్‌లోనూ ఈ రంగంలో ఉత్పత్తి 6.2 శాతం పెరగడం గమనించొచ్చు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు పారిశ్రామికోత్పత్తి 3.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో వృద్ధి 4.1 శాతంతో పోల్చితే స్వల్పంగా తగ్గింది.

వీగార్డ్ లాభం అప్

రూ. 20.26 కోట్లు

న్యూఢిల్లీ: ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ వీగార్డ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 9 శాతం ఎగసి రూ. 20.26 కోట్లను తాకింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 18.5 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 11 శాతం పుంజుకుని రూ. 1,404 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు సైతం 10 శాతం పెరిగి రూ. 1,310 కోట్లను తాకాయి. కొత్త కార్మిక చట్టాల అమలులో భాగంగా రూ. 22 కోట్లకుపైగా వన్‌టైమ్ ప్రొవిజన్ చేపట్టినట్లు కంపెనీ పేర్కొంది. కాగా.. ఆదాయంలో ఎలక్ట్రికల్ బిజినెస్ నుంచి 26 శాతం వృద్ధితో రూ. 602 కోట్లు సమకూరింది. కన్జూమర్ డ్యూరబుల్స్ విభాగం 5 శాతం బలపడి రూ. 444 కోట్ల ఆదాయం అందుకుంది. అయితే సన్‌ఫ్లేమ్ టర్నోవర్ 10 శాతం క్షీణించి రూ. 71.5 కోట్లకు పరిమితమైంది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్‌ఈలో 0.4 శాతం పెరిగి రూ. 318 వద్ద ముగిసింది.

ఎస్‌బీఐ కార్డ్ పనితీరు అదుర్స్

న్యూఢిల్లీ: క్రెడిట్ కార్డు సేవల్లోని ఎస్‌బీఐ కార్డ్ (ఎస్‌బీఐ సబ్సిడరీ) డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో పనితీరు పరంగా రాణించింది. నికర లాభం అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 45 శాతం ఎగసి రూ.557 కోట్లకు చేరింది. ఆదాయం రూ.4,767 కోట్ల నుంచి రూ.5,353 కోట్లకు వృద్ధి చెందింది. నిర్వహణ వ్యయాలు సైతం 23 శాతం పెరిగి రూ.2,597 కోట్లకు చేరాయి. ఆస్తుల నాణ్యతను పరిశీలిస్తే.. స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) అంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న 3.24 శాతం నుంచి 2.86 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు మాత్రం 1.18 శాతం నుంచి 1.28 శాతానికి పెరిగాయి.

బీఎస్‌ఈలో కంపెనీ షేరు ధర ఒకటిన్నర శాతం లాభపడి రూ.782 వద్ద ముగిసింది.

మారికో లాభం అప్

రూ. 460 కోట్లు

న్యూఢిల్లీ: ఎఫ్‌ఎంసీజీ రంగ దిగ్గజం మారికో లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 13 శాతం ఎగసి రూ. 460 కోట్లను తాకింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 406 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 27 శాతం జంప్‌చేసి రూ. 3,537 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు సైతం 30 శాతం పెరిగి రూ. 3,009 కోట్లను తాకాయి. ఆదాయంలో దేశీ బిజినెస్ నుంచి 28 శాతం వృద్ధితో రూ. 2,681 కోట్లు సమకూరింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 24 శాతం అధికంగా రూ. 856 కోట్ల ఆదాయం అందుకుంది. కాగా.. ఇతర ఆదాయంతో కలిసి మొత్తం టర్నోవర్ 26 శాతం మెరుగుపడి రూ. 3,576 కోట్లకు చేరింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్‌ఈలో 0.7 శాతం పెరిగి రూ. 746 వద్ద ముగిసింది.

క్యూ3 ఫలితాలు

వొడాఫోన్‌కు తగ్గిన నష్టాలు

రూ.5,286 కోట్లు

న్యూఢిల్లీ: టెలికం సేవల సంస్థ వొడాఫోన్ ఐడియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో (క్యూ3) రూ.5,286 కోట్ల కన్సాలిడేటెడ్ నష్టాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నష్టం రూ.6,609 కోట్లతో పోల్చితే సుమారు 20 శాతానికి పైనే తగ్గింది. ఆదాయం ఇదే కాలంలో రూ.11,117 కోట్ల నుంచి రూ.11,323 కోట్లకు పెరిగింది. ఒక్కో యూజర్ నుంచి సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) 7.3 శాతం పెరిగి రూ.186కు చేరింది. అంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఇది రూ.173గా ఉంది. కంపెనీ మొత్తం రుణ భారం రూ.2.09 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో బ్యాంక్‌లకు రూ.4,424 కోట్ల బకాయి పడగా, స్పెక్ట్రమ్‌కు సంబంధించి వాయిదా పడిన చెల్లింపులు రూ.1.24 లక్షల కోట్లు ఉన్నాయి.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్‌ఈలో 0.7 శాతం పెరిగి రూ. 746 వద్ద ముగిసింది.

ఎస్‌బీఐ లైఫ్ స్థిరమైన పనితీరు

లాభం రూ.577 కోట్లు

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి (క్యూ3) రూ.577 కోట్ల లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.551 కోట్లతో పోల్చి చూస్తే 5 శాతం పెరిగింది. ప్రీమియం ఆదాయం ఇదే కాలంలో రూ.24,828 కోట్ల నుంచి రూ.30,245 కోట్లకు దూసుకుపోయింది. మొత్తం ఆదాయం రూ.18,542 కోట్ల నుంచి రూ.45,803 కోట్లకు చేరింది. ముఖ్యంగా పెట్టుబడులపై ఆదాయం రూ.15,531 కోట్లకు పెరిగింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.6,282 కోట్ల నష్టం రావడం గమనించొచ్చు. కంపెనీ సాల్వెన్సీ రేషియో 191 శాతానికి తగ్గింది. 2024 డిసెంబర్ నాటికి ఇది 204 శాతంగా ఉంది. నిబంధనల ప్రకారం జీవిత బీమా కంపెనీ కనీసం 150 శాతం సాల్వెన్సీ రేషియో కొనసాగించాల్సి ఉంటుంది. ఎస్‌బీఐ లైఫ్ నిర్వహణ ఆస్తుల విలువ 19 శాతం పెరిగి రూ.5,11,710 కోట్లకు పెరిగింది.

ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఎస్‌బీఐ లైఫ్ షేరు ధర అర శాతం లాభపడి రూ.2052 వద్ద ముగిసింది.

ఏసీసీ లాభం నేలచూపు

రూ. 404 కోట్లు

న్యూఢిల్లీ: సిమెంట్ రంగ దిగ్గజం ఏసీసీ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 63 శాతం పడిపోయి రూ. 404 కోట్లకు పరిమితమైంది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 1,092 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 22 శాతం జంప్‌చేసి రూ. 6,391 కోట్లను అధిగమించింది. ఇది కంపెనీ చరిత్రలోనే ఒక త్రైమాసికానికి అత్యధికంకాగా.. గత క్యూ3లో రూ. 5,252 కోట్ల టర్నోవర్ సాధించింది. అయితే మొత్తం వ్యయాలు సైతం 17 శాతం పెరిగి రూ. 6,114 కోట్లను దాటాయి. సిమెంట్ బిజినెస్ ఆదాయం 7 శాతం పుంజుకుని రూ. 6,029 కోట్లను తాకింది. అమ్మకాల పరిమాణం ఒక త్రైమాసికానికి కొత్త రికార్డ్ సృష్టిస్తూ 11.3 మిలియన్ టన్నులుగా నమోదైంది. రెడీ మిక్స్ కాంక్రీట్ ఆదాయం 43 శాతం జంప్‌చేసి రూ. 492 కోట్లను అధిగమించింది. అమ్మకాల పరిమాణం 36 శాతం ఎగసి 0.97 మిలియన్ ఘనపు మీటర్లకు చేరింది. ఇది కూడా రికార్డేకావడం గమనార్హం!

ఏసీసీ షేరు బీఎస్‌ఈలో 0.2% నీరసించి రూ. 1,686 వద్ద ముగిసింది.

అరవింద్ ఫ్యాషన్స్ లాభం డౌన్

రూ. 36 కోట్లకు పరిమితం

న్యూఢిల్లీ: దుస్తుల రంగ దిగ్గజం అరవింద్ ఫ్యాషన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 22 శాతంపైగా క్షీణించి రూ. 36 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలుకు చేపట్టిన రూ. 29 కోట్ల వన్‌టైమ్ కేటాయింపులు ప్రభావం చూపినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 46.5 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 14 శాతం ఎగసి రూ. 1,377 కోట్లకు చేరింది. గత క్యూ3లో రూ. 1,203 కోట్ల టర్నోవర్ సాధించింది. అయితే మొత్తం వ్యయాలు సైతం 14 శాతం పెరిగి రూ. 1,300 కోట్లకు చేరాయి.

కంపెనీ షేరు బీఎస్‌ఈలో 4.3% జంప్‌చేసి రూ. 447 వద్ద ముగిసింది.

టీవీఎస్ మోటార్ లాభం జోరు

రూ. 891 కోట్లు

న్యూఢిల్లీ: ఆటో రంగ దిగ్గజం టీవీఎస్ మోటర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 46 శాతం జంప్‌చేసి రూ. 891 కోట్లను అధిగమించింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 609 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 11,035 కోట్ల నుంచి రూ. 14,756 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 10,175 కోట్ల నుంచి రూ. 13,369 కోట్లకు పెరిగాయి. ద్విచక్ర, త్రిచక్ర వాహన విక్రయాలు 27% ఎగసి 15.44 లక్షల యూనిట్లను తాకాయి.

కంపెనీ షేరు బీఎస్‌ఈలో 4.5% జంప్‌చేసి రూ. 3,719 వద్ద ముగిసింది.

టాటా కన్జూమర్ లాభం జూమ్

రూ. 385 కోట్లు

న్యూఢిల్లీ: ఎఫ్‌ఎంసీజీ రంగ దిగ్గజం టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 36 శాతం జంప్‌చేసి రూ. 385 కోట్లకు చేరింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 282 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 15 శాతం ఎగసి రూ. 5,112 కోట్లను తాకింది. దీనిలో దేశీ విభాగం అమ్మకాలు 13 శాతం పుంజుకుని రూ. 3,203 కోట్లకు చేరాయి. అంతర్జాతీయంగా బ్రాండెడ్ బిజినెస్ 17 శాతం బలపడి రూ. 1,400 కోట్లను తాకింది. కాగా.. ప్రస్తుత సమీక్షా కాలంలో మొత్తం వ్యయాలు 12 శాతం పెరిగి రూ. 4,582 కోట్లను దాటాయి. ఈ కాలంలో స్టార్‌బక్స్ కార్పొరేషన్‌తో ఏర్పాటు చేసిన జేవీ కొత్తగా 12 స్టోర్లకు తెరతీసింది.

స్వియాటెక్ అవుట్

- ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మరోసారి నిరాశ
- ‘కెరీర్ గ్రాండ్‌స్లామ్’ ఘనత కోసం తప్పని నిరీక్షణ
- పోలాండ్ స్టార్‌పై వరుస సెట్‌లలో నెగ్గిన రిబాకినా
- అనిసిమోవాపై గెలుపుతో సెమీస్‌లో పెగూలా

మెల్‌బోర్న్: అందని ద్రాక్షగా ఉన్న ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను సాధించి ‘కెరీర్ గ్రాండ్‌స్లామ్’ ఘనత సాధించాలని ఆశించిన పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీగా జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఎనిమిదోసారి బరిలోకి దిగిన స్వియాటెక్ ఈసారి క్వార్టర్ ఫైనల్ అడ్డంకిని దాటలేకపోయింది. కజకిస్తాన్ స్టార్, ప్రపంచ ఐదో ర్యాంకర్ ఎలెనా రిబాకినా 7–5, 6–1తో ప్రపంచ రెండో ర్యాంకర్ స్వియాటెక్‌ను బోల్తా కొట్టించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రిబాకినా చేతిలో స్వియాటెక్ ఓడిపోవడం ఇది రెండోసారి. 2023లో ప్రిక్వార్టర్ ఫైనల్లో రిబాకినా 6–4, 6–4తో స్వియాటెక్‌ను ఓడించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో స్వియాటెక్‌పై రెండుసార్లు నెగ్గిన ఏకైక ప్లేయర్‌గా రిబాకినా నిలిచింది. స్వియాటెక్‌తో 95 నిమిషాలపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో రిబాకినా 11 ఏస్‌లు సంధించింది. మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌లో 29 పాయింట్లకు 23 పాయింట్లు... రెండో సర్వీస్‌లో 30 పాయింట్లకు 17 పాయింట్లు సంపాదించింది. 26 విన్నర్స్ కొట్టిన 2023 రన్నరప్... 19 అనవసర తప్పిదాలు చేసింది. నెట్ వద్దకు ఏడుసార్లు దూసుకొచ్చి ఆరుసార్లు పాయింట్లు గెలిచిన రిబాకినా తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, స్వియాటెక్ సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు స్వియాటెక్ 10 విన్నర్స్ కొట్టి, 25 అనవసర తప్పిదాలు చేసింది. 24 ఏళ్ల స్వియాటెక్ నాలుగుసార్లు (2020, 2022, 2023, 2024) ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను... ఒకసారి (2025) వింబుల్డన్ టైటిల్‌ను...ఒకసారి (2022) యూఎస్ ఓపెన్ టైటిల్‌ను సాధించింది. వచ్చే ఏడాది స్వియాటెక్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను సాధిస్తే... మరియా షరపోవా (2012లో) తర్వాత ‘కెరీర్ గ్రాండ్‌స్లామ్’ పూర్తి చేసుకున్న రెండో క్రీడాకారిణిగా... ఓవరాల్‌గా 11వ క్రీడాకారిణిగా గుర్తింపు పొందుతుంది.

రిబాకినా

పెగూలా

స్వియాటెక్

అనిసిమోవా నిష్క్రమణ

గత ఏడాది వింబుల్డన్, యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచిన ప్రపంచ నాలుగో ర్యాంకర్ అనిసిమోవా (అమెరికా) ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మాత్రం అద్భుతం చేయలేకపోయింది. అమెరికాకే చెందిన ఆరో సీడ్ జెస్సికా పెగూలాతో జరిగిన మ్యాచ్‌లో అనిసిమోవా 2–6, 6–7 (1/7)తో ఓడిపోయింది. అనిసిమోవాపై గెలుపుతో పెగూలా తన కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు చేరింది. ఈ మ్యాచ్‌లో పెగూలా ఆరు ఏస్‌లు సంధించింది. మరోవైపు అనిసిమోవా ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. అనిసిమోవా 18 విన్నర్స్‌తో పోలిస్తే 20 విన్నర్స్ కొట్టిన పెగూలా 21 అనవసర తప్పిదాలు చేసింది. అనిసిమోవా 44 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. నాలుగుసార్లు అనిసిమోవా సర్వీస్‌ను బ్రేక్ చేసిన పెగూలా తన సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయింది.

నేటి మహిళల సెమీఫైనల్స్

సబలెంకా x స్వితోలినా
పెగూలా x రిబాకినా
మధ్యాహ్నం 2 గంటల నుంచి
సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

జొకోవిచ్‌ను గట్టెక్కించిన ముసెట్టి గాయం

పురుషుల సింగిల్స్ విభాగంలో 10 సార్లు చాంపియన్ నొవాక్ జొకోవిచ్ (సెర్బియా), డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినెర్ (ఇటలీ) సెమీఫైనల్లోకి ప్రవేశించారు. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో జొకోవిచ్‌కు ప్రత్యర్థి లొరెంజో ముసెట్టి (ఇటలీ) గాయం గట్టెక్కించగా... సినెర్ 6–3, 6–4, 6–4తో ఎనిమిదో సీడ్ బెన్ షెల్టన్ (అమెరికా)పై విజయం సాధించాడు. ముసెట్టితో జరిగిన మ్యాచ్‌లో జొకోవిచ్ తొలి రెండు సెట్‌లను 4–6, 3–6తో కోల్పోయాడు. మూడో సెట్‌లో మాత్రం 3–1తో ఆధిక్యంలో ఉన్నాడు. ఈ దశలో ముసెట్టి కాలికి గాయం కావడంతో అతను వైదొలిగాడు. దాంతో ఓడిపోయే అవకాశాలున్న చోట జొకోవిచ్ అదృష్టవశాత్తూ విజయతీరానికి చేరాడు. శుక్రవారం జరిగే సెమీఫైనల్స్‌లో జ్వెరెవ్ (జర్మనీ)తో అల్‌కరాజ్; సినెర్‌తో జొకోవిచ్ తలపడతారు.

1 ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో తొలి రెండు సెట్‌లు గెలిచి, ఆ తర్వాత గాయం కారణంగా వైదొలిగిన తొలి ప్లేయర్‌గా లొరెంజో ముసెట్టి నిలిచాడు.

5 ఓపెన్ శకంలో (1968 నుంచి) వరుసగా ఆరు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో సెమీఫైనల్‌కు చేరిన ఐదో ప్లేయర్‌గా సినెర్ గుర్తింపు పొందాడు. గతంలో ఇవాన్ లెండిల్, ఫెడరర్, జొకోవిచ్, నాదల్ ఈ ఘనత సాధించారు.

6 ఓపెన్ శకంలో (1968 నుంచి) ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వరుసగా నాలుగుసార్లు సెమీఫైనల్‌కు చేరిన ఆరో ప్లేయర్‌గా జొకోవిచ్ నిలిచాడు. గతంలో గిలెర్మో విలాస్, ఇవాన్ లెండిల్, స్టీఫెన్ ఎడ్బర్గ్, ఫెడరర్, ఆండీ ముర్రే ఈ ఘనత సాధించారు.

103 ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో అత్యధిక విజయాలు సాధించిన ప్లేయర్‌గా జొకోవిచ్ రికార్డు నెలకొల్పాడు. 102 విజయాలతో ఫెడరర్ పేరిట ఉన్న రికార్డును జొకోవిచ్ బద్దలు కొట్టాడు.

2 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెమీఫైనల్ చేరిన రెండో అతిపెద్ద వయస్కుడిగా జొకోవిచ్ (38 ఏళ్ల 241 రోజులు) గుర్తింపు పొందాడు. కెన్ రోజ్‌వాల్ (1977లో ; 42 ఏళ్ల 60 రోజులు) ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

సూర్య... మళ్లీ టాప్-10లోకి

దుబాయ్: భారత టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్–10లోకి వచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం విడుదల చేసిన పురుషుల టి20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అతను ఐదు స్థానాల్ని మెరుగుపర్చుకొని ఏడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టి20ల సిరీస్‌ను సూర్యకుమార్ నేతృత్వంలోని టీమిండియా రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే కైవసం చేసుకుంది. అంతేకాదు... ఏడాదిన్నరగా ఫామ్‌లో లేని సూర్య ఈ సిరీస్ మొదటి మ్యాచ్ నుంచే తన పూర్వ వైభవాన్ని అందుకున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో అతను 32, 82 నాటౌట్, 57 నాటౌట్ స్కోర్లతో జట్టు విజయాల్లో కీలకభూమిక పోషించాడు. మరోవైపు భారత్‌కే చెందిన అభిషేక్ శర్మ తన నంబర్‌వన్ ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. మిగతా భారత ఆటగాళ్లలో రెండో మ్యాచ్‌లో సునామీ ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్ ర్యాంకింగ్స్ జాబితాలోకి వచ్చేశాడు. అతను 64వ స్థానంలో ఉన్నాడు. శివమ్ దూబే 9 స్థానాలు మెరుగు పర్చుకొని 58వ ర్యాంక్‌లో కొనసాగుతుండగా... రింకూ సింగ్ 13 స్థానాలు ఎగబాకి 68వ స్థానానికి చేరాడు. టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నాలుగు స్థానాలు మెరుగుపర్చుకొని 13వ స్థానంలో, స్పిన్నర్ రవి బిష్ణోయ్ 13 స్థానాలు ఎగబాకి 19వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.

సూర్యకుమార్

హార్దిక్, అర్ష్‌దీప్ కీలకం: రోహిత్

న్యూఢిల్లీ: భారత జట్టు టి20 వరల్డ్ కప్ నిలబెట్టుకోవాలంటే అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జట్టు మాజీ కెప్టెన్, బ్యాటర్ రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. కొత్త బంతితో అర్ష్‌దీప్ చాలా ప్రమాదకారి అని, మిడిలార్డర్‌లో పాండ్యా బలమైన బ్యాటింగ్ జట్టుకు అదనపు ప్రయోజనాన్ని ఇస్తుందని రోహిత్ అన్నాడు. రోహిత్ నాయకత్వంలోనే 2024లో టీమిండియా వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. ‘కొత్త, పాత బంతులను ఒకే తరహాలో స్వింగ్ చేయడం అర్ష్‌దీప్ ప్రత్యేక బలం కాగా రెండు సందర్భాల్లోనూ వికెట్లు పడగొట్టగలడు. 2024 ఫైనల్లో అతను చాలా బాగా బౌలింగ్ చేసాడు. ఆరంభంలో డికాక్ వికెట్ తీసిన అర్ష్‌దీప్ 19వ ఓవర్లో తక్కువ పరుగులు ఇవ్వడం విజయానికి బాటలు వేసింది. ఈసారీ అదే జరుగుతుంది. జట్టులో పాండ్యా కూడా ఆల్‌రౌండర్‌గా ఎంతో విలువైన ఆటగాడు. బ్యాటింగ్ చివరి నాలుగు ఓవర్లలో 50 పరుగులు రాబట్టగలడు. అవసరమైతే 50/4 స్కోరు నుంచి జట్టు ఇన్నింగ్స్‌ను నిలబెట్టగలడు. పైగా ఏ దశలోనైనా బౌలింగ్ చేయగల సామర్థ్యం కూడా అతని సొంతం’ అని రోహిత్ ప్రశంసించాడు.

రోహిత్

నాకౌట్ బెర్త్ లక్ష్యంగా...

- నేటి నుంచి నాగాలాండ్‌తో ఆంధ్ర చివరి మ్యాచ్
- గెలిస్తే నేరుగా రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు అర్హత

న్యూఢిల్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో చివరి దశ పోటీలకు రంగం సిద్ధమైంది. నాకౌట్ దశకు ముందు జరగనున్న చివరి గ్రూప్ మ్యాచ్‌లు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గ్రూప్ ‘ఎ’లో నాగాలాండ్ జట్టుతో ఆంధ్ర తలపడనుంది. గత నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించి ఫుల్ జోష్‌లో ఉన్న రికీ భుయ్ సారథ్యంలోని ఆంధ్ర జట్టు... ఈ మ్యాచ్‌లో గెలిస్తే నేరుగా నాకౌట్ దశకు అర్హత సాధించనుంది. నాగాలాండ్‌లోని సోవిమా వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో సమష్టి ప్రదర్శనతో సత్తా చాటాలని ఆంధ్ర జట్టు భావిస్తోంది. గత మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ విదర్భపై చక్కటి విజయం సాధించిన ఆంధ్ర జట్టు ప్రస్తుతం 28 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. జార్ఖండ్, విదర్భ చెరో 25 పాయింట్లతో వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. కెప్టెన్ రికీ భుయ్‌తో పాటు శ్రీకర్ భరత్, షేక్ రషీద్, టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, కరణ్ షిండేలతో ఆంధ్ర జట్టు బ్యాటింగ్‌లో పటిష్టంగా ఉంది. ఈ సీజన్‌లో ఏ ఒక్కరి ప్రతిభ మీదో ఆధారపడకుండా... ఆంధ్ర జట్టు సమష్టి ప్రదర్శనతో సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లోనూ అదే మంత్రం జపించాలని చూస్తోంది. బౌలింగ్‌లో విజయ్, సాయితేజ, సౌరభ్ కుమార్, కేఎస్ఎన్ రాజు, శశికాంత్ కీలకం కానున్నారు. మరోవైపు తాజా సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఆరింట ఓడి... ఒక మ్యాచ్ ‘డ్రా’ చేసుకొని ఒకే పాయింట్‌తో పట్టిక అట్టడుగున ఉన్న నాగాలాండ్ జట్టు... ఆంధ్ర టీమ్‌కు ఏమేరకు పోటీనిస్తుందో చూడాలి.

రషీద్

ఛత్తీస్‌గఢ్‌తో హైదరాబాద్ ‘ఢీ’

మరోవైపు గ్రూప్ ‘డి’లో పడుతూ లేస్తూ సాగుతున్న హైదరాబాద్ జట్టు తమ చివరి మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్‌తో తలపడనుంది. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్న హైదరాబాద్ నాకౌట్‌కు దూరమైంది. రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ అందుబాటులో లేకపోగా... టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. బ్యాటింగ్‌లో అభిరత్ రెడ్డి, అమన్ రావు, రాహుల్ సింగ్, హిమతేజ, రాహుల్ రాధేశ్, రోహిత్ రాయుడు, నితీశ్ రెడ్డి చామా మిలింద్ కలిసికట్టుగా రాణించాల్సిన అవసరముంది. బౌలింగ్ సిరాజ్‌తో పాటు రక్షణ్ రెడ్డి, నితిన్ సాయి యాదవ్ కీలకం కానున్నారు. ఇతర కీలక మ్యాచ్‌ల్లో ఒడిశాతో జార్ఖండ్... ఉత్తరప్రదేశ్‌తో విదర్భ... బరోడాతో తమిళనాడు... మధ్యప్రదేశ్‌తో మహారాష్ట్ర... పంజాబ్‌తో కర్ణాటక... ముంబైతో ఢిల్లీ తలపడనున్నాయి.

నెదర్లాండ్స్ తొలిసారి...

మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత • ఏడోసారి వరల్డ్‌కప్ ఆడనున్న బంగ్లాదేశ్

ఖాట్మండు: ఈ ఏడాది ఇంగ్లండ్ వేదికగా జరగనున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీకి బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ అర్హత సాధించాయి. క్వాలిఫయింగ్ టోర్నమెంట్ ‘సూపర్ సిక్స్’లో ఈ రెండు జట్లు ‘హ్యాట్రిక్’ విజయాలు సాధించడం ద్వారా ముందంజ వేశాయి. నెదర్లాండ్స్ జట్టు మహిళల టి20 వరల్డ్‌కప్‌నకు అర్హత పొందడం ఇదే తొలిసారి కాగా... బంగ్లాదేశ్ ఏడోసారి బెర్త్ దక్కించుకుంది. ‘సూపర్ సిక్స్’లో భాగంగా బుధవారం జరిగిన పోరులో నెదర్లాండ్స్ జట్టు 21 పరుగుల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) అమెరికాపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన అమెరికా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో ధాటిగా ఆడిన నెదర్లాండ్స్ 12 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. వర్షం కారణంగా నెదర్లాండ్స్ లక్ష్యాన్ని 12 ఓవర్లకు 70 పరుగులుగా నిర్ణయించగా... అప్పటికే ఆ జట్టు లక్ష్యాన్ని అధిగమించింది. మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 39 పరుగుల తేడాతో థాయ్‌లాండ్‌పై గెలుపొందింది. మొదట బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 165 పరుగులు చేసింది. జువేరియా ఫిర్దోస్ (45 బంతుల్లో 56; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), శోభన (42 బంతుల్లో 59; 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్‌సెంచరీలతో రాణించారు. అనంతరం థాయ్‌లాండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 126 పరుగులకే పరిమితమైంది.

ఈ ఏడాది జూన్ 12 నుంచి జూలై 5 వరకు జరగనున్న టి20 వరల్డ్‌కప్‌లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఆతిథ్య హోదాలో ఇంగ్లండ్ నేరుగా అర్హత సాధించగా... 2024 టి20 ప్రపంచకప్ ప్రదర్శన ఆధారంగా ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ముందంజ వేశాయి. పాకిస్తాన్, శ్రీలంక జట్లు ఐసీసీ ర్యాంకింగ్స్ ద్వారా మెగా టోర్నీకి అర్హత సాధించగా... క్వాలిఫయర్స్ ద్వారా నాలుగు జట్లు వరల్డ్‌కప్ బెర్త్ దక్కించుకోనున్నాయి. అందులో తాజాగా బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ ప్రపంచకప్‌నకు అర్హత సాధించగా... ఈ టోర్నీలో పాల్గొననున్న మరో రెండు జట్లు త్వరలోనే తేలనున్నాయి.

మెరిసిన మార్క్‌రమ్, లిండే

తొలి టి20లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా విజయం

మార్క్‌రమ్

పార్ల్: టి20 ప్రపంచకప్ ఆరంభానికి ముందు వెస్టిండీస్‌తో జరుగుతున్న సిరీస్‌లో దక్షిణాఫ్రికా బోణీ కొట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన తొలి టి20లో ఆతిథ్య దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. మొదట వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. హెట్‌మైర్ (32 బంతుల్లో 48; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) టాప్ స్కోరర్. దక్షిణాఫ్రికా బౌలర్లలో ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ జార్జ్ లిండే 3 వికెట్లు... కేశవ్ మహరాజ్, కార్బిన్ బాష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా 17.5 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 176 పరుగులు చేసింది. కెప్టెన్ మార్క్‌రమ్ (47 బంతుల్లో 86 నాటౌట్; 9 ఫోర్లు, 3 సిక్స్‌లు)... ప్రిటోరియస్ (28 బంతుల్లో 44; 6 ఫోర్లు, 1 సిక్స్), రికెల్టన్ (32 బంతుల్లో 40 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) మెరిశారు.

టైర్లు లేకున్నా టీవీగా దిగింది

- ప్రమాదవశాత్తు దిగినా ప్రాణాలతో బయటపడిన సిబ్బంది
- ల్యాండింగ్ గేర్ లేకుండా నాసా విమానం ల్యాండింగ్

న్యూయార్క్: విమానం రన్‌వే మీద దిగేటప్పుడు ల్యాండింగ్ గేర్ సవ్యంగా తెరచుకుని టైర్ల మీదనే ల్యాండింగ్ అయ్యాక సైతం అగ్నిప్రమాదాల బారిన పడిన విమానాలు కోకొల్లలు. అలాంటిది టైర్లు బయటికి రాకుండానే నేరుగా విమానం బాడీ నేలను తాకినా విమానంలోని వారంతా క్షేమంగా ప్రాణాలతో బయటపడిన అద్భుత ఘటన అమెరికాలో జరిగింది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వారి విమానం ప్రమాదానికి గురైనప్పుడు ఈ అరుదైన ఘటన సంభవించింది. సంబంధిత వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. సంబంధిత వివరాలను నాసా తన 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేసింది. టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్‌కు ఆగ్నేయంగా ఉన్న ఎల్లింగ్టన్ విమానాశ్రయంలో ఈ విమానం సురక్షితంగా దిగింది. భూమి నుంచి గరిష్టంగా 63,000 అడుగుల ఎత్తులో ఆరున్నర గంటలపాటు ఏకధాటిగా ప్రయాణించగల డబ్ల్యూబీ57 రకం విమానాన్ని నాసా వినియోగిస్తోంది. జియోఇంజనీరింగ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ పరిశోధనల కోసం నాసా దీనిని ఉపయోగిస్తోంది. బుధవారం సైతం ఆకాశంలో ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో హఠాత్తుగా సాంకేతికసమస్య ఎదురైంది. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. దీంతో సమీప ఎల్లింగ్టన్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండింగ్‌కు ప్రయత్నించగా ల్యాండింగ్ గేర్ తెరచుకోకపోవడంతో టైర్లు లోపలివైపే ఉండిపోయాయి. అయినాసరే పైలట్లు ధైర్యంతో అలాగే విమానాన్ని కిందకు దింపారు. విమానం దిగువ బాడీ మొత్తం రన్‌వేను తాకుతూ అలాగే వందల మీటర్ల దూరం ముందుకెళ్లింది. దీంతో మంటలు చెలరేగాయి. వెనువెంటనే ఎయిర్‌పోర్ట్ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటల్ని ఆర్పేసి లోపలి వాళ్లందర్నీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. 60,000 అడుగుల ఎత్తులో జరిగే ప్రయోగాల కోసం ఉపయోగించే కీలక విమానం బుగ్గిపాలుకాకుండా పైలట్లు భలేగా రక్షించారని పలువురు పొగడ్తల్లో ముంచెత్తారు.

పట్టాలు తప్పని పారిశుధ్యం!

అద్దంలాంటి కన్నూర్ రైల్వేస్టేషన్

సాధారణంగా మన ఊళ్లలో రైల్వే స్టేషన్ అంటే ఎలా ఉంటుంది? ప్లాట్‌ఫాం నిండా పల్లీల తొక్కలు, పాన్‌పరాగ్ ఉమ్ములు, పట్టాల మీద ప్లాస్టిక్ కవర్లు, దుర్గంధం.. ప్రయాణికులకు అనుభవమే. కానీ, సోషల్ మీడియాలో ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్న ఒక వీడియో చూస్తే.. 'ఇది మన దేశంలోనేనా?'.. అని ముక్కున వేలేసుకోవడం ఖాయం!

మచ్చుకైనా కానరాని చెత్త

అస్సాంకు చెందిన రేజావుల్ అనే యువకుడు కేరళలోని కన్నూర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లినప్పుడు అక్కడి దృశ్యాలు చూసి ఆశ్చర్యం నుంచి తేరుకోలేకపోయాడు. వెంటనే కెమెరా తీసి ప్లాట్‌ఫాం నుంచి రైలు పట్టాల వరకు మొత్తం వీడియో తీశాడు. ప్లాట్‌ఫాం మీద అద్దంలా మెరుస్తున్న పలకలు ఒకెత్తయితే, సాధారణంగా చెత్తాచెదారంతో నిండిపోయే పట్టాల మీద.. కనీసం చిన్న కాగితం ముక్క కూడా కనిపించకపోవడం విశేషం. 'ఏక్ భీ కచ్రా నహీ మిలేగా' (ఇక్కడ ఒక్కటంటే ఒక్క చెత్త ముక్క కూడా మీకు దొరకదు!)'అని ఆ కుర్రాడు తన వీడియోలో కొనియాడాడు.

మిలియన్ల వ్యూస్..

ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల్లోనే వైరలై మిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టింది. ఇది కేవలం రైల్వే అధికారుల ఘనత మాత్రమే కాదు, అక్కడి ప్రజల పౌర బాధ్యత (సివిక్ సెన్స్)కు నిదర్శనమని నెటిజన్లు నీరాజనాలు పడుతున్నారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ప్రజలు సహకరించకపోతే ఏ ప్రాంతం శుభ్రంగా ఉండదని ఈ వీడియో నిరూపించింది. శుభ్రత అనేది వనరుల మీద కాదు, మనుషుల ఆలోచనా విధానం మీద ఆధారపడి ఉంటుందని కేరళ ప్రజలు చాటిచెప్పారు. మిగతా రాష్ట్రాల వారు కూడా కన్నూర్ స్టేషన్‌ను ఆదర్శంగా తీసుకోవాలంటూ నెటిజన్లు వ్యాఖ్యలతో హోరెత్తిస్తున్నారు. పాలనా యంత్రాంగం పని కాదిది.. మన అందరి బా ధ్యతని కన్నూర్ స్టేషన్ గట్టిగా నినదిస్తోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

శుభ్రంగా కన్పిస్తున్న ప్లాట్‌ఫామ్ పరిసరాలు

మంచు 'నది'!

హిమాచల్ ప్రదేశ్‌లో కరుగుతున్న మంచు కొండలు

మంచు కురవడం తెలిసిందే.. కానీ మంచు పారడమే వింత. ఎండిపోయిన నేలలు.. మంచు కోసం నిరీక్షించిన కొండల్ని ఒక్కసారిగా ప్రకృతి పలకరించింది. కానీ, ఈసారి పలకరింపు మామూలుగా లేదు. హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా, పాంగి లోయలో ప్రకృతి ఒక అద్భుతాన్ని ఆవిష్కరించింది. గలగల పారే నదులను చూసుంటాం, కానీ ఇక్కడ ఏకంగా 'మంచు నదే'రోడ్ల మీద ఉరకలేస్తోంది..

కనులముందే కదిలే హిమ కావ్యం!

దాదాపు ఏడాది కాలంగా మంచు కరువుతో అల్లాడిన హిమాలయాల్లో, పశ్చిమ గాలులు సృష్టించిన ఇంద్రజాలమిది. పన్నెండు అంగుళాల మందపాటి మంచు పొర కరిగి, లోయల వెంట ప్రవహిస్తుంటే.. అది చూడ్డానికి తెల్లటి పాల సముద్రంలా కనిపిస్తోంది. స్థానికులు ఆ మంచు నదిపై అడుగులు వేస్తూ ప్రాణాలకు తెగించి ప్రయాణిస్తున్న దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి.

దారులు అదృశ్యం

అందాన్ని పక్కన పెడితే, ఈ హిమపాతం సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. హిమాచల్‌లో ఏకంగా 700కు పైగా రోడ్లు మంచు కింద కూరుకుపోయాయి. విమానాలు రద్దయ్యాయి, హైవేలు మూతపడ్డాయి. జమ్మూ కశ్మీర్ నుంచి ఉత్తరాఖండ్ వరకు అంతా మంచు మేఘాలు కమ్ముకున్నాయి. ఒకవైపు ఢిల్లీలో వడగళ్ల వాన, మరోవైపు హిమాలయాల్లో మంచు తుపాన్లు.. ప్రకృతి తన గమనాన్ని ఎంత వేగంగా మార్చుకుంటుందో ఈ దృశ్యాలే సాక్ష్యం.

వరం.. శాపం ఒకేసారి

మంచు కురవడం వల్ల గంగా, బియాస్, చీనాబ్ వంటి నదులకు జీవం వస్తుంది. అటు పంజాబ్, హరియాణా రైతులు సాగు చేసే గోధుమ పంటకు ఇది అమృతం లాంటిది. కానీ, ఇలా ఒక్కసారిగా విరుచుకుపడే ప్రతికూల వాతావరణం.. భవిష్యత్తులో పెను ప్రమాదాలకు సూచికని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆ తెల్లటి పొర కింద లోయ ఉంది.. హిమాచల్ మంచు అందం వెనుక ఒక భయానక నిశ్శబ్దం దాగి ఉంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

ద.కొరియా మాజీ అధ్యక్షుని భార్యకు 20 నెలల జైలు

సియోల్: పదవీచ్యుత దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ భార్య కిమ్ కియోన్ హీకు అవినీతి కేసులో 20 నెలల జైలుశిక్ష పడింది. రాజకీయ లబ్ధి చేకూరుస్తానని వాగ్దానం చేసి యూనిఫికేషన్ చర్చి నుంచి అత్యంత ఖరీదైన 'గ్రాఫ్' బ్రాండ్ డైమండ్ నెక్లెస్, 'ఛానెల్' బ్యాగ్ వంటి లగ్జరీ ఉత్పత్తులను బహుమతులుగా పొందారన్న ఆరోపణలు రుజువుకావడంతో సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు బుధవారం ఆమెను దోషిగా తేల్చుతూ తీర్పునిచ్చింది.

భారతీయుని అరెస్ట్

లండన్: బ్రిటన్‌లోని తూర్పు లండన్ పరిధిలోని ఇల్ఫోర్డ్‌లో సొంతింట్లో మహిళను హత్యచేసిన ఘటనలో 57 ఏళ్ల భారతీయ మూలాలున్న దలీప్ ఛద్దాను యూకే పోలీసులు మంగళవారం అరెస్ట్‌చేశారు. ఘటనాస్థలిలోనే దలీప్‌ను అదుపులోకి తీసుకున్నామని, మృతురాలు దలీప్ భార్య అయి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తంచేశారు.

యూరప్ దేశాల్లో మన ఆయుష్ సేవలు

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఆయుష్ వైద్యులకు లబ్ధి

ఆయుర్వేదం, యోగా నేర్చుకున్న యువతకు చక్కటి ఆదాయం

'ఆర్య వైద్యశాల'శత వార్షికోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

న్యూఢిల్లీ: చరిత్రాత్మక ఇండియా–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో భారతీయ ప్రాచీన సంప్రదాయ వైద్య సేవలు అందించే వారు విశేషంగా ప్రయోజనం పొందుతారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మన ఆయుష్ వైద్యులు ఇకపై యూరోపియన్ యూనియన్ సభ్య దేశాల్లోనూ వైద్య చికిత్సలు, సేవలు అందించవచ్చని తెలిపారు. వారికి అక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మనదేశంలో ఆర్జించిన వైద్య అర్హతలతో యూరప్ దేశాల్లో పని చేయవచ్చని సూచించారు. ఆయుర్వేదం, యోగా వంటివి నేర్చుకున్న యువతకు చక్కటి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. కేరళలోని ఆర్య వైద్యశాల చారిటబుల్ హాస్పిటల్ శత వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ బుధవారం ఒక వీడియో సందేశం విడుదల చేశారు. ఈయూతో కుదిరిన ఒప్పందాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారతీయ సంప్రదాయ వైద్య సేవలకు, వైద్యులకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

యూరప్ దేశాల్లో వెల్‌నెస్ కేంద్రాలు

ఈయూతో ఒప్పందంలో భాగంగా యూరప్ దేశాల్లో ఆయుష్ వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయొచ్చని ప్రధానమంత్రి వివరించారు.

మన సంప్రదాయ ఆయుర్వేద, ఆయుష్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. శతాబ్దాలపాటు ఆయుర్వేదంతో భారతీయులు ప్రయోజనం పొందారని గుర్తుచేశారు. కానీ, దురదృష్టవశాత్తూ నేడు ఆయుర్వేదం గురించి మన దేశంలోనే ప్రజలకు పూర్తిగా తెలియని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఆయుర్వేదం ప్రాముఖ్యతను దేశ విదేశాల్లో ప్రజలకు వివరించాల్సిన అవసరం వచ్చిందని ఉద్ఘాటించారు. సాక్ష్యాల ఆధారిత పరిశోధనలు, పరిశోధన పత్రాల అందుబాటులో లేకపోవడం వల్లే ఆయుర్వేదం గురించి ప్రజలకు తెలియడం లేదని అభిప్రాయపడ్డారు.

600కుపైగా ఔషధాల తయారీ

సైన్స్, ప్రజల విశ్వాసం ఆధారంగా ఆయుర్వేద విధానాలను పరీక్షిస్తే అవి బలోపేతం అవుతాయని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆయుర్వేదానికి ప్రాముఖ్యత లభించేలా ఆర్య వైద్యశాల కృషి చేస్తోందని ప్రశంసించారు. సీఎస్ఐఆర్, ఐఐటీ వంటి సంస్థలతో కలిసి పని చేస్తూ ఆయుర్వేదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోందని తెలిపారు. దీనిపై ఎన్నో పరిశోధనలు చేస్తోందన్నారు. ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానాలను పరిరక్షించడంలో, మరింత అభివృద్ధి చేయడంలో ముందంజలో ఉందని వివరించారు. ఆర్య వైద్యశాల వ్యవస్థాపకుడు వైద్య రత్నం పి.ఎస్.వారియర్ అందించిన సేవలను ప్రధాని మోదీ ప్రత్యేకంగా గుర్తుచేశారు. శతాబ్దాలుగా మానవళికి భారత్ అందిస్తున్న సేవలకు, సంప్రదాయ వైద్యానికి ఆర్య వైద్యశాల ఒక ప్రతీక అని వ్యాఖ్యానించారు. ఆర్య వైద్యశాల 600కుపైగా ఔషధాలు తయారు చేస్తోందని, దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆసుపత్రులను నిర్వహిస్తోందని వెల్లడించారు. విదేశాల నుంచి సైతం రోగులు వస్తుంటారని తెలిపారు.

ఒప్పందం చేసుకోకుంటే మారణహోమమే

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్/బాగ్దాద్: బద్ధ శత్రువు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి దాడుల హెచ్చరికలు చేశారు. అణ్వాయుధాల్లో వినియోగం కోసం కొనసాగిస్తున్న అత్యంత నాణ్యమైన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం నిలిపేయాలని ఇరాన్‌కు సూచించారు. మాట వినకపోతే మారణహోమం తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన సొంత సామాజికమాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌పెట్టారు. '' భారీ స్థాయిలో యుద్ధనౌకలు, సైన్యం ఇరాన్ దిశగా కదులుతోంది. అత్యంత శక్తివంత ఆయుధాలతో, ఉత్సుకతతో, సదుద్దేశంతో సాయుధులు ఇరాన్ వైపుగా వెళ్తున్నారు. ప్రతిష్టాత్మక యుద్ధ విమాన వాహకనౌక 'అబ్రహం లింకన్' ఈ బలగాలకు సారథ్యం వహిస్తోంది. వెనెజువెలాలో మాదిరే ఆపరేషన్‌కు సిద్ధమవుతోంది. వెనెజువెలాలో తరహాలో మిషన్‌ను పూర్తిచేసేందుకు ఉత్సాహం చూపిస్తోంది. అవసరమైతే వేగంగా, హింసాత్మకంగా పని పూర్తిచేస్తారు. ఇరాన్ త్వరగానే చర్చలకు ముందుకొస్తుందని ఆశిస్తున్నా. అణ్వాయుధాలు ప్రయోగించాల్సిన పనిలేకుండానే సామరస్యంగా చర్చలు జరుపుదాం. సమయం మించిపోతోంది. ఇప్పటికైనా ఇరాన్ మాతో ఒప్పందం కుదుర్చుకోవాలి. లేదంటే ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ సిద్ధంగా ఉంది. ఇరాన్ వినాశనం తప్పదు. మేం చేసే తదుపరి దాడి దారుణంగా ఉంటుంది. అలా జరక్కుండా చూసుకోండి'' అని ట్రంప్ హెచ్చరించారు. దాడులు చేస్తామని భయాందోళనలు ఓవైపు పెంచుతూ మళ్లీ చర్చలకు కూర్చోవాలంటే కుదరదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించిన కొన్ని గంటలకే ట్రంప్ పైవిధంగా మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

మాలికీ వస్తే మద్దతివ్వను

పొరుగున ఉన్న ఇరాక్‌లో మాజీ ప్రధాని నౌరీ అల్ మాలికీ మళ్లీ అధికార పగ్గాలు స్వీకరిస్తే అమెరికా తన సహాయ సహకారాలకు చరమగీతం పాడుతుందని ట్రంప్ హెచ్చరించారు. ''మాలికీ పరిపాలనాకాలంలో ఇరాక్ పేదరికంలోకి జారిపోయింది. అంతటా అశాంతి నెలకొంది. మళ్లీ అతను ఎన్నికైతే మా నుంచి ఎలాంటి మద్దతు ఉండదు. మా నుంచి సాయం ఆగిపోతే ఇరాక్ అభివృద్ధి పథం నుంచి పక్కకు పడిపోతుంది. విజయాలు, దేశ శ్రేయస్సు, స్వేచ్ఛ అనేవి కలలుగానే మిగిలిపోతాయి'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనిపై మాలికి స్పందించారు. ''ఇరాక్ ఎన్నికలు, అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం అనవసరం. అమెరికా కల్గజేసుకోవడంతో ఇరాక్ సార్వభౌమత్వం ఉల్లంఘనకు గురవుతోంది'' అని మాలికీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరాక్‌లో బలమైన షియా రాజకీయ పార్టీల కూటమి అయిన 'కోఆర్డినేషన్ ఫ్రేమ్‌వర్క్' తమ తదుపరి ప్రధాని అభ్యర్థిగా మాలికీని బలపరుస్తున్న విషయం తెల్సిందే.

హెచ్-1బీలకు ఉద్యోగాలివ్వకండి

- రాష్ట్ర వర్సిటీలు, ఏజెన్సీలకు టెక్సాస్ గవర్నర్ ఆదేశం
- టెక్సాస్‌లో పెరిగిన హెచ్-1బీ వీసాదారుల కష్టాలు

హ్యూస్టన్: ప్రభుత్వ నిధులతో పనిచేసే తమ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, విభాగాల్లో హెచ్-1బీ వీసాదారుల నియమాకాలను తక్షణం నిలిపేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో హెచ్-1బీ ఉద్యోగ వీసాదారుల కష్టాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ''టెక్సాస్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ టెక్సాస్ కార్మికులు, టెక్సాస్‌లోని సంస్థల యాజమాన్యాల ప్రయోజనాల కోసం మాత్రమే పాటుపడాలి. ఇలాంటి టెక్సాస్‌లో హెచ్-1బీ వీసా పథకంలో పలు అవకతవకలు జరిగాయని తెలుస్తోంది. హెచ్-1బీ వీసాలను పలువురు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికాలో ఉద్యోగాలు అమెరికా కార్మికులకే దక్కాలి. అలాగే టెక్సాస్‌లో ఉద్యోగ అవకాశాలు టెక్సాస్ ప్రజలకే దక్కాలి. అందులో భాగంగానే మన రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారుల నిధులతో పనిచేసే అన్ని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న హెచ్-1బీ వీసాదారుల పిటిషన్ల పరిశీలనను తక్షణం నిలిపేయండి'' అని వర్సిటీలు, ఏజెన్సీలకు రాసిన లేఖలో గ్రెగ్ పేర్కొన్నారు. ''నియామకాల నిబంధనలను కఠినతరం చేశాం. హెచ్-1బీ వీసాదారులను నియమించుకునే ప్రక్రియను 2027 మే 31వ తేదీదాకా నిలిపివేస్తున్నాం. కొన్ని ఉద్యోగాల్లో హెచ్-1బీ వీసాదారులను నియమించుకోవడం తప్ప మరో మార్గంలేదని టెక్సాస్ వర్క్ ఫోర్స్ కమిషన్ నుంచి సిఫార్సు లేఖలు తీసుకొచ్చిన సందర్భాల్లో మాత్రమే పాక్షికంగా మినహాయింపు వర్తిస్తుంది'' అని ఆయన స్పష్టంచేశారు. '' మీ పరిధిలో ఎంత మంది హెచ్-1బీ వీసాదారులకు ఉద్యోగాలిచ్చారు? ఎలాంటి ఉద్యోగాలిచ్చారు? వాళ్లది ఏ దేశం? వాళ్ల వీసా గడువు తేదీలను పేర్కొంటూ వివరాలు సమర్పించండి'' అని గ్రెగ్ ఆదేశించారు. టెక్సాస్ ప్రభుత్వ వర్సిటీల్లో వందలాది మంది విదేశీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో ఇంజనీరింగ్, ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక రంగాల నుంచి భారతీయులు సైతం పెద్ద సంఖ్యలో ఉన్నారు. హెచ్-1బీ వీసాదారుల ఉద్యోగ నియమకాలు ఆగిపోతే వర్సిటీల్లో పరిశోధన, ఆవిష్కరణ రంగాలు కుదేలయ్యే ప్రమాదముందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గ్రెగ్ నిర్ణయంతో స్థానికులకు ఉద్యోగాలు దక్కుతాయని కొందరు భావిస్తుంటే ఉన్నత విద్య, పరిశోధనలో అంతర్జాతీయంగా టెక్సాస్ పోటీతత్వం తగ్గిపోతుందని విమర్శకులు వ్యాఖ్యానించారు.

'కర్తవ్యం మరచి కథలు చెబుతున్నారా?

వీధి శునకాల అంశంలో రాష్ట్రాలపై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ: వీధి శునకాల సంతతి వృద్ధిని కట్టడిచేసే లక్ష్యంతో వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలంటూ తాము గతంలో ఇచ్చిన తీర్పును చాలా రాష్ట్రాలు గాలికొదిలేశాయంటూ సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టు సహాయకులుగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రాలు ఏ మేరకు క్షేత్రస్థాయిలో అమలుచేస్తున్నాయో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాల ధర్మాసనానికి నివేదించారు. ''జంతువుల జనన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఉత్తర్వులో ఆదేశించారు. వీధి శునకాలకు కు.ని. ఆపరేషన్లు చేయాలని సూచించారు. వాటికి షెల్టర్లను నిర్మించాలని ఆదేశించారు. ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోకి వీధికుక్కలు రాకుండా కంచెలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఇవేమీ రాష్ట్రాలు సరిగా అమలుచేయట్లేదు'' అని గౌరవ్ వెల్లడించారు. రాష్ట్రాల నిర్లక్ష్య వైఖరిపై ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. '' మేం ఇచ్చిన తీర్పును అమలుచేసే కర్తవ్యాన్ని రాష్ట్రాలు గాలికొదిలేసి గాల్లో కోటలు కడుతున్నాయి. కథలు చెబుతున్నాయి. అస్సాం మినహా ఏ రాష్ట్రం కూడా కుక్కకాటు ఘటనలు ఎన్ని జరిగాయో నమోదుచేయలేదు'' అని కోర్టు వ్యాఖ్యానించింది. తెలంగాణ, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు చేపట్టిన చర్యలను గురువారం కోర్టుకు నివేదిస్తానని గౌరవ్ అగర్వాల్ చెప్పారు.

విద్యార్థులకు పోస్టల్ బ్యాలెట్ చాన్సివ్వండి

సుప్రీంకోర్టును కోరిన లా విద్యార్థి

న్యూఢిల్లీ: పోలింగ్ రోజున విశ్వవిద్యాలయానికి సెలవులేని కారణంగా పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలంటూ తమిళనాడు నేషనల్ లా యూనివర్సిటీ విద్యార్థి వేసిన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు బుధవారం అంగీకారం తెలిపింది. స్టూడెంట్ ఓటర్లకూ పోస్టల్ బ్యాలెట్ కల్పించేలా కేంద్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వాలను ఆదేశించాలని 24 ఏళ్ల వర్సిటీ విద్యార్థి జె జయసుధాకర్ తన పిటిషన్‌లో కోరారు. ఈ కేసులో సీనియర్ న్యాయవాది పరమేశ్వర్ తన వాదనలు విన్పించారు. '' ముందస్తు పోలీస్ నిర్బంధంలో ఉన్న వ్యక్తికి సైతం పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నారుగానీ ఒక విద్యార్థికి పోస్టల్ ఓటు హక్కు లేకుండాపోయింది'' అని అన్నారు. తమ సొంత నియోజకవర్గాలకు ఆవల విద్యాసంస్థల పరిధిలో ఉండిపోయిన విద్యార్థి ఓటర్లకూ పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని మరో లాయర్ జోస్ కోరారు.

120 ఏళ్లనాటి కేసులో మధ్యవర్తిగా మాజీ జడ్జి

న్యూఢిల్లీ: తమిళనాడులోని కాంచీపురంలో ప్రాచీన శ్రీ దేవరాజస్వామి ఆలయంలో శ్రీ వైష్ణవుల్లో ఏ వర్గం పూజారులు పూజాకార్యక్రమాలను నిర్వహించాలనే 120 ఏళ్లనాటి వివాదంలో మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ జడ్జి సంజయ్ కిషన్ కౌల్‌ను ప్రధాన మధ్యవర్తిగా నియమిస్తూ బుధవారం సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. గత ఏడాది డిసెంబర్‌లో మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఎస్ నారాయణన్ అనే వ్యక్తి దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం బుధవారం విచారించింది. వేదకాలాయ్ వర్గమే ఆలయంలో పూజాకైంకర్యాలు చేసేలా అనుమతి మంజూరుచేయాలంటూ నారాయణన్ తన పిటిషన్‌లో కోరారు. దశాబ్దాలుగా థెంకలాయ్ వర్గమే పూజాక్రతువుల్లో భాగస్వామిగా ఉండటాన్ని పిటిషనర్ ప్రశ్నించారు. ఈ కేసు తదుపరి విచారణను మార్చి నెల 13వ తేదీకి కోర్టు వాయిదావేసింది.

'జస్టిస్ స్వామినాథన్' అంశంలో మీ స్పందనేంటి?

తమిళనాడు సర్కార్‌ను కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: మదురైలోని థిరుప్పారాన్‌కుండ్రం కొండపై కార్తీకదీపం వెలిగించేందుకు అనుమతి ఇచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌పై మతపర ఆరోపణలు చేసిన నిరసనకారులపై చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్ విషయంలో మీ స్పందన తెలపాలని డీఎంకే సర్కార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఆ రాష్ట్ర డీజీపీ, చెన్నై పోలీస్ కమిషనర్, తదితరులకూ జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ పీబీ వరాలేల ధర్మాసనం నోటీసులు జారీచేసింది. ఈ కేసులో పురోగతిపై నివేదిక ఇవ్వాలని డీఎంకే ప్రభుత్వాన్ని కోరింది. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి రెండో తేదీకి వాయిదావేసింది. డీఎంకే మిత్రపక్షాలు, కార్యకర్తలు, లాయర్లు మద్రాస్ హైకోర్టు చెన్నై, మదురై ప్రాంగణాల్లో జడ్జికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉల్లంఘనలకు పాల్పడ్డారని న్యాయవాది జీఎస్ మణి ఈ పిటిషన్ వేశారు.

మైనారిటీ సర్టిఫికేట్ కోసమే బౌద్ధంలోకి

న్యూఢిల్లీ: హరియాణాలో అగ్రకులాలకు చెందిన వ్యక్తులు కేవలం మైనారిటీ రిజర్వేషన్ లబ్ధి పొందేందుకు బౌద్ధమతంలోకి మారుతున్నారని, ఇదో కొత్త తరహా మోసమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అసలు రాష్ట్రంలో మైనారిటీ వర్గాలను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు? ఎంత మందికి జారీ చేశారు? ఇందుకు అవలంభిస్తున్న విధానాలను వివరిస్తూ నివేదిక సమర్పించాలని హరియాణా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం ఆదేశించింది. తనను మైనారిటీ అభ్యర్థిగా గుర్తించాలంటూ హిసార్‌కు చెందిన నిఖిల్ పునియా పెట్టుకున్న పిటిషన్‌ను సీజేఐ పరిశీలించారు. సీజేఐ సైతం హిసార్ ప్రాంతవాసే. దాంతో ఆయన '' మీరు పునియాలో ఏ వర్గం?''అని ప్రశ్నించారు. తాను జాట్ పునియా అని సమాధానమిచ్చారు. జాట్‌లు మైనార్టీ ఎలా అవుతారు? అని ఆయన అడగ్గా తాను బౌద్ధమతం స్వీకరించానని, మతం మార్చుకోవడం తన హక్కు అని వాదించాడు. దీంతో సీజేఐ ''అద్భుతం. ఇదొక కొత్త రకం మోసం'' అని వ్యాఖ్యానించారు.

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై మరో పిల్

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో 241 మంది ప్రాణాలు బలిగొన్న ఎయిర్‌ఇండియా విమాన ప్రమాద ఘటనపై కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలంటూ 'సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్' దాఖలుచేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను బుధవారం సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. '' విమాన ప్రమాదంతో పౌరుల జీవించే హక్కు, సమానత్వ హక్కు, సమాచారం పొందే హక్కుల ఉల్లంఘన జరిగింది. బోయింగ్–787 విమానంలో సమస్య ఉందని, పైలెట్ల తప్పిందం లేదని పైలట్ల సంఘాలు చెబుతున్నాయి'' అని ఆయన వాదించారు. దీంతో సీజేఐ స్పందించారు. '' ఈరోజు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే సంబంధ పిటిషన్ల విచారణ కొనసాగుతోంది. మీ కేసును త్వరలోనే విచారిస్తాం'' అని సీజేఐ చెప్పారు. ఈ ప్రమాదంలో మరణించి కెప్టెన్ సుమీత్ సబర్వాల్ తండ్రి పుష్కరాజ్ సైతం కేసు వేశారు.

16 వేల మందికి అమెజాన్ ఉద్వాసన

న్యూయార్క్: టెక్నాలజీ దిగ్గజం అమెజాన్ తన ఉద్యోగులపై మరోసారి భారీగా వేటు వేస్తోంది. ఈసారి ఏకంగా 16 వేల మంది ఉద్యోగులను తొలగిస్తోంది. కృత్రిమ మేధ సేవల వినియోగాన్ని పెంచుకోవాలని నిర్ణయించింది! కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గాలెటీ బుధవారం ఈ మేరకు ప్రకటించారు. 'అమెరికాలోని కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కొత్త బాధ్యతల్లో కుదురుకునేందుకు 90 రోజుల గడువిస్తాం. అందులో విజయవంతం కానివారిని, ఆ బాధ్యతలకు ఇష్టపడని వారిని పంపించేస్తాం'' అంటూ బ్లాగ్‌లో ఆమె పోస్టు చేశారు. అయితే కంపెనీ భావి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త నియామకాల ప్రక్రియను ఇకముందు కూడా కొనసాగిస్తామన్నారు. గత మూడు నెలల్లో అమెజాన్ భారీగా ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. గత అక్టోబర్‌లో 14 వేల మందికి కంపెనీ ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ నుంచి 2021లో సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ వ్యయ నియంత్రణపై దృష్టి సారించారు. వచ్చే కొన్నేళ్లలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే తన లక్ష్యమని ఆండీ స్పష్టం చేశారు.

దేశంలో తొలిసారి భూదానాలు చేసిన రాజులు?

మౌర్యుల అనంతర యుగం

భారతదేశ చరిత్రలో మౌర్య సామ్రాజ్యం పతనమైనప్పటి నుంచి గుప్తుల పరిపాలన ప్రారంభమయ్యేంత వరకు ఉన్న కాలాన్ని (క్రీ.పూ. 200 - క్రీ.శ. 300) 'మౌర్యుల అనంతర యుగం'గా పిలుస్తారు. ఈ కాలంలో అనేక దేశీయ, విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. దేశంలో రాజకీయ వికేంద్రీకరణ, అనిశ్చిత పరిస్థితులు ఉండటం వల్ల కొంతమంది చరిత్రకారులు దీన్ని 'చీకటి యుగం'గా పేర్కొన్నారు. సాంస్కృతికంగా, ఆర్థికంగా ఈ యుగంలో అనేక కీలక పరిణామాలు సంభవించి తర్వాతి కాలంలో భారతదేశ చరిత్రపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి.

దేశీయ రాజవంశాలు

శుంగవంశం

విదిష రాజధానిగా మగధను పాలించారు.

పుష్యమిత్ర శుంగుడు: శుంగ వంశ స్థాపకుడు. చివరి మౌర్య చక్రవర్తి బృహద్రధుని వద్ద సేనాధిపతిగా ఉంటూ, చక్రవర్తిని చంపి ఇతడు స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. పతంజలి ఇతడి వద్ద ప్రధాన పురోహితునిగా పనిచేశాడు. ఇతడి ఆధ్వర్యంలోనే పుష్యమిత్రుడు అశ్వమేథ యాగాన్ని నిర్వహించాడు.

అగ్నిమిత్రుడు: పుష్యమిత్రుని తర్వాత సింహాసనం అధిష్ఠించిన రాజు ఇతడు. కాళిదాసు రచించిన 'మాళవికాగ్నిమిత్ర' అనే కావ్యంలోని కథానాయకుడు ఇతడే. అగ్నిమిత్రుని తర్వాత జేఠమిత్రుడు, వసుమిత్రుడు, వజ్రమిత్రుడు అనే అంతగా ప్రాధాన్యం లేని రాజులు పాలించారు.

భాగవతుడు: బేసనగర్ స్తంభ శాసనంలో పేర్కొన్న భాగభద్రుడు ఇతడే. ఇండో గ్రీకు రాజు యాంటియాల్‌సిడాస్ రాయబారి హెలియోడోరస్ ఇతడి ఆస్థానాన్ని సందర్శించాడు.

దేవభూతి: శుంగ వంశంలో చివరి రాజు. ఇతడు తన మంత్రి వాసుదేవుని చేతిలో హత్యకు గురయ్యాడు.

కణ్వ వంశం

ఇది శుంగుల తర్వాత మగధను పాలించిన మరో బ్రాహ్మణ వంశం. వీరి రాజధాని పాటలీపుత్రం.

వాసుదేవకణ్వుడు: కణ్వ వంశ స్థాపకుడు. ఇతని తర్వాత భూమిమిత్రుడు, నారాయణుడు అనే బలహీన రాజులు పాలించారు.

సుశర్మ: ఇతడు కణ్వవంశంలో చివరి పాలకుడు. ఆంధ్ర శాతవాహన రాజు (వాశిష్ఠి పుత్ర పులోమావి లేదా మొదటి పులోమావి అని చరిత్రకారుల అభిప్రాయం) మగధపై దాడిచేసి ఇతడిని అంతం చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి.

చేది వంశం

దీన్నే 'మహా మేఘవాహన' వంశం అని కూడా పిలుస్తారు. ఈ వంశస్థాపకుడు మహా మేఘవాహనుడు.

ఖారవేలుడు: చేది వంశంలో అందరికంటే గొప్పవాడు ఖారవేలుడు. ఇతడు తన పాలనా కాలంలోని తొలి 14 ఏళ్ల చరిత్ర గురించి తెలియజేస్తూ భువనేశ్వర్ సమీపంలోని ఉదయగిరి కొండలపై 'హాతిగుంఫ' అనే గుహ వద్ద ఒక శాసనం వేయించాడు. ఇతడు మగధను జయించి, నందుల కాలంలో కళింగ నుంచి తీసుకు వెళ్లిన జైన తీర్థంకరుల విగ్రహాలను వెనక్కి తెచ్చాడు. శాతవాహనులను కూడా ఓడించి వారి సామ్రాజ్యంలోని 'పితుండ' అనే నగరాన్ని ధ్వంసం చేశాడు.

సంగం రాజ్యాలు

ఈ కాలంలో దక్షిణ భారతదేశాన్ని పాలించిన చోళ, చేర, పాండ్య రాజ్యాలను 'సంగం' రాజ్యాలుగా పేర్కొంటారు. సంగం అంటే పాండ్యుల రాజధాని మధురైలో జరిగిన కవి సమ్మేళనాలు. ఈ సమావేశాల్లో సంకలనం చేసిన సాహిత్యమే సంగం సాహిత్యం. అశోకుని శిలా శాసనాల్లోనూ, మెగస్తనీస్ ఇండికాలోనూ ఈ రాజ్యాల ప్రస్తావన ఉంది.

చోళరాజ్యం

వీరి మొదటి రాజధాని ఉరయూరు. రెండో రాజధాని పుహార్ లేదా కావేరి పట్టణం. వీరి రాజ చిహ్నం పులి.

ఎలారా: శ్రీలంకను జయించిన తొలి చోళరాజుగా ప్రసిద్ధి చెందాడు.

పెరునార్‌కిల్లి: చోళుల్లో రాజసూయ యాగాన్ని నిర్వహించిన ఏకైక రాజు.

కరికాల చోళుడు: ప్రాచీన చోళుల్లో అందరికంటే గొప్పవాడు. పుహార్ రాజధాని నగర నిర్మాత. తంజావూర్ సమీపంలోని వెన్నియుద్ధంలో ఇతడి విజయం గురించి పత్తినపలై అనే సంగం సాహిత్య గ్రంథంలో కీర్తించారు. ఇతడు శ్రీలంక నుంచి బందీలుగా తెచ్చిన కార్మికులతో కావేరి నదికి ఆనకట్టలు నిర్మించాడు. వహైప్పరండాలి అనే మరో యుద్ధంలో 9 తెగల కూటమిపై ఘన విజయం సాధించాడు.

సెంగానన్: చోళవంశంలో మరో ముఖ్యమైన రాజు. గొప్ప శివభక్తుడు. శివునికి 70 ఆలయాలు నిర్మించాడు.

చేర రాజ్యం

నేటి కేరళ ప్రాంతాన్ని వీరు పాలించారు. వీరి రాజధాని వంజీ లేదా కరూర్.

ఉదయాంజిరెల్: చేరవంశంలో తొలి పాలకుడు. ఇతడు ఒక భారీ వంటశాలను నిర్మించాడని ప్రతీతి. కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొన్న కౌరవ, పాండవ సైన్యాలకు భోజనాలు పెట్టించాడని 'పురాననూరు' గ్రంథంలో పేర్కొన్నారు.

నెడుంజెరల్ ఆదన్: ఇతడికి 'ఇమయా వరంబన్' అనే బిరుదు ఉంది. హిమాలయాలను తన రాజ్య సరిహద్దులుగా కలిగి ఉన్నాడు.

సెంగుట్టవన్: ఇతడికి 'ఎర్ర చేర' అనే బిరుదు ఉంది. ఇతడు హిమాలయాల నుంచి తెచ్చిన శిలతో కన్నగి విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. కన్నగిని ఆదర్శపత్నిగా కొలిచే 'పత్తిని' పూజా పద్ధతిని ప్రవేశపెట్టాడు.

పాండ్యులు

వీరి రాజధాని మధురై.

నెడుంజెళియన్: పాండ్యుల్లో ముఖ్యమైనరాజు. తలైయా లంగాణ అనే యుద్ధ విజేత. ఇతడి ఆస్థాన కవి మంగుడి మరుదన్ 'మధురైక్కంజి' అనే గ్రంథాన్ని రాశాడు. మరో ఆస్థాన కవి నక్కీరార్. ఇలాంగో అడిగల్ రచించిన 'శిలప్పాధిగారం' గ్రంథంలో ప్రస్తావించిన కోవలన్‌ను ఉరితీసిన సంఘటన ఈ రాజు కాలంలోనే జరిగింది.

శాతవాహన రాజ్యం

ఈ వంశంలో సుమారు 30 మంది రాజులు 45 ఏళ్ల పాటు దక్కన్ ప్రాంతాన్ని పాలించారు. వీరి రాజధాని ప్రతిష్టానపురం. మౌర్యుల పాలన నుంచి పొందిన అనుభవం ఆధారంగా పటిష్ఠమైన పాలనా వ్యవస్థను నిర్మించుకున్నారు. ఐతరేయ బ్రాహ్మణంలో వీరి తొలి ప్రస్తావన ఉంది. మెగస్తనీస్ వీరి బలసంపత్తిని వర్ణించాడు. శాతవాహనుల కులం, వంశం, జన్మస్థలం మొదలైన అంశాలపై చరిత్రకారుల మధ్య భిన్న వాదనలు కొనసాగుతున్నాయి.

శ్రీముఖుడు: ఇతడు శాతవాహన వంశస్థాపకుడు. కోటిలింగాల వద్ద ఇతడి కాలంనాటి నాణేలు లభించాయి.

కన్హ (కృష్ణ): ఇతడు శ్రీముఖుని సోదరుడు. ఈ వంశంలో రెండో రాజు. శాతవాహన రాజ్య విస్తరణను ప్రారంభించింది ఇతడే.

మొదటి శాతకర్ణి: వైదికమతాన్ని శాతవాహనుల అధికారిక మతంగా చేశాడు. అనేక వైదిక యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించాడు. ఇతడి విజయాల గురించి అతడి భార్య నాగనిక వేయించిన నానాఘాట్ శాసనం తెలియజేస్తోంది. ఇతడికి 'దక్షిణాపథపతి' అనే బిరుదు ఉంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

కుంతల శాతకర్ణి: ఇతడి ఆస్థానంలో శర్వవర్మ, గుణాఢ్యుడు అనే కవులుండేవారు. శర్వ వర్మ 'కాతంత్ర వ్యాకరణం', గుణాఢ్యుడు 'బృహత్కథ' అనే గ్రంథాలు రచించారు. వాత్సాయనుడు కూడా ఈ కాలానికి చెందినవాడే అనే అభిప్రాయం ఉంది.

హాలుడు: ఈ వంశంలో 17వ రాజు. ఇతడు 'గాథాసప్తశతి' అనే ప్రాకృత కావ్యాన్ని రచించాడు. దీనికి మరో పేరు 'శాలివాహన సప్తశతి'. హాలుడు తన ఆస్థానంలో అనేక మంది కవులకు ఆశ్రయమిచ్చి 'కవివత్సలుడు' అనే బిరుదు పొందాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి: శాతవాహన చక్రవర్తులందరిలో గొప్పవాడు. ఇతడి తల్లి గౌతమీ బాలశ్రీ వేయించిన నాసిక్ ప్రశస్తి ఇతడి విజయాల గురించి తెలియజేస్తోంది. క్షహరాట నహపాణుడిని ఓడించి శకుల రాజ్యాన్ని ఆక్రమించాడు. జోగల్‌తంబి వద్ద లభించిన నాణేలు ఈ విజయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. ఇతడికి ఏకబ్రాహ్మణ, ఆగమనిలయ, త్రి సముద్ర తోయ పీత వాహన అనే బిరుదులున్నాయి.

వాశిష్టీపుత్ర పులోమావి: ఇతడు కార్ధమక శక రాజు చష్టానునికి సమకాలీనుడు.

యజ్ఞశ్రీ శాతకర్ణి: ఇతడు ఓడ గుర్తు కలిగిన నాణేలను జారీ చేశాడు. ఆచార్య నాగార్జునుడు రాసిన 'సుహృల్లేఖ' గ్రంథం ఈ రాజును ఉద్దేశించిందేనని చరిత్రకారుల అభిప్రాయం. బాణుడు ఇతడిని 'త్రిసముద్రాధిపతి' అనే బిరుదుతో ప్రస్తావించాడు.

మూడో పులోమావి: ఇతడు శాతవాహన వంశంలో చివరి రాజు.

మాదిరి ప్రశ్నలు

1. **పతంజలి రాసిన మహాభాష్యం దేనికి వ్యాఖ్యాన గ్రంథం?**
   ఎ) పాణిని అష్టాధ్యాయి
   బి) వసుమిత్రుడి మహావిభాషా శాస్త్రం
   సి) అశ్వఘోషుడి శారిపుత్ర ప్రకరణం
   డి) చరకుడి చరకసంహిత
2. **రాజవంశాలు, వాటి రాజచిహ్నాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?**
   ఎ) చోళులు – పులి
   బి) చేర – విల్లు, బాణం
   సి) పాండ్యులు – ఏనుగు
   డి) పైవన్నీ
3. **కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో ఏ రాజు కాలంనాటి నాణేలు బయటపడ్డాయి?**
   ఎ) శ్రీముఖ శాతకర్ణి బి) కృష్ణ లేదా కన్హ
   సి) మొదటి శాతకర్ణి
   డి) పైన పేర్కొన్న అందరివీ లభించాయి
4. **అశ్వమేథ యాగాన్ని నిర్వహించిన తొలి శాతవాహన రాజు?**
   ఎ) గౌతమీ పుత్ర శాతకర్ణి
   బి) రెండో శాతకర్ణి
   సి) మొదటి శాతకర్ణి డి) శ్రీముఖుడు
5. **పుష్యమిత్ర శుంగుని సమకాలీనుడైన ఇండో–గ్రీకు రాజు?**
   ఎ) మినాండర్ బి) డెమిట్రియస్
   సి) డిమోడోదిస్ డి) యూథీడిమస్
6. **నాసిక్ శాసనాన్ని ఎవరి పాలనా కాలంలో వేశారు?**
   ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి
   బి) వాశిష్టీపుత్ర పులోమావి
   సి) యజ్ఞశ్రీ శాతకర్ణి
   డి) మూడో పులోమావి
7. **రోమన్ చక్రవర్తులు అగస్టస్, ట్రోజన్ వద్దకు రాయబారులను పంపిన దక్షిణ భారతదేశ రాజులు?**
   ఎ) చోళులు బి) చేరరాజులు
   సి) శాతవాహనులు డి) పాండ్యులు
8. **సంగం సాహిత్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
   ఎ) శిలప్పాధిగారం – ఇలాంగో అడిగల్
   బి) మణిమేగలై – సిత్తాలై సత్తానార్
   సి) తిరుక్కురల్ – తిరువల్లువార్
   డి) తొల్కప్పియం – అగట్టియార్
9. **రుద్రదమనుని కుమార్తెను వివాహమాడిన శాతవాహనరాజు?**
   ఎ) వాశిష్టీపుత్ర శివశ్రీ శాతకర్ణి
   బి) వాశిష్టీపుత్ర మొదటి పులోమావి
   సి) వాశిష్టీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి
   డి) గౌతమీపుత్ర యజ్ఞశ్రీ
10. **తమిళ లిపికి ఆధారమైన లిపి ఏది?**
   ఎ) బ్రాహ్మీలిపి బి) గ్రంథలిపి
   సి) ఖరోష్టిలిపి డి) అరమిక్ లిపి
11. **భారతదేశంలో తొలిసారిగా భూదానాలు చేసిన రాజులు?**
   ఎ) శుంగులు బి) గుప్తులు
   సి) శాతవాహనులు డి) మౌర్యులు
12. **'గాథాసప్తశతి'ని ఏ భాషలో రచించారు?**
   ఎ) సంస్కృతం బి) ప్రాకృతం
   సి) పాలీ డి) మగధి
13. **రాజ్యాలు–వాటి రాజధానులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?**
   ఎ) శాతవాహనులు – ప్రతిష్టానపురం
   బి) శుంగులు – పాటలీపుత్రం
   సి) కణ్వులు – విదీష
   డి) చోళులు – మధురై

సమాధానాలు

1) ఎ; 2) సి; 3) డి; 4) సి; 5) బి; 6) బి; 7) డి; 8) డి; 9) ఎ; 10) బి; 11) సి; 12) బి; 13) ఎ.

'ఆపాదమస్తకం' అంటే అర్థం ఏమిటి?

అర్థాలు – నానార్థాలు ప్రకృతి – వికృతులు

తెలుగులో 8, 9, 10 తరగతుల పాఠ్యాంశాల ఆధారంగా 'అర్థాలు –నానా ర్థాలు, ప్రకృతి–వికృతులపై తప్పనిసరిగా ప్ర శ్నలు అడుగుతారు. కాబట్టి విద్యార్థులు వీటిపై అవగాహన పెంచుకోవాలి.

మాదిరి ప్రశ్నలు

1. 'అనవుడు' పదానికి అర్థం ఏమిటి?
   1) వినినంతనే 2) అనినంతనే
   3) చెప్పినంతనే 4) చేసినంతనే
2. 'ఆపాదమస్తకం' అంటే అర్థం ఏమిటి?
   1) పాదం 2) శిరస్సు
   3) శరీరమంతా 4) ఉదరం
3. 'ఈప్స' పదానికి అర్థం?
   1) కోరిక 2) అసూయ
   3) విసుగు 4) కోపం
4. 'అహరహం' పదానికి అర్థం?
   1) అహం 2) రాత్రి
   3) పగలు 4) ప్రతి దినం
5. 'అంబుజనాభుడు' పదానికి అర్థం?
   1) అగ్ని దేవుడు 2) విష్ణువు
   3) బ్రహ్మ 4) శివుడు
6. 'అనృతం' అంటే అర్థం ఏమిటి?
   1) అమృతం 2) సత్యం
   3) అసత్యం 4) నేయి
7. 'అంబోధి' పదానికి అర్థమేంటి?
   1) నది 2) ప్రవాహం
   3) సముద్రం 4) ఆకాశం
8. 'ఉద్వృత్తి' పదానికి అర్థం?
   1) గొప్ప వృత్తి 2) తొందరపాటు
   3) గర్వం 4) యాచక వృత్తి
9. 'ఋక్కు' పదానికి అర్థం?
   1) నక్షత్రం 2) ఆకాశం
   3) వేదశ్లోకం 4) గ్రంథం
10. 'ఎలనాగ' అంటే అర్థమేంటి?
   1) నాగజాతి 2) సంతోషం
   3) దుఃఖం 4) స్త్రీ
11. 'ఎఱకలు' పదానికి అర్థం?
   1) ఎర్ర కలువ 2) జాతి
   3) రెక్కలు 4) వెంట్రుకలు
12. 'కులిశం' పదానికి అర్థమేంటి?
   1) తులసి 2) వజ్రాయుధం
   3) మెరుపుతీగె 4) నక్షత్రం
13. 'ఛాత్రులు' పదానికి అర్థం?
   1) శాస్త్రవేత్తలు 2) చట్టకోవిధులు
   3) శిష్యులు 4) పెద్దలు
14. 'కైరవం' పదానికి అర్థం?
   1) పెద్ద ధ్వని 2) తెల్ల కలువ
   3) తామర పుష్పం 4) బాణం
15. 'కూర్మం' అంటే ఏమిటి?
   1) మొసలి 2) చేప
   3) తాబేలు 4) కప్ప
16. 'ఉప్పరం' పదానికి అర్థం?
   1) పొంగుట 2) భూమి
   3) ఆకాశం 4) నక్షత్రం
17. 'కంఠీరవం' పదానికి అర్థం?
   1) కంఠహారం 2) సింహం
   3) పులి 4) ఎలుగుబంటు
18. 'కుడ్యం' పదానికి అర్థం?
   1) చిత్రం 2) గోడ
   3) మేడ 4) గోయి
19. 'జానపదులు' అంటే ఎవరు?
   1) దేవతలు 2) నాగరికులు
   3) పల్లెటూరి ప్రజలు 4) పట్టణ ప్రజలు
20. 'నిదాఘం' పదానికి అర్థమేంటి?
   1) ఇంకిన నది 2) చలి కాలం
   3) వేసవి కాలం 4) రాత్రి వేళ
21. 'పరాభవం' పదానికి అర్థం?
   1) గౌరవం 2) పరలోకం
   3) అతి వినయం 4) అవమానం
22. 'పారాశర్యుడు' అని ఎవరికి పేరు?
   1) దుర్వాసుడు 2) వ్యాసుడు
   3) విశ్వామిత్రుడు 4) వశిష్ఠుడు
23. 'సౌదామిని' పదానికి అర్థం?
   1) మేఘం 2) నక్షత్రం
   3) మెరుపు తీగ 4) ఆకాశం
24. 'హితైషులు' అంటే అర్థం?
   1) శత్రువులు 2) మిత్రులు
   3) వీరులు 4) యాచకులు
25. ఒక పదానికి అనేక అర్థాలు ఉండడాన్ని ఏమంటారు?
   1) పర్యాయ పదం 2) బహుళార్థం
   3) నానార్థం 4) అనేకార్థం
26. 'అర్థి' పదానికి నానార్థం కానిది?
   1) ధనవంతుడు 2) యాచకుడు
   3) సేవకుడు 4) అసత్యవాది
27. 'కళ' పదానికి నానార్థం?
   1) చదువు 2) శిల్పం
   3) చంద్రుడిలో పదహారో వంతు
   4) పైవన్నీ
28. 'కుండలి' పదానికి నానార్థం కాని పదం?
   1) పాము 2) ఎలుక
   3) నెమలి 4) వరుణుడు
29. కింది వాటిలో 'కులం' పదానికి నానార్థం?
   1) వంశం 2) జాతి
   3) ఇల్లు 4) పైవన్నీ
30. 'గురువు' పదానికి నానార్థం కానిది?
   1) ఉపాధ్యాయుడు 2) తండ్రి
   3) సుతుడు 4) పురోహితుడు
31. 'వనం' పదానికి నానార్థం?
   1) అడవి 2) తోట
   3) జలం 4) పైవన్నీ
32. 'ధాత' పదానికి నానార్థం కాని పదం?
   1) బ్రహ్మ 2) తాత
   3) సూర్యుడు 4) రక్షకుడు
33. 'అక్షరం' పదానికి నానార్థం?
   1) ధ్వనికి లిపి రూపం
   2) నాశనం లేనిది
   3) పరబ్రహ్మం 4) పైవన్నీ
34. 'దారం, స్వభావం, వింటినారి' అనే నానార్థాలు ఉన్న పదం?
   1) కరణం 2) గుణం
   3) విల్లు 4) తురగం
35. 'ఆజ్ఞ' పదానికి నానార్థం కాని పదం?
   1) ఉత్తరువు 2) అహం
   3) దండనం 4) భ్రూమధ్యస్థానం
36. 'అమృతం' పదానికి నానార్థం?
   1) నీరు 2) నేయి
   3) పాలు 4) పైవన్నీ
37. 'పృథ్వి' పదానికి నానార్థం కానిది?
   1) భూమి 2) సముద్రతీరం
   3) అతిశయం 4) నల్ల జీలకర్ర
38. కింది వాటిలో 'అంబరం' పదానికి నానార్థం?
   1) ఆకాశం 2) వస్త్రం
   3) దూది 4) పైవన్నీ
39. 'దాహం' పదానికి నానార్థం కానిది?
   1) దప్పిక 2) కాలుట
   3) ఆకలి 4) మంట
40. 'పాలు' పదానికి నానార్థం ఏది?
   1) పెరుగు 2) మజ్జిగ
   3) క్షీరం 4) నీరు
41. 'శ్రీ' పదానికి నానార్థం కానిది?
   1) లక్ష్మి 2) సిరి
   3) సాలె పురుగు 4) వాణి
42. 'కులిశం' పదానికి నానార్థం?
   1) వజ్రాయుధం 2) పిడుగు
   3) బలం 4) పైవన్నీ
43. 'అంతర్యామి' పదానికి నానార్థం?
   1) చేప 2) యజ్ఞం
   3) పరమాత్మ 4) విష్ణువు
44. 'అంబిక' పదానికి నానార్థం కానిది?
   1) పార్వతి 2) తల్లి
   3) పురాణ స్త్రీ 4) లక్ష్మి
45. 'ధార' పదానికి నానార్థం?
   1) జడివాన 2) రథం
   3) కత్తి పదును 4) పైవన్నీ
46. 'సుధ' పదానికి నానార్థం కానిది?
   1) సున్నం 2) అన్నం
   3) పాలు 4) అమృతం
47. 'కరము' పదానికి నానార్థం కానిది?
   1) చేయి 2) కిరణం
   3) శిరస్సు 4) తొండం
48. 'కేసరి' పదానికి నానార్థం?
   1) పులి 2) మేక
   3) సింహం 4) రాక్షసి
49. 'పుండరీకం' పదానికి నానార్థం కానిది?
   1) పెద్ద పులి 2) తెల్ల తామర
   3) తెల్ల గొడుగు
   4) ఎలుగుబంటు
50. 'ఉమ' పదానికి నానార్థం కానిది?
   1) పార్వతి 2) సరస్వతి
   3) కాంతి 4) పసుపు
51. 'విద్య' పదానికి వికృతి రూపం?
   1) విదియ 2) విజ్జ
   3) విద్దె 4) విధ్య
52. 'బిచ్చము' పదానికి ప్రకృతి రూపం?
   1) బత్తెము 2) భిక్షము
   3) భైక్షము 4) బిచ్చెము
53. 'మత్స్యము' పదానికి వికృతి రూపం?
   1) మచ్చీ 2) మత్తియము
   3) మచ్చెము 4) మత్యము
54. 'జాతర' పదానికి ప్రకృతి రూపం?
   1) యాతర 2) యాత్ర
   3) జైత్ర 4) యాతరము
55. 'గృధ్రము' పదానికి వికృతి రూపం?
   1) గృద్ర 2) గెద్ద
   3) గద్ద 4) గద్దె
56. 'బంతి' పదానికి ప్రకృతి రూపం?
   1) పంతి 2) పంక్తి
   3) భంతి 4) భక్తి
57. 'ఆశ్చర్యము' పదానికి వికృతి రూపం?
   1) అచ్చెర్యము 2) ఆచ్చెర్యము
   3) అచ్చెరువు 4) అచ్చేర్యము
58. 'ఆన' పదానికి ప్రకృతి రూపం?
   1) యాన 2) ఆజ్ఞ
   3) యజ్ఞ 4) విఘ్న
59. 'పక్షి' పదానికి వికృతి రూపం?
   1) పక్కె 2) పక్కెము
   3) పక్కి 4) పక్క
60. 'బాగ్గెము' పదానికి ప్రకృతి రూపం?
   1) బోగము 2) బోగ్గెము
   3) భాగ్యము 4) భాగ్గెము
61. 'దూరం' పదానికి వికృతి రూపం?
   1) దెవ్వ 2) తెరవు
   3) ధవ్వ 4) దవ్వు
62. 'పగ్గియ' పదానికి ప్రకృతి రూపం?
   1) పగ్గెము 2) ప్రజ్ఞ
   3) పెగ్గెము 4) పగ్గము
63. 'పుష్పం' పదానికి వికృతి రూపం?
   1) సుమము 2) పూపము
   3) పువ్వు 4) పువ్వము
64. 'సింగారం' పదానికి ప్రకృతి రూపం?
   1) శృంగారి 2) శృంగారము
   3) సింగారి 4) ఏదీకాదు
65. 'ధర్మము' పదానికి వికృతి రూపం?
   1) ధమ్మము 2) దామము
   3) దమ్మము 4) ధర్మువు
66. 'పక్కెము' పదానికి ప్రకృతి రూపం?
   1) పక్కము 2) పక్షము
   3) ప్రాపకము 4) పాకెము
67. 'అంబ' పదానికి వికృతి రూపం?
   1) ఆంబ 2) ఆమ్మ
   3) అమ్మ 4) హమ్మ
68. 'పుత్రుడు' పదానికి వికృత రూపం?
   1) సుతుడు 2) పొత్రుడు
   3) వారసుడు 4) బొట్టెడు
69. 'కబ్బం' పదానికి ప్రకృతి రూపం?
   1) కావ్యం 2) కాబ్యం
   3) కవ్వం 4) కర్జ
70. 'ప్రస్తరం' పదానికి వికృతి రూపం?
   1) ప్రతారం 2) పాత్రం
   3) పొత్తరం 4) పొత్తారం

సమాధానాలు

1) 2; 2) 3; 3) 1; 4) 4; 5) 2; 6) 3; 7) 3; 8) 3; 9) 3; 10) 4; 11) 3; 12) 2; 13) 3; 14) 2; 15) 3; 16) 3; 17) 2; 18) 2; 19) 3; 20) 3; 21) 4; 22) 2; 23) 3; 24) 2; 25) 3; 26) 4; 27) 4; 28) 2; 29) 4; 30) 3; 31) 4; 32) 2; 33) 4; 34) 2; 35) 2; 36) 4; 37) 3; 38) 4; 39) 3; 40) 3; 41) 4; 42) 4; 43) 3; 44) 4; 45) 4; 46) 2; 47) 3; 48) 3; 49) 4; 50) 2; 51) 3; 52) 2; 53) 3; 54) 2; 55) 3; 56) 2; 57) 3; 58) 2; 59) 3; 60) 3; 61) 4; 62) 2; 63) 3; 64) 2; 65) 3; 66) 2; 67) 3; 68) 4; 69) 1; 70) 3.

విద్య, ఉద్యోగ సమాచారం

ఎయిమ్స్ గోరఖ్‌పూర్‌లో వివిధ ఉద్యోగాలు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) గోరఖ్‌పూర్‌లో ఒప్పంద ప్రాతిపదికన రీసెర్చ్ సైంటిస్ట్–1 సైంటిస్ట్ బి, ల్యాబ్ అసిస్టెంటెన్స్/డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
» **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ సైంటిస్ట్–1 సైంటిస్ట్ బి(నాన్ మెడికల్)–01, ల్యాబ్ అసిస్టెంటెన్స్/డేటా ఎంట్రీ ఆపరేటర్–01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు రీసెర్చ్ సైంటిస్ట్–1కు రూ.56,000, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.20,000.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 05.02.2026.
» **ఇంటర్వ్యూ తేది:** 07.02.2026.
» **వెబ్‌సైట్:** https://aiimsgorakhpur.edu.in

ఐఐటీఆర్, లక్నోలో వివిధ పోస్టులు

లక్నోలోని సీఎస్ఐఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రీసెర్చ్(ఐఐటీఆర్) మల్టీ టాస్కింగ్ స్టాఫ్, డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06.
» **పోస్టుల వివరాలు:** మల్టీ టాస్కింగ్ స్టాఫ్–03, డ్రైవర్–03.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. మోటార్ మెకానిజమ్, పని అనుభవం, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వయసు:** మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌కు 25 ఏళ్లు, డ్రైవర్‌కు 27 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌కు రూ.18,000 నుంచి రూ.56,900, డ్రైవర్‌కు రూ.19,000 నుంచి రూ.63,200.
» **ఎంపిక విధానం:** విద్యార్హతలు, షార్ట్‌లిస్ట్, ట్రేడ్ టెస్ట్, రాతపరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 19.02.2026.
» **వెబ్‌సైట్:** www.csir.res.in

సాక్షి ప్లస్
గురువారం । 29-1-2026

‘క్వీన్ ఆఫ్ అరేబియా’ అని ఏ ఓడరేవును పిలుస్తారు?

భారతదేశంలో రవాణా

జల రవాణా

రవాణా మార్గాలన్నింటిలోకెల్లా అతి తక్కువ ఖర్చుతో కూడినది జల రవాణా. కారణం.. నీటికి కదిలే గుణం ఉండటం వల్ల దానిపై తేలే వస్తువులను సులభంగా కదిలిస్తుంది. జల రవాణాలో ఇంధన ఖర్చు కూడా తక్కువ. ఈ వ్యవస్థ ద్వారా నిత్యం వేల టన్నుల సరుకును ఖండాతరాలకు చేరవేస్తున్నారు.

నౌకాయానంలో ప్రపంచంలో భారత్ 17వ స్థానంలో ఉంది. దేశంలో జలమార్గాలను ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. అవి... 1) భారతదేశంతో అనుసంధానమైన అంతర్జాతీయ జల మార్గాలు, 2) అంతః స్థలీయ జల మార్గాలు

భారతదేశంతో అనుసంధానమైన అంతర్జాతీయ జలమార్గాలు:

ఇవి అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. వర్ధమాన దేశాలన్నింటికంటే భారతదేశానికి అత్యధిక వాణిజ్య నౌకలున్నాయి. అంతర్జాతీయ జల మార్గాల్లో ముఖ్యమైనవి....

సూయజ్ కెనాల్ మార్గం: ఈ మార్గానికి రూపకల్పన చేసిన ఇంజనీర్ ఫెర్డినాండ్ డిలెప్సీ. ఇది భారతదేశాన్ని ఐరోపా దేశాలతో కలుపుతుంది. విదేశాలతో సముద్ర మార్గం ద్వారా జరిగే వివిధ వస్తువుల రవాణాలో అత్యధిక భాగం దీనిదే. కాబట్టి భారతదేశ ఎగుమతి, దిగుమతుల్లో 75 శాతం సరకు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. అలెగ్జాండ్రియాకు చెందిన ‘ఫిలిప్స్’ అనే ఫ్రెంచ్ కౌన్సిలర్ 1859లో సూయజ్ కాలువ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఇది మధ్యధరా, హిందూ మహాసముద్రాల్లో నౌకాయాన సౌకర్యాలను కల్పిస్తోంది. ఈ కాలువ ప్రారంభం కావడంతో ముంబై – లండన్‌ల మధ్య 7040 కి.మీ.లు, లండన్ – సింగపూర్‌ల మధ్య 5336 కి.మీ.లు, లండన్ – కోల్‌కతాల మధ్య 5627 కి.మీ.ల దూరం తగ్గింది.

పనామా కాలువ: ఈ మార్గం పసిఫిక్, అట్లాంటిక్ మార్గాలను కలుపుతుంది. పనామా కాలువ ప్రారంభమైన తర్వాత పసిఫిక్ తీరంలో ట్రాఫిక్ బాగా ఎక్కువైంది. ఈ కాలువ వల్ల 4000 కి.మీ. నుంచి 12,000 కి.మీ. వరకు దూరం తగ్గింది. దీనివల్ల దక్షిణ అమెరికా పశ్చిమ తీర ప్రాంతానికి, తూర్పు సంయుక్త రాష్ట్రాలకు మధ్య వ్యాపారం పెరిగింది.

అంతః స్థలీయ జలరవాణా:

భారత్‌లో దాదాపు 14,500 కి.మీ.ల పొడవైన జల మార్గాలు ఉన్నాయి. ఇందులో 10,049 కి.మీ.ల పొడవున నదులు, 4,303 కి.మీ.ల పొడవున కాలువల ద్వారా జలరవాణా జరుగుతోంది. దేశంలోని అంతఃస్థలీయ జలమార్గాల్లో ఆరింటిని జాతీయ జల మార్గాలుగా గుర్తించారు. అవి..

ఎ) **జాతీయ జల మార్గం–1 (1,620 కి.మీ.):** పశ్చిమ బెంగాల్‌లోని హాల్దియా నుంచి అలహాబాద్ వరకు ఇది విస్తరించి ఉంది. దీన్నే ‘గంగా–భాగీరథ – హుగ్లీ నది’ జల మార్గం అని పిలుస్తారు.

బి) **జాతీయ జల మార్గం–2 (891 కి.మీ.):** అసోంలోని సదియా నుంచి బంగ్లాదేశ్ సరిహద్దులోని దుబ్రి వరకు ఇది విస్తరించి ఉంది. దీన్నే ‘బ్రహ్మపుత్ర నది’ జల మార్గం అని పిలుస్తారు.

సి) **జాతీయ జల మార్గం–3:** కేరళలోని కొల్లాం నుంచి కొట్టాపురం వరకు విస్తరించి ఉంది. దీన్నే ‘పశ్చిమ తీర కాలువ’ అని పిలుస్తారు.

డి) **జాతీయ జల మార్గం–4:** కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకు వెళ్లే జల మార్గం. దీన్నే ‘బకింగ్‌హామ్ కాలువ’ అని పిలుస్తారు.

ఇ) **జాతీయ జలమార్గం–5:** బ్రాహ్మణి నది నుంచి మహానది డెల్టా వ్యవస్థలో భాగంగా ఉంది. దీన్నే ‘తూర్పు తీర కాలువ’ అని పిలుస్తారు.

ఎఫ్) **జాతీయ జల మార్గం–6:** లకీపూర్ నుంచి భాంగా వరకు బారక్ నదిలో భాగంగా నిర్మించే జల మార్గం. దీన్నే ‘బారక్ కెనాల్’ జల మార్గం అని పిలుస్తారు. ఇది మణిపూర్ ద్వారా ప్రవహిస్తుంది.

దేశంలోని ప్రధాన ఓడరేవులు

సముద్రాన్ని భూభాగంతో కలిపే ముఖద్వారాన్ని ‘ఓడరేవు’ అని పిలుస్తారు. ప్రస్తుతం మనదేశంలో 13 ప్రధాన ఓడరేవులు ఉన్నాయి.

1) **కాండ్ల ఓడరేవు:** గుజరాత్‌లోని కచ్ సింధుశాఖలో దీన్ని ఏర్పాటు చేశారు. దేశంలోని ఏకైక టైడల్ ఓడరేవు. దీన్నే ‘స్ట్రింగ్ ఆఫ్ పార్టిషన్’ అని పిలుస్తారు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
జాగ్రఫీ

2) **ముంబై ఓడరేవు:** దేశంలోని అతి పెద్ద, సహజసిద్ధ ఓడరేవు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండేది కూడా ఇదే. ప్రధానంగా ఈ ఓడరేవు నుంచే పెట్రోలియాన్ని దిగుమతి చేసుకుంటున్నారు.

3) **నవసేవ ఓడరేవు:** దీన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు అని కూడా అంటారు. దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని ఏర్పాటు చేశారు. ముంబై ఓడరేవు రద్దీని తగ్గించడానికి దీన్ని అభివృద్ధి చేశారు. ఇది దేశంలోనే అతి పెద్ద కంటెయినర్ ఓడరేవు.

4) **మార్మగోవా ఓడరేవు:** ఇది జువారి నది ఎడమవైపు ఒడ్డున ఉంది. ఇక్కడి నుంచి ఇనుప ఖనిజాన్ని పశ్చిమదేశాలకు ఎగుమతి చేస్తారు.

5) **న్యూ మంగళూరు ఓడరేవు:** దీన్నే ‘గేట్ ఆఫ్ కర్ణాటక’ అని పిలుస్తారు. ఇది గురుపూర్ నది ఒడ్డున ఉంది.

6) **కొచ్చిన్ ఓడరేవు:** దీన్ని ‘క్వీన్ ఆఫ్ అరే బియా’ అని పిలుస్తారు. ఇది వెంబనాడ్ కాయల్ వద్ద ఉంది. ఇక్కడి నుంచి ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు, కంటెయినర్లు ఎగుమతి చేస్తారు.

7) **ట్యూటికోరిన్ ఓడరేవు:** హిందూ మహా సముద్ర తీరంలో ఉన్న ఏకైక ఓడరేవు. ఇది ముత్యం చిప్పలకు ప్రసిద్ధి చెందిన ఓడరేవు.

8) **చెన్నై ఓడరేవు:** దేశంలోని పురాతన, పశ్చిమ తీరంలో ఉన్న అతిపెద్ద ఓడరేవు.

9) **ఎన్నోర్ ఓడరేవు:** ఇది దేశంలోని ఏకైక కార్పొరేట్ ఓడరేవు. నెదర్లాండ్స్ సహకారంతో చెన్నై ఓడరేవుపై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి దీన్ని నిర్మించారు. ప్రస్తుతం దీన్ని ‘కామరాజన్’ ఓడరేవుగా పేరు మార్చారు.

10) **విశాఖపట్నం ఓడరేవు:** ఇది దేశంలోనే అత్యంత లోతైన సహజసిద్ధ ఓడరేవు. అతిపెద్ద కన్వేయర్ బెల్ట్, ఔటర్ హార్బర్ ఉన్న ఓడరేవు. దీనికి సహకారంగా విశాఖ తీరంలో ‘గంగవరం పోర్ట్’ను నిర్మించారు. జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తారు.

11) **పారాదీప్ ఓడరేవు:** ఇది ఒడిశా తీరంలో ఉంది. జపాన్‌కు ఈ ఓడరేవు నుంచి ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేస్తున్నారు.

12) **కోల్‌కతా ఓడరేవు:** ఇది దేశంలో నదీ ఆధారిత ప్రధాన ఓడరేవు. హుగ్లీ నది కుడివైపున ఉంది.

13) **హాల్దియా ఓడరేవు:** నదీ ఆధారిత ఓడ రేవు. హుగ్లీ నది ఎడమ గట్టున ఉంది. పూడిక సమస్య ఎక్కువగా ఉన్న ఓడరేవు.

మాదిరి ప్రశ్నలు

1. దేశంలో ఓడరేవులు ఎక్కువ సంఖ్యలో ఉన్న రాష్ట్రం ఏది?
ఎ) తమిళనాడు
బి) మహారాష్ట్ర
సి) గుజరాత్
డి) ఆంధ్రప్రదేశ్

2. దేశంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏది?
ఎ) కొచ్చిన్
బి) గోవా
సి) కృష్ణాపట్నం
డి) గంగవరం

3. కింది వాటిలో నదీ ఆధారిత ఓడరేవు ఏది?
ఎ) పారాదీప్
బి) మంగళూరు
సి) కొచ్చిన్
డి) హాల్దియా

4. దేశంలో 25 శాతం వాణిజ్యాన్ని నిర్వహిస్తోన్న మిక్కిలి పెద్ద ఓడరేవు?
ఎ) చెన్నై
బి) ముంబై
సి) నవసేవ
డి) కొచ్చిన్

5. కింది వాటిలో సహజసిద్ధ ఓడరేవు కానిది?
ఎ) కాండ్ల
బి) మార్మగోవా
సి) కొచ్చిన్
డి) విశాఖపట్నం

6. జాతీయ జలమార్గాల్లో గుర్తించిన చంపారన్ కాలువ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) తమిళనాడు
బి) పశ్చిమబెంగాల్
సి) కేరళ
డి) ఒడిశా

7. సూయజ్ – కొలంబో అంతర్జాతీయ జలమార్గానికి సమీపంలో ఉన్న రేవు పట్టణం ఏది?
ఎ) ముంబై
బి) మార్మగోవా
సి) కొచ్చిన్
డి) న్యూమంగళూరు

8. భారతదేశంలో అతిపెద్ద కంటెయినర్ పోర్ట్ ఏది?
ఎ) చెన్నై
బి) ముంబై
సి) కోల్‌కతా
డి) నవసేవ

9. సాగరమాల అనే పదం కింది వాటిలో దేనికి సంబంధించింది?
ఎ) డ్రిల్లింగ్ వాహనం
బి) ఓడరేవు అభివృద్ధి ప్రాజెక్ట్
సి) చమురు బావి డి) బొగ్గు బావి

10. జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా ఏ ఓడరేవు నుంచి ఎగుమతి చేస్తున్నారు?
ఎ) కోల్‌కతా బి) పారాదీప్
సి) విశాఖ డి) చెన్నై

11. జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు అని ఏ ఓడరేవును పిలుస్తారు?
ఎ) ముంబై బి) కాండ్ల
సి) నవసేవ డి) కొచ్చిన్

12. ముత్యం చిప్పల అభివృద్ధికి ప్రసిద్ధి చెందిన ఓడరేవు?
ఎ) ధనుష్కోటి బి) నవసేవ
సి) ట్యూటికోరిన్ డి) కాండ్ల

13. ‘బకింగ్‌హామ్ కెనాల్’ జలమార్గం ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) ఒడిశా
బి) తమిళనాడు
సి) కేరళ
డి) ఆంధ్రప్రదేశ్

14. దేశంలో పొడవైన జాతీయ జలమార్గం ఏది?
ఎ) గంగ–భాగీరథ–హుగ్లీ నదీ జలమార్గం
బి) బ్రహ్మపుత్ర నదీ జలమార్గం
సి) పశ్చిమతీర కాలువ
డి) బకింగ్‌హామ్ కెనాల్

15. మన దేశంలో ఏ రేవు పట్టణం అధికంగా పూడిక సమస్యను ఎదుర్కొంటోంది?
ఎ) కోల్‌కతా బి) హాల్దియా
సి) చెన్నై డి) కొచ్చిన్

16. సుగంధద్రవ్యాల ఎగుమతికి ప్రసిద్ధి చెందిన ఓడరేవు ఏది?
ఎ) ముంబై
బి) మంగళూరు
సి) కొచ్చిన్
డి) చెన్నై

17. ‘క్వీన్ ఆఫ్ అరేబియా’ అని ఏ ఓడరేవును పిలుస్తారు?
ఎ) గోవా
బి) ముంబై
సి) కొచ్చిన్
డి) చెన్నై

18. దేశంలో ఏకైక టైడల్ ఓడరేవు ఏది?
ఎ) గోవా
బి) కొచ్చిన్
సి) కాండ్ల
డి) ముంబై

19. నూతనంగా నిర్మించబోయే బారక్ కెనాల్ జలమార్గం ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) అసోం
బి) ఒడిశా
సి) పశ్చిమ బెంగాల్
డి) మణిపూర్

20. రవాణా మార్గాలన్నింటిలో అతి తక్కువ ఖర్చుతో అయ్యే రవాణా ఏది?
ఎ) జల రవాణా
బి) వాయు రవాణా
సి) రైల్వే రవాణా
డి) రోడ్డు రవాణా

సమాధానాలు

1) బి; 2) సి; 3) డి; 4) బి; 5) బి; 6) ఎ; 7) సి; 8) డి; 9) బి; 10) సి; 11) సి; 12) సి; 13) డి; 14) ఎ; 15) బి; 16) సి; 17) సి; 18) సి; 19) డి; 20) ఎ.

The scientific objectives include...

MODEL QUESTIONS

Directions (Q. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. If I was president (1)/ I will (2)/ make health care (3)/ more affordable. (4)/ No error (5)
2. Despite government sponsored endeavors (1)/ to improve classroom performance, (2)/ an extra-ordinary high percentage of students(3)/ fail to gain admission to higher education.(4)/No error (5)
3. Wordsworth was one of the first European poet (1)/ to consider (2)/ the lowliest members of society (3)/ to be valid subjects for poetry. (4)/ No error (5)
4. It is probable (1)/ that the prototype cellular motor (2)/ might be ready for testing (3)/ around the end of next year. (4)/ No error (5)
5. The publishers, unwilling to shoulder the entire risk, (1)/ insisted that the author (2)/ shou-ld pay half the cost of the initial print run (3)/ of his controversial new book. (4)/ No error (5)

Directions (Q. 6 to 10): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. It ought to be <u>her with whom you share your secrets, not me.</u>
1) her with whom you share your secrets, not I.
2) she with whom you share your secrets, not me.
3) she with whom you share your secrets, not I.
4) her with who you share your secrets, not me.
5) No correction required
7. The government requires <u>that these forms should be submitted</u> before the end of the financial year.
1) that these forms should be submitted
2) that these forms be submitted
3) for these forms to be submitted
4) these forms submission
5) No correction required
8. A conjunction is used to connect <u>words and sentences together.</u>
1) words and sentences together
2) words or sentences together
3) words and sentences
4) words or sentences
5) No correction required
9. <u>You taking a loan to buy a car annoyed Father.</u>
1) Your taking a loan to buy a car annoyed Father.
2) Your taking a loan to buy a car aggravated Father.
3) You taking a loan to buy a car annoyed Father.
4) Father was annoyed by you taking a loan to buy a car.
5) No correction required
10. Between you <u>and I, I doubt that he will come.</u>
1) and I, I doubt that he will come.
2) and I, I doubt that he would come.
3) and me, I doubt that he will come.
4) and me, I doubt that he would come.
5) No correction required

Directions (Q. 11-15): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) The scientific objectives include atmospheric entry science, long range and close-up surface imaging, rock and soil composition and material properties experiments, and meteorology, with the general objective being to characterize the Martian environment for further exploration.
B) Mars Pathfinder was an ambitious mission to send a lander and a separate, remote-controlled rover to the surface of Mars.
C) The mission had the primary objective of demonstrating the feasibility of low-cost landings on and exploration of the Martian surface.
D) This was the second of NASA's low-cost planetary Discovery missions to be launched.
E) This objective was met by tests of communications between the rover and lander, and the lander and Earth, tests of the imaging devices and sensors, and tests of the maneuverability and systems of the rover on the surface.
F) It demonstrated a number of innovative, economical, and highly effective approaches to spacecraft and mission design of a planetary landing mission.

BANK EXAMS
GENERAL ENGLISH

11. What is the FIRST sentence after rearrangement?
1) C 2) B 3) D
4) E 5) F
12. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) D
4) F 5) C
13. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) C 3) D
4) E 5) F
14. What is the FIFTH sentence after rearrangement?
1) B 2) C 3) D
4) E 5) F
15. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) D
4) E 5) F

Directions (Q. 16-20): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Contrary to the weekly action in the market which is ____ with activity, today it presents a ____ picture.
1) Abuzz, grim 2) critical, solid
3) appreciated, wonderful
4) honoured, celebrating
5) praise, amazing
17. He ____ his demand for registration of a case against the ____.
1) Assured, law
2) support, punished
3) believed, persons
4) reiterated, culprits
5) withheld, sensitive
18. Severity of the heat ____ in many regions reached new heights with the ____ temperature rising above 43 degrees.
1) Transforms, matters
2) summer, issues
3) boils, issues
4) wave, maximum
5) minimizes, problems
19. The government ____ an expert committee to study the ____ of the project.
1) Grown, participation
2) people, utility
3) upcoming, involve
4) constituted, feasibility
5) urban, content
20. The Srisailam dam ____ constructed and completed in all ____ in 1984.
1) Had, aspect
2) has, expects
3) expertise, were
4) have, issues
5)was, respects

Directions (Q. 21-30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Many decades ____ (21), radio commentary used to be the best way to catch the cricket ____ (22). Then ____ (23) live television. It may now well be the age of data, ____ (24) live over smart phones and shareable ____ (25) social media. Cricket analytics and content firms, which came up in recent years to serve the burgeoning ____ (26) of professional teams in an era of non-stop cricket, now ____ (27) they have a new audience to serve. This, even as they are finding newer ways ____ (28) teams make better decisions and players iron out their grey areas. "Gone are the days when people chased cricket. It is cricket that is running behind fans with data and scorecards," Mr. Ramakrishnan says. His idea is to keep cricket fans engaged without their having to watch it live, which is possible because of ____ (29) Internet. So a ____ (30) travelling in a bus will not only be able to have an informed opinion about a match currently taking place but also can be in a position to share that immediately on social media.

21. 1) before 2) ago 3) after
4) old 5) behind
22. 1) action 2) deed 3) act
4) exploit 5) battle
23. 1) comes 2) will came
3) came 4) come
5) coming
24. 1) delivered
2) brings
3) transport
4) pass
5) fetch
25. 1) on 2) in 3) with
4) for 5) from
26. 1) interest2) wish 3) needs
4) serve 5) progress
27. 1) demand
2) substitute
3) bear
4) burden
5) recognize
28. 1) to help 2) for helping
3) helps 4) helped 5) help
29. 1) some
2) any one
3) ethernet
4) mobile
5) date
30. 1) buff 2) fan
3) prediction 4) fawn
5) preference

ANSWERS

1) 1	2) 3	3) 1	4) 3	5) 3
6) 5	7) 2	8) 4	9) 1	10) 3
11) 2	12) 4	13) 2	14) 4	15) 3
16) 1	17) 4	18) 4	19) 4	20) 5
21) 2	22) 1	23) 3	24) 1	25) 1
26) 3	27) 5	28) 1	29) 4	30) 2